# పరమ సంత్ పరమదయాల్
# పండిత్ ఫకీర్ చంద్‌జీ మహారాజ్
# సత్సంగ సుధ

(పదకొండవ భాగం)

## (బారహ మాసా వ్యాఖ్యా)
## ద్వాదశ మాసముల వ్యాఖ్య

అనువాదం

**జ్యోతిరాణి**

ప్రోత్సాహకులు

**దయాల్ ఆనందరావు మహారాజ్**


**దయాల్ శివమంగళ సింహ మహారాజ్**

ప్రకాశకులు

**శివసాహిత్య ప్రకాశన మండలి**

ప్లాట్ నెం:7, ఏ.ఓ.సి.గేట్, వెస్ట్ మారేడ్‌పల్లి

సికింద్రాబాద్.



# పరమ సంత్ పరమ దయాల్ పండిత్
# ఫకీర్‌చంద్ జీ మహారాజ్

# పరమ సంత్ పరమ దయాల్ పండిత్ ఫకీర్ చంద్‌జీ మహరాజ్

## సందేశం

1. నీ నడవడిని, ప్రవర్తనను పవిత్రంగా ఉంచుకో! మనిషివి కా!
2. సదా ఆశావాదివై ఉండాలి.
3. స్మరణ మనసును శాంతింపచేస్తుంది.
4. మనసు, వాక్కు, కర్మల ద్వారా పరిశుద్ధంగా ఉండాలి.
5. నీ వ్యక్తిగత స్వార్థం కోసం ఇతరులను మోసగించకు.
6. నీ శరీరం హరిమందిరం. ప్రభువు స్వయంగా ఇందులో కొలువై ఉన్నాడు. ఆయన్ని అన్వేషించు. అవశ్యం లభిస్తాడు.
7. ఆత్మ-పరమాత్మల కలయికలో మనసే ఆటంకం అవుతుంది. మనసును వశం చేసుకో. ఆత్మ తనకు తానుగా పరమాత్మ వైపు ఆకర్షింపబడుతుంది.
8. సాధారణమైన, సరళమైన జీవనం గడుపుతూ ఉన్నతంగా ఆలోచించు.
9. అసహ్యాన్ని అసహ్యంతో తొలగించటం అసాధ్యం.
10. నీవిచ్చిన మాటను నిలబెట్టుకో. అదే మానవత.
11. కర్మ నియమం నుండి ఎవరూ తప్పించుకోలేరు.
12. నీ కోసం నీవు ఆచరించని అంశాన్ని ఇతరులకు ఎన్నటికీ వర్తంపచేయకు. నీవు పాటించని సూత్రం ఇతరులు పాటించాలని అనుకోకు.
13. నీ భారం ఇతరులపై పడదోసే ప్రయత్నం చేయకు.
14. సదా శుభసంకల్పం చేయాలి.
15. నీకు ఎవరిమీద విశ్వాసం కుదిరితే వారిని ఒక్కరినే పరిపూర్ణంగా నమ్ముకో. ఈ రోజు దేవిని, రేపు దేవుణ్ణి, ఎల్లుండి కృష్ణుణ్ణి, ఆ తరువాత బాబాజీని విశ్వసించి పూజిస్తే నీ పరిస్థితి రెంటన చెడిన రేవడిలా ఉంటుంది.
16. ఇతరుల సొమ్మును ఆశించకు.
17. ఎవరి భోజనం వారే సంపాదించుకుని తినాలి.
18. స్త్రీలే జాతి నిర్మాతలు. సత్సంతానానికి జన్మనివ్వండి.

19. సత్యమైన సత్పురుషుడైన సద్గురువు శరణు వేడుకో. మోసగించే గురువుల బారి నుండి తప్పించుకో.
20. నామం జపించే ముందు నిష్కల్మషుడవు, నిజాయితీ పరుడవు కావటం తప్పనిసరి. మనసులో భేద భావాలకు, ఈర్ష్యా ద్వేషాలకు చోటివ్వకు. దానిని పవిత్రంగా ఉంచుకో. ఒకవైపు నామం జపిస్తూ, మరొక వైపు హానికరమైన ఆలోచనలు, కర్మలు చేస్తే ఆ నామమే నీకు హానిని కలిగిస్తుంది.
21. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం అభ్యాసం చేయి.
22. గురుచరణాలే ప్రకాశం. బుద్ధి, జ్ఞానం, వివేకములే గురునామం. అంతరంలో ప్రకాశాన్ని దర్శించుకో.
23. ప్రతి రోజూ దానం చేయి. నీ పేదరికం తొలగిపోతుంది.
24. ఇళ్ళల్లో శాంతి ఉండేలా చూడు. కలహాలు జరిగే ఇంట్లో ఏదో ఒక ఆపద, నష్టం సంభవించి తీరుతుంది.
25. ఎలాంటి కర్మచేస్తావో అలాంటి ఫలితం అనుభవించక తప్పదు.
26. పూర్వజన్మలోనో, ఈ జన్మలోనో నీవు చేసిన కర్మల ఫలితమే నీకు లభిస్తుంది. అంతే! నిన్నెవరూ, కష్టపెట్టరు. సుఖపెట్టరు.
27. సంపూర్ణ విశ్వాసంతో నీ గురువును అంతరంలో సాక్షాత్కరింపచేసుకుని జనన మరణాల చక్రం నుండి విముక్తి పొందడానికీ, నిజగృహానికి చేరుకోవడానికి ప్రయత్నించాలి.
28. నేనెవరిని? ఎక్కడి నుండి వచ్చాను? ఎక్కడికి వెళ్తాను? అసలైన భగవంతుడెవరు? ఎక్కడుంటాడు? నిజగృహానికి ఎలా చేరుకోగలను? అని ప్రతి మనిషీ ఆలోచించాలి.
29. గురువును మనిషి అనుకోకు. అయన సర్వాధారుడైన పరమాత్ముడని విశ్వసిస్తేనే నీవు ఇహపరాలలో జయం పొందుతావు.
30. మానసిక, శారీరక బ్రహ్మచర్యాన్ని విధిగా పాటించు.
31. క్షమ, ప్రేమ, శుభ సంకల్పం, శరణాగతి, నిష్కామకర్మ, బ్రహ్మచర్య పాలన నిన్ను ఉద్ధరిస్తాయి.
32. సంత్ మతంలోకి రావాలనుకుంటే ముందుగా నీవు చేయవలసిన పని ఒకటుంది. మాంసభోజనం, మద్యపానం, వ్యభిచారం, దొంగతనం ఈ నాలుగు అలవాట్లనూ వదిలితీరాలి. లేకుంటే సాధన జరగదు.

33. నీవు ఎవరికైనా ఋణపడి ఉంటే వెంటనే చెల్లించు. ఎదుటివారు మరిచిపోతేనో, అడగకపోతేనో నీవు తిరిగి ఇవ్వకుంటే నిన్ను ఏ భగవంతుడూ, ఏ గురువూ, ఏ సంత్ మహాత్ముడూ రక్షించలేడు. ఆ ఋణం తీర్చడం కోసమైనా నీవు మరో జన్మ ఎత్తవలసి వస్తుంది.
34. సదా సజ్జన సాంగత్యములో ఉండాలి.
35. మనం అందరం ప్రకాశస్వరూపులమే!
36. పరమతత్వాధారుణ్ణి కలుసుకోవాలనే తపన కలిగినవారే దుఃఖజీవులు. అలాంటి వారిని గురుదేశానికి తీసుకుపొమ్మని నా గురువు నన్ను ఆదేశించాడు.
37. ఏదైనా పనిని ప్రారంభించదలచుకుంటే అది తప్పక విజయవంతం అవుతుందన్న ప్రగాఢ విశ్వాసంతో మొదలు పెట్టు. అవుతుందో, కాదోననే సంశయాలను వదలి దానిని ప్రారంభిస్తే జయం కలుగుతుంది.
38. గురుధారణ చేయడమంటే గరువు కాళ్ళకు తలవంచి మొక్కడం కాదు. గురువచనాలను ఆచరించడం!
39. సత్యమార్గాన్ని చూపించడం, వాస్తవాన్ని బోధించడం నా కర్తవ్యం. చెప్పటం వరకే నా బాధ్యత. ఆచరించే వంతు మీదే!
40. ఈ భవసాగరం నుండి నిన్ను బయటికి లాగగలిగే సమర్థుడు సద్గురువే.
41. మనిషి తన భారాన్ని ఇతరులపై వేయకూడదు. ఇదే మానవత. మీ స్వార్థం కోసం మీ సంబంధితులను వేధించటం అపరాధం.
42. జనన మరణాల చక్రం నుండి, 84 లక్షల చక్రం నుండి తప్పించుకోవాలనుకున్నవారే నా వద్దకు రావాలి. గురు సేవ చేయాలి. గురువును సేవించకుంటే ఏమీ లభించదు.
43. గురు సేవ ఎలా చేయాలి? గురువును దర్శించుకుని ఆయన వచనాలను శ్రద్ధగా వినాలి. ఆ తరువాత మననం చేసుకోవాలి. వాటిలోని సారాన్ని జీర్ణించుకోవాలి. ఆచరించాలి. అప్పుడే నీ పడవ తీరం చేరుతుంది. ప్రతి రోజూ సత్సంగం చేయాలి. గురువచనాలను వినాలి.

# సత్సంగ సుధ

## ఒకటవ భాగం నుండి పదవ భాగం వరకు . . .

నిబల అబల అజ్ఞానులను గురుదేశానికి తీసుకువెళ్ళడానికి, తమ సత్సంగసుధలు పంచి జీవులను అమరులను చేసి, ఆది ధామానికి చేర్చడానికి సంత్ అవతారం ధరించి, అనామి ధామం నుండి దిగి వచ్చిన పరమసంత్ పరమదయాల్ పండిత్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్ వేలాది సత్సంగ ప్రవచనా లిచ్చారు. అనేక గ్రంథాలు రాశారు. ఆ రోజుల్లో ఆయన ముఖారవిందం నుండి సాక్షాత్తూ విన్నా భాష అర్థం కాని వారు ఎందరో ఉన్నారు. హిందీ భాష నుండి వాటిని తెనిగించుకుని అందరికీ అందుబాటులోకి తేవాలనేది పూజ్యులు, గురుదేవులు ఆనందరావు మహారాజ్‌గారి లక్ష్యం. ఆ ప్రయత్నంలో ఇప్పటి వరకు పరమదయాల్ ఫకీర్‌చంద్ మహారాజ్ సత్సంగాలను కొన్నింటిని పదిభాగాలలో అనువదించుకుని ప్రచురించుకున్నాం. ఇది పదకొండవ భాగం. సత్సంగసుధ గత పదిభాగాలలో ప్రచురించిన సత్సంగ వివరాలు ఇవి.

**1. సత్సంగ సుధ - ఒకటవ భాగం** (1992లో ప్రచురితం)

1. సంత్ మతానికి అర్హులు
   11-11-1967 మానవతామందిరం, హోషియార్‌పూర్.
2. గురు స్వరూపం
   8-4-1979 మానవతామందిరం, హోషియార్‌పూర్.

**2. సత్సంగ సుధ - రెండవ భాగం** (1995లో ప్రచురితం)

1. 6-3-1975 ఇటార్సీ సత్సంగం.

**3. సత్సంగ సుధ - మూడవ భాగం** (1995లో ప్రచురితం)

1. తీసుకోవటం-ఇవ్వటం-మానవతామందిరం, హోషియార్‌పూర్
   7-12-1980
2. మోహన్‌లాల్ నయ్యర్‌కు రాసిన లేఖ
3. దానం 27.4.1975 మానవతామందిరం-హోషియార్‌పూర్
4. దుఃఖం 6-11-1980 మానవతామందిరం-హోషియార్‌పూర్
5. ఫకీర్ అంతిమ గురుపూర్ణిమ వచనములు - 17-7-1981

**4. సత్సంగసుధ - నాలుగవ భాగం** (1998లో ప్రచురితం)

1. మానసిక జీవనం
   (1972 'మనుష్యబనో' సెప్టెంబర్ సంచిక నుండి)

2. పరమదయాళుని ప్రబోధనలు
(1993 'మనుష్యబనో' సెప్టెంబర్ సంచిక నుండి)
3. ప్రార్థన - అమూల్య వచనములు
(మానవ మందిర్ నుండి)
4. రక్షా బంధనం
('మనుష్యబనో' సంచిక నుండి)
5. అనుభవ జ్ఞాన ప్రకాశ్
(లక్ష్మీనారాయణ మందిరం, సికింద్రాబాద్‌లో 25-1-1972న ఇచ్చిన సత్సంగం)
6. తనువు, మనసు అర్పణ చేయటం
(1968 అక్టోబర్ 'మనుష్యబనో' సంచిక నుండి)
7. శ్రేష్ఠమైన సంతానం
(1968 సెప్టెంబర్ 'మనుష్యబనో' సంచిక నుండి)
8. మనసా, వాచా, కాయా, కర్మణా పవిత్రత
(సత్ సనాతన ధర్మం నుండి)
9. ఎన్నికలు
(1966లో ఇచ్చిన సత్సంగం)
10. బసంత్ పంచమి
(3-2-1979న హన్మకొండలో ఇచ్చిన సత్సంగం)

**5. సత్సంగసుధ - ఐదవ భాగం** (1999లో ప్రచురితం)

**సారంలోని సారం**

హన్మకొండలో ఇచ్చిన సత్సంగాల సంపుటం

1. మొదటి సత్సంగం - 9-2-1962 ఉదయం
2. రెండవ సత్సంగం - 9-2-1962 సాయంత్రం
3. మూడవ సత్సంగం - 10-2-1962 ఉదయం
4. నాలుగవ సత్సంగం - 10-2-1962 సాయంత్రం
5. ఐదవ సత్సంగం - 11-2-1962 ఉదయం
6. ఆరవ సత్సంగం - 11-2-1962 సాయంత్రం
7. ఏడవ సత్సంగం - 12-2-1962 ఉదయం
8. ఎనిమిదవ సత్సంగం - 13-6-1962 ఉదయం (కరీంనగర్)
9. 25-5-1979న హోషియార్‌పూర్ మానవతామందిరంలో ఇచ్చిన సత్సంగం

**6. సత్సంగసుధ – ఆరవ భాగం** (2000లో ప్రచురితం)

**గురువందన**

1. ప్రథమ సత్సంగం – దయాల్ ధామ్ 28-2-1965
2. రెండవ సత్సంగం – దయాల్ ధామ్ ఉదయం 1-3-1965
3. మూడవ సత్సంగం – అలీగఢ్ రాత్రి 1-3-1965
4. నాలుగవ సత్సంగం – అమృతధార – అలీగఢ్ 23-2-1965
5. ఐదవ సత్సంగం – మానవత – అలీగఢ్ 25-2-1965

**పాంచనామవ్యాఖ్య**

1. ఒకటవ శబ్ద స్థానం
2. రెండవ శబ్ద స్థానం
3. మూడవ శబ్ద స్థానం
4. నాలుగవ శబ్ద స్థానం
5. ఐదవ శబ్ద స్థానం

**గరుడ పురాణ రహస్యం** 1.ప్రథమ సత్సంగం 19-1-1964-హన్మకొండ

**7. సత్సంగ సుధ - ఏడవ భాగం** (2000లో ప్రచురితం)

**1. గురు పూర్ణిమ** 24-6-1971 మానవతామందిరం, హోషియార్‌పూర్.

**2. గురు పూర్ణిమ** 4-7-1974 మానవతామందిరం, హోషియార్‌పూర్.

**3. గురు పూర్ణిమ (ఆ ఇంటి అన్వేషణ)**
18-7-1970 మానవతామందిరం, హోషియార్‌పూర్.

**4. చివరి గురు పూర్ణిమ**
20-8-1980 మానవతామందిరం, హోషియార్‌పూర్.

**నవ వివాహితులకు ఉపదేశం**

1. 1-5-1968 మానవతామందిరం, హోషియార్‌పూర్
2. 1-1-1975 నూతన సంవత్సరం-మానవతా మందిరం, హోషియార్‌పూర్
3. 21-7-1974 శ్రావణ మాసం-మానవతామందిరం, హోషియార్‌పూర్
4. 14-1-1969 బొంబాయి సత్సంగం
5. 31-5-1970 పరమశాంతి-అమృత్‌సర్
6. సారతత్వసత్యం – శాంతి – వాస్తవం.
7. 25-3-1973 – ప్రతిష్ఠించని దేవుడు

**సంత్ మతం – ఆత్మానుభూతి** (మానవతా మందిరం – హోషియార్‌పూర్)

8. సత్సంగం ద్వారా జ్ఞానప్రాప్తి – 11-1-1973
9. వేర్పాటు శక్తి వలన ముక్తి లభించదు – 14-1-1973
10. స్మరణ, ధ్యానం, భజనల ద్వారా ఇష్ట ప్రాప్తి – 21-1-1973
11. సాధన ద్వారా బ్రహ్మలోక ప్రాప్తి – 22-1-1973
12. నిజమైన రహస్యం – 17-11-1973
13. సత్యమేవ జయతే – 23-12-1973

**8. సత్సంగ సుధ - ఎనిమిదవ భాగం** (2001లో ప్రచురితం)
**చండీగఢ్‌లో అమృత వర్షం**

(1) 28-5-1977 చండీగఢ్
(2) 29-5-1977 చండీగఢ్
(3) 30-5-1977 చండీగఢ్
(4) 5-6-1977 చండీగఢ్

**9. సత్సంగసుధ - తొమ్మిదవ భాగం** (2003లో ప్రచురితం)

'సంత్ మతం-ఆత్మానుభూతి' ఇందులోని అన్ని సత్సంగాలూ మానవతా మందిరం హోషియార్‌పూర్‌లో ఇచ్చినవే!

1. గురువే అన్నీ అంతా 28-1-1973
2. శబ్ద మహిమ 9-2-1973
3. నిర్వాణ పదం 10-2-1973
4. గురు కృప 11-2-1973
5. భజన ఏమిటి? 16-4-1973
6. గురువిచ్చే కానుక 13-5-1973
7. గురు మతం మహిమ 14-10-1973
8. సంత్‌మతంలోని అసలైన శిక్షణ 21-10-1973
9. కర్మ విచారం 28-10-1973
10. భజన ఎందుకు ఆవశ్యకం? 16-11-1973
11. అజ్ఞానంతో కూడిన ఆవేశం 25-11-1973
12. సత్యసాధన 9-12-1973
13. మంగళం అశబ్ద అరూప 15-4-1973
14. సత్సంగసుధ – పదవభాగం సురత్ శబ్దయోగం (2004లో ప్రచురితం)

రాధాస్వామి

# ద్వాదశ సత్సంగముల వ్యాఖ్య
## (బారహా మాసా వ్యాఖ్యా)
## ప్రథమ సత్సంగం
## సంత్ సమ్మేళనం - హన్మకొండ
## 3-2-1968
## ఉదయం

(ముందుగా ఈ శబ్దం చదవటం జరిగింది)

**మన్ కో న తోల్యో, తోకా తోల్యో బానియాం॥**
**కాహే కీ పూంజీ కాహే కా సౌదా, కాహే కీ కైలే దుకనియా ।**
**కాహే కీ దాండీ కాహే కా పలరా, కాహే కీ మారే టైనియా ॥** 1

**కర్మ కీ పూంజీ ధర్మ కా సౌదా, చిత్ కీ కైలే దుకనియా ।**
**యాతన్ కే జో దాండీ పలరా, ప్రేమ కీ మారే టైనియా ॥** 2

**కాయా నగరీ కీ హాట్ మేరే, ఊంచీ కైలే దుకనియాం**
**కైసన్ తోరీ సోంఠ్ ఔ ఆదీ, కైసన్ తోరీ ధనియా ॥** 3

**పకరి పై హై బజార్ కే బాహర్, ఫేంక్ దేహైం తోరీ దుకనియాం ।**
**కహే కబీర్ సునో భాయీ సాధో, ఛాండీ దే తన్ కీ లదనియాం ॥** 4

'మన్ కో న తోల్యో తోకా తోల్యో బానియాం' అని ఈ శబ్ద్‌లో రాశారు. "నువ్వు ఎన్నో ప్రాంతాలకు వెళ్తుంటావు. పని చేస్తుంటావు. ఎందుకు చేస్తుంటావు" అని నా ఆత్మను అడుగుతాను. నేను ఎందుకు పనిచేస్తానంటే ఈ శబ్దంలో వచ్చింది -

**'పకరి పై హైం బజార్ కే బాహర్,**
**ఫేంకి దేహైం తోరి దుకనియాం'**

నేను గత సంవత్సరం ఇక్కడికి వచ్చాను. శ్రీ గిరిధర్‌సింహ తన దుకాణం నడిపించి వెళ్లిపోయాడు. ఇతణ్ణి కాలుదు విసిరి పారేశాడు. మనమంతా దుకాణమే నడిపిస్తాం. ఏదో ఒక పని చేస్తూ జీవితం

గడుపుతుంటాం. ఈ సంవత్సరం వచ్చాను. నా ధర్మదాసు వెళ్ళిపోయాడు. ఇతడు జీవితమంతా దుకాణం నిర్వహించాడు. ఎలాంటిది? "నేనెవరిని? ఎక్కడి నుండి వచ్చాను? ఏం చేస్తున్నాను? నేనేం చేయవలసి ఉంది?" అని తెలుసుకోవడానికి ప్రయత్నించాడు. మనం మరణించే వారిని చూస్తుంటాం. కానీ మనం కూడా ఒక రోజు ఇక్కడి నుండి వెళ్ళిపోవలసే ఉందని ఎవరూ అనుకోరు. ఈ సత్సంగంలో, "మనం ఎవరం? ఎక్కడి నుండి వచ్చాం? ఏం వ్యాపారం చేస్తాం? మళ్ళీ ఎక్కడికి వెళ్ళిపోతాం?" అనే విషయంపై చెప్పాలనుకుంటున్నాను. కేవలం మీ కోసమే కాదు, నా ఆత్మ సంతృప్తి కోసం కూడా! ఎందుకంటే నేను బ్రాహ్మణుడను. హిందూ మతంలో జన్మించాను. ఈశ్వరుని పరమాత్మను అన్వేషించడానికి బయల్దేరాను. నా అదృష్టం నన్ను రాధాస్వామి పంథలోకి తీసుకువచ్చింది. ఈ మతంలో అన్ని మతాల ఖండన ఉంది. అప్పట్లో నాకు ఈ రాధాస్వామి మతం లేక సంత్ మతం కొత్త. నా హృదయం గాయపడింది. వారి వాణిని చదివి "నేనీ మార్గంలో నడుస్తాను, నాకు అర్థమైన దానిని ప్రపంచానికి చెప్పిపోతానని" నేను సైతం ఈ వ్యాపారాన్ని చేశాను. అందుకే నేను చెబుతున్నాను. ఈ జీవనం ఏమిటి? ఎక్కడి నుండి వస్తుంది? ఎక్కడికి వెళ్తుంది? ఈ మూడు రోజుల సత్సంగంలో ఇదే నేను చెబుతాను. చంద్రకాంతా! ఇవాళ నీవు ఉంటే నా మాటలను వినే వాడివి.

ఈ సత్సంగాన్ని మీరు శ్రద్ధగా వినటం అవసరం. మీ దృష్టి నా ముఖంపై ఉంటే కొంతైనా మీకు నా భావం అందుతుంది. ('బారహ మాసా'లోని ఆషాఢ మాసం గురించి చదవమన్నారు. చదవబడింది.)

## ఆషాఢ మాసం

**ప్రథమ ఆషాఢ మాస్ జగ్ ఛాయా । ఆసా ధర్ జివ్ గర్భ సమాయా**
**ఆస్ ఆడ్ లే జీవ భులాయా । ఘర్ కో భూల్ దుఃఖ్ అతి పాయా ॥**

వాణిని రాసిన వారు రాసిపోయారు. తాను చెప్పిన రాసిన అంశమును ఆచరించి, సాధన చేసి ఏదో పరిణామానికి చేరుకునే ప్రయత్నం చేసే మనిషి ప్రపంచంలోకి వస్తాడని స్వామీజీ అనుకుని ఉండరు. నేను ఏఆశను పెట్టుకుని మా అమ్మ గర్భంలోకి వచ్చానని నన్ను నేను ప్రశ్నిస్తాను. మీరు ఏ కోరికతో మీ తల్లుల గర్భంలోకి వచ్చారో మీకు తెలుసునా? ఆశతోనే జీవుడు గర్భంలోకి వస్తాడని వాణిలోనైతే రాశారు. నేనైతే ఆశ పడలేదు.

మీరు కూడా ఆశ పెట్టుకుని రాలేదు. మీ అమ్మా నాన్నలు ఆశ పెట్టుకున్నారు. ఆలోచించండి. నీవు నీతల్లి గర్భంలోకి వచ్చినప్పుడు నీవు ఆశపడ్డావా? లేక మీ తల్లిదండ్రులా? ఆశ పడిన వారెవరనే ప్రశ్న ఉదయిస్తుంది. మనం తల్లిదండ్రుల రజ, వీర్యముల నుండి పుట్టాం. తండ్రి ఆశ ఉంది. ఎలాంటి కోరిక తల్లిదండ్రులు కోరారో, వారి రక్తం ఎలా ఉందో అలాగే మనం రూపొందాం. కానీ ప్రస్తుత విజ్ఞానం ఒక పెద్ద పరివర్తన చేసింది. ఇప్పుడు తండ్రి ప్రమేయం లేకుండానే పిల్లలు పుట్టేలా సైన్స్ అభివృద్ధిని సాధించింది. ఒక కన్య పిల్ల తను ఏ పురుషుడినీ దగ్గరికి రానీయలేదనీ అయినా గర్భం వచ్చిందని చెప్పింది. డాక్టర్లు సైతం ఆ అమ్మాయిని పరీక్షించి ఆమె చెప్పేది నిజమేనని నిర్ధారించారు. హనుమంతుని జననం కూడా ఇలాగే జరిగింది. జీసస్ క్రీస్తు కూడా కన్యకే పుట్టాడు. మరియ ఆయన తల్లి. ఆమె కన్య. మనిషి లోపల ఏదో శక్తి ఉంది. అది పెరుగుతుంది వ్యాపిస్తుందనే పరిణామానికి మనం చేరుకున్నాం. పెరిగేది ఏదైతే ఉందో అది మనిషి లోపల ఉన్న తత్వం. పుట్టే వస్తువు ఏమిటనే ప్రశ్న ఉదయిస్తుంది. నేను నా అంతరంలోకి వెళ్తుంటాను. నా లోపల ప్రకాశం ఉంది. ఈ ప్రకాశాన్ని ఎవరు చూడగలుగుతారు? ఎవరైతే తన అంతరంలో తన శరీరాన్ని, తన మనసును విడవగలుగుతారో వారు ఆ ప్రకాశం దాకా వెళ్ళ గలుగుతారు. ప్రకాశ క్రమం ఎక్కడి నుండి వచ్చిందనేది ప్రశ్న. ఆ ప్రకాశం ఏదైతే నా తండ్రి లోపల ఉందో లేక నా తల్లి అంతరంలో ఉందో అది నన్ను పుట్టించింది. నా తల్లిని, తండ్రిని ఏదో మరో ప్రకాశం పుట్టించి ఉంటుంది. ఇదే క్రమం నడుస్తూ వస్తోంది. మరి ఈ ప్రకాశం ఎక్కడి నుండి వస్తోంది? ప్రథమ మానవుడు ఎవరు? అతడు ఎక్కడి నుండి వచ్చాడు? అతనిని ఎవరు పుట్టించారు? ఇదొక ప్రశ్న.దీని జవాబు నా సంతృప్తి కోసం ఏమిటి అంటే... ఎందరో వ్యక్తులు తమ ఊహతో, భావనతో, ఆలోచనా విచారంతో నన్ను ఏర్పరచుకుంటారు. ఎందరో సత్సంగీయులు కళ్ళు మూసుకోవటం వల్లనేగాక తెరిచిన కళ్ళతో జాగ్రదవస్థలో నన్ను రూపొందించుకుంటారు. నా రూపంతో పనులు సాధించుకుంటారు.నేనిక్కడికి వచ్చేటప్పుడు వార్ధా స్టేషన్‌లో ఒక స్త్రీ వచ్చింది.నాకు పది రూపాయలు ఇచ్చి నాచెవిలో "బాబాజీ! ఇవి మీ కోసం" అంది. "బిడ్డా! ఎందుకిస్తున్నావ్" అన్నాను. "మీరు నా అంతర్యామి. మీరు నా పరమాత్మ. నాలుగు రోజులైంది. మీరు నన్ను రక్షించారు."

".... ఎలా?"

"తుఫాను వచ్చింది. జడివాన కురుస్తోంది. అత్తమామలు ఇంట్లో లేరు. నేను చాలా భయపడ్డాను. మీరు సాక్షాత్కరించారు. కుర్చీలో కూర్చున్నారు. "బిడ్డా! చాయ్ తయారు చేసుకురా!" అన్నారు. నేను స్టవ్ వెలిగించాను. టీ కాచి మీకిచ్చాను. మీరు రెండు గంటలున్నారు. తరువాత నా అత్తమామలు వచ్చారు. ఇక నేను వెళ్తానని మీరన్నారు." అని చెప్పింది. నేను అక్కడికి వెళ్లలేదు. మరి దీని వలన ఏం రుజువవుతున్నది? మనిషి లోపల ఒక శక్తి ఉంటుంది. అది తన సంకల్పంతో ఏదో ఆకారాన్ని రూపొందించుకుంటుంది. దానితో పని తీసుకుంటుంది. దీనినే హిందూశాస్త్రాలలో ఛాయా పురుష డంటారు. రాధాస్వామి మతంలో కాలపురుషుడంటారు. ఈ సృష్టిని, ప్రథమ పురుషుడిని సృష్టించిన వారు తన సంకల్ప శక్తితో ప్రథమ పురుషుడైన ఆది మనువును రూపొందించాడనే నిర్ధారణకొచ్చాను. అయస్కాంతం దగ్గర ఒక సూదిని ఉంచు. ఆ సూది దగ్గర మరో సూదిని ఉంచు. రెండవ దానితో మూడవ దానిని అలా వరుసగా ఎన్నింటిని ఉంచినా, సూదులన్నీ అయస్కాం తీకరించ బడతాయి.ఇదే విధంగా సృష్టి సంకల్పమయమైనది. ఎలా ఎలా ఆ సంకల్పం బలహీనమవుతూ పోయిందో ఇక ఆ తరువాత మైథున సృష్టి రూపంలోకి వచ్చింది.ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే స్వామీజీ మహారాజ్ బారహ మాసాలో ఇది చెప్పడు. ఆయనంటారు:-

## ఆషాఢ మాసం

**ప్రథమ ఆషాఢ మాస్ జగ్ ఆయా ।**
**ఆసా ధర్ జీవ్ గర్భ సమాయా ॥**

మొదట కోరికను - ఆశను ఎవరు కోరారు? ఆ ప్రకాశం. భగవంతుని విరాట స్వరూపం ఈ శరీరమేనని హిందూ శాస్త్రం చెబుతోంది. అవ్యాకృత రూపం దాని మనసు. హిరణ్యగర్భం దాని ఆత్మ. మన రక్త బిందువులో కోట్లాది కీటాణువులలో ఒక కణం స్థితి ఎలా ఉంటుందో ఈ ప్రపంచంలో మనస్థితి కూడా అలాగే ఉంటుంది. ప్రస్తుత కాలంలో కొందరు వేదాంతులు తమ మేధస్సుతో బ్రహ్మ అవుతారు. మేం బ్రహ్మలం. పరిమిత పరిధి బ్రహ్మలం అని తమ ప్రపంచాన్ని ఒక పరిధిలో ఏర్పరుచుకుంటారు. ప్రపంచాన్ని తయారుచేసే శక్తి ఏదో ఉంది. అదే పెద్ద యజమాని.

ఆ యజమాని కోరికతో, ఆశ వలన మనం ఇక్కడికి వస్తాం. అందరికంటే ముందుగా కోరిక కోరినదెవరు? ఆ కాలపురుషుడు. అందుకే సంతుల మార్గంలో ఈ సృష్టిని ఉత్పన్నం చేసే వారి పేరు 'కాలుడని' పెట్టారు. సంతులు ఆయన్ని నిర్దయుడంటారు. ఒకప్పుడు నేనీ వాణిని చదివేవాణ్ణి. నా చిత్తం గాయం పడేది. నేను నా సమస్త జీవితాన్ని ఈ అన్వేషణలోనే పోగొట్టుకున్నాను. ఎలా అంటే రాధాస్వామి మతంలోని ఈ శిక్షణ, బోధన ఏమిటా అనే విషయాన్ని అర్థం చేసుకోవడానికి సమయం వినియోగించాను. స్వామీజీ మహారాజ్, కబీర్ సాహెబ్‌లు చెప్పినదంతా పదహారణాల సత్యమేననే నిర్థారణకు వచ్చాను. నలుగురు పిల్లల్ని కంటాం. ఈ పిల్లలు పెద్దవారై ఎలాంటి కష్టాలు పడతారోనని ఎపుడైనా ఆలోచిస్తామా? ఏయే దుర్ఘటనలను ఎదుర్కొంటారో ఊహించగలమా? మీ ప్రెసిడెంట్ గారి బంధువున్నారు. అతనికి గుదా లేదు. కడుపులోకి ఒక గొట్టం ఏర్పాటు చేశారు. దీని ద్వారా మలమూత్రాలు బయటకు పోతాయి. ఇది కాలుని సృష్టి. మనమైతే జనన మరణాల నుండి తప్పించుకోవాలని అనుకోం కానీ పిల్లల్ని కంటుంటాం. ఈ దృష్టితో తల్లి దండ్రులు అత్యాచారపరులు కారా? మన సంతోషం కోసం పిల్లల్ని కంటాం. వారు తమ యువావస్థలో సుఖంగా ఉండనీ, దుఃఖపడనీ దీని గురించి చింతించం. ఇదే విధంగా ఈ కాలపురుషుడు కూడా ఈ సృష్టిని సృష్టిస్తూ ఉంటాడు. నీవు చనిపోతావా, బతుకుతావా అని అతడు పట్టించుకోడు. నీవు దుఃఖపడతావు లేదా సుఖం పొందుతావు. నీకు ఏం ఎదురవుతోంది?

ఈ ఆశ, కోరిక ఎక్కడి నుండి వచ్చింది? (creator of the world) ఆ కాల పురుషుడి నుండి! అతనే బాధ్యుడు. సృష్టిని విరచించే కాలుడు మనలాగే చాలా నిర్దయుడు. నా మనవరాలుంది. పుట్టిన నుండీ ఆమెను హృదయరోగం పీడిస్తోంది. నా కొడుకు కోడలు, "నాన్నగారూ! ఏం చేయాలి?" అంటుంటారు. నేను నవ్వేస్తాను. ఏం చేయాలి? కాలచక్రం తిరుగుతూ ఉంటుంది. మనం వృద్ధులమవుతాం. కానీ ఇంకా కోరికలు కోరుతుంటాం. లాలసతో ఉంటాం. నాకు మనవుడు పుట్టాలి. మనవరాలు పుట్టాలి అని అనుకుంటాం. వాళ్ళకు ఏ పరిస్థితి ఎదురవుతుందో ఆలోచించం. కరీంనగర్ నుంచి వెంకటయ్య వచ్చాడు. అతని కొడుకుకు మోటర్ నడిపే టప్పుడు ఫిట్ వచ్చిందట. అతను రక్షింపబడ్డాడు. ఇప్పుడతడిని మద్రాసుకు

తీసుకువెళ్లారు. మరి ఈ ప్రపంచం ఏమిటి? ఆశచక్రంలో పరిభ్రమిస్తోంది. కానీ ఈ కోరిక మనది కాదు. ఈ ఆశ, కోరిక క్రమం ప్రపంచాన్ని సృష్టించినవాడి నుండి వస్తోంది. ఈ చరణంలో రాశారు –

**ఆస్ ఆడ్ లే జీవ భులాయా । ఘర్ కో భూల్, దుఃఖ అతి పాయా ॥**
**కర్మ వేగ్ నే బాహర్ డాలా । మాయా కీన్‌హా బహు జంజాలా ॥**

పిల్లవాడు పుట్టినప్పుడు అతనికి స్పృహ వచ్చింది. మాయ వచ్చింది. మాయా అని బుద్ధిని అంటారు. దాతాదయాల్ వేలాది పుస్తకాలు రాశాడు. 'మాయా'కు వ్యాఖ్య బుద్ధి అన్నారు ఆయన. అధిక బుద్ధి అధిక అశాంతి(More the intellect more the misery) అన్నారు. బుద్ధి ఎంత తీక్షణమవుతుంటుందో మనిషి అంత సుమార్గం పైకి వెళ్తాడు, కుమార్గంపైనా వెళ్తాడు. ఈ బుద్ధే మనలను విముక్తం చేస్తుంది. ఈ బుద్ధే మనలను ముంచివేస్తుంది. ఈ బుద్ధి ఎవరైనా పూర్ణ పురుషుని సాంగత్యంలోకి, సత్సంగంలోకి వెళ్తే ఉద్ధారం చేస్తుంది. ఇదే బుద్ధి శరీరంతో నిర్బంధం చేస్తుంది. మాయయే బంధనంలో పడదోస్తుంది. కనుకనే సంతుల మహిమ, గొప్పదనం ఉన్నాయి. వారు మనిషి బుద్ధిని, నిర్మలం చేస్తారు. సన్మార్గంలో పెడతారు. పిల్లవాడు ప్రపంచంలోకి వస్తాడు. వచ్చి ఏం చేస్తాడు?

**కర్మ వేగ్ నే బాహర్ డాలా । మాయా కీన్హా బహు జంజాలా ।**
**బాల్ అవస్థా అతి దుఃఖ్ పావే । వేదన్ భారీ నిత్ సతావే ॥**

**ముఖ్ బోలే నసైన్ చలావే । కాహూ దుఃఖ్ అపనా న బతావే ।**
**దుఃఖ్ మే రోవే అతి చిల్లావే । మాత్ పితా బుధి కామ న అవే ।**

**దుఃఖ్ కుఛ్ హై ఔషధి కుఛ్ కరి హై । ఉలట్ పులట్ సంతాపై దే హైం ।**
**బాలాపన్ అతి దుఃఖ్ మే బీతా । భయీ కిశోర్ ఖేల్ మతి లీతా ।**

**మాత్ పితా చాన్‌హే పఢవానా । యహ రహే నిస్‌దిన్ ఖేల్ దీవానా ।**
**మార్ పీట్ పితు మాత్ ఘనేరీ । యహ భీ దుఃఖ కీ భారీ ఢేరీ ॥**

**యహ భీ దుఃఖ్ కుఛ్ గఫలత్ బీతే । సుఖ్ న పాయా రహే అబ రీతే ॥**
**తరుణ అవస్థా ఆవన్ లాగీ । మన్ తరంగ్ అబ ఛిన్ ఛిన్ జాగీ ।**

**చాహ ఉఠీ తబ్ కరీ సగాయీ । బ్యాహ హువా ఘర్ నారీ ఆయీ ।**
**నారి దేఖ మన్ అతి హర్షానా । బేడీ భారీ సో నహిం జానా ।**

**మాత్ పితా కా హక్ సబ్ భూలే । దిన్ అవుర్ రాత్ నారి సంగ్ ఝూలే ।**
**ఘటతీ చలీ లగన్ పితు మాతా । నారా పుత్ర సంగ్ మన్ అతి రాతా ।**

ఇవాళ రేపటి పిల్లల పరిస్థితి చూస్తున్నామా లేదా? మన స్థితి కూడా మనం చూస్తున్నాం. పెళ్లయిన వాళ్లు తల్లిదండ్రుల అర్హతను, అధికారాన్ని మరిచిపోతారు.

**ఫికర్** పడా ఉద్యమ కా జబ హీ । దర్ దర్ భర్ మే దుఃఖ అతి సహహీ ।
**స్వాన్** సమాన్ కరీ గతి అపనీ । ధన్ కా సుమిరణ ధన్ కీ జపనీ ॥

**ధన్** పాయా తో హువా అనందా। ఆన్ మిలతే పడా దుఃఖ కా ఫందా।
**గృహ** కా రజ్ అబ నిత్త్ సతావేఁ। కుల్ అవుర్ జాతి బహుత్ భర్భారై॥

**సబ** కో బోఝ్ భార్ సర్ లీన్హా। అబ తడ్పే జస్ జల్ బిన్ మీనా ।
**మూరఖ్** నే యహ భార్ ఉఠాయా। అబ దుఃఖన్ సే బహు ఘబరాయా॥

**భరమత్** ఫిరే సుఖ్ కే కారణ్। సుఖ నహిఁ మిలా హువా దుఃఖ దారున్।
**కీయే** అపనే కో బహు పఛతావే। పర్ అబ కఛూ పేశ్ నహిఁ జావే ॥

**కల్** కలేశ్ బహు వర్షన్ లాగే। వర్షా ఋతు ఆషాఢ అబ లాగే ।
**మోర** పపీహా భర్మ త్రాస్ కే। రోగ సోగ్ దుఃఖ మోహ ఆస్ కే ॥

**బోలన్** లాగే చహుఁ దిస్ ఘేరీ। ఉమడీ ఘటా మానీ రాత్ అంధేరీ ।
**భక్తి** చంద్రమా సూరజ్ జ్ఞానా। ఛిప్ గయే దోనోఁ ఘోర్ సమానా ॥

**అజ్ఞాన** అంధేరా అతి ఘట్ ఛాయా। లోక్ గయా పరలోక్ గఁవాయా ।
**యహ** భీ బీతే దుఃఖ మే సబ దిన్। వృద్ధ అవస్థా ఆయీ ఛిన్ ఛిన్ ॥

ఇదీ మన జీవన దశ. మనకు ఎక్కడా సుఖశాంతులు లభించలేదు. ఇదే విధంగా మన వృద్ధావస్థ వచ్చేస్తుంది.

## దోహా

వృద్ధాయీ బాదల్ ఉమండ్, ఘేర్ లియా తన్ ఖండ్ ।
లోభ నదీ బాఢన్ లగీ, తృష్ణా అతి పరచండ్ ॥

బుద్ధి హీన్ బల్ ఛీన్ హోయ్, వర్షా తన్ సే హోత్ ।
నైన్ నీర్ ముఖ్ నాసికా, బహన్ లగే జస్ పోత్ ॥

వార్ధక్యం వచ్చాక శరీరం దుర్బలం అవుతుంది. ఇక ఏమవుతుంది? శ్రావణ మాసం వస్తుంది.

## శ్రావణ మాసం

**సావన్ ఆయా మాస్ దూసరా - సాస్ మరీ ఘర్ ఆయా ససురా ॥**

సాస్ అత్త చనిపోయింది. ససురా అనగా మామ ఇంటికి వచ్చాడు. సాస్ శారీరక శక్తి (Physical strength) పేరు. శక్తి దుర్బలమైనప్పుడు మన మనసు లోపల ఉన్నది అనగా నిష్క్రియ మనస్సు (Sub-consious mind) స్ఫురిస్తుంది. నీ మనసులో ఏఏ గుప్త కోరికలు, వాసనలు ఉన్నాయో అవి పదేపదే పుడతాయి. కర్మేంద్రియాలు బలవంతమై ఉన్నప్పుడు నీవు నీ విచారాలను వశంలో ఉంచుకోగలుగుతావు. ఈ కర్మేంద్రియాలు దుర్బలమైపోగా ఇక మనసు లోపలఉన్నదంతా అనగా నిష్క్రియ మనసు (Sub-consious mind) లో ఉన్నదంతా మళ్ళీ పుడుతుంది. ఇక రకరకాల ఆలోచనలు వస్తుంటాయి. ఎవరైనా హత్య చేసి, కన్నం వేస్తే పోలీసులు పట్టుకుని తెచ్చినప్పుడు అతడు నిజాన్ని ఏమీ చెప్పడు. అప్పుడు అతడిని పోలీసులు నిద్రపోనివ్వరు. మేల్కొలుపుతుంటారు. మేల్కొని ఉండటం వలన అతని శారీరక అవయవాలు బలహీనమవుతాయి. ఇక అతడు తను చేసినదంతా చెప్పేస్తుంటాడు. నా అభిప్రాయం అర్థమైందనుకుంటాను. ఇప్పుడు నేను వృద్ధుడనయ్యాను. మిమ్మల్ని అనటం ఎందుకు? నేను నడిపిన రైళ్లు, తార్‌లలో నా స్వార్థం లేకపోయినా అవి నాకు స్వప్నంలో వస్తుంటాయి. నేను ఎంతటి పరమ సంత్‌ననిపించుకున్నా, ప్రపంచాన్ని మోసగించిపోయినా, ఎంత తలపై టోపీ పెట్టుకొని, గడ్డం పెంచుకొని ఒక ఫాషన్ చేసినా నా ఆత్మ నా నిజమైన సాక్షి అవుతుంది. అందుకే ఎవరైనా తన మనసు ఎలా ఉందో తెలుసుకోవాలనుకుంటే వారు స్వప్నాలను పరిశీలించుకోవాలి. సమాధి సమయంలో కూడా ఏ విచారాలు నీ అంతరంలో వస్తుంటాయో వాటిపై విచారణ చేయాలి. అప్పుడు నీ అసలు స్థితి తెలిసిపోతుంది. శరీరం బలహీనమైనప్పుడు, మరణించే సమయంలో లేక బలహీన స్థితిలో నీ మనసు ఎదుటికి వస్తుంది. కళ్ళకు కట్టినట్లు అంతా నీ ఎదుట కనిపిస్తుంటుంది.

**కాలీ ఘటా శ్యామ్ మన్ హూవా ।**
**శ్యామ్ కుంజ్ మే యహ మన్ మూవా ॥**

నేనొక భాగ్యశాలిని. అదృష్టవంతుడిని. నాకు నా జీవనంలో ఒక వ్యక్తి కలిశాడు. అతని నడవడి జీవన విధానం, మానసిక స్థితి బహుశా నా కంటే

బాగా ఉండి ఉంటుంది. ఆయనే చంద్రా కాంతయ్య. అతడు గడిపిన జీవనం మృత్యు సమయం ఈర్ష్య కలిగిస్తాయి. నేనూ అలాగే చనిపోతే బాగుండుననిపిస్తుంది. ఎందుకంటే అతడు జీవితమంతా ప్రేమ, భక్తి, జపం, పరమార్థం వంటివన్నీ చేశాడు. అతని అంత్య సమయం వచ్చినప్పుడు అతని అంతరంలో ఇన్నాళ్ళు అతడు ఆలోచించినవే స్ఫురించాయి. జీవితంలో ఎలాంటి అలవాట్లు చేసి ఉంచుకుంటే అంత్యసమయంలో అవే ప్రాప్తిస్తాయి.

**గరజే బాదల్ చమ్‌కే బిజ్‌లీ । మనసా మోడీ ఆసా బదలీ ॥**
**సురత్ నిరత్ కీ ఝుడియాఁ లాగీ । ధున్ అనంత్ శబ్దన్ సే చాలీ ॥**

**వృద్ధ అవస్థా చేతన్ లాగీ । కాల్ ఆయ సబ్ సిర్ పర్ గాజీ ॥**
**జమపుర్ సే అబ్ సత్ గురు రాఖే ౘ। బహుతక్ జీవ్ మౌత్ ఘర్ తాకే॥**

నువ్వు బాబాఫకీర్‌నో, మహర్షి శివ్‌నో లేక భాయిజీనో గురువుగా చేసుకోవటం గురుధారణ కాదు - గురుధారణ అంటే గురువు చెప్పిన దాన్ని ఆచరించాలి. అలా ఆచరిస్తే మనిషి మరణించేటప్పుడు ఆ వచనాలు నీకు సహాయపడతాయి. నాకు నా జీవనంలో దీని అనుభవం అయింది. అమృతసర్‌కు వెళ్లాను. అక్కడ హజారీ సింహ అనే ఒక వ్యక్తి ఉన్నాడు. అతని చిన్నాయన గుదాపైన పుండు అయింది. అతడు ఓ గ్రామంలో ఉండేవాడు. డాక్టర్‌ను పిలిపించారు. చాలా నొప్పి కలిగేది. డాక్టర్ పరీక్షించి శస్త్రచికిత్స అవసరం అన్నాడు. చిన్నాయన భయంగా, "అమ్మో చచ్చిపోతాను" అని వెనుకంజ వేశాడు. డాక్టర్ విన్లేదు. శస్త్రచికిత్స జరిగింది. రెండు గంటల వరకు చిన్నాయన స్పృహలో లేడు. స్పృహవచ్చాక అతడు హజారీ సింహకు ఇలా చెప్పాడు. "ఇద్దరు వ్యక్తులు వచ్చారు. నా సూక్ష్మ శరీరాన్ని చేతుల్లో పట్టుకొని ఆకాశంలోకి ఎగిరిపోయారు. అంగుష్ఠ మాత్రం సైజులో అక్కడ అనేక సూక్ష్మశరీరాలు పడిఉన్నాయి. అక్కడ ఒక నల్లని స్త్రీ కూర్చుని ఉంది. ఆమె నోటి నుంచి మంటలు వెలువడుతున్నాయి. ఆమె ఆ అగ్నితో ఈ శరీరాలను తినేస్తోంది. నేను ఆమెతో "నన్ను నీవు తినేస్తావు. కానీ నేను చావడానికి ముందుగా ఒక వ్యక్తిని కలవాలనుకుంటున్నాను. కలుసుకోనివ్వు" అన్నాను. ఆమె ససేమిరా వీల్లేదంది. "ఎందుకు కలుసుకోకూడదు? మనిషికి ఉరిశిక్ష వేసినప్పుడు సైతం, ఎవరినైనా కలుసుకోవాలని ఉంటే కలుసుకోమని

చెబుతారు." అని నేను ప్రశ్నించాను. ఏమనుకుందో గానీ ఆ స్త్రీ "ఎవరిని పిలవాలనుకుంటున్నావ్" అని అడిగింది. "హజారీ సింహను పిలుచుకురా" అన్నాను. నువ్వు వచ్చావు. "నా స్థితి ఇలా ఉంది" అని నేను బాధ పడగా, నువ్వు "నేను బాబాజీని పిలుస్తాను." అన్నావు. అప్పుడు అక్కడ బాబాజీ రూపం ప్రగటమైంది. "నీవు ఇతడిని పట్టుకోలేవు" అని స్త్రీతో చెప్పి నన్ను ఆయన విసిరేశాడు. అప్పుడు నాకు స్పృహ వచ్చింది" అని చెప్పాడట.

మనిషి మరణించినప్పుడు అతని మనసు ఆలోచనా విచారాలు అతని నిష్క్రియ మనసులో (Sub-consious mind)లో పుడుతాయి. అతడు చెప్పినట్లుగా అతని వద్దకు బాబా ఫకీర్ పోలేదు. హజారీ సింహ పోలేదు. మరెవరూ పోలేదు. మా అమ్మ నాతో ఇలా చెబుతుండేది. "నువ్వు పుట్టక ముందు నేను చనిపోయాను. శరీరంపై గుడ్డకప్పి చితిపై పెట్టారు. తరువాత నాకు స్పృహ వచ్చింది. స్పృహ రాక ముందు నేను ముందుకు వెళ్ళాను. ఒక వృద్ధ స్త్రీ కూర్చుని కనిపించింది. నన్ను చూసి నేను చెప్పిన పార్వతి ఈమె కాదు. మరొక పార్వతి. ఫలానా పార్వతి. ఆమెను తీసుకురా అని ఎవరికో చెప్పిందామె. తరువాత నాకు ఒక మొక్కజొన్నరొట్టె, సరసొంల కూర తినడానికి ఇచ్చారు. తరువాత ఆ వృద్ధస్త్రీ "వెళ్ళుబిడ్డా! ఇంకా నీవు చాలారోజులు జీవించాల్సి ఉంది" అందట.

ఆ తరువాత తనకు ఇహలోక స్పృహ వచ్చిందని మా అమ్మ చెబుతుండేది. ఇలాంటి సంఘటనలు అనేకం ఉన్నాయి. ఎలాంటెలాంటి విచారాలు నీవైతె అలాంటి సంస్కారాలు నిష్క్రియమనసు (Sub-consious mind)లో ఉంటాయో మరణించేటప్పుడు అలాంటి రకం విచారాలు దృశ్యాలు నీ ఎదుటికి వస్తుంటాయి. బయటి నుండి బాబా ఫకీర్ రాడు. రాముడు రాడు. కృష్ణుడు రాడు. దేవుడు, దేవి రారు. ఈ మనసు, దీనిలో చెలరేగే ఆలోచనలు, విచారాలు అన్నీమాయ. మనిషిలోపల చెలరేగే ఆలోచనలు, భావనలు, విచారాలు అన్నీ మాయలనే విశ్వాసం కలిగినప్పుడు నీ మనసులో భయాన కమైన, మంచి చెడు విచారాలు వచ్చే దృశ్యాలతో నీవు రక్షించబడతావు. యమరాజపురి నమూనా ఇది. ధర్మరాజపురి నమూనా చిత్రం ఇది. ఎవరి కైనా దేవతలు వస్తే రాముడో, గురువో వస్తే అది ధర్మరాజపురి. ఇంకెవరికైనా జనన మరణాల విచారాలు వస్తే ఇది యమరాజపురి. నా ప్రేమ దాతాదయాల్

శరీరంతో ఉండేది. నేను సర్వాధారుడైన పరమాత్మను దాతాదయాల్ రూపంలో కొలిచేవాడిని. నా ఈ ఆలోచనను, విచారాన్ని, భావాన్ని తొలగించేటందుకు నాకీ పని ఇవ్వబడింది. నేను గురువును కాను. మహాత్ముణ్ణి కాను. దాతా దయాల్ నాకు ఈ పనిని అప్పగించి, "నీకు పని ఇస్తాను. నీవు ఎవరి నౌకనూ దాటిస్తాననుకోకు. రాధాస్వామి దయాలుని దర్శనం నీకు సత్సంగీయుల రూపంలో అవుతుంది" అని అన్నాడు. ఇప్పుడు నా గురువు ఎవరు? మీరే నా గురువులు. బాబా! నీవు మా అంతరంలోకొచ్చావనీ మా సురత్‌లు అధిరోహింపచేశావనీ, మరణసమయంలో వెంట తీసుకువెళ్ళావనీ, పుత్రుడినిచ్చావనీ చెప్పేవారంతా నా గురువులే. ఎందుకంటే నాకు నమ్మకం ఏర్పడింది. నేను అక్కడ లేను. వాళ్ళకు ఈ పనులు, సహాయాలు చేయలేదు. ఇలాంటి దృశ్యాలు రావటం, విచారాలు రావటం అంతా మాయేననే విశ్వాసం నాకు కలిగింది. మీ తప్పు మరేమీ కాదు. దాని జ్ఞానం కలగనందువల్ల మనమంతా ఈ భ్రమలోకొచ్చాం. దాని పరిణామం ఏమైందంటే మానవజాతి విభిన్న జాతులలో, విభిన్న ధర్మ-మత సంప్రదాయాలలో, విభిన్న గద్దెలలోకి విభజింపబడింది. "వాస్తవానికి మనం ఏమిటి? ఎవరం' అనే జ్ఞానం మనకు లేదు.

**కాల్ ఘటా అబ్ ఆకర్ ఛాయీ। ధారా మౌత్ అధిక్ బర్‌సాయీ॥**
**జీవ అనేక రహేఁ ఘబరాయీ। కాయా గఢ ఇన్ దీన్హ ఢవాయీ॥**

**జమపుర జాయ్ జీవ పఛతావే। జమ్ కే దూత్ తిన్ బహుత్ సతావే॥**
**నానా కష్ట దేయ పల్ పల్ మే। ఫిర్ ఫాంసీ డాలే గలేఁ గల్॥**

ఉరివేయటం తప్పు అని మీరనవచ్చు. కానీ సరైనదేనంటాన్నేను. మీరు మీ స్వప్నాలను గురించి ఆలోచించండి. ఎన్నోసార్లు స్వప్నాలొస్తాయి. కలలో పాము కరుస్తుంది. బావిలోపడటం జరుగుతుంది. చాలామంది నిద్రలో, కలలో పలవరిస్తుంటారు. అరుస్తుంటారు. వారికి భయమవుతుంది. కొందరికి సంతోషం కలుగుతుంది. ఇదంతా సూక్ష్మశరీరం, మనసు ఆటే! మనసు లీలే! గురుభక్తి లేక సత్సంగం వలన ఈ జ్ఞానం అతనికి కలగకుంటే, మనసుపై అదుపు కలగదు. మనసు నియంత్రణలోకి రాదు. ఈ ఆటలను, లీలలను మాయారూపం అని అతడు అర్థం చేసుకోనంతవరకు మనసు స్థితి అనగా సుఖదుఃఖాలనుభవించటం, శరీరత్యాగం తరువాత లేక స్వప్నావస్థలో లేక అభ్యాసంలో సమాప్తం కాదు.

చాలామంది నా దగ్గరికి వస్తుంటారు. అభ్యాసం చేస్తూ భయపడతారు. నా భార్యకు నామం లభించింది. ఒక సంవత్సరంపాటు ఆమె అభ్యాసం చేసింది. ఆమె భయపడేది. స్వప్నంలో పలవరించేది. నేను దాతాదయాల్‌కు ఉత్తరం రాశాను. "ఆమె గత కర్మలు అలా ఉన్నాయి. అభ్యాసం చేయవద్దని చెప్పు. ఆమె నీ సాంగత్యంలో ఉంటుంది" అని ఆయన జవాబు రాశారు. దీని పరిణామం బాగానే అయిందని నేననుకుంటున్నాను. భగవంతుని విషయం భగవంతునికే తెలుసు. మీరు సత్సంగంలోకి వచ్చారు. సత్సంగంలో రాధాస్వామి మతాన్ని ప్రస్తావిస్తున్నాను. రాధాస్వామి మతం చెబుతుంది. – "నీవు నీ ఇంటికి వెళ్లు" ఆషాఢ మాసంలోని ప్రథమ చరణం :-

**ప్రథమ ఆషాఢ మాస్ జగ్ ఛాయా । ఆసా ధర్ జీవ గర్భ సమాయా ॥**
**ఆస్ ఆడ్ లే జీవ భరమాయా । ఘర్ కో భూల్ దుఖ్ అతి పాయా ॥**

మన ఇల్లు ఏది? అనే ప్రశ్న ఉదయిస్తుంది. కబీర్ 'ఉత్తర దిశ' అన్నాడు. నేను అక్కడ నిలువలేను. అంతరంలో పడిపోతుంటాను. నాకు మీ కారణంగా నా ఇంటి చిరునామా తెలిసింది. ఎలా? నేను రూపాలను చూసేవాడిని. ఒకప్పుడు రాముడొచ్చాడు. దాతాదయాల్ వచ్చాడు. మరోసారి మరో దృశ్యం వచ్చింది. నేను వాటిని సత్యం అనుకునే వాడిని. కానీ మీ అనుభవాలు విన్నాను. నా అంతరంలో ఏ ఆట, లీల జరిగేదో దానిని చూసే వాడిని. ప్రేమ, భక్తి, యోగం, జ్ఞానం, విచారం ఇవన్నీ మాయా దృశ్యాలేనని తెలిసింది.

దక్షిణాచార్య ! ఏ పని దాతాదయాల్ నాకు బోధ చేయలేకపోయాడో అనగా నా తలలో కూర్చోబెట్టలేకపోయాడో దానిని నేను మీ వలన ప్రాప్తించుకున్నాను.

**శిష్య నవే గురు దేవ కో, యహ జానే సబ కోయ్ ।**
**గురు నవే జబ శిష్యకో , బిర్‌లా జానే కోయ్ ॥**

స్వామీజీ మహారాజ్ శిష్యుడు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్. ఒకసారి కొందరు శిష్యులు స్వామీజీ మహారాజ్‌తో, "మహారాజ్ ఈ సాలిగ్‌రామ్ మీకు గొప్ప శిష్యుడు. మీకు మహాభక్తుడు" అని చెప్పారు. దానికి జవాబుగా స్వామీజీ మహారాజ్, "ఏం తెలుసు? సాలిగ్‌రాం నా గురువో లేక నేను

**అ**తనికి గురువునో" అన్నాడు. ఈ గురువు - శిష్యుడు అనేవి ఆపేక్షిక **శ**బ్దాలు. ఈ మాట అర్థం చేసుకోదగినది. గురువు నామం జ్ఞానానిది. **అ**నుభవానిది, సారతత్వానిది. ఈ ఆట, లీల రీతి రివాజులది, వ్యవహారి **క**మైనది. నేను మొదట్లో లాహోర్‌కు వెళ్ళే వాడిని. నలుగురి మధ్యలో **కూ**ర్చునే వాడిని. దాతా దయాల్ నన్ను ఇతరులకు చూపిస్తూ , "చూడండి! **ఇ**తడు ఫకీర్. నన్ను తరింప చేయడానికి వచ్చాడు." అనేవాడు. అప్పుడు నేను ఆయన ఇలా ఊరికే సరదాకు అంటున్నాడనుకునే వాణ్ణి. ఆయన పూర్తిగా వాస్తవం చెప్పేవారని ఇప్పుడర్థమైంది. పుట్టుకతోనే ఏ మనిషీ అన్నీ నేర్చుకుని రాదు. ఎవరైనా కానీ! అతని మనసు పైపడిన బాహ్య ప్రభావం **అ**తని బుద్ధిని, అర్థం చేసుకునే తత్వాన్ని యోగ్యంగా తయారు చేస్తుంది.

నేను పైన వర్ణించిన ఆ ఇల్లు లేక లోకం ఏమిటి?

**ఉత్తర్** దిశా పథ అగమ  అగోచర అధర్ అంగ్ ఏక్ దేశ్ హో ।
**చల్** హో సజన్ వో దేశ్ అమర్ హై జహా c హంసన్ కో బాస్ హో ।

**అవే** జాయ మరే నా కబహుం రహే పురుష కే పాస్ హో ।
**అ**లస మోహ ఏకౌ నహిం వ్యాపే, సుపనే సూరత్ జాస్ హో ॥

ఇదీ దేశం! ఎప్పుడు చేరతావు అక్కడికి? పాత సత్సంగీలకు చెబుతాను. నాపైన బాధ్యత ఉంది. ఏం బాధ్యత?

**తూతో** ఆయా నర దేహీ మే ధర్ ఫకీర్ కా భేషా ।
**దుఃఖీ** జీవ కో అంగ్ లగకర్ లేజా గురు కే దేశా ॥

**తీన్** తాప సే జీవ దుఃఖీ హై, నిబల అబల అజ్ఞానీ ।
**తే**రా కామ్ దయా కా, భాయీ, నామ్ దాన్ దే దానీ ॥

నీవు భక్తుడవు. నీ ఇంటికి వెళ్లగోరితే కేవలం శబ్దం, ప్రకాశాన్ని నీ ఇష్టంగా, ఆదర్శంగా మార్చుకో. ఆదర్శంగా పెట్టుకో. జీవితమంతా దాతా దయాల్ ముఖం, కళ్ళు, మస్తకం వెనుక పడి ఉండకు. గురువు దేశం మాయకంటే పై స్థానంలోది. మాయకు అతీతమైనది. రూపులు, రంగులు, రేఖలకు అతీతమైనది. మనసు, బుద్ధి కంటే అతీతమైనది. నీవు రూపు రంగు రేఖలను విడిచిపెట్టినపుడే అక్కడికి వెళ్ళగలుగుతావు. ఎప్పటి వరకు నీవు బాబే ఫకీర్ కళ్ళు, ముక్కు, తల వెనుక పడి ఉంటావో నీవు భవసాగరాన్ని

దాటిపోజాలవు. ఆ ఇంటి చిరునామా ఇవ్వడానికే నాకు ఈ పని ఇవ్వబడింది. పదమ్ సింహ్, జగన్నాథ్, శంకర్ సింగ్, భాయీ నందూసింగ్ మొదలైన వారు దాతాదయాల్ దగ్గర దీక్షితులైన వారికి చెప్పి పోతున్నాను - ఈ జీవనంలో మీ అంతరంలో శబ్దం, ప్రకాశాలను ప్రకటింపచేసుకొనండి. వాటిని సాక్షాత్కరింపచేసుకొనండి. మరణ సమయంలో నీకు దాతా దయాల్ ముఖమైనా కనిపించినా, బాబా ఫకీర్ తీసుకువెళ్ళడానికి వచ్చినా ఈ చక్రం నుండి బయట పడలేవు. దీనికి రుజువేమిటని నీవు అడగవచ్చు. ఒకటి నా అనుభవం. రెండవది హుజూర్ మహారాజ్ రాయ్‌సాలిగ్‌రామ్ సాహబ్ వాణి ఉంది. ఆయన స్పష్టంగా రాశారు. అంత్య సమయంలో ఫిలిం తిరుగుతుంది. నామదానం ఇచ్చిన గురువు వచ్చి తీసుకువెళ్తాడు. శబ్దం కూడా వినిపిస్తాడు. కొంతకాలం వరకు పై లోకాలలో ఉన్న తరువాత ఎవరైనా ఆయా సమయపు సంత్ సద్గురు వక్త్ ప్రపంచంలో అవతరిస్తే అప్పుడు మానవ శరీరం లభిస్తుంది. మంచి గర్భంలోకి వస్తాడు. మంచి ఇంట్లో జన్మిస్తాడు. ఇక మిగిలిన సాధనను సంపాదించుకోవడానికి సంత్ సద్గురు వక్త్ సత్సంగం శ్రవణం చేయవలసి ఉంటుంది. గురువు కేవలం శబ్ద స్వరూపి. లోకులు నా పాదాలను పూజిస్తారు. ఈ పాదాలలో ఏం ఉంది? రాధాస్వామి మతం వాణిలో హుజూర్ మహారాజ్ రాధాస్వామి దయాలుడు కేవలం శబ్దస్వరూపుడని స్పష్టంగా రాశారు. ఆయన చరణాలే ప్రకాశం. హిందూ శాస్త్రం కూడా ఇలాగే చెబుతుంది. పారబ్రహ్మ దేశం, శబ్దం బ్రహ్మ దేశం. గరుడ పురాణాన్ని చదవండి. పార బ్రహ్మదేశం, శబ్ద బ్రహ్మదేశం దాకా నీవు వెళ్ళకుంటే నీవు నీ ఇంటికి వెళ్ళజాలవు. అవి ఎన్ని శ్రేణులున్నాయో ఈ బారహ మాసాలో ఆ అసలైన ఇల్లు, జీవత్వముల మధ్య ఆలోచనా విచారాలు ఇవ్వబడ్డాయి. నేను సత్సంగమిస్తున్నాను. కానీ ప్రజలు ఏం కోరతారు?

**కోయీ ఆవే బేటా మాంగే, యహీ గుసాయి యాఁ దీజేజీ ।**
**కోయీ కరావే బ్యాహ సగాయీ, భేంట్ రుపయ్యా లీజే జీ ॥**

**కహత్ కబీర్ సునో భాయీ సాధో, అంధోఁ కో క్యా కీజే జీ ॥**

నేను ఉన్నతస్థాయిలోని విషయాలను చెబుతున్నాను. ప్రాపంచికులకు మరొక మార్గం ఉంది. మనిషి శరీరం నుండి ప్రాణం పోయినపుడు జ్ఞానం

లేకుంటే అతని సూక్ష్మశరీరముకు తన కర్మలననుసరించి-ఒకవేళ అతని కర్మలు మురికివైతే దృశ్యాలు కూడా చెడ్డవి కనిపిస్తాయి. ఒకవేళ కర్మలు మంచివైతే మంచి దృశ్యాలు కనిపిస్తాయి.

**పీవో హంస అమృత సుఖ ధారా, బిన్ సురహీ కే దూధ్ హో ।**
**సంశయ యోగ్ కభూ నహిఁ మన్ మే, బిన్‌ముక్తా గున్ సూఝ్ హో ॥**

ఇదిగాక ఉపాయాలు ఇంకా ఉన్నాయి. దాని ప్రమాణం నా దగ్గర లేదు. నీవు అభ్యాసం చేయకపోతే లేక ఈ జీవనంలో అభ్యాసం చేయజాలకుంటే ఎవరిని నీవు గురువుగా ధారణ చేసుకున్నావో వారిని మహర్షి శివవ్రత్ లాల్ అనుకోకు. అతణ్ణి నందూభాయీ అనుకోకు. అతడిని ఫకీర్‌చంద్ అనుకోకు. ఆయన్ని సత్పురుష, పరమతత్వ, అకాల పురుషుడని, అనామీ పురుషుడనీ, రాధాస్వామీ దయాలుని రూపమని భావించు. ఆ స్థితిని పొందగలవు. అదెలా? ఒక అందమైన స్త్రీ ఉంది. ఆమెను ఒకరు తల్లి అనుకుంటారు. వారి భావన ఆమె పట్ల ఒకలా ఉంటుంది. ఆమె భర్త భావం మరొకలా ఉంటుంది. ఇంకొకరు ఆమెను సోదరి అనుకుంటారు. వారి భావం వేరొక తరహాలో ఉంటుంది. అలాగే నువ్వు గురువును ఏ రూపంలోనైనా ఆరాధించు. ఆయన అకాల పురుషుడనే విశ్వాసం గురు స్వరూపంపై సంపూర్ణంగా ఉండాలి. మరోపద్ధతి కూడా ఉంది. కానీ అది సంశయాత్మకం. నన్ను ఫకీర్ చంద్‌ను గురువనుకుంటావు. 'అంత్‌మతా సోగతా' సిద్ధాంతాన్ని అనుసరించి ఎదుటికి ఎవరొస్తే వారు మరణ సమయంలో తను ఏ స్థానంలో ఉంటే ఆ స్థానానికి నిన్ను తీసుకువెళ్తాడు. నీ గురువు పూర్ణుడైతే ఆయన ఎక్కడికి వెళ్తాడో నువ్వూ అక్కడికి వెళ్ళిపోతావు. ఒకవేళ ఆయన పూర్ణుడు కాకుంటే నీ పని అసంపూర్ణమవుతుంది. అందుకే నేను 1961 తరువాత ఎవరికీ నామదానమీయలేదు. నేను నామ మీయను. ఎవరికీ గురువును కాను. మీరు బలవంతంగా నన్ను గురువుగా అనుకుంటారు. ఉన్న వాస్తవాన్ని చెబుతానే తప్ప ఎవరికీ గురువును కాను. ఎందుకు కాను? లోకులు అజ్ఞానులు. వీరు ఫకీర్ చంద్‌ను పూజిస్తారు.

నా పరిణామం ఏమవుతుందో తెలియదు. అంత్య సమయంలో నీవు ఎవరిని జ్ఞాపకం చేసుకుంటావో నీవు వారున్న చోటుకే వెళ్తావు. బుద్ధి దీనిని అంగీకరిస్తుంది. నా కూతురు ప్రేమ ప్యారీ మరణించింది. నేను మీకు సదా

ఉదాహరణలిస్తాను. నా భార్య క్వేటాలో ఉంది. అమ్మాయి మృతి చెందుతున్నవేళ ఎదురుగా దీపం వెలిగించి శంఖం మోగించుమని నా భార్యకు చెప్పి వచ్చాను. కానీ భర్త దగ్గర లేని సమయంలో ఆమెను మృతువు సమీపించింది. బయటికి వెళ్ళాడతేడు. నా భార్య దగ్గరుంది. ముందుగా ప్రేమ్ ప్యారీ తన భర్తను జ్ఞాపకం చేసిందట. అతడక్కడ లేడు. తరువాత సరళను జ్ఞాపకం చేసిందట. సరళ హకీం వలీరామ్, ఫిరోజ్‌పుర్ గారి కూతురు. సరళను జ్ఞాపకం చేస్తుండగా ప్రాణం పోయింది. నా దగ్గరికి హకీం వలీరామ్ వచ్చి బాధపడసాగేడు. "ఎందుకు బాధపడుతున్నావ్. నా కూతురు ప్రేమ ప్యారీ మీ ఇంట్లోనే జన్మిస్తుందన్నాను". ఆ అనుభవం సరైనదని ఋజువైంది.

ఇప్పుడు నా భార్య మరణించింది. నాకు మనవరాలు పుట్టింది. "ఈ అమ్మాయి 'రానో' నీ తల్లి ఆత్మ అని నా అంతరాత్మ చెబుతోంది. ఎందుకంటే ఈ అమ్మాయి నిన్ను ఎంతో ప్రేమిస్తుంది." అంటూ మా అబ్బాయికి ఉత్తరం రాశాను. ఈ విషయం ఇలా జరుగుతుందని నాకు తెలుసు. ఈ అమ్మాయి పుట్టాక నీ ప్రాపంచిక స్థితి ఉన్నతదశకు మళ్ళితే ఈ అమ్మాయి 'రానో' మీ అమ్మ ఆత్మేనని విశ్వసించమన్నాను. అతనికి అసిస్టెంట్ సూపరింటెండెంట్ పోస్టు లభించిందని ఈ అమ్మాయి పుట్టిన రోజే సాయంత్రం టెలిగ్రాం వచ్చింది. మూడవరోజు 500 రూపాయల ప్రత్యేక బహుమతి మా అబ్బాయికి లభించింది. ఇది నా జీవన అనుభవం. కనుక ఎవరైతే గురువులై ఉపదేశమిస్తారో వారి ప్రథమ బాధ్యత ఏమిటంటే ముందుగా సత్యపరులై ఉండాలి. తమను తాము సత్యసంధులై ఉండేట్లు చూసుకోవాలి. గురువులై ఉండటం తేలికైన పనేమి కాదు. మేం గురువులం ఇతరుల అనగా శిష్యుల జీవనంతో ఆటలాడుతాం. వాళ్ళు అజ్ఞానంతో మీపై విశ్వాసం పెంచుకుంటారు. నా ఆలోచనా విచారాలు సరైనవిగా లేకుంటే, నా మనసులో రకరకాల మలిన ఆలోచనా విచారాలు చెలరేగుతుంటే నన్ను ధ్యానించే వారు ఏ సమయంలో ధ్యానించినా నా ఆలోచనా విచారాలు అక్కడికి వెళ్తాయి. నా లోపలి నుండి వెలువడేవే టెలివిజన్‌లో వలె అక్కడికి వెళ్తాయి. దీనికి ప్రమాణం ఇస్తాను. మంగళ్‌సేన్‌గారి అబ్బాయి సత్సంగి. 16 డిసెంబర్ 1963న నా భార్య మరణించిన సమయంలో అక్కడ నూహచిల్లా అరబ్బు దేశంలో అభ్యాసంలో కూర్చుని ఉన్నాడు. అతని లోపల నా రూపం ప్రగట మైంది. నా రూపం అతనితో నా భార్య మరణించిందని చెప్పిందట. అతడు

మంగళ్‌సేన్‌కు ఉత్తరం రాశాడు. మంగళ్‌సేన్ కొడుకుకు జవాబుగా "ఔను! నిజమే! పండిత్‌జీ భార్య మృతి చెందింది" అని జవాబు రాశాడు. "నీవలా వెళ్ళి చెప్పావా?" అని ఆలోచిస్తాను. లేదు. నా ధ్యానం అతడు చేసినందున నా అంతరంలో నుండి ఆలోచనా విచారాలు ఆ సమయంలో వెలువడిన అంశాలే తరంగాలై వెళ్ళాయి. కనుక అతనికి ఆ వార్త చేరింది.

అందుకే భాయిజీ! మీరు గురువులు. ఆనందరావు ఉన్నాడు. You have to make your life in a correct way and be a practical man in your life మీరు మీ జీవితాన్ని సరైనదిగా ఉండేలా చేసుకోవాలి. జీవనం క్రియాత్మకం, ఆచరణాత్మకం కావాలి. నీలో క్రోధం, కామం, చిత్తంలో చెడు నిండి ఉందనుకో. అలాంటప్పుడు నిన్ను ధ్యానించిన వారు, నిన్ను ప్రేమించెడి వారు, నీ చేతి ప్రసాదం తిన్న వారు, నీకు తలవంచి మొక్కేవారు ఉంటే వారిలోకి నీ క్రోధం, కామం, చెడు విచారాలు వెళ్తాయి. తప్పించుకుని నీవెక్కడికి వెళ్ళగలుగుతావు? రేడియేషన్ నియమం ఇదే! నేను ఉఫ్‌మంటూ మంత్రం వేయను. నాకాశక్తి లేదు. భాయిజీ నాకో విషయం చెప్పాడు. ఏ విషయంలోనైనా అవసరమైతే ఫకీర్‌చంద్‌ను అడగమని దాతాదయాల్ తనకు చెప్పాడట. దాతాయే అనుమతినిచ్చి ఆదేశించిన డిగ్రీ హోల్డర్‌ను నేను. కనుక మీకు సత్యమైన విషయం చెబుతున్నాను. మీరొకవేళ సూక్ష్మశరీర సృష్టి రచన నుండి బయట పడదలచుకుంటే రాకపోకల నుండి విముక్తి పొందగోరితే లేక ఉత్తర దిశలో వెళ్ళగోరితే ఏం చేయాలి? వినండి.

నేటివరకూ ఏ మహాపురుషుడూ ఈ రహస్యాన్ని విప్పలేదు. అందరూ తెరచాటున ఉంచి, పొరలు కప్పి చెప్పారు. సూటిగా చెప్పలేదు. ఈ రహస్యాన్ని తెరమరుగున ఉంచారు. నేనీ రహస్యాన్ని విప్పాను. ఎందుకు? ఎందుకంటే నేను నా ఆత్మను రక్షించుకోవాలనుకుంటున్నాను. మీకొక సంఘటన చెబుతాను. సూరత్ సింహ అనే సత్సంగి ఉండేవాడు. అజ్ఞానే అయినా చాలా ప్రేమించే వ్యక్తి. ధామ్‌లో దాతాదయాల్ సమాధి నిర్మాణం జరిగేటప్పుడు కొంత ఆర్థిక సహాయం చేశాడు. ఎందుకంటే అక్కడ డబ్బు అవసరం ఉంది. నా దగ్గర రూపాయలేవి? జనం డబ్బులివ్వాలనే కోరిక నాలో తప్పక ఉండేది. అతని లోపల నా రూపం ప్రగటమైంది. ఐదు పందల రూపాయలు స్వామీ ప్రయాగ్‌లాల్‌తో ధామ్‌కు పంపమని నా

రూపం అతనికి చెప్పింది. అతడు రూపాయలను స్వామీజీకి పంపాడు. రూపాయలు పంపానని నాకు ఉత్తరం రాశాడు. నాకు సంతోషమైంది. ధామ్‌కు రూపాయలు వెళ్ళాయి. కానీ నేను అతనికి జవాబు రాయలేదు. పరిణామం ఏమైందంటే మరోసారి అతడేదో చెడుపని చేశాడు. అతడు నాకు రాశాడు. “బాబాజీ! రూపాయలు కావల్సినపుడు నీవొచ్చి రూపాయలు పంపమని చెప్పావు. నేను చెడు కర్మ చేసినప్పుడు దాని గురించి నాకు చెప్పలేదు” అని. ఈ ఆలోచనతోనే అతడు పిచ్చివాడయ్యాడు. మీరు నా అభిప్రాయాన్ని అర్థం చేసుకోవచ్చు. రెండేళ్ళ వరకు అతని స్థితి సరిగా లేదు. అతడు చనిపోయి రెండున్నర సంవత్సరాలైంది. తరచుగా– “ఫకీర్‌చంద్! నీవు అతడికి ముందే స్పష్టంగా ఉత్తరం రాస్తే బాగుండేదని ఆలోచిస్తుంటాను” ఈ రకంగా నేనొక వ్యక్తిని చంపిన హంతకుడినే అనబడతాను. నా ఈ స్పష్టమైన వర్ణన కారణంగా డబ్బులిచ్చే వారు కొందరే ఉన్నారు. లేకుంటే ఎవరిస్తారు? నాకివ్వటం అంటే నా వ్యక్తిగత ఖర్చులకని కాదు. మానవతా మందిరానికి నేను ఖర్చుపెట్టే డబ్బు అని అర్థం.

ఒకవేళ నీవు ఈ మానసిక జగత్తు నుండి తప్పించుకోవాలనుకుంటే లేదా నీ ఇంటికి వెళ్ళగోరితే నీ అంతరంలో ప్రకాశం, శబ్దం లను పట్టుకో. శబ్ద ప్రకాశాలు సాక్షాత్కరించకపోతే మృత్యువు సమయంలో ప్రకాశం, శబ్దం రావు. ఇక నీవు ఎక్కడి నుండి వచ్చావో ఆ నీ ఇంటికి వెళ్లజాలవు. కబీర్ కథనం ఇలా ఉంది –

**గురు మాథే సే ఊతరే, శబ్ద బిహూనా హోయ్ ।**
**తాకో కాల్ ఘసీట్ హై, రోక్ సకే న కోయ్ ॥**

**గురు మాథే సే ఊతరా, సిర్ సే టలీ బలాయ్ ।**
**జైసా థా వైసా భయా, కహే కబీర్ సమ్‌ఝాయ్ ॥**

గురువు శబ్ద స్వరూపుడు.

**శబ్ద గురు కో కీజియే, బహుతే గురు లబార్ ।**
**అపనే అపనే స్వాద్ కో, ఠౌర్ ఠౌర్ బట్ మార్ ॥**

ప్రపంచం రీతి ఎలా ఉందంటే ఉదాహరణకు నేనొచ్చాను. నేను మిమ్మల్ని నావెంట తిప్పుకున్నాను. దోచుకున్నాను. మరొకరొచ్చారు. వారు

**మి**మ్మల్ని తమ వెంట తిప్పుకున్నారు. దోచుకున్నారు. కానీ ఎవరూ సత్యమైన **మా**టను చెప్పలేదు. ఒకవేళ ఎవరైనా చెప్పినా ఇలాంటి బోధనకు నీవు **అ**ర్హుడవు కావు. కానీ నేను రాధాస్వామి మత బోధనల నుండి నేను అర్థం **చే**సుకున్న దానిని లోకానికి చెబుతానని శపథం చేశాను. నేను నిజగృహానికి **వె**ళ్ళడానికి తాళం చెవి చూపిపోతాను. నీ అంతరంలోకి వెళ్ళినప్పుడు **క**నిపించే ఆ ప్రకాశం గురు చరణాలని అర్థం చేసుకో. శబ్దమును గురువు **రూ**పమని తెలుసుకో. సాధన చేసే పద్ధతి ఇది. దీని వలన అంత్యసమయంలో **రూ**పు రంగులు రేఖల నుండి విముక్తి లభిస్తుంది. అప్పుడు నీవు నీ ఇంటికి వెళ్ళగలుగుతావు.

**కాల్** ఘటా జబ్ ఆకర్ ఛాయీ । ధారా మౌత్ అధిక్ బర్సాయీ ॥
**జీవ** అనేక రహే ఘబరాయీ । కాయా గఢ్ ఉన్ దీన్ ఢవాయీ ॥
**జమ్‌పుర్** జాయ్ జీవ ఘబరావేఁ । జమ్ కే దూత తిన్ బహుత్ సతావేఁ ॥
**నానా** కష్ట దేఁయ్ పల్ పల్ మే । ఫిర్ ఫాంసీ డాలేఁ గల్ గల్ మే ॥
**కుంభీ** నరక్ మాఁహిఁ దేఁ గోతే । జీవ సహేఁ దుఃఖ అతి కర్ రోతే ॥
**వహ** నిర్దయీ దయా నహిఁ లావేఁ । అతి తిరాస్ సే జివ్ ముర్ఝావే ॥
**అగ్ని** కంభ సే ఫిర్ లిపటావేఁ । హాయ్ హాయ్ కర్ తబ్ చిల్లావే ॥

ఇవన్నీ సరే! నేను హజారీ సింహగారి చిన్నాయన స్థితి చెప్పాను. ఎలాంటెలాంటి కర్మలు చేశావో అవి ఎదుటికి వస్తాయి. నీవొకవేళ ఎవరినైనా మోసగిస్తే నీ ఎదుటికి మోసం రూపం ధరించి వస్తుంది. నీవు ఎవరిపట్లనైనా ఈర్ష్య పడతావు. ఎవరిపైనైనా క్రోధం వహిస్తావు. ఎవరితోనైనా ద్వేషం, అసహ్యం పెంచుకుంటావు? అవే రూపాన్ని ధరించి ఎదుటికి వస్తాయి. అందుకే నేనేం చేస్తాను? నా చెడుగోరే వారికి కూడా మంచే కోరుతుంటాను. ఇది నా సిద్ధాంతం.

**జో** తుఝ్ కో కాంటాబోయే, తాహి బోయె తూ ఫూల్ ।
**తుఝ్** కో ఫూల్ కే ఫూల్ హై, వా కో హైఁ తిర్‌సూల్ ॥

ఇదీ ఆధ్యాత్మికం. నేను ఇతరుల అపరాధాలను క్షమిస్తుంటాను. ఎందుకంటే నేనూ అపరాధినే. ఐతే నా స్వార్థం కోసం ఏ పనీ చేయలేదు.

ఇక్కడ చాలా మంది ముస్లిములు కూర్చుని ఉన్నారు. ఇస్లాం అని దేని నంటారు? వారికి నేను ఇస్లామిక్ మాటలు చెప్పాలనుకుంటున్నాను. గురువు గారిని పూజించే హజరత్ అలీ. ఒక స్త్రీ, ఒక పురుషుడు కాబాలోకి కామేచ్ఛతో వెళ్ళారు. వారిని పట్టుకు రమ్మని ఆజ్ఞ ఇచ్చారు. హజరత్ అలీకి పని కలిగింది. అతడు చేతిలో కర్రను తీసుకుని బయల్దేరాడు. కాబాలోకి చేరడానికి ముందుగా తన కళ్ళకు గంతలు కట్టుకుని కర్రతో శబ్దం చేస్తూ వారిని పట్టుకోవడానికి బయల్దేరాడు. స్త్రీ, పురుషులిద్దరూ పారిపోయారు. జనం అతనిని చూసి నవ్వారు. ఫిర్యాదు చేశారు. హజరత్ మహమ్మద్ సాహబ్ హజరత్ అలీని పిలిచి "నువ్వేం చూశావ్" అని అడిగాడు. "ఎవరి దోషాలనూ చూడొద్దని గురువుగారి ఆదేశం" అని హజరత్ అలీ జవాబిచ్చాడు వినమ్రంగా. ఇస్లాం ఎంత ఉన్నతమైన శిక్షణనిచ్చిందో చూడండి. దాతాదయాల్ మహారాజ్ హజరత్ అలీ జీవన చరిత్రను రాశారు. దానిలో నేనిది చదివాను. అప్పటి నుండి నాకీ ఆలోచన వచ్చింది. హజరత్ అలీకి ఒక కాఫిర్ – నాస్తికునితో, నిర్దయునితో యుద్ధం చేయవలసి వచ్చింది. హజరత్ అలీ శత్రువు గుండెలపై కత్తిపెట్టి అతని శిరస్సును ఖండించబోయాడు. కిందపడిన కాఫిర్ హజరత్ అలీని తిట్టాడు. ముఖంపై ఉమ్మేశాడు. హజరత్ అలీ కాఫిర్‌ను వదిలేశాడు. ఒరలో కత్తిని పెట్టుకున్నాడు. "దొరికిన శత్రువును కిందపడదోసి కూడా వదిలిపెట్టటం గొప్పదనమా? బుద్ధిమంతుల లక్షణమా?" అని కాఫిర్ ఎగతాళి చేశాడు. దానికి హజరత్ అలీ ఇలా జవాబిచ్చాడు – "మొదట నేను సిద్ధాంతం కోసం యుద్ధం చేశాను. ఇప్పుడు నీవు నన్ను అవమానించావు. ప్రతీకారం తీర్చుకోవటం ఘోరమైన పాపం" అన్నాడు. ఇదీ ఇస్లామిక్ శిక్షణ.

హిందువులలో కూడా చూడు. కౌరవ పాండవులు యుద్ధం చేసి మరణించారు. యుద్ధ సమయంలో కూడా వాళ్ళు సాయంకాలం ఒక్కచోట కూర్చుని భోజనం చేసేవారు. చరిత్రలో కూడా నీవు ఇలా చదువుకుని ఉంటావు. అర్జునుడు భీష్మ పితామహుని దగ్గరికి వెళ్లాడు. "నీవెలా చనిపోతావో" చెప్పుమని అడిగాడు. "నేను జీవించి ఉండగా మీరెవరూ నన్ను చంపలేరు. నువ్వు శిఖండిని నీ ముందుకు నిల్చోబెట్టుకో. అప్పుడు చంపు" అని తన మృత్యు రహస్యం చెప్పాడు భీష్ముడు. ఇదీ మన హిందువుల వ్యవస్థ. ఇప్పుడు మనం దీనికి అనుయాయులుగా ఉన్నామా? మన హృదయాలలో ఈర్ష్య

ఉంది. ద్వేషం ఉంది. కొడుకు తండ్రితో కలహిస్తాడు. తండ్రి కొడుకుతో పోట్లాడతాడు. మన ఈ దశ అజ్ఞాన, భ్రమలకు కారణమైంది. ఒకవేళ ఎవరైనా ఆ ఇంట్లోకి వెళ్ళగోరితే మొదట వారు వారి నడవడిని, ఆలోచనను శుద్ధి చేసుకోవాలి. అందుకే నేను ఆధ్యాత్మ శిక్షణ ప్రచారం తక్కువగా చేస్తున్నాను.

మనుష్యత్వం - మానవత్వం యొక్క శిక్షణ నిస్తాను. మనుష్యత్వం అంటే ఏమిటి? నీ మనసును శుద్ధంగా ఉంచుకో. ఇతరుల కారణంగా నీ మనసును మలినం చేసుకోకు. పోట్లాడే అవసరం కూడా ఒక్కోసారి మనకు ఎదురవుతుంది. కానీ అది సిద్ధాంతం కోసం!

ఒక ఉదాహరణ నిస్తాను. దాతాదయాల్ విశ్వామిత్రునికీ, వశిష్ఠునికీ కలహం జరిగినట్లుగా చాలాసార్లు రాశాడు. వశిష్ఠుడు విశ్వామిత్రుణ్ణి రాజర్షి అనేవాడు. బ్రహ్మర్షి అనేవాడు కాదు. కనుక ఆయన ఈయనతో పోట్లాడేవాడు. వశిష్ఠుని కొడుకులను కూడా చంపేశాడు. కామధేనువనే ఆవును సైతం దొంగిలించాడు. కానీ వశిష్ఠుడు తన సిద్ధాంతాన్ని వదులుకోలేదు. ఒకరోజు ఆయన కుటీరంలో కూర్చుని ఉన్నాడు. వశిష్ఠుడు, ఆయన భార్య కబుర్లు చెప్పుకుంటున్నారు. ఇంట్లో ఉప్పు లేదు. ఇంట్లో ఉప్పు లేదని భార్య చెప్పగా విశ్వామిత్రుడి దగ్గరికి వెళ్ళి ఉప్పు అడిగి తీసుకురమ్మన్నాడు వశిష్ఠుడు. "నా పిల్లలను చంపిన దురాచారవంతుడు, పాపాత్ముడు అయిన అతనింటికి ఉప్పు కోసం పంపిస్తావా? ఆయన నీపై శత్రుత్వం వహించాడు" అంది భార్య. "నేను సిద్ధాంతం విషయంలో వాస్తవమే మాట్లాడతాను. అతణ్ణి నేను బ్రహ్మ ఋషి అనను. ఎందుకంటే అతడు బ్రహ్మర్షి కాదు. అతనిపై నాకు వ్యక్తిగత ద్వేషమేదీ లేదు." అన్నాడు. విశ్వామిత్రుడు వశిష్ఠుని చంపడానికి ఆ రాత్రి వాళ్ళింట్లో దాగాడు. వశిష్ఠుని మాటలు, ఆయన భార్య మాటలను విన్నాడు. అతని చిత్త స్థితి మారిపోయింది. "ఓహో ! వశిష్ఠుడు ఎంతటి గొప్పవాడు! మహాత్ముడు!! నేనతని పట్ల శత్రుత్వం వహించాను." అనుకుని "త్రాహిమాం త్రాహిమాం" అంటూ వశిష్ఠుని చరణాలలో వాలాడు. వశిష్ఠుని పాదాలపై త్రాహిమాం అంటూ అతడు పడినప్పుడు వశిష్ఠుడు "రా బ్రహ్మర్షి మహారాజ్!" అన్నాడు. "మీరు మొదటే నన్ను బ్రహ్మఋషి అంటే నేనింత గొప్ప పాపాన్ని చేసేవాడిని కాదు. మీకు హానీ కలిగేదికాదు" అన్నాడు విశ్వామిత్రుడు. "ఆ సమయంలో నీలో మనుష్యత్వం లేదు"అన్నాడు వశిష్ఠుడు.

భాయీజీ 'దయాల్' (ఉర్దూ పత్రిక)లో ఒక అంకం 'సంత్ సంజోగ్' వెలువరించాడు. అది చాలా పెద్దగా ఉంది. నేను దానిని పదిసార్లు చదివాను. దాతా• దయాల్ జీవితాన్నీ చూశాను. ఆయన ముత్యాలను విరజిమ్మి వెళ్లారు. ఆయన సంత్ లక్షణాలను వివరించాడు. ఎవరిలో ప్రేమ, దయ ఉన్నాయో, ఎవరైతే ఇతరుల దోషాలను, తప్పులను క్షమిస్తారో సాక్షాత్తూ సత్యానికి స్వరూపులో వారిని సంతులంటారు. ఇది చెప్పడానికి నేను భయపడను. దాతాదయాళ్ సోదరుడు సమస్త సంపదను జూదంలో పోగొట్టాడు. దాతా దయాల్ అతనికి వ్యతిరేకంగా ఎన్నడూ ఒక్క మాటైనా తన నోటితో అనలేదు. నేనాయన జీవితంలోని ఒక పార్శ్వం చెబుతున్నాను. పురుషోత్తమదాస్, ఆయన భార్య ధామ్‌కు వెళ్ళారు. వాళ్ళెంతో ప్రేమతో వెళ్ళారు. దాతాదయాల్‌తో పురుషోత్తమదాస్ భార్య, "ఇక్కడికి మీరేం పొందాలని వస్తారు? మేం కాయస్థులం. మీరు బ్రాహ్మణులు" అన్నారట. దాతాదయాల్ ఏమీ అనుకోలేదు. జీవితాంతం ఆమెకు సేవ చేశాడు. భాయీజీ కూర్చుని ఉన్నాడు. నేను పరదాల మాటునేమీ చెప్పటం లేదు. నేను స్పష్టంగా చెబుతున్నాను. సంత్ కావటానికి ముందు మనిషి తన మనసులో నుండి అసహ్యం, ఈర్ష్య, ద్వేషాలను తొలగించాలి.

ఒక వ్యక్తి దయాల్ మాసపత్రికకు మేనేజర్‌గా ఉండేవాడు. ప్రజల నుండి రూపాయలు వసూలు చేయటం అతనికి అలవాటు. డబ్బు వసూలు చేస్తాడు గానీ పుస్తకాలు పంపేవాడు కాదు. అతడు దాతాదయాల్ గారి ఆంగ్ల పుస్తకం అచ్చు వేయించవలసి ఉందని రాయ్ సాహబ్ దగ్గరి నుండి కూడా లక్ష రూపాయలు తీసుకువెళ్ళాడు. నేను కూడా కొన్ని రూపాయలిచ్చాను. కానీ పుస్తకం అచ్చు కాలేదు. నాలుగు సంవత్సరాలు గడిచాయి. వలీరామ్ దాతాదయాల్‌కు చెప్పాడు. - "ఈ వ్యక్తి 420 చేస్తాడని." మరోసారి చెప్పాడు. "వలీరాం? ఎవరేది చేస్తేవారు దానిని అనుభవిస్తారు. నేను ఈ ఫిర్యాదులు వినడానికి సిద్ధంగా లేను." అన్నారు దాతాదయాల్. మరి సంత్ కావడానికి ముందుగా నీవేం చేయాలి? ముందుగా నీ మనసుపై అదుపు చేయాలి. రెండవది మనం Forgive and Forget (క్షమించు. మరిచిపో) సిద్ధాంతాన్ని స్వీకరించాలి. నీదిగా చేసుకోవాలి. మనసుపై అదుపు ఉండాలి. కరుణ, మైత్రి, ఆనందం, ఉదాసీనతలనే నాలుగు నియమాలను ఆచరణలోకి తీసుకురావాలి. చిన్న వారిపై దయ, సమానులను చూసి స్నేహభావం

పెంచుకోవటం, పెద్దలను చూసి ప్రసన్నం కావటం, విరోధులుగా ఉన్న వారిని మరిచిపోవటం. ఇది దాతాదయాల్ పుస్తకాలలో రాసి ఉంది. ఈ మనసు చక్రం నుండి ఎవరు బయట పడగలుగుతారు? మనిషి ఆచరణ సరైనదిగా లేనంత వరకు, జీవనం గడిపే రహస్యం తెలియనంత వరకు కఠినం. ఒక మనిషి ఉదయం నుండి సాయంకాలం వరకు తన మనసుపై అదుపు కంట్రోలుచేయడు. కానీ తను సంత్‌నయ్యానంటాడు. అలాంటి వ్యక్తి సంత్ కాజాలడు. మనసుపై అదుపు చేయటం ఎలాగో చూపించటం సంత్‌ల బాధ్యత.

ఈ జీవనంలో ఏ వ్యక్తి మనసు చక్రంను అదుపు చేయజాలడో అతని పర్యవసానం ఏమవుతుందో ఈ వాణిలో రాశారు -

**సునే న కోయీ ముశ్కిల్ భారీ । సర్ పన్ మాలా లే గల్ డారీ ॥**

ఈ మాట నిజమే. చాలా మందిని స్వప్నంలో పాములు కరుస్తాయి. పాములను చూడగానే వారు భయపడతారు. పాములు ఎవరి కలలోనైనా కనిపిస్తే వారి మనసు పవిత్రంగా లేదని అర్థం చేసుకో. తోడేళ్ళు ఎవరికైనా కనిపిస్తే, ఎవరైనా పై నుండి కిందపడితే వారి మనసు పవిత్రంగా లేనట్లే. ఇదంతా సైకాలజీ. నువ్వు ఎల్లవేళలా నీ మనసును గమనిస్తుండాలి. నేను ఉదయం లేవగానే రాత్రి వచ్చిన నా స్వప్నాలను సత్సంగంలో చెబుతుంటాను. ఎప్పుడైనా చెడు కలలు వస్తే సిగ్గు పడను. దసరా సత్సంగం ఢిల్లీలో జరుగుతోంది. సంత్ కృపాల్ సింగ్, ఇంకా ఇతర పెద్ద పెద్ద మహాత్ములు కూర్చుని ఉన్నారు. Sub-conscious mind పైన నా సూక్ష్మ మస్తిష్కంలో వచ్చిన ఆలోచనా విచారాన్ని నేను చెప్పాను. 28 సంవత్సరాలపాటు నేను నా భార్యను త్యజించాను. ఒకే ఇంట్లో కలిసి ఉంటున్నా మా మధ్య దాంపత్య సంబంధం ఉండేది కాదు. ఆమె మరణించిన ఒకటిన్నర సంవత్సరానికి స్వప్నంలో వచ్చింది. "నువ్వు నా పట్ల చాలా అత్యాచారం చేశావు, నువ్వు నన్ను వదిలేశావు" అంది. నేను స్వప్నంలో కామాతురుడ నయ్యాను. ఏ మహాత్ముడైనా ఈ మాట చెబుతాడా? తమ తప్పులను ఎవరు చెబుతారు? ఆయన ముందర నా తప్పులను అంగీకరించడానికి దాతాదయాల్ లేరిప్పుడు. ఇప్పుడు మీరే నా గురువులు. నాలో లోపం ఉంటే మీ ఎదుట చెబుతాను. నేను పూర్ణ పురుషుడనూ కాను. ఈశ్వరుణ్ణీ కాను. నా

పరిణామం ఏమవుతుందో నాకే తెలియదు. ఈ చంద్రకాంత-చందా కాంతయ్య వేయింతలు బాగానే ఉన్నాడు. నేనివాళ గురువునని, మహాత్ముడనని చెబుతున్నాను. నాపై దాతా పెట్టిన బాధ్యత ఉంది. ఆయన ఈ బాధ్యత నాకివ్వకుంటే ఎన్నటికీ ఈ పనీ చేసే వాడిని కాదు. పని చేయడానికి నాకేం అవసరం? నేనిప్పుడు 81 సంవత్సరాల వాడినయ్యాను. కుక్కలా అరుస్తూ తిరుగుతుంటాను. కానీ గురురుణం ఉంది. బాధ్యత ఉంది. నా తమ్ముడున్నాడు. పని చేయమని దాతా అతనికి చెప్పాడు. గురువు ఆజ్ఞలో ఉండాలి. ఏ మనిషికి ఏ ఆజ్ఞనివ్వాలో గురువుకు బాగా తెలుసు. If he do his work with sincere heart without any selfish motto he is a saint. ఆయన సత్య హృదయంతో, స్వార్థరహితుడై పనిచేస్తే ఆయన సంతు. గురువు మనిషి మనస్తత్వమును చదువుతాడు.

"నిన్ను ఎవరైనా ఒక్కమాట తిడితే పదహారు మాటలు మళ్ళీ తిట్టు". అని దాతాదయాల్ నా భార్యకు ఆజ్ఞనిచ్చారు. "ఎవరైనా ఒక దెబ్బ కొడితే మరో చెంప చూపించమ"ని నాకు ఆజ్ఞనిచ్చారు. ఇదీ గురుమహిమ. గురువు కావటం సరళమైన పనికాదు. నేను గురువును కాను గానీ గురుమతాన్ని అర్థం చేసుకున్నాను. గురుమహిమ చాలా గొప్పది.

**గురు జో కహేం సో చిత్ ధర్ ధ్యాన్ ।**
**గురు జో కహేం సో హిత్ కర్ మాన్ ॥**

నా తమ్ముడికి "Life means work and work means life" అని దాతా దయాల్ అనుజ్ఞనిచ్చాడు. ఒకవేళ ఇతడు ఈ పని చేస్తూ వెళ్ళిపోతే He will go to that real abode సత్‌ధామ్‌కు వెళ్ళిపోతాడు. మా పని కేవలం విధి నిర్వహణే! ఇందుకు ఎలాంటి ఫలితమెదురైనా నేను లెక్కించను. నాపైన దాతాదయాల్ జగత్‌కళ్యాణం కోసం బాధ్యతను పెట్టాడు. అది నేను చేశాను. గురువు వినా మన ప్రాపంచిక జీవనం ఏర్పడదు. పరలోక జీవనం ఏర్పడదు. ఇది మనసు చక్రం.

**మార్ మార్ చహుం దిసి సే హోయీ । పతి గతి అపనీ సబ్ విధి ఖోయీ ॥**
**నర్కన్ మే అతి త్రాస్ దిఖావేం । ఫిర్ చౌరాసీ లే పహుంచావే ॥**
**గురు భక్తి బిన్ యహ గతి పాయీ । నర దేహీ సబ్ బాద్ గంవాయీ ॥**
**నర్‌దేహీ సబ్ బాద్ గంవాయీ ॥**

గురుభక్తి ఏమిటి? ఇది ఎవరికీ తెలియదు. గురువచనాలను ఆచరించటమే, అంగీకరించటమే గురుభక్తి. నీ శ్రేయస్సు కోసం, నీ మేలు కోసం నీ ప్రకృతిని చూసి, అధ్యయనం చేసి నీకు ఏం పని ఇవ్వాలో గురువుకు బాగా తెలుసు. ఈ పని అందరికీ ఒకటే. అదే గురుభక్తి.

**దర్శన్ కరే బచన్ పుని సునే । సున్ సున్ కర్ నిత్ మన్ మే గునే ॥**
**గున్ గున్ కాఢి లేయ తిస్ సారా । కాఢి సార్ తిస్ కరే అహారా ॥**
**కర్ అహార్ పుష్ట్ హువా భాయీ । జగ్ భవ భయ సబ్ గయే నసాయీ ॥**

సత్సంగంలో గురువు మాటలను వినాలి. ఆయన చెప్పినట్లు నడుచుకోవాలి. ఇది గురుభక్తి. నేను ముఖం చూసి గుర్తు పడతాను. ఎవరేం అనుకుంటున్నారో, ఎవరెలాంటివారో తెలుస్తుంది. నేను Face readerను. చివరి రోజులలో దాతా దయాల్ బిదడ్‌బహ్ స్టేషన్‌కు వచ్చారు. "దాతా! ఇప్పుడు ఇక మీ శరీరం ఉండదు" అన్నాను. దానికి ఆయన జవాబిస్తూ, "అవును ఫకీర్! నా కర్మలు తొలిగిపోయాయి. తరిగిపోయాయి. నీ కర్మలు ఇంకా మిగిలి ఉన్నాయి. నీవు సత్సంగం పని చేస్తూ ఉండు. నీవు నాకు సేవ చేశావు. నీలో ఇంకా కొంత లోపం ఉంది. ఆజ్ఞ ఇస్తున్నాను. నీ ఆ లోటు ఈ పని చేయటం వలన పూర్తవుతుంది" అన్నారు. మీ అనుభవాలు నా కళ్ళు తెరిపించాయి.

అజ్ఞాన భక్తి చేసే వారు తమతోపాటు గురువును కూడా ముంచుతారు. ఓ తల్లి నాకు పది రూపాయలు, పది మిఠాయి బిళ్ళలు ఇచ్చి పోయింది. నేనామె మిఠాయి బిళ్ళలు తినలేదు. రూపాయలు నా దగ్గర దాచ లేదు. ఎందుకంటే ఇది అజ్ఞానంతో ఇవ్వడింది. మొదటిసారి నేను నిజామాబాద్‌కు వచ్చినప్పుడు భాయీజీ ఇంటికి వెళ్ళాను. "నందూసింగ్! ఇంట్లో సత్సంగం చేయకు. ఈ జీవులు అజ్ఞానంతో నీకు డబ్బు ఇస్తారు. నీ పిల్లలు వీటిని తింటే ఇందులో మోసం, అజ్ఞానం ఉన్నందున నీకేదైనా హాని కలుగుతుందని నేను భయపడుతున్నాను" అన్నాను.

హరివంశసింగ్ ఆఫ్రికాలో ఉంటాడు. ఇతనికి నా రూపం ప్రగటమై "నేను దయాల్ ఫకీర్‌ను. భారత్ దేశంలో ఉంటాను." అని చెప్పిందట. అతడు ఆరు నెలల పాటు దయాల్ ఫకీర్ భారతదేశంలో ఎవరూ అని నా కోసం అన్వేషించాడు. తన ఇద్దరు పిల్లల కోసం ఆయన భార్య నా దగ్గరికి

వచ్చి చెప్పసాగింది - "నా భర్త 10 - 12 సంవత్సరాల నుండి నెలకు 100/- రూపాయల వంతున ఎవరో సాధువుకు అమృతసర్‌కు పంపిస్తుంటాడు. నేను అక్కడికి వెళ్ళాను. ఆ గురువు మద్యం తాగుతాడని తెలిసింది. ఇంట్లో అతనికి సరిపడక అక్కడికి వెళ్ళాడని తెలిసింది. అతనికి పేగులో నొప్పి, మలబద్ధకం ఉంది. అతని స్థితి చాలా ఘోరంగా తయారైంది. తిండెవరు పెడతారు?" ఆమె నా దగ్గరికి వచ్చింది. ఆమెకు నేను కొన్ని బిస్కట్లుంటే ఇచ్చాను.

నేనతని లోపలికి వెళ్లలేదు. దర్శనమివ్వలేదు. ఇదొక రహస్యం. నేను వీతరాగ పురుషుడను. ఎవరైతే వీతరాగ పురుషుణ్ణి తన ధ్యానంలో నిలుపుకుంటారో వారి లోపల ఆయన సాక్షాత్కరించాలి. ప్రగటం కావాలి.

ఈ మాయ నుండి బయటపడే పద్ధతి ఏమిటి? గురువు ఆజ్ఞలో ఉండాలి. గురువు వచనాలను వినాలి. దానిని అనుసరించి నీ జీవనమును గడపాలి.

ఇప్పుడు మీకు దాతాదయాల్ గారి విషయం ఒకటి చెబుతాను. మానవతా మందిరానికి సీతారాం అనే వ్యక్తి వచ్చాడు. ఏడడుగుల ఎత్తు, ఎత్తుగా తగ్గ లావు, అందం, ఆరోగ్యం ఉన్నవాడు. వృద్ధాప్యం వచ్చింది. నాతో ఇలా చెప్పసాగాడు. "ఇక్కడి నుండి నేను వెళ్తూ బయట బోర్డుపై దాతాదయాల్ మహర్షి శివగారిని గురించి చదివి ఇటు వచ్చాను. నేను 1921లో రాధాస్వామి ధామానికి వెళ్ళాను. అప్పట్లో యుక్త వయసులో ఉండే వాడిని. దాతాదయాల్ నామ దీక్ష ఇచ్చాడు. "సీతారామ్! నువ్వు జీవితంలో పాపం చేయాలనుకున్నా చేయజాలవు. అలాంటి మూలికను నీకిచ్చి వెళ్తున్నాను." అన్నాడు. ఆ తరువాత నేను చాలాసార్లు ఏదో ఒక పాపం చేయడానికి ప్రయత్నించాను. కానీ చేయలేకపోయాను" అని చెప్పాడు. గురుత్వం అని దీనినంటారు. దాతాదయాల్ మీకు ఏ ఆజ్ఞ ఇచ్చి వెళ్ళారో దానిని ఆచరించండి. నేనన్నానని కాదు. నేను నా జీవితానుభవాలను మీకు చెబుతున్నాను.

**జో జో భజన్ భక్తి సే చూకే ।**
**తిన్ కే ముఖ్ జమ్ పల్ పల్ థూకే ॥**

**భజన మరియు భక్తి ఎవరిది? గురుదేవునిది. గురుభక్తి ఏమిటి? గురువు దర్బారులోకి, గురు సన్నిధిలోకి వెళ్ళాలి. సభ్యతతో కూర్చోవాలి. ఆయన మాటలను వినాలి. ఏదైనా కష్టం ఉంటే ఆయనకు చెప్పాలి. ఆయన సలహా తీసుకోవాలి. ఇదొక గురుభక్తి. భజన ఏమిటి! శబ్దం.**

గిరిధర్ సింహ వెళ్ళిపోయాడు. చంద్రకాంత వెళ్ళిపోయాడు. ఇప్పుడు నాదీ, నీదీ కూడా వంతు వస్తున్నది. ఓ పాత సత్సంగీయులారా! మీరంతా బాగా వెళ్ళిపోవాలని కోరుకుంటున్నాను. సత్యమైన హృదయంతో కోరుకుంటున్నాను. "ఓ సత్సంగీయులారా! నేనేదైనా జీవితంలో శుభకర్మచేస్తే దాని పూర్తి ఫలాన్ని మీకు ఇవ్వగోరుతున్నాను. నాకు నరకం దొరికినా నష్టమేం లేదు. బహుశా వచ్చే సంవత్సరం నేను రాలేకపోవచ్చు. ఇది జీవితం. బ్రతికి ఉంటే వస్తాను. లేకుంటే ఇక పయనమయ్యే సమయం. నా అభిప్రాయాన్ని మీరు అర్థం చేసుకుంటున్నారా? లేదా? నేనెందుకు శుభకర్మలను ఇస్తున్నాను? "ఈయన ఇంత పిచ్చి వాడవుతున్నాడెందుకు? తన జీవితమంతా చేసిన మంచిని ఇతరులకు పంచి పెడుతున్నాడని" ప్రపంచంలోని మనిషి ఆలోచిస్తుండవచ్చు. ఎందుకు? ఎందుకంటే నేను శుభ, అశుభ కర్మల నుండి పైకి వెళ్ళిపోయాను. నా శుభకర్మలు సంచిత కర్మలుగా మిగిలినా, నేను శబ్దంలోకి వెళ్ళిపోయాక ఇవి ఎవరికీ పనికిరావు. ఒకవేళ అవి మీకు పనికొస్తే అంతకంటే నాకింకేం కావాలి. నేను ఏ శుభకర్మలు చేశానో నాకు తెలియదు. ఒకవేళ చేసినా వాటిని నేను నందూభాయీజీకి, ఇంకా ఇతర దాతాదయాల్‌గారి ప్రాచీన శిష్యులకు ఇస్తాను. సత్యమైన హృదయంతో చెబుతున్నాను. "ఓ దాతాదయాల్! ఈ శుభకర్మల ఫలం అందరికీ చెందాలి." నాకు వీటితో అవసరం లేదు. దాతా దయాల్ నాపై దయచూపాడు. ఆయన దయ ఇదే - బీజం వేశాడు. మీ సత్సంగీయుల దయ కూడా నాపై ఉంది - నేను ఎవరి లోపలా సాక్షాత్క రించనప్పుడు నా లోపల ఎన్ని విచారాలు ఉద్భవించినా వాటిని నేను వదిలి వేస్తుంటాను. నా అభ్యాసం ఇప్పుడు కేవలం శబ్దం - ప్రకాశాలు. నా మనసులో ఎన్ని విచారాలు రేగుతుంటే వాటన్నిటినీ నేను జ్ఞానఖడ్గం చేతిలోకి తీసుకుని ఖండిస్తుంటాను.

తరచుగా దాతాదయాల్ రూపం వస్తుంది. నేనెందుకు శబ్ద ప్రకాశాలలో నిమగ్నమై ఉంటాను? ఎందుకంటే ఏ రూపం అంతరాన ప్రగటమైందో అది

నా మనసు రూపొందించినదేనన్న నిశ్చయం కలిగింది. నేనెవరి అంతరంలోకీ వెళ్ళినప్పుడు ఇక మరి గురుభక్తి ఏమిటి?

**గురు భక్తి బిన్ యహ గతి పాయీ । నర దేహీ సబ్ వృథా గవాయీ ॥**
**జోజో భజన్ భక్తి మే చూకే । తిన్ కే ముఖ్ జమ్ పల్ పల్ థూకే ॥**

ఏ అభ్యాసికుల్లో శబ్దం వ్యక్తం కాలేదో వారు అభ్యాసంలో కూర్చున్నప్పుడు వారి మనసు ఏవో కొన్ని సంకల్పాలను చెలరేపుతుంటుంది. ఒకసారి చెడువీ మరోసారి మంచివీ ఆలోచనలు వస్తుంటాయి. యముడు ముఖంపై ప్రతిసారీ ఉమ్మివేస్తూ ఉంటాడని దీనినే అంటారు.

**ఐసీ కుమతి హోయెగీ సబ కీ । జోహి ౕ ధారే సతగురు అబకీ ॥**
**సత్‌గురు బినా కోయీ నహిౕ బాచే । నామ బినా చౌరాసీ నాచే ॥**

ఈ పంక్తులలో నీవు సద్గురువు నుండి నామం తీసుకున్నావని అనటం లేదు. నీవొక వేళ సంత్ సద్గురువును ధారణ చేస్తే నీవు 84 వేల జనన మరణాల చక్రం నుండి రక్షింపబడతావు. నామం వినా 84 చక్రం నుండి తప్పించుకోజాలం. నామం అంటే శబ్దం. అనహద ధ్వని. ఇది నీ మేధస్సులో తలలో నిరంతరం ధ్వనిస్తుంటుంది.

**ధన్యభాగ్ హమ్ సత్‌గురు పాయా । చఢీ సురత్ మన్ గగన్ సమాయా ॥**
**సున్న్ మండల్ జాయ్ ఝూలా ఝూలీ । సావన్ మాస్ లియా ఫల్ మూలీ ।**

**సఖియా సబ మిల్ మంగల్ గావన్ లాగీ । మాయా మతా దేఖత్ భాగీ ॥**
**సభీ సుహాగిన్ ఝూలే ౕ ఘుర్ ఘుర్ । పియా అపనే కో హిరదే ధర్ ధర్ ॥**
**పియా విముఖ తరసే బహు నారీ । జిన్ కే పతి పర దేశ సిధారీ ॥**

దీని అర్థం ఏమిటి? ఏ వ్యక్తి గురువును లేక భగవంతుని తనలోకాక బయట ఉన్నాడని అనుకుంటాడో అతని స్థితి దేశాంతరం వెళ్ళిన భర్తకై చూసే భార్య స్థితిలా ఉంటుంది. నేను కూడా ఒకప్పుడు ఇలాగే అనుకునే వాడిని. ఎక్కడి బస్రా బాగ్దాద్? ఎక్కడి రాజ్‌బనారస్? మూడు నెలల శలవు దొరికేది. అక్కడి నుండి గురువు కోసం వచ్చే వాడిని. ఎందుకంటే గురువు బయట ఉన్నాడని నేనుకునే వాడిని. ఈ భ్రమను మీరు దూరం చేశారు. ముందుగా నా ఈ భ్రమ బస్రా బగ్దాద్‌లో దూరమైంది. యుద్ధభూమిలో నేను చిక్కుకున్నప్పుడు దాతాదయాల్ ప్రకటమయ్యారు. దేవానీ దగ్గర ఒక స్టేషన్

ఉండేది. బుద్దొన్ దానిపై ఆక్రమణ చేశాడు. "సుబేదారు మేజర్ మిలిటరీ వారికి clear line message ఇచ్చేయ్! ఒకవేళ ఒక గంట వరకు మాకు సహాయం అందకుంటే మేం చనిపోతామని" చెప్పు అన్నారు దాతాదయాల్ నాకు సాక్షాత్కరించి. ప్రాణం చాలా తీయగా ఉంటుంది. నేను రెండు టెలిగ్రాంలు రాశాను. ఒకటి దాతా దయాల్‌కు, మరొకటి మా నాన్నగారికి. "నేనొకవేళ మరణిస్తే ఈ టెలిగ్రాములు ఇచ్చెయ్" అని సిగ్నల్ ఇన్‌ఛార్జికి చెప్పాను. ఆ సమయం లోనే దాతాదయాల్ ప్రగటమై, "ఫకీర్‌చంద్! గాభరా పడకు. సుబేదారుకు చెప్పు వాళ్లు బాంబులు వేయద్దని. వారు తమ శవాలను తీసుకువెళ్తారు. ఏమీ కాదు" అన్నారు. నేను అలాగే చెప్పాను. అందరూ రక్షించబడ్డారు. అపాయం నుండి తప్పించుకున్నారు. నేను బగ్దాద్‌కు తిరిగి వెళ్ళాక సత్సంగీయులు కలిశారు. సురేంద్రనాథ్ నా తమ్ముడు. ఇతని కాలికి కూడా తుపాకీ గుండు తగిలింది. సత్సంగీయులు కొందరు నన్ను సింహాసనంపై కూర్చోబెట్టి నా హారతి చేశారు. "దాతా దయాల్ లాహోర్లో ఉన్నారు. మీరు నాకు హారతి ఎందుకు పడుతున్నారు?" అన్నాను. వారన్నారు. "మహారాజ్! మేం ఫలానా స్థానంలో మిమ్మల్ని తలచుకున్నాం. ఇలా ఇలా చేయమని మీరు చెప్పారు. మేం రక్షించబడ్డాం. ఆపద తొలగింది." అన్నారు. నా కాళ్ళకిందమట్టి జారిపోయింది. చాలాచాలా ఆశ్చర్యం కలిగింది. నేనే కష్టాల్లో చిక్కుకుని ఉన్నాను. నేను వారికి ఎలా సహాయం చేశాను? లేదే! కనుక అప్పుడు నాకు నమ్మకం – నిర్ధారణ కలిగింది. ఆ సంతోషంతో నేను 1921లో రాధాస్వామి ధామానికి ఆరతి చేయడానికి వెళ్ళాను. ఈ జ్ఞానం కలిగాక ఇతరులు గురువు పట్ల విముఖు లవుతారు. కానీ ఈ జ్ఞానం కలిగాక నేను గురువుకు సేవకుడనయ్యాను. నీ ఇష్టుడిని సర్వదా 24 గంటలు నీ దగ్గర ఉన్నాడనుకోవాలని దీని వలన రుజువైంది. ఎందుకంటే ఈ విషయం నాకు విశ్వాసం కలిగేది కాదు కనుక దాతాదయాల్ నా వంటి అజ్ఞానికి రాసేవారు ఇలా –

**గురు తో తేరే పాస్ ఫకీరా, గురు తో తేరే పాస్ ! –**

"గురువు నీ దగ్గరే ఫకీరా! గురువు నీ దగ్గరే"...అని బోధిస్తూ బోధిస్తూ దాతాదయాల్ అలసిపోయారు. కానీ అసలు విషయం నాకు బోధపడేది కాదు. అది నాకు మీ వలన బోధపడింది. 1921 తరువాత ఇక సత్సంగం చేయించలేదు. భారతదేశానికి వచ్చాక కూడా నేను సత్సంగం చేయలేదు.

నా మెడలో డోలు వేశాక ఇక పని చేయక తప్పలేదు. నాకు అర్థమైంది. ఇక మీతో కూడా ఆ మాటే చెబుతాను. గురువు సదా నీ వెంట, నీతోనే ఉంటాడు. దాతాదయాల్ కూడా అనే వాడు.

**దిల్ మే దిల్ మే దిల్ మే దిల్ మే దిల్ మే హై ।**
**న వహ ఆతిశ్ ఆబ్ వ హవా అవుర్ గిల్ మే హై ॥**

నాకు కూడా ఉత్తరంలో రాసేవారు. కానీ నా బుర్రకి విషయం అర్థమయ్యేది కాదు. నా అజ్ఞానం దూరం కావాలని దాతాదయాల్ కూడా నాతో ఓ ఆట ఆడారు. మీరంతా దృఢంగా విశ్వసించండి గురువు 24 గంటలు మీతోనే ఉంటాడు.

**గురు తో తేరే పాస్ ఫకీరా, గురు తో తేరే పాస్ ।**
**త్యాగ్ భరమ్ విచార్ మన్ కా, ఛోడ్ జగత్ కీ ఆస్ ॥**

**ఆస్ కర్ ఏక్ గురు చరణ్ కీ, సబ సే హోయ్ నిరాస్ ॥గురు॥**
**తేరే మన్ మే తేరే తన్ మే, తేరే సాంసో c సాంస్ ।**
**గురు బసేc దిన్ రాత్ ప్యారే, ధర్ చరణ్ విశ్వాస్ ॥గురు॥**

ఈ గురువు విశ్వాసం నాకు కలిగేది కాదు. మొదట బయటి నుండి శబ్దం ఇవ్వబడింది. బస్రా బగ్దాద్ నుండి నేను తిరిగి వచ్చాక అంతరంలో ఆయన రూపం ప్రగటమయింది. మాట్లాడింది. దాతాదయాల్ ప్రగటమయ్యారని, సాక్షాత్కరించారని అనుకున్నాను. అప్పుడు బాహ్య జగత్తు నుండి తొలగి అంతర జగత్తులో నా రూపం ఏర్పడింది. ఈ అంతర జగత్తు నుండి బయటికి తీసిన ఓ సత్సంగీయులారా! నన్ను గురువుగా నమ్మిన వారు మీరే! నేనెవరి అంతరంలోకీ వెళ్ళననే ఆలోచన కేవలం ఈ ఊహ, నా జీవితాన్ని మార్చేసింది. పృథ్వి ఆకాశమైంది. ఆకాశం పృథ్వి అయింది. అర్థం కావటం లేదా? మరి నా అంతరంలోకి వచ్చే ఆ గురువెవరు? అది నా రూపమే! నీ గురువు నీ నిజస్వరూపమే! ప్రతి మనిషి దీనిని అర్థం చేసుకోజాలడు. మీలో కొందరు అర్థం చేసుకోగలరు. నేను నీ అంతరంలో ఉంటాను. ఇదే ఈశ్వరుని నిజమైన పూజ.

మీరు గురుసేవ చేయగోరతారు. అసలైన గురుసేవ ఏదో తెలుసా? నాకు పదివేల రూపాయలిస్తే నేను సంతోషిస్తా కానీ అసలైన గురువు నీ నిజ

స్వరూపం నీలో క్రోధం, ఈర్ష్య, ద్వేషం రానీయకపోవటమే గురు సేవ. సదా ప్రసన్నచిత్తుడై ఉండటమే గురుసేవ. ఈ విషయం బోధ పడినప్పుడు మనిషి మౌనమై పోతాడు. ఎందుకంటే మనిషికి గత కర్మలున్నాయి. కనుక వాసనలున్నాయి. భావాలున్నాయి కోరికలున్నాయి. నేను కర్మనే అనుభవిస్తాను. అసలైన గురువు ఇది. దాతాదయాల్ రాస్తారు.

**గురు నహీఁ తీరథ్ బరత్ మే, గురు నహీఁ జోగ్ అభ్యాస్ ।**
**ఢూంఢ్ అపనే హృదయ మే నిత్, వహాఁ ఉన్ కా వాస్ ॥**

నేను నా అంతరంలో వెదుకుతూ వస్తున్నాను. చూసినది మరొకటయింది. నీ నిజసర్వూపమే అసలైన గురువు. మిగతాదంతా భ్రమలే! ఇది ప్రపంచానికి చూపించేది మాత్రమే! సత్సంగం చేయి. దీనిని ప్రారబ్ధకర్మమంటారు. ఎవరికి ఏది లభించినా అది వారి భావం, విశ్వాసముల ఫలం లభిస్తుంది.

సంతోషంగా నీవు ఇవ్వు. కానీ సంతోషంగా ఎవరిస్తారు? ఎవరూ ఇవ్వరు. మీరు దూరం దూరం నుండి వచ్చారు నిరుత్సాహపడవద్దు. చంద్రకాంత, గిరిధర సింహలుండేవారు. వారు లక్షాధికారులు. ఇద్దరూ వెళ్ళిపోయారు. ఇప్పుడు ఇక్కడ ఖర్చుకు చేయూతనివ్వటం కష్టం. శంకర్ సింగ్ మెడలో జోలె కట్టు కాని, ఇల్లిల్లూ తిరిగి భిక్షమడిగి ఇక్కడ సత్సంగం ఏర్పాటు చేశాడు. మీరు తప్పుగా అనుకోకండి. ఇది మీ డ్యూటీయే! విధియే! ఇక్కడి సత్సంగాన్ని స్థిరంగా ఉంచాలనుకుంటే కొంతయినా సహాయం చేయండి. ఏ వ్యక్తి ఉచితంగా ఉంటాడో అతన్ని ముఫ్తకోర్ ముఫ్తీ అంటారు. అతడు కాజీ (న్యాయాధికారి) కాజాలడు. ఇవి దాతాదయాల్ మాటలు. ఈ శంకర్‌సింగ్ సహాయం కోసం కొన్నిసార్లు సికింద్రాబాద్ బూర్గు మహాదేవ్ దగ్గరికి వెళ్లాడు, మరికొన్ని సార్లు మరోచోటికి వెళ్లాడు. శంకర్‌సింగ్‌కు చెబుతున్నాను. సత్సంగీయులు ఇకముందు తమకు తాముగా సహాయం చేయకుంటే ఎవరి దగ్గరికీ అడగడానికి నువ్వు వెళ్ళకు. ఇక్కడ ఎంత ఖర్చవుతుంది? మీరు లంగర్ భోజన వసతికివ్వండి అని ఎవరూ అనరు. మరి ఎక్కడి నుండి వస్తుంది?రాత్రి యాభై మంది మోటర్‌లో వచ్చారు. నేను సైగ చేశాను. కానీ ఎవరూ పట్టించుకోలేదు. మీరు ఒక్కొక్క పువ్వు, రెండు అరటిపళ్లు తీసుకుని వస్తారు. నా ప్రాణం తింటారు. సత్సంగంలోకి వచ్చేది ఎందుకు? ఏదో అర్థం చేసుకోవాలని, తెలుసుకోవాలని. కానీ నేనిచ్చే జ్ఞానం

అందుకోవడానికి మీరు అర్హులు కారు. సిద్ధంగా లేరు. నాకు ఇది తెలుసు. మీకు ప్రపంచంలోని మాటలు కావాలి.

మీరు మీ విచారాలను, సంకల్పాలను శ్రేష్టంగా ఉంచుకోనండి. మంచి సంతానమును ఉత్పన్నం చేయండి. ఇది ప్రపంచంలోని విషయం. దాతాదయాల్ సైగలలో ఉపదేశం చేసే వాడని కరీంనగర్ నివాసి ఈ వెంకటయ్య కూడా చెబుతుంటాడు. నేను దాన్ని విప్పాను. దాతాదయాల్ వెంకటయ్య దగ్గరికి వెళ్ళే వాడు. ఆయన ఇంట్లో ఉన్న స్త్రీలతో "బిడ్డలారా! మీరు మంచి సంతానాన్ని కనండి" అని చెప్పేవాడు. గత సంవత్సరం ఆయన నాకీ విషయం చెప్పిప్పుడు నా బుద్ధి దిగ్భ్రమ చెందింది. చకితుడనయ్యాను. ఈ శిక్షణ ఇంతకు ముందు ఎవరూ ఇవ్వలేదనుకునే వాడిని. నా కూతురుంది సురత్ ప్యారీ. ఆమె సగం పిచ్చిది. ఇప్పుడు ఒక డాక్టర్ ఔషధం ఇచ్చాడు. మొదటి కంటే బాగా అయింది. కోలుకుంది. లాహోర్‌కు నేనీ అమ్మాయిని తీసుకుని వెళ్ళినప్పుడు ఆయన అమ్మాయిని పరీక్షించాడు. ముఖం చిట్లించి "నువ్వు ఫకీర్ – సన్యాసివై వచ్చావు. ఎలాంటి సంతానాన్ని కన్నావు." అన్నాడు. నా అభిప్రాయం అర్థం చేసుకున్నారా? మీరొచ్చారు. మంచి సంతానాన్ని ఉత్పన్నం చేయండి. ఇళ్ళలో పోట్లాడుకోకండి. పరస్పరం అందరితో, అన్నదమ్ములతో ప్రేమ పెంచుకోనండి. ఒకవేళ పడకపోతే శీతయుద్ధం పెంచుకోకండి. వేర్వేరుగా ఉండండి. అది అన్నిటికంటే మంచిది. ఎక్కడైతే శీతయుద్ధం ఉంటుందో అక్కడ వినాశనం తప్పదు. ప్రతిరోజూ అసహ్యం, ద్వేషం ఆలోచనలు మనసు నుండి వెలువడినప్పుడల్లా వినాశనాన్ని తీసుకువస్తాయి. ఇవి ప్రాపంచికుల మాటలు. నా ఇంట్లోని కలహాలు ఆగకుంటే లేదా నీదీ, నాదీ అనే వేరు తత్వాలు ఆగకుంటే నీవు లక్షసార్లు తల బాదుకున్నా నీకు ఆధ్యాత్మిక సంస్కారాలు లభించవు. నీవు నీ ఇంటికి వెళ్ళజాలవు. కనుక నేను మనుష్య బనో అనే పిలుపునిచ్చాను. మీరు మీ ఇళ్ళలో ఉండండి. ప్రేమగా ఉండండి. అందరూ తమ కర్మను అనుభవిస్తారు. నీ తమ్ముడు అతని కర్మననుభవిస్తాడు. నీవు నీ కర్మను అనుభవిస్తూ ఉండు. మరి వారు ఇందులో సంతుష్టిగా ఎందుకు ఉండరు. మీరు మీ పని చేయండి. పనిలో నిమగ్నం కండి. విషయ వికారాల జీవనం తగ్గించండి. ఇక్కడ యువకులు కూర్చుని ఉన్నారు. నేను నా ముఖాన్ని నలుపు చేసుకుని మరీ చెబుతున్నాను.

చిన్న వయసులో జరిగిన పెళ్ళి నాకు అధిక అశాంతి నిచ్చింది. మనిషిలో శారీరక బలం తక్కువైనప్పుడు అధిక అభ్యాసం అలవాటు అవుతుంది. ఇవి నా జీవితానుభవాలే! ఈ అజ్ఞాన భక్తి వలన ఏ లాభమూ దొరకదు. కానీ ఇది స్వాభావికం. ఎవరి వశంలోని విషయమూ కాదు. కనుక మానసిక, శారీరక బ్రహ్మచర్యములను సాధ్యమైనంత వరకు వశంలో పెట్టుకొనండి. దీని వలన నీకు శుభం కలుగుతుంది. నేను ఏది అర్థం చేసుకున్నానో అది చెప్పాను.ఇక బారహ మాసా పై చెబుతాను. స్వామీజీ చెప్పాడు - ఈ జీవనం ఎక్కడి నుండి వస్తుంది? ఎలా వెళ్తుంది? ఏం చేస్తుంది? ఇది దాని ఒక రూపురేఖ. ఇప్పటి వరకు మనసు వర్ణన చేశాను. ఇక మనసుకు ఆవలి, మనసుకు అతీతమైన మన నిజమైన ఇంటి దాకా చేరుకునేటందుకు ఉన్న శ్రేణులను తరువాత సత్సంగంలో వర్ణన చేయటం జరుగుతుంది.

అందరికీ రాధాస్వామి

# ద్వితీయ సత్సంగం

## హన్మకొండ - 3 ఫిబ్రవరి 1968 సాయంకాలం

(సత్సంగంలో ముందుగా ఈ శబ్దం చదవబడింది)

### శబ్ద్

పియా కీ ఖోజ్ కరే సో పావే ॥ టేక॥
యహ కర్‌తార్ బసత్ ఘట్ భీతర్, కహత్ న కథు బని ఆవే ।

స్వాంసా సార్ సురతి మే రాఖే, త్రికుటీ ధ్యాన్ లగావేఁ ॥
నాభి కమల్ అస్థాన్ జీవ కా, స్వాంసా లగి లగి జావే ।

రహరత్ నాహిఁ పలక్ నిస్ బాసర్ । హాథ్ కవన్ విధి ఆవై ॥
బంకనాల్ హోయ్ పవన్ చఢావై । గగన్ గుఫా రహరావ్
అజపా జాప్ జపై బిన్ రసనా, కాల్ నికట్ నహిఁ ఆవై ॥

ఐసీ రహనీ రహై నిస్ బాసర్, కరమ్ భరమ్ బిసరావై ।
కహే కబీర్ సునో భాయీ సాధో, బహురి న భవ జల ఆవై ॥

నీకు ప్రియుడు దొరకడంలేదా అని నన్ను నేను అడుగుతుంటాను. తమ్ములారా! నేను అర్థం చేసుకున్నదంతా సరైనదో, తప్పో నాకు తెలియదు. కానీ ఆ సర్వేశ్వరుడు ఉన్నాడు. ఆయనేమిటి? ఆ వస్తువేమిటి?

**వహ హై హై హై హై, ఇష్క్ మే కోయీ శక్ నహీం ।**
**మగర్ వహ క్యాహై? యహ కహనే కా కిసీ కో హక్ నహీం ॥**

ఆయన వద్దకు చేరడానికి మార్గం ఉంది. ఏ మార్గం? ఏ పద్ధతి? ఇవాళ ప్రాతః కాలంలో నేనిచ్చిన సత్సంగంలో చెప్పాను. మీ మనసులను శుద్ధి చేసుకొనండని. నీ మనసు ద్వేషం, ఈర్ష్య, మత్సరం, అసహ్యం, ఏవగింపు, లాలూచీల చక్రంలోకి వస్తే ఇక నీవు నీ అంతరంలో ధ్యానం కుదురుతుందని ఎలా ఆశించగలవు? ధ్యానం చేయగలనని ఎలా అనుకుంటావు? మీరాలోచించండి. అందుకే ఈ మార్గం ప్రియుడిని కలుసుకునే మార్గం అందరికీ సుగమమైనది కాదు. ఇది కేవలం ఆయన్ని కోరుకునేవారి కోసమే! కనుక నేను నామ దానమును ఎవరికీ ఇవ్వను.

నేను అనే అహంకారమును సరిచేసుకోదలచుకోనివారికి, తమ దోషాలను తాము చూసుకునే అలవాటు లేనివారికి, తమ మనసును తప్పుడు విచారాల నుండి ఆపదలచుకోని వారికి నేను నామ దానమీయను. వారు వారి జీవనాన్ని వ్యర్థం చేసుకుంటారు. ఎందుకు? నీ చిత్తవృత్తి ఏకాగ్రమయినప్పుడు నీ అంతరంలో మనసులో (Sub-consious mind)లో ఉన్నది పెరుగుతుంది. అది నా జీవనంలో అనుభవించాను. 1941 తరువాత కేవలం కొందరు ప్రత్యేక వ్యక్తులకు తప్ప నేను శబ్ద యోగం దీక్షనివ్వటం నిలిపివేశాను. కాని ఈ విషయం రాధాస్వామి మతం వారితో అనలేదు. ఎందుకంటే ప్రస్తుతం ఏ వ్యక్తి ఎంతమందికి నామదానం ఇస్తే అంత పుణ్యం చేస్తున్నాడనుకోవటం రివాజు. ఇవన్నీ రోచకమైన మాటలు. దక్షిణాచార్య! కళ్ళు తెరువు! నేను పీపల్ మండీకి హుజార్ మహరాజ్ ఇంటికి వెళ్ళాను. అక్కడి నుండి ఆయన రాసిన ప్రేమబాణిని తెచ్చాను. హుజూర్‌రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్, దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్‌జీ మహారాజ్‌కు సద్గురువు. ఆయన అందులో రాశారు. ఎవరి మనసు మలినమై మురికిగా వుందో, ఎవరు ఈర్ష్య, ద్వేషం, మత్సరం కలిగి ఉన్నారో వారికి శబ్ద అభ్యాసం ఇవ్వకూడదు. లేకుంటే వారికి అత్యంత హాని కలుగుతుంది.

గాయత్రి ప్రాణాయామ మంత్రం శూద్రుడు వింటే అతని చెవులను మూయాలని హిందూ శాస్త్రం చెబుతుంది. ఎందుకు అంటే కారణం ఇదే! శూద్రులంటే మోచీ ఇంట్లో పుట్టిన వారో లేక నీచజాతిలో పుట్టినవారో కాదు. ఎవరి మనసులో ఈర్ష్యా, ద్వేషం, మత్సరం నిండి ఉన్నాయో, ఎవరు స్వార్థంతో, ఎవరికైతే తన గొప్పదనం కోసం, గౌరవం కోసం ప్రపంచాన్ని మోసం చేస్తారో, 420 చేసి డబ్బు సంపాదిస్తారో వారు శూద్రులు. అలాంటి వారినే శూద్రులనవచ్చు. మీరు క్షమించాలి. ఇది గురుయిజము దొక ప్రణాళిక ఏర్పడింది. ఒక పంథా ఏర్పడింది. సోషలిజం ఎలా ఏర్పడిందో అలా! అంతే! ఇదే మాట స్వామీజీ మహారాజ్ చెప్పారు :-

**విషయన్ సే జో హోయ్ ఉదాసా । పరమారథ్ కీ జా మన్ ఆసా ॥**
**ధన్ సంతాన్ ప్రీతి నహిఁ జాకే । ఖోజత్ ఫిరే సాధు గురు తా కే ॥**

మనిషి వెదుకుతూ తిరిగే ఆ ప్రియతముడు ఎవరు? జన్మజన్మాంతరాల సిద్ధుల తరువాత అతని గురించిన అన్వేషణ వస్తుంది. నామం పొందదానికి ప్రతి మనిషీ అర్హుడు కాడు. ఇందుకు ఎన్నో జన్మలు పడతాయి. ఎన్నో జన్మలు ఎత్తవలసి ఉంటుంది. జీవన క్రమం (Evolution) ఉన్నతి పొందుతూ వస్తూ ఉంది. ఒకప్పుడు వనస్పతి వర్గంలో ఉండేది. మరొకప్పుడు జడ పదార్థంతో ఉంది. ఇంకొకప్పుడు పశువర్గంలోకి వచ్చింది. తరువాత మానవ శరీరం లభించింది. మానవ దేహంలో కూడా అనేక శ్రేణులున్నాయి. ఎందుకంటే అతడు అనుభవమును ప్రాప్తించుకుంటూ ఉండాలి. ముందుకు సాగుతుండాలి. మోక్షానికి అర్హులు కేవలం బ్రాహ్మణులు, క్షత్రియులే. బ్రాహ్మణులంటే బ్రాహ్మణుల ఇంట్లో జన్మించిన వారని కాదు. బ్రాహ్మణులంటే - ఎవరిలోనైతే నాలుగు వర్ణాల మనుషుల పట్ల దయాభావం ఉందో వారు బ్రాహ్మణులు. పాపులు, అత్యాచార పరులు, బందిపోట్లపై కూడా దయా భావం కలిగిన వారు నిజమైన బ్రాహ్మణులు. వారు తమ వాక్కుతో హితం చేయగలరు. తమ శక్తితో అన్ని వర్ణాల మనుషులకు రక్షణ కల్పించాలనే కోరిక గలవారే క్షత్రియులు. ఎవరైతే సర్వ హితైషులో వారే క్షత్రియులు, బ్రాహ్మణులు. ఎవరి హృదయంలో దయాభావం ఉంటుందో కేవలం వారే ఈ నామం పొందదానికి అర్హులు కాగలుగుతారు.

మీరాలోచించండి. ఇళ్ళలో చూడండి. బయట చూడండి. మీ జీవన అధ్యయనం మీరే స్వయంగా చేసి చూడండి. మనిషి అంతరంలో బ్రహ్మ లేక

ఆ పరమాత్మ ప్రకాశం వస్తూ ఒక రకమైన చేతనను పుట్టిస్తుంది. దీనిని మనసు, బుద్ధి, అహంకారం అంటారు. సూర్యుని ప్రకాశం భూమిపైకి రానంత వరకు ఏ వస్తువూ ఉత్పన్నం కాజాలదు. ఇదే విధంగా ఎప్పుడైతే ఆ ప్రకాశ రూప ఆత్మ ఈ శరీరంలోకి వస్తుందో దానిలోపల చేతన (Sensation) పుడుతుంది. ఆ ప్రకాశం ఈ శరీరం లోకి వచ్చినప్పుడు అతనిలో మనసు, చిత్తం, బుద్ధి, అహంకారం ఏర్పడతాయి. ఇక అతని లోపల ఏ వస్తువు అన్వేషణ జరుగుతుంది?

## భాద్రపద మాసం

**భాదోం మాస్ తీసరా జారీ । దౌం లాగే సబ జగ్ కో భారీ ॥**

దౌ అని అగ్నిని అంటారు. ఏదైనా వస్తువు కావాలనే తపన కలగటం కూడా అగ్నే. 'దౌం' అని తపన, లాలస లేదా వాసన, కోరికను అంటారు. "ఎవరైతే శాంతిని కోరతారో, పరమ సుఖం కావాలనుకుంటారో, ఎవరైతే రాముడిని కలుసుకోగోరతారో అథవా తన నిజగృహానికి వెళ్ళగోరతారో వారి కోసమే ఈ శబ్దం" - అంటారు స్వామీజీ మహారాజ్. కానీ ఈ శిక్షణకు అర్హులు చాలా కొద్ది మంది మాత్రమే ఉంటారు. అందుకే దాతాదయాల్ మహర్షి శివవ్రత్ లాల్ జీ మహారాజ్ సునామ్ స్టేషన్‌కు వచ్చి నాకు దర్శనమిచ్చి "నీవీ శిక్షణను మార్చాలి." అన్నారు. ఇవాళ రేపటి గురువులు సత్సంగీలను "సత్సంగానికి రండి" అని పిలుస్తారు. దాతాదయాల్ చలికాలంలో ఉదయం ఐదు గంటలకు, వేసవిలో మధ్యాహ్నం ఒంటిగంటకు సత్సంగం చేసేవారు. అవసరం ఉన్నవారు వచ్చేవారు. నేను శిక్షణలో, బోధనలలో పరివర్తన తెచ్చాను. మీరు నామం వైపు వెళ్లకండి. ముందుగా 'మనిషి' కండి. ఈ మాట హుజూర్ మహారాజ్ కూడా అన్నారు. ఆయన "ఇన్సాన్‌బనో" "మనిషివి కా" అనే శబ్దం ఉపయోగించలేదు కానీ ఇతర పదాలతో చెప్పాడు. "ప్రేమవాణి"లో రాశారు. ఎవరైతే మనసును అదుపు చేయజాలరో, ఎవరి మనసు మురికిగా ఉందో, ఎవరు మనసును అదుపు చేయగోరరో వారు శబ్ద అభ్యాసం చేయకూడదు. మరి ఏం చేయాలి? రాధాస్వామి మతంలో "హిదాయత్ నామా"లో రాశారు.

**భోజన్ థోడా ఖావ్, తేరే భలే కీ కహూం ।**
**కడువా బచన్ న బోల్, తేరే భలే కీ కహూం॥**

**జీవ దయా తూ పాల్, తేరే భలే కీ కహూం ।**
**సత్సంగ్ మే తూ జావ్, తేరే భలే కీ కహూం ॥**

ఎలాంటి శిక్షణలు, బోధనలు? జీవ దయ పాటించటం, కటు వచనాలను పలకక పోవటం, ఎవరి హృదయాన్నీ బాధించకపోవటం, ఇవన్నీ మానవతా సూచకాలే! ఆయన అక్కడ ఇది రాశారు. మీరు "సారవచన్" పద్యంలో ఈ వాణిని చదవండి. మీ మనసులో ప్రతినిత్యం ఆలోచించండి. మీరు మీ కటు వచనాలతో ఈ రోజు ఎందరి చిత్తములను బాధించారో! మాంసం తినటం మంచిది కాదు. కానీ నేను దీనిని అంత చెడు అనుకోవటం లేదు ఎంతైతే లోకులు తమ మాటలతో, చాడీలతో, నిందలతో లోకుల చిత్తములను బాధిస్తుంటారో అంత చెడు అనుకోవటం లేదు. మనిషి మనసు పవిత్రమైనప్పుడు అతనికి సత్యమైన ప్రియతముడి అన్వేషణ ప్రారంభమవుతుంది. సమస్త ప్రపంచం ఏదో ఒక వస్తువు అన్వేషణలో తిరుగుతోంది. ఆ అన్వేషణ ఏమిటి? అది శాంతి. ఈ సంపూర్ణ సాధనల పరిణామం శాంతియే. ఈ మాటే హుజూర్ మహారాజ్ రాయ్ సాలిగ్రామ్ సాహబ్ 'ప్రేమవాణి' రెండవ భాగంలో రాశారు.

**"మేరే జాన్ ప్రాణ్ కే ఆధారే రాధాస్వామి సత్‌గురు**
**దయాల్ నే ముఝే సంభాలా హై"**

ఇంకా రాస్తారు -

**ఘాత్ మాయా నే కియే బహు భాంతీ ।నిరఖ్ దే బఖ్శీ మోహి శాంతీ ॥**

సంత్ మతం అసలు ఉద్దేశ్యం ఆత్మశాంతి. ఇదిగాక ఇతర మరో సంత్ మతం లక్ష్యం ఉంటే దాని గురించి నాకు తెలియదు. ఇక నీకు లభించేదంతా నీ విశ్వాస ఫలమే. ఈ రోజు నేను ఆసుపత్రికి వెళ్ళాను రాజేశ్వరరావు భార్య జబ్బు పడింది. ఆమెకు ఆపరేషన్ జరిగింది. ఆమె నన్ను పూజిస్తుంది. ప్రేమిస్తుంది. "బాబాజీ! నాకు ఆపరేషన్ అయ్యేటప్పుడు మీరొచ్చారు. "బిడ్డా! నీవు బాగవుతావు" అన్నారు అంది. ఆమె అలా చెప్పాక ఆలోచనలో పడ్డాను. "ఫకీర్! రాజేశ్వర్‌రావు భార్య జబ్బు పడిందని నీకు తెలుసా" లేదు. ఒకవేళ నేనీమాటను పరదాలో దాచి మీ నుండి తప్పుడు గౌరవం మర్యాద పొందితే లేదా ధనం తీసుకుంటే నా జీవన పరిణామం ఏమవుతుందో చెప్పండి. స్వామీ రామకృష్ణ పరమహంసకు గొంతు కాన్సర్

అయింది. ఆయన శిష్యుడు ఒకరు నా సత్సంగానికి వచ్చాడోసారి. విదేశాల్లో ఓ ఆంగ్లేయుని అంతరంలో స్వామీ రామకృష్ణ పరమహంస రూపం ప్రగటమైందట. అప్పటి నుండి అతడు స్వామీ రామకృష్ణకు శిష్యుడయ్యాడు. అతని అంతరంలోకి తను వెళ్ళలేదని స్వామీ రామకృష్ణ పరమహంస ఎక్కడైనా రాశాడా అని ఆ శిష్యుడిని అడిగాను. లేదని జవాబిచ్చాడతడు. రామకృష్ణ పరమ హంసకు కష్టం కలిగిందీ అంటే కలగ వలసి ఉండే కలిగింది. కారణం పై కారణమే అన్నాను నేను. ఇదాయన కర్మకు ఫలితం.

**కర్మ ప్రధాన్ విశ్వకర్ రాఖా । జో జస్ కీన్హ సు తసు ఫల్ చాఖా ॥**

స్వామీజీ మహారాజ్ అంటారు.

**"కర్మ జో జో కరేగా తూ, అంత్ మే భోగనా పడ్‌నా"**

మీరు తప్పించుకుని ఎక్కడికి పోతారు? మీరు ప్రపంచాన్ని మోసగించవచ్చు. నేను గడ్డం పెంచి, నన్ను నేను పరమహంసనని చెప్పుకుని మీ నుండి అసలు విషయాన్ని పరదాలో దాచి ఉంచగలను. కానీ నేను నా ఆత్మను మోసగించజాలను. నేను ఎవరి అంతరంలోకీ వెళ్ళనప్పుడు వెళ్తానని ఎలా చెబుతాను? మరి అలా వెళ్ళేది ఎవరు? ఓ మానవ! నీ విశ్వాసమే, ఆలోచనే, సంకేతమే అది. ఫకీర్‌చంద్ రూపమును తన అంతరంలో ధ్యానంలోకి తెచ్చుకునే వారు కాలుని పూజ చేస్తున్నారనవచ్చు. రాధాస్వామి మతం జీవించి ఉన్న పూర్ణ పురుషుని సాంగత్యానికి మహత్యం ఇస్తుంది.

**జీవిత గురు కో ఢూంఢ్, తేరే భలే కీ కహూం ।**

దక్షిణాచార్య! మీరు దక్షిణానికి ఆచార్యులు. నేను నాలో నేనే ఆచార్యుడను. నేనేం చెబుతున్నానో ఆలోచించండి. నిప్పు అంటుకుంది. నన్ను నేను రక్షించుకోవాలి అని ఎపుడైతే మనిషికి కోరిక కలుగుతుందో అప్పుడు అతడు పడిపోయినా ఫర్వాలేదు. నేను సైతం ఇంత ఎత్తుకు ఎదిగినా పడిపోతుంటాను. నా ప్రకృతి ననుసరించి నేను పడిపోయినా దానిని అంగీకరిస్తాను. నేను నా పొరపాట్లను నా అంతరంలో కూర్చుని తెలుసుకుంటాను. మొదట్లో నా తప్పుల్ని నా గురువు ఎదుట చెప్పే వాడిని. ఇప్పుడు మీ ఎదుట నా లోపాలు, తప్పులు చెబుతుంటాను. నా భార్య తద్దినం జరిగింది. మా కొడుకు వచ్చాడు. రు. 1500/- ఖర్చయ్యాయి. నాకు డబ్బు అవసరమైంది.

కట్నీకి చెందిన ఓ సజ్జనుడున్నాడు. అతడు మా అమ్మాయి కోసం నెలనెలా 100/- రూపాయలు పంపేవాడు. 50/- మానవతా మందిరానికి ఇచ్చేవాడు. పగటి పూట మౌనంగా ఉంటాను. 12 నుండి 2 గంటల వరకు పోస్ట్‌మెన్ కోసం మని ఆర్డర్ తెస్తాడని ఎదురుచూశాను. మనిషి మస్తిష్కం కొంత ఇలాగే తయారై ఉంది. సాయంత్రం సత్సంగీ వచ్చాడు. నేను నా ఏడుపు ఏడ్చాను. "బాబా! నువ్వు నా వెనక ఎందుకు పడ్డావు? నేను మీకంటే పడిపోయిన మనిషిని" అని. రెండవరోజు మనీఆర్డర్ మానవతా మందిరం కోసం వచ్చింది. అది ఆమెది కాదు. చూడండి మిత్రులారా! నేను మీకు నిజం చెబుతాను. ఇది నా అనుభవం. ఏ మనిషైనా సంతైనా మహాత్ముడైనా శరీరంలో ఉన్నంత వరకు జీవుడే! కొందరిలో దోషాలు ఎక్కువ కొందరిలో తక్కువ. అందుకే నేను ఇతరుల పొరపాట్లను పట్టించుకోను. మరిచిపోతాను. ఎందుకంటే నేను స్వయంగా పడిపోతుంటాను. మీరు కూడా పడిపోతుండ వచ్చు. ఒకవేళ నీవు పడిపోతే నువ్వు ముందరికి నడవాల్సి ఉందనీ గుర్తు పెట్టుకో. నా బలహీనతలను నీవు అధ్యయనం చేయి. నేను నా శబ్దాలలో చెప్పాను. స్వామీజీ మహారాజ్ తన వాణిలో చెప్పాడు - మనసును నిరఖ్ పరఖ్ -గమనిస్తూ చేస్తూ ఉండు. విషయం ఒకటే! నేను చెప్పే శైలి వేరు. కానీ పుస్తకాలు ఇలా రావు. నీవు నీ మనసుకు కాపలా కాయి. నీవు పడిపోతావు. ఏం ఫర్వా లేదు. పిల్లవాడు పడిపోడు. వాడు పడిపోకుంటే ముందు ముందు ఎలా ఎదుగుతాడు? ఇది ఒక రకమైన అన్వేషణ. ప్రతి మనిషిలో ఇది ఉంటుంది. స్వామీజీ మహారాజ్ ఇంకా ఇలా అంటారు.

**తీన్ తాప్ కా పదా పసారా । ఏక్ ఏక్ జీవ్ ఘేర్ కర్ మారా ॥**

నేను సత్సంగంలో తరచుగా చెబుతుంటాను. నేనివాళ గలగల మాట్లాడుతున్నాను. మా అబ్బాయి 200/- రూపాయలు పంపుతాడు. 100/ - కట్నీ వాళ్ళిస్తారు. 40/- దుర్గాదాస్ ఇస్తాడు. 25/- బిబ్బో ఇస్తుంది. అప్పుడు ఇంటి ఖర్చు నడుస్తుంది. అప్పుడు నాకు గడగడా మాట్లాడానికి వీలవుతుంది. ఈ డబ్బు లేకుంటే ఈ జ్ఞాన ధ్యానాలన్నీ వెనుకంజ వేస్తాయి. నేను మీకు ఆచరణ విషయం చెబుతాను. ఉపదేశించటం వేరు. మనసును అదుపు చేయటం వేరు. ఈ మనిషి ఎక్కడికి వెళ్తాడో నీకు తెలుసు. అందుకే మార్గం ఏమిటంటే "ఓ మనిషీ! నీవు నీ కుటుంబాన్ని పోషించు. కుటుంబానికి

ఇవ్వు. కుటుంబం నుండి తీసుకో. నీకు సంబంధించి ఉన్న వారికి సహాయం చేయి. ప్రపంచంలో నీ జీవికకు సాధనాలు లేకుంటే నీవు ప్రపంచంలో ఏం చేయగలవు? కనుక నేను 'మనుష్యబనో' "మనిషివి కా" అనే పిలుపునిచ్చాను. మీరంతా ముందుగా మీ కాళ్ళపై మీరు నిలబడేటందుకు ప్రయత్నించండి. మీ అవసరాలను పరిమితంగా ఉంచండి. పరిమిత ఆదాయం నుండి సాధ్యమైనంత వరకు జీవనం గడపండి. దీని గురించి ఆలోచించి విచారించకండి. స్వామీబాగ్‌లో భేంటులు వచ్చేవి కావా? దాతా దయాల్ అనే వారు 'హుజూర్ మహారాజ్ వచ్చినప్పుడు చాలా రూపాయలు పోగయ్యేవి. హుజూర్ మహారాజ్ మరోరకం మహాత్ముడు. ఆయన ఇస్తూ ఉండేవాడు. నేను కూడా ఇస్తూ ఉంటాను. దాతా దయాల్ కూడా ఇస్తుండేవాడు. మీరు ఆశ్చర్యపోతారు. నా భార్య చనిపోయినప్పుడు 3979 రూపాయలు వదిలివెళ్ళింది. 1200 ఆమె క్రియా కర్మలకు ఖర్చయ్యాయి. ఓ సత్సంగి బాధల్లో ఉన్నాడు పని జరుపుకోమని అతనికి 1100/- ఇచ్చాను. ఇస్తే ఇచ్చే వారి ఆపదలు దూరం అవుతాయి. 'చాలా సంపాదించు. చాలా ఖర్చు పెట్టు.' దీని పేరే మానవత. నీవు మనిషివైనప్పుడు మనిషిగా మారినప్పుడు నీకు ఆనందం లభిస్తుంది. నేను పెద్దపెద్ద ధనవంతులను చూశాను. వీళ్ళకు ధనమున్నా అశాంతిగానే ఉంటారు. శాంతి వేరు. అదెప్పుడు లభిస్తుంది? మనసును దాటి వెళ్ళినప్పుడు అది లభిస్తుంది. శరీరంలో మనసులో ఉంటూ మీరు శాంతి కావాలనుకోకండి. ఇవాళ నా దగ్గరికి ఓ వ్యక్తి వచ్చాడు. "మహారాజ్! బాబా! శాంతి!" అన్నాడు. "బాబా ఈ శాంతిని అన్వేషిస్తూ అన్వేషిస్తూ చనిపోయాడు" అన్నాను. తనువులో, మనసులో శాంతి లేదు. తనువులో, మనసులో ఆనందం ఉంది. వీటిలో నువ్వు ఆనందం పొందగలవు. జీవనమును నియమపూర్వకముగా గడుపు. నీవొకవేళ శాంతిని అన్వేషిస్తే అది లభించదు. ఇది నా అనుభవం. నేను చెబుతున్నదంతా పొరపాటు కూడా కావచ్చు.

**జస్ జల్ జీవ పడే ఘబరావేఁ । ఛూటన్ కీ కోయీ జుగత్ న పావేఁ ॥**
**కామ క్రోధ మద లోభ సతావేఁ । మాయా మమతా ఆగ్ లగావేఁ ॥**

నీవు మనసులో, శరీరంలో ఉన్నంత వరకు నీ ఆ చింత దూరం కాజాలదు. దానికి ఒక చికిత్స ఉంది. నీవు నిద్ర మాత్ర మింగి గాఢనిద్రలోకి

వెళ్ళు. అప్పుడు మరిచిపోతావు. లేదా సమాధిలోకి వెళ్ళి మరిచిపోతావు. లేదా మనసు బలమైనదైతే విచారంతో దాన్ని కోసి వేయగలవు. తొలగించగలవు. ఇవి మూడు పద్ధతులు. ఇది తప్ప మరే ఉపాయమూ లేదు. అందుకే సంతులు ఈ ప్రపంచాన్ని కాలం మరియు మాయ అని అన్నారు. ఈ ప్రపంచంలో ఎక్కడా సుఖం లేదని వారు నిర్ణయించేశారు. మరి సుఖం ఎక్కడుంది? అంతరంలోకి వెళ్ళటం వలన, మన స్వరూపం లోకి వెళ్లటం వలన, లీనం కావటం వలన, లేదా దేహం, మనసు విచారాలను, అహంభావమును మరిచిపోవటం వలన సుఖం ప్రాప్తించగలుతుంది.

**కోయీ కరమ్ కోయీ భరమ్ సంభారే ।**
**కోయీ విద్యా కోయీ జప్ తప్ ధారే ॥**

**కోయీ మందిర్ జా మూరతి పూజా ।**
**కోయీ తీరథ్ కోయీ వరత్ మే జూఝే ॥**

**యహ సబ్ భూలే భటకా ఖాయేఁ ।**
**కోయీ న ఇన్ కీ భూల్ మిటాయేఁ ॥**

వీరంతా ఎందుకు మరిచిపోయి ఉన్నారు? నీ మనసు విచారాల నుండి ఎప్పటికీ తప్పించుకోలేవు. అందుకే అంటారు. బలవంతంగా కొట్టి ఏడవనీయవద్దు. మనం ఇక్కడుంటాం. ఇంట్లో వారో, ప్రాపంచికులో చూస్తారు. మనం వారి మాటలు వింటాం. నీవు ఎంత మంది నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తావు.? బాహ్యప్రభావం నీ మేధస్సుపైన ప్రభావం వేయకుండా ఉండజాలదు.సంతులకు కోపం రాదని లోకులంటారు. నేను హుజూర్ బాబా సావన్ సింగ్‌జీని చూశాను. ఆయన సోంటోలతో సత్సంగీయులను కొట్టేవాడు. ఎందుకంటే వాళ్ళాయనను వేధించేవారు. ఇది ప్రపంచం. అందుకే సంతులన్నారు – "సోదరా! ఈ ప్రపంచం కాలం మరియు మాయలతో ఏర్పడింది." ఇందులో ఇలా జరుగుతూనే ఉంటుంది. ఆయన ఒక యుక్తి చూపారు. దీని వలన నీవు రాకపోకల నుండి శాశ్వతంగా రక్షించబడగలవు. నువ్విక మళ్ళీ ఇక్కడికి రావు. ఈ కష్టం సహించవు.

**క్యా పండిత్ క్యా భేష్ గృహస్థీ । యహ సబ్ బసేఁ కాల్ కే బస్తీ ॥**

ఎందుకంటే వీళ్ళంతా మనసులోనే ఉంటారు. మనసుతో పుస్తకాలు రాస్తారు. మనసుతోనే మంత్రాలు చదువుతారు. వీళ్ళు ఏ పనిచేసినా మనసుతోనే చేస్తారు. మనసు ఆనందమును ఇస్తుంది. మనసులో నిరానందం కూడా ఉంది.

**చౌరాసీ మే జీవ భరమావేఁ । నరక్ స్వర్గ కే ధక్కే ఖావేఁ ॥**
**జో కోయీ ఇన్ సే కహే సమఝాయీ । ఉల్టీ మానేఁ కరేఁ లడాయీ ॥**
**కలియుగ్ కర్మ ధర్మ నహీఁ కోయీ । నామ బినా ఉద్ధార్ న హోయీ ॥**

నామం వినా ఉద్ధారం ఎందుకు కాదు? నేను ఉదయం చెప్పాను. మనిషి మరణించేటప్పుడు ఏదో ఒక రూపం అతని ఎదుటికి వస్తుంది. ఏదో విచారం, ఆలోచన, జ్ఞాపకం వస్తుంది. లేదా ఏదైనా విషయం వస్తుంది. ఆ రూపం, విచారం లేదా మాట, విషయం ఏమిటి? ఎప్పటి వరకు నువ్వీ మనసు నుండి బయట పడకుంటే ఇది నీకు అడ్డంకి అవుతుంది. కనుక నువ్వు జీవితంలో నీ అంతరంలో శబ్దం వినిపించడానికి ప్రయత్నించు. నీవు అంత్య సమయంలో శబ్ద గురువును పట్టుకుని భవసాగరం నుండి దాటిపోతావు. మరణ సమయంలో దాతా దయాల్ రూపం ప్రగటమైందనుకో! నువ్వు తీరానికి చేరుకోవచ్చు. దాతాదయాల్ స్వయంగా దాటి ఉండిన వాడై ఉండాలి. దాతాదయాల్ ఎక్కడికి వెళ్ళారో నాకేం తెలుసు? మీకు ఓ సంఘటన చెబుతాను. దాదాపు 45 సంవత్సరాల కిందటి మాట. నేను అభ్యాసంలో కూర్చున్నాను. దాతాదయాల్ ప్రగటమయ్యారు. నా పుస్తకాలు ఆయన చేతిలో ఉన్నాయి. ఆయనన్నారు – "ఫకీర్! నేను నీ పట్ల ఎంతో ప్రసన్నంగా ఉన్నాను. నీవు గమ్యానికి చేరుకున్నాక నేను ఇక్కడి నుండి వెళ్ళిపోతానని నీకు మాటిచ్చాను. ఇక ఇప్పుడు నేను వెళ్తాను" అని. అంతే! ఆయన అలా కూర్చుండిపోయారు. కళ్ళు మూసుకున్నారు. ఆయన శరీరం నుండి అగ్నిజ్వాల వెలువడింది. చితిమండింది. నా కళ్ళు తెరుచుకున్నాయి. నా చిత్తంలో ఒక ఊహ, ఆలోచన వచ్చింది. బహుశా ఈయన దాతాదయాల్‌యే కావచ్చు. కానీ దీని తరువాత కూడా చాలాసార్లు ఆయన స్వప్నంలో వచ్చారు. ఒకవేళ ఆయన మళ్ళీ రాకుంటే అంతరంలో దాతాదయాలే ప్రగటమయ్యారని నేను ఒప్పుకునే వాడిని. ఏం భాయీజీ! విషయం

సముచితంగానే ఉందా? లేదా? ఇప్పుడు నేనాలోచిస్తాను - నా అంతరంలో ప్రగటమైన, శరీరం దగ్ధమైన ఆ దాతాదయాల్ నిజంగా దాతాదయాలేనా? కాదు. అది నా ఆత్మయే. దాతాదయాల్ రూపంలో నా ఎదుటికి వచ్చింది. ఎందుకంటే నాకు ఆయనతో అదే సంబంధం ఉంది. అదే వాగ్దానం ఉంది. నేను నా ఆలోచనతో, ఊహతో గమ్యానికి చేరుకున్నానని భావించాను. ఓ ప్రాపంచిక ప్రాణులారా! ఏ సంతూ ఇలా స్పష్ట శబ్దాలతో వర్ణించని గుప్త రహస్యం ఇది. సైగల రూపంలో సంకేతాలిచ్చారు. నేను ఈ రహస్యాన్ని బట్టబయలు చేశాను. ఎందుకంటే రహస్యం విప్పి చెబితే మన ధార్మిక భేదభావాలు ధార్మిక పక్షపాతాలు సమాప్తం కాగలుగుతాయి. ఓ మానవా! నాలో ప్రగటమైన రాముడు, కృష్ణుడు నా మనసే. నీలో ప్రగటమయ్యే బాబా ఫకీర్ నీ మనసే! ఓ మానవా! నీలో ఏ మహ్మద్ సాహబ్ ప్రగటమవుతారో అది నీ మనసే! అజ్ఞానం కారణంగా మానవ జాతి విభజింపబడింది. ప్రపంచంలో సంతుల బోధన రానంత వరకు, వ్యాపించనంత వరకు ప్రభుత్వం లక్ష ప్రయత్నాలు చేసినా ధార్మిక ఐక్యత ఉత్పన్నం కాజాలదు. భారత దేశ కల్యాణం జరగదు. ఎందుకంటే ఇది నా మనో విజ్ఞానం. సైకాలజీ. నేనెవరికైనా బోధిస్తే ఎవరూ వినరు.

నేనీ విషయమై ఒక రచన కూడా చేశాను. వామనపల్లిలో ఒక స్త్రీ ఉండేది. ఆమె బహిర్భూమికి వెళ్లినప్పుడు ఆమెను ఓ భూతం ఆవేశించింది. ఎవరో నా ఫొటో ఆమెకు చూపారు. భూతం పారిపోయింది. నేనైతే వెళ్ళలేదు. కానీ ఇది రేడియేషన్. నేకొక సత్సంగంలో చెప్పాను. నీవు ఏ మనిషి విచారధారను తీసుకుంటావో, నీ స్థితి కూడా ఆయనలాగే అవుతుంది. కనుక నీవు నీ ఆదర్శం సదా సంత్ మతానిదే పెట్టుకో. అప్పుడు నీకు శుభమవుతుంది. "నిన్ను నీవు తెలుసుకో"మని సంత్ మతం చెబుతుంది. "నిన్ను నీవు తెలుసుకో! నీ అసలు రూపం శబ్ద ప్రకాశాలే. నీ ఇష్టుడు బాబా ఫకీర్ కాదు. నీ ఇష్టుడు శబ్ద ప్రకాశాలు కావాలి. ముసల్మానుల పుస్తకాలలో "అవ్వల్ అల్లాహ నూర్ అపనాయీ, కుదరత్ కే సబ్ బందే" అని రాయబడింది. అల్లాహ అన్నిటి కంటే ముందు మహమ్మద్ సాహబ్‌ను తన ప్రకాశంతో పుట్టించాడు. ఇందులో కూడా ప్రకాశం ఉంది. గాయత్రీ మంత్రంలో కూడా ప్రకాశం వస్తుంది. పార్శీలలోకూడా ప్రకాశం ఉంది. హజరత్ మూసా కూడా కోహతూర్‌పై ప్రకాశమునే చూశాడు. కనుక నీ

ఆదర్శాన్ని, ఇష్టాన్ని ప్రకాశంగా ఏర్పరుచుకో. కానీ అక్కడివరకు నీవు సుగమంగా చేరుకోజాలవు. కనుక ఏ పురుషుడు ప్రకాశమయమై ఉన్నాడో, ఎవరైతే బ్రహ్మమయమై ఉన్నారో, ఎవరైతే శబ్దమయమై ఉన్నారో వారి సాంగత్యం చేయి. కొన్ని రోజులు ఎవరైనా శబ్ద అభ్యాసి గురు సాంగత్యం చేయి. ఎవరి లోపల ప్రకాశం ఉందో వారి సాంగత్యం చేయి. వారి రేడియేషన్ నీలో ప్రకాశాన్ని ఉద్భవింప చేస్తుంది. వారిలో శాంతి ఉంటే నీలోకూడా శాంతి వచ్చేస్తుంది. ఇది నియమము.

**నామ్ భేద్ హై అతికర్ ఝీనా । బిన్ సత గురు కాహూ నహిఁ చీన్హా ॥**

ఆ నామమును సద్గురువు లేకుంటే ఎవరూ తెలుసుకోజాలరని స్వామీజీ కథనం. ఈ రహస్యాన్ని స్పష్టం చేశాను. కనుక నేను సంత్ సద్గురు వక్తనని చెబితే తప్పేమిటి? పాపమేమిటి? కేవలం ఇంతే విషయం. పాత రోజుల్లో ఈ రహస్యం అర్హులకే చెప్పబడేది. లేదా ఎవరైనా యోగ్యపురుషులకే, గురుముఖులకే ఇవ్వబడేది.

నా ఈ స్పష్ట కథనం హానికారకం కూడా! కానీ ఏం చేయాలి? నాపైన జగత్ కళ్యాణ బాధ్యత ఉంది. నేనాలోచించాను. ఈ రహస్యాన్ని విప్పడానికి బదులు మన భారత దేశంలో ఏవైతే ధార్మిక మతపక్ష పాతాలు వ్యాపించి ఉన్నాయో, వేటి కారణంగా మానవ జాతి భిన్న భిన్న సంప్రదాయాలలో విభక్తమైందో వాటికి ఏ చికిత్సా లేదు. నా భావాన్ని అర్థం చేసుకున్నారా?

గురువు శరీరాన్ని మార్చాడు... గురువు శరీరాన్ని మారుస్తాడు. అంటే దాతాదయాల్ శరీరం వదలి బాబా ఫకీర్ శరీరంలో ఆత్మ వచ్చిందని కాదు. ధార వస్తుందని ఆగ్రా వాళ్ళంటారు. ధార అంటే ఏమిటి? దాతాదయాల్ శరీరం రాత్రి త్యజింపబడింది. నాకు తెలియదు. తను అస్వస్థుడనయ్యానని ఆయన ఉత్తరం వచ్చింది. నేను శలవు కోసం దరఖాస్తు చేశాను. ఉద్యోగులకు శలవు క్రమానుసారం దొరుకుతుంది. రాత్రి కలలో ఎవరో చెప్పారు - దాతాదయాల్ శరీరాన్ని త్యజించారని. నాకేం కనిపించింది? ఏడు మైళ్ళ ఎత్తు రెండు మైళ్ళ పొడవు ప్రకాశం సమూహం రూపంలో నా శిరసులోకి వచ్చింది. అలా వచ్చిన సమస్త ప్రకాశం నా శరీరంలోకి ప్రవేశించింది. మెలకువ వచ్చింది. నా భార్య భాగవతి నిద్రిస్తోంది. నేనామెను నిద్రలేపి, "ఇలా ఇలా జరిగింది" అని చెప్పాను. ఎవరి మృత్యువును గురించి స్వప్నం

వస్తుందో వారి ఆయువు దీర్ఘంగా ఉంటుందని ఆమె చెప్పింది. నేను ఒక ఉత్తరం దాతాదయాల్‌కు రాశాను. ఆయన శరీరం వదిలిపోయారని నాలుగవరోజు ఉత్తరం వచ్చింది. దాతాదయాల్ రూహ్ ఆత్మ, సారం నా లోపల ప్రవేశించిందా అని నా ఆత్మను ప్రశ్నిస్తాను. లేదు లేదు లేదు. ఇది నా మనస్సు ఆటే. నా జీవితమంతా చేసిన ధ్యానం, నా సంపూర్ణ భక్తి దాతాదయాల్ శరీరంపైన చివరి వరకు అతిగా ఉంది. ఎప్పుడైతే ఆ శరీరం ఇక లేదో అప్పుడు ఆ నా మనసులోని ప్రేమ నా ప్రకాశం నా లోపలికి తిరిగి వచ్చేసింది. దీని రుజువేమిటని మీరడగవచ్చు. ప్రమాణం నేనిస్తాను.

గోపీగంజ్‌లోని రాధాస్వామి ధామంలో జరిగిన సంఘటన. అక్కడికి నేను వెళ్ళాను. అక్కడ మోహన్‌లాల్ సోదరుడుంటారు. అతడికి దమ్ము, ఆయాసం. కొందరతడిని ఎత్తుకుని నా దగ్గరికి తెచ్చారు. నేనతడిని చూసి, “బాబా! రోగాన్నైతే నేను తగ్గించలేను. రెండు నెలల లోపల నీవు చనిపోతావు” అన్నాను. ఒక నెల లోపలే (29వ రోజున) అతడు చనిపోయాడు. అతడు చనిపోయినప్పుడు అతణ్ణి మంచంపై నుండి కిందికి దింపారు. నా ఫొటో గోడకు వేలాడుతోంది. అది కదల సాగిందట. 15 నిమిషాల వరకు అతని ప్రాణం బయట పడనంత వరకు ఆ ఫొటో కదులుతూనే ఉంది. అక్కడున్న వాళ్ళంతా కదులుతున్న ఆ ఫోటోని చూడసాగారు. నా దగ్గరికి అతని తల్లి, తమ్ముడు వచ్చారు. “ఆ సమయంలో జోరుగా గాలి వీచిందా” అని అడిగాను. లేదన్నారు. ఫొటో ఎందుకు కదిలిందా అని ఆలోచించసాగాను. ఫొటోలో అతని ధ్యానం బంధింపబడి ఉందనే ఆలోచన కలిగింది. అతని చిత్తవృత్తి ఫొటోపై ఉంది. ఎందుకంటే అతని ప్రాణం పోవడానికి సిద్ధమైంది కనుక అతని ప్రాణశక్తి కారణంగా ఫొటో కూడా కదిలింది. ఎవరైతే గురువు గారి ఫొటో ఊహతో ధ్యానం చేస్తారో వారికి అంతగా లాభం కలగదు. ఎందుకంటే ఫొటో గురువు రూపాన్ని మనసు ఎదుటకు తెచ్చుకోడానికి ఒక సాధనం. ఒక సంబంధం. అంతే గురువుగారి ధార వచ్చిందని లోకులన్నారు. గురువు జ్ఞానమే, గురువు శిక్షణ, బోధనయే గురుధార. ఆ ధార ఒక్క వ్యక్తి లోనే కాదు వేలాది మంది మనుషులలోకి వెళ్ళగలుగుతుంది. నేను దాతా దయాల్ నుండి ఏం అర్థం చేసుకున్నానో, ఏం పొందానో అదే భాయీజీ కూడా పొందారు. గురువు ప్రతిబింబం నీలోపల కూడా వస్తుంది. నా ప్రత్యేకతేం లేదు. ఈ అజ్ఞానం కారణంగా అమాయకులైన జీవులకు ఇలాంటి మాటలు చెప్పి దోచుకోబడుతోంది. వాణిలో వస్తుంది.

"జగ్ జీవోం కో దేఖకర్, ప్రగటే రాధాస్వామీ దయాల్" జీవుల అశాంతిని చూసి ప్రకృతి పరమాత్మ నా మేధస్సును కదిలించింది. ఇందులో లోకులు నన్ను వ్యతిరేకిస్తారు కూడా! నేను విరోధాన్ని లెక్కించను.

తమ తమ ఆట కారణంగా ఈ ప్రపంచం త్రిగుణాత్మక జగత్తులో చిక్కుకుని లేదా? ఇక్కడ మూడు మాటలలో జీవుల జీవనం చిక్కుకుని ఉంది. గురుయిజం ఎంత మోసాల వలను పరిచి వ్యాపింప చేసిందో మీరు చూస్తున్నారు. కొందరు సనాతనులు, కొందరు నానక్ పంథాయిలు, కొందరు రాధాస్వామి వారున్నారు. కొందరు శివానంద ఆశ్రమం వారు, కొందరు జైనులు, కొందరు బౌద్ధులు, కొందరు ఒకటి మరికొందరు మరొకటి. ఈ స్థితిని చూసి నేను సంతు దేహంలో ఫకీర్ రూపంలో ప్రపంచంలో ప్రకటమయ్యాను. "ఓ మానవా! నీ ముక్తి దాతవు నీవే! నీ నీయత్‌ను, నడవడిని, ప్రవర్తనను మనసును శుద్ధంగా ఉంచుకో. నీ మనసును నిర్మలం చేయి. ఆ సత్యమైన కర్త భగవంతుడు, ఆ సత్యమైన శాంతిదాత దేహంలో లేదు, మనసులో లేదు. వీటికి అవతల లేదు. కానీ ఆయన నీ అంతరం లోనే ఉన్నాడు. ఈ మాట కబీర్‌సాహబ్ మొదటి శబ్దంలో కూడా ఉంది.

**పియా కీ ఖోజ్ కరే సో పావే ।**
**యహ కర్‌తార్ బసత్ ఘట్ భీతర్, కహత్ న కఛు బన్ ఆవే ।**
**స్వాంసా సారశబ్దమే రాఖే, త్రికుటీ ధ్యాన్ లగావే ॥**

నీవు నీ ప్రియతమునిలో కలవగోరితే తరచుగా నేను చెప్పే ఈ షరతులు పాటించాలి. ఎవరికీ రహస్యం తెలియదు. ఆ ప్రియతముడు నీ అంతరంలో ఉన్నాడు. మరి ఎప్పుడు లభిస్తాడు ? నీవు దేహం మనసుకు అతీతంగా వెళ్ళిపోయినప్పుడు లభిస్తాడు.

**జపనేమే సబ్ గయే భులాయీ ।**
**నామ అగమ కోయీ భేద్ న పాయీ ॥**

అందరూ రామ రామ అని జపిస్తారు. రాధాస్వామి అని జపిస్తారు. ఓం ఓం అని జపిస్తారు. కొందరు జపం చేస్తారు. మాల తిప్పుతారు. తన శాంతి కోసం ఏ ప్రయత్నమూ చేయని వారూ ఉంటారు. అందరూ జపించడంలో మరిచిపోయి ఉన్నారని స్వామీజీ అంటున్నాడు. ఎలా మరిచిపోయి ఉన్నారు.

దేహంలో ఉంటూ, మనసులో ఉంటూ చేసే సాధన ద్వారా నీవు ఎన్నటికీ నీ గృహానికి వెళ్ళే అవకాశం లభించదు. ఓ సత్సంగీయులారా! నా హృదయం నుండి మీ కోసం ఆశీస్సులు వెలువడుతుంటాయి. నేను సత్యమైన హృదయంతో మీరు బయట పడాలని కోరుకుంటాను. పరమాత్మ నాపై దయ చూపాడు. ఈ మనసు చక్రంలో నుండి బయట పడ్డాను. నన్ను నేను శబ్దం ప్రకాశాలలో ఉంచే ప్రయత్నం చేస్తాను. కానీ ఇప్పటికీ పూర్తిగా అక్కడే ఉండజాలను. నేను సత్యాభిలాషిని. ఇప్పుడిక నా అసలైన ఇంటికి తిరిగి వెళ్ళిపోవడానికి వివశుడనవుతున్నాను. నా ఇల్లు ఎక్కడుంది?

**'తేరా ఘర్ అధర్ మే ప్యారే, తూ క్యాం భటక్ రహా'**

నా ఇల్లు :-

**సేత సింహాసన్ ఛత్ర విరాజే । అనహద్ శబ్ద గైబ్ ధున్ గాజే ॥**

నా ఇల్లు, నీ ఇల్లు సత్‌లోకంలో ఉంది. అక్కడ తెల్లని ప్రకాశం ఉంది. శబ్దం తనకు తానుగా ధ్వనిస్తుంటుంది.

**నూర్ హీ ఓఢన్ నూర్ బిఛౌనా, నూర్ హీ కా సిర్ హానా హో**

సంత్‌ల శబ్దాలు ఇలా ఉన్నాయి. మీ ఇంటికి వెళ్ళగోరే వారికే ఈ మార్గం చూపించబడుతుంది. మీరు నా అభిప్రాయాన్ని అర్థం చేసుకున్నారా? లేదా?

దాతాదయాల్ 'బచన్‌సార్' రెండవ భాగంలో మొదటి లేఖ ఇలా రాశాడు. నేత పనివాడు తన పొట్ట కోసం 5 గజాలు, 7 గజాలు, 10 గజాల బట్ట నేశాడు. అతడు ఈ పనిని తన పొట్ట పోసుకోవటం కోసం చేశాడు. దుకాణదారుడు వచ్చాడు. బట్టను కొన్నాడు. దానిని అమ్మేశాడు. అతడు కూడా కొంత డబ్బు దీనిపై సంపాదించాడు. చాకలి వాడు కూడా ఈ గుడ్డలు ఉతికి కొంత సంపాదించాడు. ఈ బట్టలు కుట్టిన దర్జీవాడు కొంత సంపాదించాడు. తొడుక్కునే వారు చలి, వేడి బాధ నుండి తమ శరీరాన్ని రక్షించుకున్నారు. బట్ట చివికి చిరిగిపోయాక ఫ్యాక్టరీకి పంపగా అక్కడ అది కాగితంగా తయారవుతుంది. ప్రతి పనీ మనం మన కోసం చేస్తాం. పని బాగుంటే అది ఇతరులకు సైతం లాభదాయకమవుతుంది. పని చెడుదైతే తమ కోసమే! ఫ్యాక్టరీ యజమాని ఫ్యాక్టరీ పెడతాడు. అతడు

దానిని తన కోసం నెలకొల్పుతాడు. కానీ వేలాది మందికి దాని వలన ఉపాధి లభిస్తుంది. మనకు నష్టం జరగకూడదు. ఇతరులకూ హాని కలుగకూడదు. అలాంటి పని చేయాలి. నీ పని వలన అందరి పనీ జరగాలి.

**జబ్ సత్‌గురు పూరే మిల్ జాతే హైం । వహ భేద్ నామ్ కా గాతే హైం॥**

కానీ

**నామ రహే చౌథే పద మాహీం । యహ ఢూంఢేం త్రిలోకీ మాహీం ॥**

ఇదీ నామం. నామం నాల్గవ పదంలో ఉంటుంది. నా పేరిట దాతాదయాల్ రాసిన అన్ని శబ్దాలలో ఈ అంశమే ఉంటుంది. మరి నాల్గవ పదం అంటే ఏమిటి? దేహం, మనసు, ఆత్మలకు అవతల, అతీతమై ఉన్న ప్రకాశ భండారం పేరే నాల్గవ పదం. అక్కడ శారీరక స్పృహ, జ్ఞానం ఉండదు. మానసిక విచారం, స్పృహ, జ్ఞానం ఉండదు. అహంభావం ఉండదు. అది ఒక స్థితి. అది ఎప్పుడు లభిస్తుంది? నీవు ముందుగా మనిషివికా! అజపా జపం చేయి. ధ్యానం చేయి. నీ ధ్యాన శక్తి లోతైనదైనప్పుడు నీ లోపల ప్రకాశం, శబ్దం వికసిస్తాయి. దీనికి ముందు ప్రకాశం కనిపించదు. శబ్దం వినిపించదు.

**తీన్ లోక్ మే నామ్ న పావేం । చౌథే లోక్ మే సంత్ బతావే ం ॥**

**తీన్ లోక్ మే బసతా కాల్ । చౌథే పద్ మే రహే నామ దయాల్ ॥**

**సోయీ నామ సంతన్ సే పావే । బినా సంత్ నహిం నామ సమావే ॥**

**అబ్ మారగ్ కా భేద్ బతావూం । ఆంఖ్ ఖులే తబ్ భేద్ లఖావూం ॥**

ఇప్పుడాయన చిరునామా ఇచ్చాడు. మనం ఎక్కడి నుండి వస్తాం? మనను ఇక్కడ ఎవరు కట్టివేశారు? కర్తా పురుషుడు. ప్రపంచ సృష్టి కర్త కట్టేశాడు - మనమీ ప్రపంచంలోకి వచ్చాం. మనసులో చిక్కుకుపోయాం. మనం ఎక్కడికి వెళ్ళాలో గురువు చిరునామా ఇచ్చాడు. ఇక ఏ మార్గం నుండి ఆయన తీసుకువెళ్తాడు?

**పహిలే సూరతి నైన్ జమావే । ఘేర్ ఘేర్ ఘేట్ భీతర్ లావే ॥**

**విరహ హోయ్ తో యహ బన్ ఆవే । మహనత్ కరే తో కుఛ్ ఫల్ పావే ॥**

నీవు నిత్యం అభ్యాసంలో కూర్చుంటావు. నీవు ఏదైనా నామమును స్మరణ చేయి. ఓం అను, అల్లా అను. రామ అను, వాహె గురు అను, ఇవన్నీ వర్ణాత్మక నామములు. నీవు చిత్తవృత్తిని ఇక్కడికి పదేపదే తీసుకురా. మనసును వ్యర్థముగా అటూ ఇటూ తిరగనీయకు. దారి తప్పనీయకు. మళ్ళీ తీసుకురా. అది మళ్ళీ దారి తప్పుతుంది. మళ్ళీ తీసుకురా. మళ్ళీ తీసుకురా. నువ్వు పదేపదే ఇలా చేస్తే అప్పుడు నీ మనసు నిలబడుతుంది. చాలామందికి ఈ పనిలో ఆలస్యం జరుగుతుంది. దాతాదయాల్ రూపం ఏర్పరుచుకోవడానికి నాకు తొమ్మిది సంవత్సరాలు పట్టింది. ఎందుకంటే నా పెళ్ళి చిన్న వయసులో జరిగింది. మనకు అన్నిటికంటే పెద్ద శత్రువు కామం, విషయ భోగాలు అని నా అనుభవంలోకి వచ్చింది. మనం విషయ భోగముల ఇచ్ఛల్లో మానసిక బ్రహ్మచర్యం పాటించం. మన అశాంతికి ముఖ్య కారణం ఇదే. నేను మీకు ఉదాహరణనిస్తాను. ఒక పెద్ద ప్రొఫెసర్ ఉండేవాడు. డబుల్ ఎం.ఎ. ఇంగ్లండ్ రిటర్న్డ్. 1924లో ఆయన మా ఇంటికి పీరేముగాం గారితో కలిసి వచ్చాడు. ఆయన సాధారణ దుకాణాదారుడు కాబోలనుకున్నాను. "బాబాజీ! నేను అశాంతిగా ఉంటాను." అన్నాడతను. "వంటరిగా వచ్చి నన్ను కలువు! అశాంతికి కారణం చెబుతాను" అన్నాను. అతడొచ్చాడు. "నీవు వ్యభిచారివి" అన్నాను. అతనికి చాలా కోపం వచ్చింది. "పండిత్‌జీ! మీరబద్ధం చెబుతున్నారు" అన్నాడు. "ఎలా?" అన్నాను. "నా వివాహం 26 సంవత్సరాల వయసులో అయింది. తండ్రి చనిపోయాడు. అమ్మ తన సంపదను అమ్ముకుని నన్ను విదేశాలకు పంపించింది. నేనే స్త్రీనీ తాకలేదని మీకు కమ్మకం కలిగిస్తాను. 26 సంవత్సరాల వరకు నా బ్రహ్మచర్యాన్ని నష్టపరచుకోలేదు. నేను వ్యభిచారినని మీరెలా అనగలరు? అంటున్నారు?" అన్నాడు.

"నీవు స్కూల్లో చదువుకునే రోజులో నీ విచారాలు ఎలా ఉండేవి?" అని అడిగాను. "నా దగ్గర నగ్న స్త్రీల ఫొటోలు 50 వరకు ఉండేవి. ఒకరి వక్షస్థలం నగ్నంగా ఉంటే మరొకరి పొట్ట నగ్నం! పదవ తరగతిలో చదువుకునే రోజుల నుండి నా పెళ్ళి వరకు నిత్యం ఓ అరగంటపాటు ఆ అర్ధనగ్న ఫొటోలను చూసేవాడిని" అని చెప్పాడతడు. "నీ అశాంతికి ముఖ్యకారణం నీ ఈ మానసిక వ్యభిచారమే" అన్నాను. "దీనికి చికిత్స ఏమిటి?" అని అతడు అడిగాడు. 12 సంవత్సరాలపాటు నీవు కామ

సంబంధిత ఫొటోల్ని చూశావు. ఇప్పుడు ఆరు సంవత్సరాల వరకు కామ, క్రోధ, మోహ, అహంకార రహితులనదగిన వారి ఫొటోలను చూడు. అప్పుడు నీకు శాంతి లభిస్తుంది అని చెప్పాను. కనుక ఎవరైతే గురువును మహర్షి శివవ్రత్‌లాల్ లేదా బాబాఫకీర్ చంద్ లేదా బాబాసావన్ సింగ్ అని భావిస్తున్నారో వారు ఇష్టపదానికి చేరుకోజాలరు.

**గురు కో మానుష్ జాన్‌తే, తే నర్ కహియే అంధ్ ।**
**దుఃఖీ హోయ్ సంసార్ మే, ఆగే యమ్ కా ఫంద్ ॥**

**గురు కియా హై దేహ కో, సత్‌గురు చీన్‌హా నాహిం ।**
**కహే కబీర్ తా పురుష్ కో, తీన్ పాప్ భర్‌మాహిం ॥**

నీ సమస్త దుఃఖాలు, మానసిక అశాంతికి ముఖ్యకారణం మానసిక బ్రహ్మచర్య పతనం. కనుకనే నేను అంటూ ఉంటాను. "ఓ మానవా నీవు నీ పిల్లల ప్రవర్తనను గమనించు. విషయ భోగములు ప్రబలమైన ఇచ్ఛ మెదడులో నిండి ఉంటే అది మనిషిని పతనానికి చేరుస్తుంది." గౌతమ బుద్ధుడు బుద్ధధర్మముకు పునాది వేశాడు. అతడు ఆనంద భిక్షువు అనే తన ముఖ్యుడైన గురుముఖ శిష్యుడితో "పంథాలోకి స్త్రీలను చేర్చుకోకు" అని అన్నాడు. కానీ ఆనంద భిక్షువు ఒప్పుకోలేదు. పంథాను నడిపించాలనుకునే గురువులు సైతం శిష్యులకు బానిసలవుతారు. ఆనంద భిక్షువు పట్టుపట్టాడు. బుద్ధభగవానుడు, "ఆనంద్! నీవు స్త్రీలను పంథాలో చేర్చుకోకుంటే నేను వేసిన ధర్మపునాది భారతంలో వేలాది సంవత్సరాల వరకు ఉంటుంది. నీవు స్త్రీలను చేర్చుకున్నావు గనుక ఇపుడు 500 సంవత్సరాల కంటే ఎక్కువ ఈ ధర్మం నడవదు" అన్నాడు. బుద్ధ భగవానుడు ఇలా ఎందుకు అన్నాడు? నా మాటలు మీకు అర్థం కావా? ఇప్పుడు నేను శిక్షణను, బోధనను మార్చాను. స్త్రీలకు స్త్రీలను గురువుగా నియమిస్తున్నాను. ఏ స్త్రీ అయినా పురుషుని, సాధువు సన్యాసి పాదాలు పట్టుకోవడానికి లేదా పాదాలు వత్తడానికి నేను అనుజ్ఞ ఇవ్వను. ఐదు వేళ్ళు సమానంగా ఉండవు.

గురువు అనేది జ్ఞానం యొక్క పేరు. నావంటి ఈ శరీరమునే గురువుగా భావిస్తే కనీసం మానసిక బ్రహ్మచర్యమైనా నష్టం కాకుండా ఉంటుంది. కొందరు మోసగాళ్ళయిన పురుష గురువులు స్త్రీ శిష్యుల మానం దోచారు. స్త్రీ గురువు దగ్గరికి పురుషుడు వెళ్తే ఆమె మీ డబ్బు తీసుకువెళ్లుందేమో కానీ

మానం మాత్రం కొల్లగొట్టదు కదా! నేను వ్యక్తపరుస్తున్న కొత్త సందేహం ఇది. దీనికి జవాబు దాతా దయాల్ శిక్షణ. రెండవది నా కర్మలే ఇలా ఉన్నాయి. భృగు సంహితలో ఒకరిద్దరు కుర్రవాళ్ళ జన్మకుండలి వచ్చింది. వాటిని నా వద్దకు తీసుకువచ్చారు. అందులో ఒకరి గురించి చెబుతూ. "ఇతడు ద్వాపర యుగంలో ఉన్నాడు. ఏదో చెడు కర్మ చేశాడు. ఎవరి నుండో నా మమును పొందాడు. అతడు భృగురుషి వద్దకు వెళ్ళాడు. ఆయనన్నాడట. కలియుగంలో ఒక ఫకీర్ అవతరిస్తాడు. ఆయన ప్రసాదం వలన నీవు 51 సంవత్సరాల వయసులోనే మోక్షమును ప్రాప్తించుకుంటావు అని చెప్పాడట. భృగు మహర్షి. ఇది సరైనదో తప్పు అనో చెప్పను. దానిపై నేనొక వ్యాఖ్య రాశాను. కానీ దాతాదయాల్ నాకు సంబంధించి ఇలా చెప్పాడు.

**తేరా రూప్ హై అద్భుత్ అచరజ్, తేరే ఉత్తమ దేహీ ।**
**జగ్ కళ్యాణ జగత్ మే ఆయా, పరమ దయాళ్ సనేహీ ॥**

మీకు నేను జగత్కల్యాణముకు లేదా మీ కల్యాణముకు ఏ అనుభవమును చెబుతున్నానో దీనిని తప్పని అనుకోను. దీనిని పాటించటం, పాటించకపోవటం మీ పని. నీవు దాటిపోవాలని కోరితే అసలైన సత్యమైన శబ్ద ప్రకాశ నామమును పట్టుకో! ఇలా చెప్పటంలో నేను చెడు పనేం చేస్తున్నాను? నాకు రెండు వేల రూపాయలివ్వు. నేను మంత్రంవేసి నీ నావను నది నుండి దాటిస్తానని నేను చెబితే నన్ను నువ్వు అపరాధి అనవచ్చు. గుప్తంగా, రహస్యంగా ఉన్న శిక్షణను నేను విప్పుతున్నాను.

కబీర్ సాహబ్ తన శిష్యుడైన ధర్మదాసుకు చెప్పాడు:

**ధర్మదాస్ తోహి లాఖ్ దుహాయీ । సార్ భేద్ బాహర్ నహిఁ జాయీ ॥**

అసలైన నామం నాల్గవ పదంలో ఉందని నేను స్పష్టంగా చెబుతున్నాను. దానిని ప్రాప్తించుకోవడానికి ఇదే సాధనం.

**పహిలే సురతీ నైన్ జమావే । ఘేర్ ఘేర్ ఘట్ భీతర్ లావే ॥**
**విరహ హోయ్ తో యహ బన్ ఆవే । మెహనత్ కరే తో కుఛ్ ఫల్ పావే ॥**
**దేఖే తిల్ పట్ జోత్ సమావే । అనహద్ ధుని సుని మన్ బస్ మే లావే ॥**

మనసు తరంగాలను నీవు వశంలోకి తెచ్చుకోవాల్సి ఉంది. నీవు ఏ నామంతోనైనా వీటిని వశంలోకి తెచ్చుకో!

ఏ గురువు రూపమునైనా ధ్యానించు. ఎంత స్వతంత్ర్యమును మీకిస్తూ చెబుతున్నానో చూడండి!

నా దగ్గరికి ఎన్నో ఆశ్రమాల వారు, ఎందరెందరో వస్తుంటారు. నీవు నీ గురువును వదలిపెట్టుమని నేను ఎవరికీ చెప్పను. నీవు ఏ గురువు రూపాన్నైనా ధ్యానం చేయి. ఏ దేవతనైనా ధ్యానించు. నీ మనసును ఏకాగ్రం చేయటమే నీ లక్ష్యం. గమ్యం. ఒక్కరి ధ్యానమే చేయి. నీ మనసు ఏకాగ్రం కావాలని చాలామంది ఇష్టల్ని ఏర్పర్చుకోకు. నీవు రామనామంతోనైనా మనసును ఏకాగ్రం చేయి. భోలేనాథుని పేరుతోనైనా ఏకాగ్రం చేయి. మనసును ఏకాగ్రం చేయటం వలన నీ అంతరంలో జ్యోతి ప్రకటం కావాలి. ఇదే నీ లక్ష్యంగా ఉండాలి. ఈ మాటనే హిందూ శాస్త్రం "ఓం భూ ర్భువః స్వః తత్సవి తుర్వ రేణ్యం" అనగా జాగ్రత, స్వప్న, సుషుప్తులకు అతీతముగా ఏ సావిత్రి రూప సూర్యుదున్నాడో ఆయన దర్శనం చేసుకో" అని చెప్పింది. నీకు ప్రకాశమును, జ్యోతిని చూడడమే కావాలి. రామ నామముతోనైనా చూడు! ఫకీర్ ధ్యానములోనైనా చూడు.

**మన్ బస్ హోయ్ తో సూరత్ జాగే । నిరఖ్ అకాశ్ ఆత్మా పాగే ॥**

నీ మనసు పల్టీలు కొడుతున్నంత వరకు నీ సురత్‌కు స్పృహయే రాదు. చైతన్యం కలగదు. అది మనసు విచారాలలో నిమగ్నమై ఉంటుంది. రూపముల ఆలోచనలలో ఉంటుంది. కనుక అభ్యాసం చేయి. ఐదు నిమిషాల సేపైనా నీ అభ్యాసం కుదిరితే రోజంతా నీకు సంతోషం కలుగుతుంది. అభ్యాసం యొక్క అసలైన గుర్తింపు ఏమిటి? నీ మనసు లోపల సంతోషం కలగాలి. నిశ్చింత కలగాలి. అభ్యాసికి ఆనందం లభిస్తే, అతని లోపల ప్రేమ ఉంటే అభ్యాసం సరైనదై ఉన్నట్లు. ఇది లేకుంటే అతని అభ్యాసం ఎందుకూ పనికిరానిదనవచ్చు. బాణిలో ఇంకా ఇలా ఉంది.

**శబ్ద పకడ్ పరమాతమ్ నిరఖే । ఆతమ్ జాయ్ పరమాతమ్ పరఖే ॥**
**పరమాతమ్ కే ఆగే జాయీా । సున్న్ మహల్ మే బైఠక్ పాయీా ॥**
**సున్న్ కే పరే మహాసున్ లేఖా । మహాసున్న్ పర్ ఖిడ్‌కీ దేఖా ॥**

**ఖిడికీ ఆగే చౌక్ అపారా । చౌక్ పరే నిరఖా సత్ ద్వారా ॥**

కేవలం అభ్యాసికులకు ఈ శబ్ద వ్యాఖ్యానమును మరోరోజు చేస్తాను. ఇప్పుడు సంక్షిప్తంగా చెబుతాను. అందరూ అర్థం చేసుకోజాలరు.

నీవు ధ్యానం చేసినప్పుడు నీకు గురురూపం ప్రకటమవుతుంది. నీ లోపల ప్రకాశం పుడుతుంది. ఈ ప్రకాశం నీ అంతరంలోనిది. ఇది నీ ఆత్మ. ఈ ప్రకాశం ఎరుపుదో, పసుపు రంగుదో, నీలం రంగుదో అయితే ఈ ఆత్మపై పొరలు ఉన్నాయని అర్థం చేసుకోవాలి. నీ వాసనలు లేక నీ కామనలే ఆ పొరలు, పరదాలు. నీ ఆత్మ అసలు రూపం కేవలం తెలుపు రంగే. సూర్యుడు ఏ విధంగా ఉన్నాడో అలా! సూర్యుడు ప్రాతః కాలంలో ఉదయిస్తాడు. సాయంత్రం అస్తమిస్తాడు. ఆయన నీకు ఎరుపు రంగులో కనిపిస్తాడు. వాస్తవానికి సూర్యబింబం ఎరుపు వర్ణంలో లేదు. బయటి మేఘాలు, ధూళి కారణంగా ఎరుపుగా కనిపిస్తుంది. అందుకే ఓ మానవా! నీ ఆత్మ ప్రకాశమయమై ఉంది. ప్రకాశం, కాంతి, జ్యోతి! దీనిపైన ఎప్పుడైతే వాసనలు, కామనలు వస్తాయో వాటి ననుసరించి నీ ఆత్మ రంగు కూడా నీకు అలాగే కనిపిస్తుంటుంది. ఆత్మ పైకి వెళ్ళడానికి ముందుగా మనసును వశపరచుకోవాలి. నీవు స్మరణ ధ్యానంలో ఈ మనసును అదుపు చేయి. మనసును ఏకాగ్రం చేయి. నీ మానసిక వాసనలు, ఇచ్ఛలు తక్కువగా ఉన్నప్పుడే నీ మనసు ఏకాగ్రం చెందుతుంది. ఇవన్నీ నేను మీకు అభ్యాస సమయ అనుభవాలను చెబుతున్నాను. నేను అభ్యాస సమయంలో చేసేవన్నీ మరిచిపోతాను. ఇల్లూ వాకిలీ అంతా మరిచిపోతాను. మీరు సత్యమైన ప్రేమతో, తత్పరతతో మీ అంతరంలోకి వెళ్ళేటందుకు ప్రయత్నించండి. ఆ సమయంలో నీ వృత్తి నిలిచిపోతుంది. ఏకాగ్రమవుతుంది. అన్నిటికంటే మంచి పద్ధతి ఇది. నేను భాయీజీకి చెబుతుంటాను. నీవు స్వయంగా అభ్యాసం చేయి. ప్రకాశం, శబ్దంలోకి వెళ్ళిపో. ప్రజలను నీతో కలిపి కూర్చోబెట్టుకో. కానీ వారిని గురించి ఆలోచించకు. నీ రేడియేషన్‌తో ఇతరుల లోపల పరివర్తన వస్తూ ఉంటుంది. దాతాదయాల్ నామదానం ఇవ్వమని నీకు ఆజ్ఞ ఇచ్చాడు. నీవు చాలామందికి నామ దానమివ్వు. నామదానమివ్వటమంటే ఏమిటి? నీవు ముందుగా ప్రాక్టికల్‌విగా! నీవు ముందుగా ఆచరించు. నీ అంతరంలో శబ్దప్రకాశాలు తేనంతవరకు, నీవు

ఇతరుల యొక్క శబ్ద ప్రకాశాలు ఎలా వెలికి తేగలవు? దీనికి రుజువేమిటని నీవు అడగవచ్చు. నా దగ్గర రుజువు ఉంది. బాబా జైమల్ సింగ్‌జీ శిష్యుడు భోలానాథ్ నేను ఫిరోజ్‌పూర్‌లో ఉండగా నా వద్దకు వచ్చాడు. అతడు నాకంటే నాలుగేళ్ళు పెద్దవాడు. తనకు శబ్ద ప్రకాశాలు ప్రాకట్యం కాలేదని చెప్పాడు. "నీ భార్య చనిపోయి ఎన్నేళ్ళైంది?" అని అడిగాను. "20 సంవత్సరాలైంది." అన్నాడు. "బ్రహ్మచర్యం పాటిస్తూ ఎన్నేళ్ళైంది" అన్నాను. "పదేళ్ళు" అన్నాడు. "నీకు పదేళ్ళ బ్రహ్మచర్యం ఉంది. నేను సాయంకాలం అభ్యాసానికి కూర్చున్నప్పుడు నువ్వు కూడా కూర్చో" అన్నాను. అతడు గంట, గంటన్నరపాటు అభ్యాసంలో కూర్చుండి పోయాడు. లేచాక నాకు శబ్దం, ప్రకాశం ప్రకటించాయి అని నృత్యం చేయసాగాడు. పండిత్ వలీరాం దాతాదయాల్‌జీ శిష్యుడు. అలా నేనూ, ఆయనా గురు సోదరులం.

అతడు నాతో పోట్లాటకు దిగుతూ 'బాబాజీ! మేం మీకు ఇంతలా సేవ చేస్తాం. మీ దగ్గర ఉంటాం. మీరు మాకు ఏమీ ఇవ్వలేదు" అన్నారు. "నేనితనికి కూడా ఏమీ ఇవ్వలేదు" అన్నాను. ఇతనికి ప్రబలమైన కోరిక ఉండేది. నేను అభ్యాసంలోకి వెళ్ళాను. రేడియేషన్ నియమం వలన ఇతనికి లాభం కలిగింది. కనుక నేను భాయీజీతో ప్రత్యేకంగా చెబుతున్నాను. ఇతరులకు కూడా మేలు జరగాలి. నీవు స్వయంగా అభ్యాసంలో కూర్చో. సత్సంగీయులను కూడా కూర్చోనివ్వు. మీ రేడియేషన్‌తో ఇతరులకు స్వయంగా, తనకు తానుగా లాభం కలుగుతుంది. వారి జీవనం మారిపోతుంది. రాధా స్వామి మతం పుస్తకాలు చదివాను. అందులో ఇలా రాశారు. "స్వామీజీ లేచాడు. భజనలో కూర్చున్నాడు. లోకులు దర్శనానికి కూర్చున్నారు. ఆయన తృప్తి పరచాడు." గురువు అభ్యాసంలో కూర్చోకుంటే, స్వయంగా ఆచరించకుంటే, కేవలం మాటలతో ఎవరి సురత్ పైకి అధిరోహించదు. దాతాదయాల్ కూడా అభ్యాసం చేసేవారు. సంత్ మతం తాళపు చెవి ఇదీ. ఎవరూ ఎవరికీ ఏమీ ఇవ్వరు. సంతుల సాంగత్యం పనిచేస్తుంది. లేదా రేడియేషన్ నియమం పనిచేస్తుంది. షరతులేమిటంటే నువ్వు సాంగత్యం చేయడానికి యోగ్యుడవై ఉండాలి.

**సత్ పురుష్ సత్ నామ కహాయీ । సత్ లోక్ నిజ పాయా ఆయీ ॥**
**యహ మారగ్ సంతన్ నే భాఖీ । భేట్ ప్రగట్ కుఛ్ గోయన రాఖీ**

**లోక్ వేద వస్ జో జివ్ హోయీ । సో పరతీత్ న లావే కోయీ ॥**

**లోక్ వేద్ మే జో పడే, నాగ్ పాంచ్ దస్ ఖాయ్ ।**

**జనమ జనమ దుఃఖ్ మే రహే, రోవేం అవుర్ చిల్లాయ్ ॥**

**జిన్ సతగురు కే వచన్ కీ, కరీ నహీం పరతీత్ ।**

**సంగత్ కరీ న సంత్ కీ, వహ రోవేం సిర్ పీట్ ॥**

## క్వార్ మాస్ - ఆశ్వీయుజ మాసం

**క్వార్ మాహినా చౌథా ఆయా । జీవ భౌ సాగర్ వార్ రహోయ్ ॥**

భవసాగరం ఏమిటి? అది దేహం మరియు మనసు మండలాలలో ఉంది.

**పార్న జావే వార్ రహావే । సాధ్ సత్సంగ్ ప్రీతి న లావే ॥**

భవసాగరం నుండి బయట పడడానికి సాధు సంతుల ప్రీతి ఎందుకు ఆవశ్యకం? నీవు ఒకవేళ వకీలువు కావాలనుకుంటే వకీళ్ళ సాంగత్యం చేయి. వ్యాపారివి కావాలనుకుంటే వ్యాపారుల సాంగత్యం చేయి. ఆ మార్గంలో ఉన్న మనిషితో సాంగత్యం చేయకుంటే నీకు ఆ వస్తువు ఎలా దొరుకుతుంది? కనుక భవసాగరం నుండి దాటి పోవడానికి సాధువులు, సంతుల సాంగత్యం చేయి. కానీ సాధువు అంటే ఎవరు? ఎవరి మనసు అదుపులో ఉంటుందో వారు సాధువులు. శబ్దం ప్రకాశాలలో ఉండే వాడు సంత్. నీవు గురువును బాగా పరిశీలించు. గురువు దగ్గర ఉండు. నివసించు. ఆయన వ్యక్తిగత జీవనమును కూడా చూడు. గమనించు. ఇంట్లో ఎలా ఉంటాడు? అతను వ్యవహరించే తీరు ఎలా ఉంటుంది? ఆయన అలవాట్లు ఎలాంటివి? నేను ఎంతో ఓర్పు గల వాడిని. నేను కూడా పడిపోతుంటాను.

**బాహర్ మియాం పంచ హజారీ । అందర్ బాచీ కర్మాందీ మారీ ॥**

నేను గొప్ప గొప్ప సంతుల స్థితిని చూశాను. ఏ వ్యక్తి ఇంట్లో ఉంటూ బాధలను సహించుకోగలిగి, దుఃఖితులు కాదో అతడు సంత్ అని నేను భావిస్తాను. తన కర్తవ్య పాలన చేస్తూ తన మనసును చలింప చేయని వ్యక్తి సంతు. ఇంట్లో నీవు జీవితాంతం నీ సంబంధితుల సేవ చేస్తూ ఉండు.

ఎవరూ నిన్ను మంచి అనవలసిన పని లేదు. అనరు. నా భార్య ఉండేది. ఆమె జబ్బు పడినప్పుడు నావైపు నుండి ఏ లోపం లేకుండా సేవ చేశాను.కానీ ఆమె నాపై ఫిర్యాదు చేసేది. ఇది మన ఇల్లు. గృహస్థులు ఇలాంటి స్థితిలో సంతోషంగా ఉంటూ ఇంట్లో శాంతియుతంగా వ్యవహరించాలి. నా భార్య అప్పుడప్పుడు నాపై కఠోరపద ప్రయోగం చేసేది. మీరైతే వాటినిససేమిరా సహించలేక పోయేవారు. నేను జీవితాంతం న్యాయార్జితమే సంపాదించాను. సంపాదించిన దాన్ని ఖర్చు చేశాను. వార్ధక్యంలో డబ్బు తక్కువగా ఉంది. కనుక సేఠ్ గిరిధర్ సింగ్ నా భార్య రోగ చికిత్స కోసం రూపాయలు పంపేవాడు. ఇతడు మొదట రెండు మనీ ఆర్డరులు నా భార్య పేరిట పంపాడు. ఆమె వద్దంది. కనుక గిరిధర్ సింగ్ మామ్‌చంద్‌కు ఉత్తరం రాశాడు. నేను భాయిజీకి ఉత్తరం రాశాను. "భాయిజీ! ఇచ్చిపుచ్చుకునే వ్యవహారం లెక్కలుంటాయి. నేను ఏ మంత్రమో వేసి ఇతడికి ఏదైనా వస్తువు ఇవ్వవలసి ఉంటే ఇవ్వజాలను?" అని రాశాను. అతని రూపాయలు వచ్చినపుడు నా భార్యతో "గిరిధర్‌సింగ్ నుండి రూపాయలు వచ్చా"యని చెప్పాను. అప్పుడు నా భార్య ఏమందో తెలుసా? "ఇప్పుడిక కుక్కవి కా! సత్సంగీయుల వాకిలి తలుపు ముందర తోక ఊపి, ముక్కలు అడుగు..." అంది. ఇలాంటి మాటలు భార్యలతో పడే శక్తి మీకుందా? మీకు కోపం వచ్చేస్తుంది. నాపైన దాతాదయాలుని కృప ఉంది. నేను ఆమెపై ఆరోపణ చేయను. ప్రపంచపు దృష్టిలో ఆమె నిజమే చెబుతున్నది. మన సమాజం, మన సాంగత్యం స్వయంగా సహనశీలురైన వారితో ఉండాలి. మీరు పరస్పరం పోట్లాడుతుంటే పోట్లాడే వారు మీతో పోట్లాడుతుంటారు. వీరి దగ్గరికి సత్సంగీయులు వెళ్తే వారు వీరి నుండి పోట్లాటలు, కలహాలే పొందుతారు, నేర్చుకుంటారు. ఆనందరావు! నేను మీకిది చెబుతున్నాను. మీరు గురు పదవిలో పని చేయవలసి ఉంది. మీ జీవనం ఎలా క్రియాత్మకం కావాలో అలాంటి మాటలు చెబుతున్నాను.

నేనొకసారి ఫిరోజ్‌పుర్‌లో ఉన్నాను. నా మరదలు లక్ష్మీ అనే ఆవిడ ఉండేది. ఆమె కొడుకు, కోడలు ఇద్దరూ ఇంట్లో ఉండేవారు. నా భార్య కూడా ఉంది. పిల్లలిద్దరూ పరస్పరం పోట్లాడుకున్నారు. నేను ఆఫీసు నుండి వచ్చేసరికి నా భార్య ముఖం మాడ్చుకుని ముభావంగా కనిపించింది. పదమ్ కూడా పోట్లాడేవాడు. ఆ సమయంలో ఇద్దరు సత్సంగీయులు, ముగ్గురు

నలుగురు ఇతరులు రాజస్థాన్ నుండి వచ్చారు. నా ఇంటి తలుపులు తెరిచి కూర్చున్నారు. "ఇప్పుడు మీరు నా ఇంటిలోపల కూర్చొనకండి. రేపు కలుస్తాను" అని చెప్పాను. దానికి వారు, "మేం దూరం నుండి వచ్చాం" అన్నారు. "మర్నాడు రండి" అన్నాను. ఇక అప్పటికి వెళ్ళి మర్నాడు వచ్చారు. "ఇంట్లో నిన్న పోట్లాట జరిగింది. ఒకవేళ మీరుంటే నా ఇంటి వాతావరణం బాగా లేనందున మీకేం శాంతి లభిస్తుంది?" అన్నాను. కనుక ఎవరి జీవితమైనా చక్కదిద్దడానికి ముందు నువ్వు ఆచరించాలి. అమలు చేయాలి. నువ్వు స్వయంగా క్రియాత్మకం కాకుంటే, ఆచరించకుంటే నీ జీవితం ఇతరులపై ఏ ప్రభావం చూపుతుంది? చూపదు. కనుకనే చెబుతున్నాను. మీరు సాధు సంతుల సాంగత్యం చేయండి. ఏ సాధు సంత్ సాంగత్యం చేయాలి? ఎవరైతే స్వయంగా సహనశీలురో, సాహసం కలవారో, తమపై తమకు అదుపు కలిగి ఉన్నదో వారి సాంగత్యం చేయండి. దాతాదయాల్ ఎంతో సహనశీలుడు. సత్సంగీయులు వేల రకాల చాడీలు చెప్పేవారు, కష్టాలు చెప్పేవారు. సమస్యలు చెప్పేవారు. నేను లాహోర్‌కు వెళ్ళాను.పంజాబీ వాళ్ళం మర్యాద తెలియని వాళ్ళం. అక్కడ ఉమ్మివేశాం, ఇక్కడ చెత్త వేశాం. దాతాదయాల్ స్వయంగా తమ చేతులతో నీళ్ళు అందుకుని అదంతా శుభ్రం చేసేవారు. నేను వెళ్ళి, "మహారాజ్! మీరు ఇదెందుకు చేస్తారు?" అన్నాను. "మీకు పద్ధతి లేదు. నాకు ఉంది" అన్నారు దాతాదయాల్. ఆయనలో నేను చూసిన సామర్థ్యం, ఉత్సాహంలో నాకు రూపాయికి అణా అంత కూడా లేదు. సత్సంగీయుల తప్పులను ఆయన చూసీ చూడనట్లుండేవారు. పట్టించుకునే వారు కాదు. మీరు ఆయన జీవితం నుండి పాఠం నేర్చుకోవాలి. నువ్వు ఏ సాధు సంతులను ప్రేమించాలి? తన మనసుపై తనకు కంట్రోల్ - నియంత్రణ - అదుపు కలవారే సాధువులు. చిన్న చిన్న మాటలకు కోపగించుకునేవారు, త్వరగా క్రోధం తెచ్చుకునేవారు, మనసులో అశాంతిగా ఉండేవారు సాధువులు కారు. మీరు మీ కళ్ళు తెరవండి. మీరు మీ అలవాట్లను బాగుచేసుకొనండి.

**జగత్ భోగ్ మే రహే ఆధీనా । రోగ్ సోగ్ దుఃఖ్ సుఖ్ మలీనా ॥**

లోకులు నన్నెందుకు ఆదరిస్తారు? నాకు ఈ విషయం బాగా తెలుసు. ఇది దాతాదయాలుని వరం. నాకు పూర్వ జన్మల కర్మల యశస్సు లభించవలసి ఉంది. ఇప్పుడది దొరుకుతోంది. ఎందుకంటే నేనెవరినైనా

ఏదైనా మాట అంటే అది నెరవేరుతుంది. ఒకరింట్లో కొడుకు పుడతాడు. ఒకరికి ధన సంపదలు లభిస్తాయి. ఒకరి దుఃఖం తొలగిపోతుంది. వాళ్ళంతా ఆ దుఃఖాన్ని దూరం చేసిన వాడిని నేనేననుకుంటారు. కనుకనే నన్ను చాలా వరకు గౌరవిస్తుంటారు. ఇది నా పూర్వ జన్మల కర్మం. నేనేమీ చేయను. ఏదైనా విషయం జరగవలసి ఉంటే అది స్వాభావికంగా నా నోటి వెంట వచ్చేస్తుంది. అంతే!

**జ్ఞాన్ వైరాగ్ భక్తి నహిఃc ధారీ । మోహ రాగ్ అహంకార్ పచారీ ॥**

అహంకారం అనేక రకాలు. ఉదాహరణకు నేను ధనికుడను అనే గర్వం. కొడుకులు గల వాడిని అనే గర్వం. నేను గురువును, నేను మహాత్ముడను, నేను భక్తుడను అనే గర్వం. – వగైరా! ఈ అహంకారం త్వరగా తొలగిపోదు.

**కఛుక్ దినా కీజే సత్సంగా । హోయ్ మాన్ మద్ మోహ అభంగా ॥**

నాపై దాతాదయాల్ కృప చూపాడు. ఈ గురుపదవిపై రావటం వలన నా మెదడు – మేధస్సు విచ్చుకుంది. నేనెంతగా మాట్లాడుతుంటానో మీరు చూస్తుంటారు. నా గురువులు మీరేనని చెబుతుంటాను. దాతాదయాల్ వలన నేను నేర్చుకోని విషయం మీ ద్వారా ఆయన నాకు బోధించారు. ఇప్పుడు నేను పూర్తిగా శాంతిగా ఉన్నాను. నాలో, ఇతర మహాత్ములలో ఉన్న తేడా ఏమిటంటే వాళ్ళంతా అసలు విషయాన్ని రహస్యంగా ఉంచారు. నేను ఆ తెరను తొలగించాను. దాతాదయాల్ కూడా ఇదే చేసేవారు. మీరాయన పుస్తకాలు చదవండి. కానీ ఆయన నేను చెప్పినట్లు నోటితో చెప్పలేదు. నేనిలా చెప్పడానికి రెండు కారణాలున్నాయి. ఒకటి నా ఆత్మను నిర్మలముగా ఉంచుకోవడానికి నేను బయట ఎక్కువగా తిరుగుతుంటాను. మీరు నా సేవ చేస్తారు. నాకే కష్టం కలగదు. ఎందుకంటే నేనెప్పుడూ ఎవరినీ మోసం చేయలేదు. నా ఆత్మ సుఖంగా ఉంది. నేను దుఃఖితుడనై చనిపోతే, ఆ సమయంలో నాకు స్పృహ ఉంటే తప్పక చెప్పిపోతాను! ఏమని? "ఓ ప్రాపంచికులారా! ఏ మనిషీ ఏ ధర్మసంప్రదాయం వైపూ పోవద్దు. ఇదంతా మోసాల చెత్తకుండీ. నేను మురిగి కరిగి చనిపోతే పంథాలోకి వచ్చే ఆవశ్యకత ఏముంది? మనిషి సత్యమే ఎందుకు మాట్లాడాలి? ఎందుకు జీవితాన్ని నాశనం చేసుకోవాలి? తినండి. తాగండి. సంతోషంగా ఉండండి.

బందిపోటుగా మారండి దొంగతనం చేయండి. చనిపోయాక చూసుకోవచ్చు" అనవచ్చు. నేనెందుకు చెబుతున్నానంటే నేను ఈ సత్‌మార్గంపై నడిచాను. నేను నా ప్రవర్తనను, మనసును పరిశుభ్రంగా ఉంచుకున్నాను. పొరపాట్లు నా వలన కూడా జరిగాయి.

**క్యారీ సురత్ కరే వ్యభిచారా । మన్ ఇంద్రీ సంగ్ ఫిర్‌తీ లారా ॥**
**కామ క్రోధ్ మే భర్‌మత్ డోలే । జడ్ చేతన్ కీ గాంఠ్ న ఖోలే ॥**

ఈ జడ చైతన్యాల గ్రంథి – ముడి ఏమిటి? మనసు నుండి వెలువడే విచారాలన్నిటినీ మన సురత్ సత్ అనుకుంటుంది. ఇవాళ బాబాఫకీర్ వచ్చాడు. ఆయన మా లోపల ప్రగటమయ్యాడు. సురత్ దీనిని సత్‌గా విశ్వసించింది. ఆయన బాబా ఫకీరే అనుకుంది. ఎవరి లోపలైనా రాముడు ప్రకటమైతే నిజంగానే రాముడు వచ్చాడని నమ్మింది. నిజానికి అది బాబా ఫకీర్ కాదు. రాముడు కాదు. ఇది నా జీవితానుభవం.

నేను వేరు. ఈ నా మనసు వేరు అనే జ్ఞానం కలిగినప్పుడే జడ చేతనాల గ్రంధి విడిపోతుంది. అది ఆలోచించే దానిని అది సత్యమని భావించదు. దాని పేరు జడ చైతన్యాల గ్రంథి విడివడుట. సురత్ ఆ రూపు రంగులతో బంధింపబడింది. ముడి పడిపోయింది. అది దానినే సత్య మనుకుంటుంది. ఇది అసత్ అనే జ్ఞానం దానికి కలిగినపుడే అది వేర వుతుంది. సురత్ ఆ రంగులతో, రూపులతో బంధింపబడి ఉంది. ముడిపడిపోయింది. మీలో చాలా మంది ఇతర పంథా సంప్రదాయాల వారు ఉండి ఉంటారు. మీ లోపల సాక్షాత్కరించే రూపులను, రంగులను మీరు సత్యమని నమ్ముతారు. నేను రాధాస్వామి బోధనను అతిక్రమించి చెప్పటం లేదు. రాధాస్వామి మతం బోధనను గురించిన జ్ఞానం ప్రజలకు లేదు. ప్రపంచం పథ భ్రష్టమైనందున, దారి తప్పినందున మన శిక్షణ అనగా బోధలనే స్పష్టం చేయడానికి నేను వచ్చాను. అసలు విషయం ఏమిటి? లోకులు ఏం అర్థం చేసుకున్నారు? నీ లోపల కనిపించేదంతా కాలం, మాయలని చెప్పాను. దీనికి ఋజువు కావాలంటే స్వామీజీ మహారాజ్ వాణిని వినండి.

**దేఖో గగన్ కే బీచ్ శ్యామ్ కంజ్ ఖిల్ రహా ।**
**భౌరాఁ గయా లుభాయ్, బహీఁ బహీఁ చఢ్ కే పిల్ రహా ॥**

దోఖే కా వహ ముకామ్, ఉసే దేఖతా రహా ।
బహు సిద్ధ నాథ జోగీ, ఉన్‌హే దేఖతా రహా ॥

కాల్ అప్నా జాల్ ఏక్ జుదా హీ బిఛా రహా ।
జోజో గయే వహాఁ ఉన్‌హే ఉల్టా బతా రహా ॥

నేను ఉదయం సత్సంగంలో స్పష్టం చేశాను. అంత్య సమయంలో ఎవరైనా తీసుకు వెళ్ళడానికి వస్తే ఈ రూపాలన్నీ మాయలేననే జ్ఞానం కలుగకుంటే ఆ వ్యక్తి మళ్ళీ పుడతాడు. ఈ రూపాల సహాయంతో అంతరంలోకి వెళ్ళిన వారంతా మళ్ళీ జన్మిస్తారు. రామభక్తులు ! కృష్ణ భక్తులు !! బాబా ఫకీర్ భక్తులు ! ఈ భక్తుల జనన మరణాలు వదిలిపోవు. కేవలం శబ్ద ప్రకాశాలలోకి వెళ్ళినప్పుడే జనన మరణాలు తొలగిపోతాయి. ఇవన్నీ మనసు మాయల లీలలే అన్న జ్ఞానం వలన అవి వదిలిపోతాయి.

నానా కలా దిఖాయ, వహీ మోహతా రహా ।
సబకీ కమాయీ ఆప్ , ఖుదా ఖోంసతా రహా ॥

క్యా క్యా కహూఁ అనర్థ, బహు భ్రాంతి కర్ రహా ।
బిన్ సంత్ సద్గురు, వహ సభీ కో నిగల్ రహా ॥

ఆగే న కోయీ జాయ్, ఇసీ మే భులా రహా ।
మాయా కా ఝూలా డాల్, మునిన్ కో ఝులా రహా ॥

ద్వారే కే పార్ కాహూ, జానే న దే రహాఁ ।
ఫిర్ భేద్ హ్వాంకే పార్ కా, సభీ సే ఛకా రహా ॥

క్యా శేష్ క్యా మహేష్, సభీ హార్ కర్ రహా ।
బిన్ సంత్ ఉస్ కే పార్, కోయీ భీ న జా రహా ॥

సో భేద్ రాధాస్వామీ, సభీ కో సునా రహా ।
జిస్ పర్ హై మహర్ ఉనేకీ, వహ పర్ తీత్ లా రహా ॥

నేను మీకు రహస్యమే చెప్పాను. మంత్రం వేసో, ఉఫ్‌మని ఊదో నేను తీసుకువెళ్ళజాలను కదా! నాలో ఆ శక్తి లేదు. నా దగ్గర మరేదో లేదు. ఈ సమయంలో గురువుననే అర్హతతో ప్రపంచానికి మీకు ప్రకృతి – ఈశ్వర నియమాల రహస్యాలను చెబుతాను. మీరు మీ క్షేమాన్ని, కళ్యాణాన్ని కోరితే

ఈ మార్గం ఉంది. ఇది తప్ప ఇంకా నేనేదీ చేయజాలను. స్వామీజీ మహారాజ్ ఏమీ చేయజాలడు, కబీర్ సాహబ్, దాతాదయాల్ ఎవరూ ఏమీ చేయజాలరు. వాళ్ళంతా రహస్యాన్ని విప్పి చెప్పారు. ఈ రహస్యాన్ని అంగీకరించి తమ జీవనాన్ని క్రియాత్మకం చేసుకున్న వారు తరించిపోయారు. ఆచరించని వారు అనగా సాధన చేయని వారు అలాగే ఉండిపోయారు.

**సత్సంగ్ కరత్ బహుత్ దిన్‌బీతే, అబ తో ఛోడ్ పురానీ బాన్ ।**
**కబ్ లగ్ కరో కుటిలతా గురు సే, అబతో గురు కో లే పహచాన్ ॥**

మీరు సత్సంగం చేయరు. సేవ చేయరు. ఇవాళ మేం సత్సంగం చేస్తున్నాం. సత్సంగంలోని వచనాలను వింటున్నాం అని మీరనవచ్చు. కానీ మీ ఆలోచన మరో వైపు ఉంది. నీవు మరోరకం మాటల్ని ఆలోచిస్తున్నావు. ఒకరు తప్పులెన్నుతున్నారు. దీని పేరు సత్సంగం చేయటం కాదు. సత్సంగంలో సురత్ ముఖం తెరుచుకుని ఉండాలి. వెలువడుతున్న వచనాల ధార ఆ నోటిలో ప్రవేశించగలిగేలా సురత్ నోరు తెరుచుకుని ఉండాలి. సత్సంగం ముగిశాక నెమరు వేసుకోవాలి. అప్పుడు నీవు ప్రశ్నోత్తరాలు చేయగలవు. సత్సంగం చేసే పద్ధతి ఇది. ఒకరు ప్రవచనమిస్తున్నారు. నువ్వు వారిని మనసులో ప్రశంస చేస్తుంటావు. లేదా తప్పులు ఎన్నుతున్నావు. ఇది సత్సంగం చేయటం కాదు. సత్సంగం జరిగినంతసేపు వచనాలను వింటూ ఉండు. సంతోషంగా కూర్చో. చెబుతున్న వారి హృదయంలో ఏదో భావం ఉంటుంది. ఒక బాధ, వేదన ఉంటుంది. వారేదో చెప్పదలచుకున్నారు. నువ్వు ఆ వచనాలను పూర్తి ఏకాగ్రతతో, శ్రద్ధతో వినకుంటే వారి ఆ భావం నీ లోపలికి రాకుండా ఆగిపోతుంది. కనుక ఇందులో తల్లీ బిడ్డల సంబంధం ఉంటుంది. విశ్వాసం, శ్రద్ధ ఉంటుంది. ఏ విధంగానైతే పిల్లవాడు తల్లితో అతడు తల్లి అనే పదానికి అర్థాన్ని తెలుసుకోకున్నా, మాట్లాడటం రాకున్నా వాడు ఆమెవైపు తప్పకుండా చూస్తుంటాడు. ఆమె పదాల ద్వారా చెప్పదలచుకున్న విషయం వాడి హృదయంలోకి చేరుతుంది. దీని పేరు సత్సంగం. ఏ మనిషికైనా ఏ వస్తువైనా ఉచితంగా లభించదు. తనువు, మనసు, ధనం ఈ మూడు ఇవ్వాల్సి వస్తుంది. తనువు మనసు ధనం ఇవ్వని వారికి ఏమీ దొరకదు. తనువునివ్వటం సులభం. ధనమునివ్వటం సులభం. కానీ మనసు నివ్వటం చాలా కష్టం. ధనం ఇస్తే ఏమైంది? ఒక మనిషి

దగ్గర 10 వేల రూపాయలున్నాయి. అతడు 9999 రూపాయల్ని దానం చేసేస్తాడు. అతడు ధనము నివ్వలేదు. ధనం ఇవ్వటం అంటే నీ ఆసక్తి ఆ ధనం పట్ల ఉండకూడదు. ధనం ఇవ్వటం అంటే అదే! ప్రపంచంలో ఏపనీ డబ్బు ఇవ్వనిదే జరగదు.

**గురు నహిఁ భూకా తేరే ధన్ కా పర్ తేరా ఉపకార్ కరా వేఁ**
**భూకే నంగే కో దిలవావేఁ**

నీకు ధనం పట్ల ఆసక్తి ఉండకూడదు. ఇంతే భావం! ధనం నీ వద్ద లేదు వారి వద్ద లేదు. బ్యాంక్‌లో పడి ఉంది. కేవలం విచారాల్ని మార్చుకోవాల్సి ఉంది. నేను మీకు బూరుగు మహాదేవ్ గారి కథ చెబుతాను. ఈయన పాపాల్ని నేను స్వీకరించాను. అతడు అస్వస్థుడయ్యాడు. నేనాయన పాపాలు స్వీకరించానని లోకులనుకుంటారు. మరో స్త్రీ పాపాలను కూడా నేను తీసుకున్నాను. ఆమె కూడా ఆరోగ్యవంతురాలైంది. బూరుగు మహాదేవ్‌ను నేను ఆరోగ్యవంతుడిని చేయలేదు. అతడికి 10-15 నిమిషాల పాటు ధనంపై మోహాన్ని వదిలించాను. ఆయనతో దానమిమ్మని అడిగాను. నేనేం దానం అడుగుతానో అతనికేం తెలుసు? అతనికి ధనం పట్ల ఆసక్తి ఉండేది. బహుశా నేను డబ్బు అడుగుతానని భావించాడు కాబోలు. కనుక ఆ కాస్సేపు ధనంపై వ్యామోహాన్ని వదిలేశాడు. అతనికి నాపై విశ్వాసం ఉంది గనుక ఆరోగ్యవంతుడయ్యాడు. ఇదీ తాళం చెవి.

**కాల్ చక్ర్ కా పడా హిండోలా । ఊంచ్ నీచ్ ఖావే ఝుక్ ఝోలా ॥**
**జన్మ అనేక్ ఝూల్ తే బీతే । జమ్ ఝోటన్ కే సహే ఫజీతే ॥**

నేను ఈ యుగం మనిషిని. నిజంగానే జన్మలు సమాప్తం అవుతాయా అని ఆలోచిస్తుంటాను. విటమినులతో మన శరీర నిర్మాణం అవుతుందని సైన్సు చెబుతుంది. మన మనసు విచారాలు మహః జనః తపః యొక్క సూర్యుల రేడియేషన్‌తో ఏర్పడింది. మన ఆత్మ భఁవర్ గుఫా, సత్‌లోకపు కిరణాలతో తయారైంది. మన నిజస్వరూపం ఆ కాలపురుషునితో ఏర్పడింది. సూర్యుని కిరణం ఇక్కడికి చేరడానికి ఏడున్నర సెకనుల సమయం పడుతుందని సైన్సు ఋజువు చేసింది. ఇంకా అనేక ఇతర సూర్యుల కిరణాలు ఇక్కడికి చేరడానికి ఒక సంవత్సరం పడుతుంది. ఇంకా చాలామంది సూర్యుల కిరణాలు భూతలానికి రానేరావు. మన స్వరూపం అనామీ ధామం నుండి

వచ్చింది. అక్కడి నుండి ఎప్పుడు బయలు దేరిందో తెలియదు. సూర్య కిరణానికి ఇక్కడికి రావడానికి ఏడున్నర సెకనులు పడితే మన స్వరూపం ఇక్కడికి ఎప్పుడు ఎలా వచ్చిందో అంచనా వేయగలమా? జ్ఞాపకం ఉందా? దాని గురించి నీ బుద్ధి పని చేస్తుందా? కనుకనే నేను అనేక శరీరాలు ధరించాను.

**బడే భాగ్ మానుష్ తన్ పాయా । సుర్ నర్ ముని సబ గ్రంథన్ గాయా ॥**

మానవ దేహంలో వచ్చినందుకు నన్ను నేను అదృష్టవంతుడననీ అనుకుంటాను. ఆ రహస్యం నాకు ఇప్పుడు తెలిసింది. దానిని నేను విప్పి చెప్పాను. కానీ ఈ రహస్యాన్ని తెలుసుకునేందుకు మీరు అర్హులు కారు. ప్రతి వస్తువుకూ సమయం ఉంటుంది. మనం జన్మ జన్మాంతరాలకు పూర్వం మన ఇంటి నుండి బయలుదేరాం. మనకు మన రూపాన్ని గురించిన జ్ఞానం లేదు. మరే విషయానికి సంబంధించిన జ్ఞానమూ లేదు.

**ధర్మరాయ నిత్ కరేం ఖువారీ ।నర్కన్ మే భోగేం దుఃఖ్ భారీ ॥**
**కర్మ భార్ సిర్ ఊపర్ లాదా । ఫేరే ఫిరే కాల్ కా ప్యాదా ॥**

మనం ఇక్కడ ఒకరికి సోదరులమవుతాం. మరొకరికి శిష్యులమవుతాం. ఒక స్త్రీకి భర్త, ఒక చెల్లికి అన్న. ఇలా ఇవన్నీ ఎందుకంటే మన పూర్వ కర్మల కారణంగా ఈ బంధాలేర్పడతాయి. మనమంతా ప్రాక్టికల్ ఆచరణ రూపం చూశాం. నాకు మనవడు పుట్టాడు. జ్యోతిష్యుడు జన్మపత్రిక రాశాడు. “ఇతడు నాయనమ్మకు గండం, ఆమెను శాశ్వతంగా ఈ లోకం నుండి పంపించేస్తాడు” అన్నాడు. మూడో మాసంలో ఆమె కన్నుమూసింది. ఇక కర్మ ఫిలాసఫీ తప్పని నేనెలా అంగీకరించగలను? ఎందుకంటే ఈ విషయం మన ఎదుట ప్రత్యక్షంగా ఉంది. మనం ఈ ప్రపంచంలో కర్మ చక్ర క్రమంలో వచ్చాం.

అమర్‌జీత్ ప్రస్తుతం అమెరికాలో ఉన్నాడు. అతడు నా దగ్గరికి వచ్చాడు. అప్పట్లో ఎమ్మెస్సీ చదివే వాడు. అతనికి నామదీక్షపై పట్టుదల, ఆసక్తి ఉండేది. నా దగ్గరకొచ్చాడు. “నేనేది చెబితే దానినే జపించు”మని అన్నాను. నేనేం చెప్పానో ఇప్పుడు నాకు జ్ఞాపకం లేదు. ఆ తరువాత అతడు అమెరికా వెళ్ళిపోయాడు. కొన్నేళ్ళకి ఇక్కడికి తిరిగి వచ్చాడు. పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు. బక్కపల్చగా ఉండేవాడు. తనకు మంచి వధువు

కావాలని నాతో అన్నాడు. ఢిల్లీ వాస్తవ్యురాలు ఓ అమ్మాయి ఉండేది. ఆమె తండ్రి బెంగపెట్టుకుని ఉన్నాడు. అమ్మాయి ఉద్యోగం చేస్తోంది. సరైన వరుని కోసం ఆమె చూస్తోంది. ఓ రోజు ఆ అమ్మాయి తండ్రితో "నాన్నగారూ! నా భర్త అమెరికా నుండి వస్తారు. నాకాయన రాత్రి కలలో కన్పించారు. ఆయన అమెరికా నుంచి వస్తున్నారు. అతనితో నా పెళ్ళవుతుంది. మీరు చింతించకండి" అంది. ఆమె అడ్వర్టయిజ్మెంట్ ఇచ్చింది. నేను చదివాను. చివరికి వారి పెళ్ళి జరిగింది.

భృగు సంహిత వారితో కుండలి తీయించి చూస్తే ఈమె అతనికి గత జన్మలో కూడా భార్యే అని రాసి ఉంది. ఇప్పుడామె అంతరంలో ఆలోచన కలిగింది. తన భర్త వస్తున్నాడని. ఇది గత జన్మ సంబంధ విచారం. దాతా దయాల్ మహర్షి తన పుస్తకాలలో స్పష్టంగా రాశారు. ఎవరి లోపల నా రూపం ప్రకటిస్తే, సాక్షాత్కరిస్తే వారు తన ఎదుటికి రావాలి అని. వారితో తన సంబంధం గత జన్మాలదని, "ఫకీర్! గత జన్మలో నేను గౌతమ బుద్ధుణ్ణి. నువ్వు భిక్షువువు" అనే వారు నాతో. ఇది అక్షరాలా సత్యమని నేననలేను. కానీ మనమంతా ఒకరి కొకరం ప్రాచీన కర్మల కారణంగానే సంబంధాలను కలిగి ఉన్నామని బుద్ధి అంగీకరిస్తుంది.

ఈ కర్మల నుండి బయట పడడానికి ఉపాయం ఏమిటి? ఎవరి అదృష్టంలో రాసి ఉంటే వారికి ఈ నామ దానం, సంతుల సత్సంగం లభిస్తుంది. ఇది ప్రాకృతిక ధర్మం. కానీ ఎవరి కోసం? ఈ గృహం నుండి బయట పడే వారి కోసం. నేను ఈ చిక్కుముడిని, సమస్యను పరిష్కరించాలనుకుంటున్నాను. నా దగ్గరకి వచ్చేవారంతా బయట పడడానికే వస్తున్నారా? నేనీ సమస్యను పరిష్కరించాలనే ఆలోచన నాకు ఉండేది. కనుక నేను దీనిని పరిష్కరించాను. నేను బయట పడగలనో లేదో నాకు తెలియదు. ఇది నా వశంలో లేని మాట. ఇదంతా సర్వాధారుడైన సర్వేశ్వరుని వశంలో ఉంది. వార్ధక్యంలో నా మెదడు చెడిపోతుందేమో ఏం తెలుసు? నా కర్మలు, గ్రహాలు నన్ను చంపుతాయేమో నాకేం తెలుసు? మనం అందరం - భాగ్యానికి అధీనులం. ప్రపంచంలో మనకు ఎన్ని విచారాలున్నాయో ఇవన్నీ మన కర్మల చక్రాలే. ఎవరి గ్రహాలు బాగా ఉంటే జ్యోతిష్యం ప్రకారం వారు మోక్షం ప్రాప్తించుకుంటారు. ఇతరులకు లభించదు.

నేను స్పష్టంగా చెబుతున్నాను. దాతాదాయల్ మహర్షి శివబ్రతలాల్ మహారాజుకు చివరిరోజుల్లో రాహుదశ వచ్చింది. శ్రీ నౌనిద్ధ రాయ్‌జీ ఆయన శిష్యుడు. ఆయన, “మహారాజ్ రాహువు వచ్చాడు. ధామం నాశనం అవుతుంది” అన్నాడు. ఆయన ధామ్‌ను వదలి వెళ్ళిపోయారు. ధామం నాశనం కావడాన్ని ఆపలేకపోయారు. మనం అందరం కర్మ యొక్క నియమం ఆధీనంలో ఉన్నాం. జ్ఞానాన్ని ప్రాప్తించుకోవాలి. మనలోపల శబ్ద గురువును అందుకోవాలి. ఎందుకంటే శబ్దగురువును ప్రతివ్యక్తి పట్టుకోజాలడు. కనుక శబ్ద అభ్యాసి అయిన గురువును, ఈ మార్గంపై నడిచే గురువును క్రియాత్మకమైన ఆచరణశీలమైన గురువుతో మన సంబంధం పెంచుకోవాలి. గురువు కావటానికి నేనూ గురువు నయ్యాను. నందుభాయి కూడా గురువయ్యాడు. సాహబ్‌జీ మహారాజ్ కూడా గురువయ్యాడు. బాబాసావన్ సింగ్‌జీ మహారాజ్ కూడా గురువయ్యాడు. భారత్‌దేశంలో యాభైవేల ఆశ్రమాలు ఉన్నాయి. ఆశ్రమాధిపతులున్నారు. ఎవరెవరు ఎక్కడెక్కడ ఉన్నారో నాకు తెలియదు. నేను పడిపోతుంటాను. కనుక నామదానం కూడా లోకులకు ఇవ్వలేదు. ఎవరినీ శిష్యులుగా చేసుకోలేదు. కేవలం సత్సంగం ఇస్తుంటాను. నేను చెప్పినదంతా పొరపాటు కావచ్చు. మీకు ఇష్టమైతే ఆచరించండి. లేకుంటే లేదు. నేనేది సరైనదనుకున్నానో అది చెప్పేశాను. అందరికీ శాంతి.

(చరణశరణకీ వందనా – చదవబడింది)

అందరికీ రాధాస్వామి

# తృతీయ సత్సంగం

## (హన్మకొండ - 4 ఫిబ్రవరి 1968 ఉదయం)

### శబ్ద్

అబ్ కీ బార్ ఉబరియే, మేరీ అర్‌జీ హై దీనదయాల్ హో ।
ఆయీ థీ వా దేస్ సే, అబ హోగయీ పరదేసిన్ నా ర్ హో ॥ 1 ॥

**వహ మారగ్ మై భూల్ గయా, జాసే బిసరి గయో నిజ నామ హో ।**
**జుగన్ జుగన్ భర్‌మత్ ఫిరీ, జమ్ కే హాథ్ బికాయ్ హో ॥ 2 ॥**

**కర్ జోడే బినతీ, కరోం మిల్ బిఛురన్ నహిం హోయ్ హో ।**
**భవ భ్రమ నదీ వికరాల్ హో హై, మన్ హఠ కరియా ధార్ హో ॥ 3 ॥**

**మోహ మగర్ వాకే ఘాట్ మే, జిన్ ఖాయో సుర నర్ ఝూరి హో ।**
**శబ్ద జహాజ్ కబీర్ కే హో, సతగురు ఖేవన్ హార్ హో ॥ 4 ॥**

**కోయి కోయి హంసా ఉతర గయో, పల్ మే దేవ్వూం ఛుదాయ్ హో ।**
**సంత్ సతగురు కీ భక్తి సే, ఫిర్ నిజ్ ఘర్ వాపిస్ జాయ్ హో ॥ 5 ॥**

సత్సంగం ఇవ్వటం కోసం రాధాస్వామి మతంలోని 'బారహ మాసా'ను ఎన్నుకున్నాను. మనిషి ఫురత్ దేనినో కోరుతుంది. ఏం కోరుతుందో దాని గురించి లోకులకు తెలియదు. అదేం కోరుతుంది? అది కేవలం విశ్రామాన్ని కోరుతుంది. శాంతిని కోరుతుంది. నీవు ఒంటరిగా ఉన్నప్పుడు దానికి శాంతి లభిస్తుంది. మరో రకంగా చెప్పాలంటే నీవు ఒంటరి అయినప్పుడు లభిస్తుంది. నీవు ద్వైతంలో ఉన్నంతవరకు నిద్రరాదు. రాజాలదు. ఇది బాహ్యానిద్ర గురించి. మన అంతరంలోని నిద్ర స్థితి కూడా ఇదే! నీ అంతరంలో రూపులు, రంగులు, రేఖలు, విజ్ఞానపు ఆలోచనా విచారాలు ఉదయిస్తున్నంత వరకు మనానందం ఉన్నంతవరకు, జ్ఞానానందం ఉన్నంతవరకు, వివేకానందం ఉన్నంతవరకు, ఆత్మానందం ఉన్నంత వరకు నువ్వు ఒంటరివి ఎలా కాగలవు? బయట నీవు ద్వైతంలో ఉన్నంత వరకు ఏకాంతంలో గది తలుపులు మూసుకుని మంచంపై పడుకున్నా శాంతి లభించదు.

మీరు నా సత్సంగానికి అర్హులు కారనుకుంటున్నాను. ఎందుకు? మీ కోసం దాతాదయాల్ (మహర్షి శివ) ఈ శబ్దం చెప్పారు.

**మై తో జంగల్ మే పడాహూం అవుర్ తుమ్ బస్తీ మే హో ।**
**ఊంచే చధ ఆయా బహుత్ మై, అవుర్ తుమ్ పస్తీ మే హో ॥**

నేనేం చెప్పానో ఇప్పుడు మీకు అర్థమైందనుకుంటాను. మీకు శాంతి ఎప్పుడు లభిస్తుందనేది ఆలోచించాల్సిన విషయం. ఏకాంతంలోకి వెళ్ళనంత వరకు, ద్వైతంలో ఉన్నంత వరకు నిద్రెలా వస్తుంది. మీరు మీ అంతరంలో

మనానందం, జ్ఞానానందం, వివేకానందం, ఆత్మానందం పొందుతున్న వరకు మీపైన ఐదు కోశాల ప్రభావం ఉంటుంది. మీకు శాంతి లభించజాలదు.

ఇప్పుడు నేను చాలా పైకి అధిరోహించాను. మీ ప్రాపంచికుల కోసం దాతాదయాల్‌జీ ఈ శబ్దంలో రాసినంత బోధన సరిపోతుంది.

**మైతో జంగల్ మే పదా హూఁ అవుర్ అవుర్ తుమ్ బస్తీ మే హో ।**
**ఊంచే చధ ఆయా బహుత్ మై, అవుర్ తుమ్ పస్తీ మే హో ॥**

**ప్యార్ కర్‌నా జిందగీ హై, జిందగీ అవురోఁకో దో ।**
**తబ కహూంగా సచ్చే దిల్ సే, తబక్ యే హస్తీ మే హో ॥**

**జీనా అవుర్ మర్‌నా మేరా హై, దూసరోఁకే వాస్తే ।**
**తుమ్ పియో ఉల్ఫత్ కీ మయ, మేరీ తరహ మస్తీ మే హో ॥**

**కర్‌కే సంగత్ సద్గురు కీ, భేద్ అప్నా జాన్ లో ।**
**రాధాస్వామీ నామ్ నా సుమిరణ, భజన్ దిన్ రాత్ హో ॥**

పస్తీ అని కింది స్థాయిని అంటారు. శరీరానందం, మనానందం, వివేకానందం, జ్ఞానానందం, ఆత్మానందం ఇవన్నీ కిందే ఉంటాయి. అన్నమయ కోశం, ప్రాణమయం కోశం, మనోమయ కోశం, విజ్ఞానమయ కోశం, ఆనందమయ కోశం. అధవా సహస్రదళ కమలం, త్రికుటి, సున్న్, మహాసున్న, భఁవర్ గుఫా, సత్‌లోకం, అగమలోకం ఇవన్నీ కిందిలోకాలు. జాగ్రత, స్వప్న, సుషుప్తి స్థితులున్నాయి. తురియా, తురియా తీతములున్నాయి. సంత్ స్వరూపం ఫనాఫియల్ జాత్ – అనగా తన స్వరూపంలో లయమవుతుంది. ఫనాఫియల్ శేఖ్, ఫనాఫియల్ ముర్షిద్ కావటం వేరు. ఫనాఫియల్ జాత్ కావటం వేరు. ఫనాఫియల్ ముర్షిద్ అనగా గురువులో లయం ఎవరు కాగలుగుతారు? మానవతా మందిరం కట్టించిన వారో, హన్మకొండలో సత్సంగ మందిరం కట్టించిన వారో కాదు. ఫకీర్ వలె ఆరతులు చేసేవారు కాదు. నేను రాధాస్వామి ధామానికి ఆరతి చేసేటందుకు వెళ్ళినప్పుడు దాతాదయాల్ (మహర్షి శివ)జీ ఒక శబ్దం రాశారు. అది ఇలా ఉంది.

**చేత్ – చేత్ – చేత్ అభీ, చేత్ మేరే భాయీ ।**
రాహ సే కురాహ భయా, భూలా భర్‌మానా ।
కహాఁ బసే కహాఁ నసే, ఠౌర్ న ఠికానా ॥

సంగీ నహీం సాథీ నహీం కోయీ న సహాయీ ।
తాక్ మే మైం చోర్ డాకూ, కోయీ న సహాయీ ॥

సోయా సో ఖోయా, ఫూంజీ ఖోయ్ రోయా ।
ఫల్ పాయా ఆప్ బురా, జైసా బీజ్ బోయా ॥

యహ తో నహీం తేరా దేస్, దేస్ హై బిరానా ।
యహాం సబ్ బేగానే బసే, కోయీ నా యగానా ॥

గురునే ఉపదేశ్ దియా, అవుర్ ముఝే చితాయా ।
సంత్ పంథ ధార్ హియే, కటే మోహ మాయా ॥

లూట్ పడీ లూట్ సే, బచా లే ధన్ అప్నా ।
సహ న కాల్ కరమ్ చోట్, సోధ లే మన్ అప్నా ॥

రాధాస్వామి సంత్ రూప్, తేరే హైం సహాయీ ।
ఉన్ కీ ఓర్ ధ్యాన్ లగా, లే చరణ శరణాయీ ॥

ఈ హెచ్చరిక ఎలాంటిది? నాకు ఏదో ఒక వస్తువును గురించిన అన్వేషణ, జిజ్ఞాస ఉండేది. కేవలం ఒకటి కావటం, విశ్రమించటం, శాంతిని ప్రాప్తించుకోవటం, ఫనాఫియల్ జాత్ అనగా మన స్వరూపంలో లయం కావటం రామునితో కలవటాన్ని గురించిన అన్వేషణ నాది. ఈ విరామం, విశ్రాంతి, ఉపశమనానికి ఏ పేరూ లేదు. కానీ అన్ని పేర్లూ దానివే! లేదా రాధాస్వామి ధామంలోకి వెళ్ళాల్సి ఉంది. లేక అనామీ పదంలోకి వెళ్ళాల్సి ఉంది. దాతాదయాల్ మదరే స్టేషన్‌కు వచ్చారు. “మహారాజ్! నా మిత్రుడు పురుషోత్తమదాసుకు ఉత్తరం రాయండి” అన్నాను. ఆయన ఆంగ్లంలో ఉత్తరం రాశారిలా, "Silence in the begining & silence in the end" అనగా ఆదిలో కూడా నిశ్శబ్దం – శాంతి. అంతంలో కూడా నిశ్శబ్దం – శాంతి. నాకు ఇంతే జ్ఞాపకం ఉంది. మన ఆది ఏమిటి? నిశ్శబ్దం (silence) లేదా శాంతి (peace) ఎప్పుడు లభిస్తుంది? మనిషి తన అంతరంలో ఏకాంతంలోకి వెళ్ళినప్పుడు అది లభిస్తుంది. ముందుగా ఏకాంతం. మన ఇంటి తలుపులు మూసుకుని ఏకాంతంలో కూర్చోవటం, ఆ తరువాత మనానందం పొందటం లేదా జ్ఞానానందం మొదలైనవి పొందటం. వీటన్నిటికీ అతీతమైనది మన నిజగృహం. మనం ఈ నిజగృహం నుండే వచ్చాం. దీనిని ముందు వర్ణిస్తాను. ‘బారహామాసా’లోని కార్తీక మాసం చదవండి.

## కార్తీక మాసం

మనం ఏ మార్గం నుండి వచ్చామో ఆ మార్గం నుండే వెళ్ళాలి. మనం దేవియాన పంథా నుండి వచ్చాం. దేవియాన పంథా ద్వారానే వెళ్తాం. మనం ప్రకాశం మార్గం నుండి వచ్చాం. అదే మార్గం నుండి వెళ్ళిపోతాం కూడా! మనం ప్రకాశ శబ్దముల మార్గం నుండి వచ్చాం. అదే మార్గం నుండి వెనక్కి వెళ్ళిపోవాలి. శాంతి ప్రాప్తించుకోవడానికి జప తపాదులన్నీ ప్రారంభిక సాధనాలు. వీటి వినా పని జరగదు. నాకు ఇలా అర్థమైంది.

**కాతిక్ మాస్ పాంచ్వాఁ చలా । సురత్ శబ్ద గురు చేలా మిలా ॥**

చూడండి. గురు శిష్యులెవరు? సురత్ మరియు శబ్దం. నీ లోపల ఏ శబ్దం లేదా అనహద శబ్దం మోగుతోందో అదే గురువు. నీ సురత్ శిష్యుడు. కానీ అక్కడి దాకా చేరడానికి బాహ్య గురువు సత్సంగం ఆయన వచనాలు శ్రద్ధగా, ఆసక్తిగా వినాలి. వల్లె వేయాలి. ఆలోచించాలి. తరువాత వాటిని ఆచరించాలి. ఈ బాహ్య గురువు సత్సంగమే సురత్ శబ్ద యోగం.

బయటి నుండి నిస్సందేహంగా ఎంత కావాలనుకుంటే అంతగా తలవంచి మొక్కుతూ ఉండు. దీని వలన నీకు శారీరక ఆనందం లభిస్తుంది. మనానందం లభిస్తుంది. కానీ తలవంచి మొక్కటం వలన నీవు నీ నిజగృహానికి వెనుదిరిగి వెళ్ళజాలవు. నాకు మొక్కటం వలన నీకు పరమ శాంతి స్థితి ప్రాప్తించజాలదు. ఎందుకంటే దీని వలన నీవు ఏకాంతంలోకి వెళ్ళజాలవు.

**కాతిక్ కాయా కఁవలన్ విధి భాఖీ । కఁవల్ దువాదస్ కాయా రాఖీ ॥**

మనం ఎక్కడి నుండి వచ్చాం? (silence) నిశ్శబ్దం ఐన శాంతి దేశం నుండి వచ్చాం. లేదా అనామీ ధామం నుండి వచ్చాం. అకాల పురుషుని నుండి వచ్చాం. లేదా పరమతత్వ ఆధారుని నుండి మన సురత్ ఈ ప్రపంచంలోకి వచ్చింది. రెండు కమలాలలో నుండి ఆరు కమలాలు. దేహపు చక్రాలు. మనసు బహ్మాండం యొక్క చక్రం మనం ఈ 12 చక్రాలలో ఉంటాము.

**ప్రథమే కఁవల్ గణేశ్ విలాసా । కఁవల్ దూసరే బ్రహ్మ వాసా ॥**

కంవల్ తీస్‌రే విష్ణు ప్రకాశా । చతుర్థ కవల్ శివ భక్తి నివాసా ॥

ఆతమ్ కంవల్ పాంచ్‌వాం హోయీ । ఛటా కంవల్ పరమాతమ్ సోయీ ॥

ఇది ఈ దేహపు దశ. ఇవన్నీ శక్తులు లేదా తత్వాలు. ఎందుకంటే నేను ఈ షట్చక్రాల సాధన చేయలేదు గనుక వీటిని గురించి చెప్పడానికి నాకు అర్హత లేదు. తర్కించటం వేరే విషయం. బుద్ధితో ఏదైనా విషయాన్ని నిరూపించటం వేరు. జీవనంలో ఆచరణ రూపంలో నడవటం వేరు. కానీ ఈ చక్రాలపై సాధన చేసిన వారు అనగా గణేశ చక్రంపై ఎవరి సురతైనా ఏకాగ్రంగా ఉంటే వారిలో ఈ శక్తి రావాలి. ఎందుకంటే గుదా చక్రం పృథ్వీస్థానం. అది ఒక స్థానం నుండి మరొక స్థానం వరకు దారిలో ఆగి వెళ్ళొచ్చు. సాధన అభ్యాసం చేయటం వలన పృథ్వీ తత్వం అతని వశంలోకి వస్తుంది. జలస్థానం అయిన ఇంద్రియ స్థానంలో సాధన చేసిన వారు నీళ్ళపై ఈదగలరు. అది యోగుల మార్గం. ఈ విషయంలో ఏమైనా చెప్పడానికి నాకు అర్హత లేదు. ఎందుకంటే నేను దీని సాధన చేయలేదు. నేను దీనిని ఒప్పుకుంటాను. ధ్యేయమైతే పైకి వెళ్ళటమే! కలియుగంలో మనుషుల ఆయువు చాలా స్వల్పం కనుక సంతులు షట్చక్రాల సాధన ఆపేశారు. నన్నెవరైనా అడిగితే ఈ మనసు చక్రాలు – సహస్రదళ కమలం, త్రికుటి, సున్న్, మహాసున్న్‌ల ఆవశ్యకత కూడా ఉందనుకోను. సోహంగ్ పురుషుని నుండి మనిషి నేరుగా వెళ్ళవచ్చు. ఇది నా నిజ అనుభవం. ఈ అనుభవంతో నేను సత్సంగంలో వర్ణించాను. బుద్ధిమంతులు, అర్హులైన వారిని కొందరినే ఎంపిక చేసి వారి నుండి మానసిక చక్రాలు – సహస్రదళ కమలం, త్రికుటి, సున్న్, మహాసున్న్ మొదలైనవి విడిపించాలని నా కోరిక. వీరికి దగ్గరి దారి చూపించాలి.

గోరఖ్‌పూర్ వకీలొకరున్నారు. ఆయన దాతాదయాల్‌ను ప్రేమిస్తాడు. ఆయన ఈయనతో చాలాకాలం జీవితం గడిపాడు. అతడు నా పాదాలను ఆశ్రయించాడు. విషయమేమిటని అడిగాను. "భావి సంతులు ప్రపంచానికి సోహంగ పురుషుని స్థానం నుండి అభ్యాసం చేయిస్తారని రాధాస్వామి ధామంలో దాతాదయాల్ చెప్పారని" అన్నాడు. ఇది నా నిజ అనుభవం. ఎందుకంటే నేను ఇది చేసి చూశాను. నేను సహస్రదళ కమలంలో కూడా చేశాను. అదేమని రుజువైంది? అవి నా మనసు విచారాలేనని రుజువైంది. ఇందులో ఘంటా శంఖములు మోగుతాయి. నేనో పుస్తకం రాశాను. "సారం

యొక్క సారం" ఈ ఘంటాశంఖములు ఎందుకు మోగుతాయో ఈ పుస్తకంలో వివరించాను. ఓం ధ్వని ఎందుకవుతుంది? రారంగ్ సారంగ ధ్వని ఎందుకు మోగుతుంది? మురళి ఎందుకు మోగుతుంది? అనేవి వివరించాను. ఆ విధంగా మురళి ఎందుకు మోగుతుంది? నీ మానసిక, సూక్ష్మ ప్రకృతిని బట్టి నీ చిత్తం ఏకాగ్ర కావటం వలన నీలోపలి నుండి ధ్వనులు వెలువడుతుంటాయి. ధ్వనులు ఏదో వస్తువు చలనం వలన ఉద్భవిస్తాయి. లేదా రెండు వస్తువులు తగలటం వలన ఉద్భవిస్తాయి. అసలైన నామం కేవలం వినటమే! వినటం తనకు తానుగా అవుతుంది.

దేనిని పట్టుకుని మనం పైకి వెళ్ళగలుగుతామో అది నామం. ఆ నామం పూర్తిగా భిన్నమైనది. ఘంటా, శంఖం నుండి, రారంగ సారంగములు నుండి, మురళీ వంశీల నుండి, వీణ నుండి ఆ నామం పూర్తిగా వేరైనది. ఇది నా నిజ అనుభవం కనుక నేను ఎవరికీ నామం ఇవ్వను. ఏవిధంగా ఇతర గురువులు చెవులలో నామం ఊదుతారో నేనలా చేయను. బాబా సావన్ సింగ్ మహారాజ్‌కు గురువైన బాబా జయమల్ సింగ్ మహారాజ్ చిన్న పిల్లవాడుగా ఉన్నప్పుడు ఆకాశం నుండి అగ్ని కురిసే సమయం వస్తుందని చెప్పారు. ఆ కాలంలో వచ్చే సంతులు నామం ఇవ్వరు. కేవలం తమ దర్శనం, వచనాల ద్వారా జీవుల ఉద్ధారం చేస్తారు. కనుక నా పరిశీలనను తప్పు అని చెప్పను. ఆ ఇంటి నుండి మనం వచ్చాం. కానీ ఈ పన్నెండు చక్రాలలోకి వచ్చి చిక్కుకుపోయాం. ఇప్పుడు కలియుగం. కలియుగంలో అనేక అవగుణాలున్నాయి. కానీ ఒక గొప్ప గుణం ఉంది. ఇక్కడ ప్రతిపనీ శీఘ్రాతిశీఘ్రంగా జరుగుతుంది. ప్రపంచాన్ని నాశనం చేయాలంటే ఒక ఆటంబాంబు విసురు. ప్రపంచం నాశనమవుతుంది. పరిసరాలను వెలుతురుతో నింపాలంటే ఒక స్విచ్ నొక్కు. ప్రకాశమయమవుతుంది. యాత్ర చేయాలనుకుంటే ఇక్కడి నుండి రష్యాకు కేవలం రెండు గంటలలో చేరుకోగలవు. ఇదే విధంగా ఈ కలియుగ గుణాలు ఇంకా ఉన్నాయి. నీకు నీ ఇంటికి వెళ్ళడానికి ఏ కష్టమూ చేయవలసిన పని లేదు. మనం చాలా సులభంగా మన ఇంటికి వెళ్ళగలుగుతాము. కనుక ఈ కలియుగంలో మానవ శరీరాన్ని పొందటానికి దేవతలు సైతం తపిస్తుంటారట. ఎందుకంటే కలియుగంలో త్వరగా ఉద్ధారం జరుగుతుంది. ఎంతో తేలికగా నామం లభిస్తుంది. కానీ ఆ నామం సద్గురువు ఆధీనంలో ఉంది.

**"నామ్ రహే సద్గురు ఆధీనా"**

ఒక వ్యక్తికి ఎలాంటి శిక్షణ బోధన నివ్వాలనేది, దేని వలన అతని ఉద్ధారం జరుగుతుందనేది సద్గురువుకు బాగా తెలుసు. పుస్తకాల ద్వారా బోధ పొందాలనుకునే వారు మూర్ఖులు. పుస్తకాలలో అన్ని విషయాలు రాయబడవు. వైద్య గ్రంథాలు చదివితే ఒక రోగానికి కావలసిన ఔషధం రాయబడి ఉంటుంది. కానీ ఎక్కడ, ఏ రోగానికి, ఏ సమయంలో ఎంత, ఎలా, ఏ మందు వాడాలనేది ఒక డాక్టర్ – వైద్యుడు మాత్రమే సూచించగలడు. పుస్తకాలు చదివి మందులు సేవిస్తే రోగం పూర్తిగా నయం కాదు. కనుక ఇక్కడ ఉన్న గొప్పదనం అంతా సద్గురువుదే! ఈ కమలం షట్‌చక్రాల వర్ణన లోనిది. ఇంతకంటే ఎక్కువ నేను ఈ షట్ చక్రాల వ్యాఖ్య చేయజాలను. ఎందుకంటే నేను వాటి సాధన చేయలేదు.

**కఁవల్ సాత్‌వేఁ కాల్ బసేరా । జ్యోతి నిరంజన్ కా వహాఁ దేరా ॥**

ఈ ఆరు చక్రాలు దేహానివి. ఇప్పుడు ఏడవ చక్రం – కాలుని నివాస స్థలం మన మనసే. కాలుడు అంటే మన మనసు. ఆ స్థానంపై సద్గురువు ఉండడు. నేనెంతో సాహసంతో సత్యాన్ని వ్యక్తం చేశాను. వెర్రిజనులారా! ఈ బాబా ఫకీర్ రూపమును మీ అంతరంలో ఏర్పరచుకున్నారు. అది గురువు కాదు. అది నీ మనసే. నా మాటలు విని నీవు అసమంజసంలో పడకూడదు. అంతరంలో ప్రగటమయ్యే రూపం గురువుదని నేనెలా అంగీకరించగలను? బాహ్యగురువు హోషియార్‌పూర్‌లో కూర్చున్నాడు. కానీ అసలైన గురువు నీ అంతరంలో కూర్చున్నాడు. ఎందుకంటే బాబా ఫకీర్ రూపం ప్రకటమవుతుంది. అది నీ గురువని నేనెలా చెపుతాను? అది నీ మనసే! నీ విచారాలు, ఆలోచనలు ఎలా ఉన్నాయో, ఎలాంటి భావాలున్నాయో నీ మనసు అలాంటి రూపాలనే తయారు చేస్తుంది. అది నీకు ఏ మార్గం చూపించిందో అది గురుమార్గం కాదు. నీ మనసే పథ ప్రదర్శన చేస్తుంది. కనుక రాధాస్వామి మతంలో పదే పదే చెప్పబడింది. గురువును అన్వేషించు. జగతిలో ఇది దుర్లభమైన రత్నం అని.

**గురు ఖోజోరీ జగ్ మే దుర్లభ రతన్ యహీ ।**

నీవు ఎవరైనా సత్పురుషుడిని అన్వేషించు. నీకు సత్‌పదం రహస్యం

చెప్పి, సత్యాన్ని వర్ణించే సత్పురుషుడి కోసం వెదుకు. ప్రపంచం ఈ చక్రంలో – మోసంలో పడిపోయింది. ఏ రూపం అంతరంలో ప్రగటమైతే అదే గురువని లోకం గుడ్డిగా నమ్ముతుంది. అదే గురువైతే నేను దాతాదయాల్‌కు ఎంతో సేవ చేసినప్పుడు ఆయన నాకు "ఫకీర్ ! నీవింకా కాలం – మాయల నుండి బయట పడలేదు" అని రాసేవాడు కాదు. "మహారాజ్! నేనెలా బయట పడతాను?" అని ఏడ్చేవాడిని. "ఆజ్ఞను పాటిస్తూ ఉండు. ఒకనాటికి బయట పడతావు. ఇతరులను కూడా బయటపడేలా చేస్తావు" అన్నారు. ఆ రోజులు వేరు. ఇక్కడ కూర్చున్న మీరంతా ఈ విషయాలను వినడానికి అర్హులేనా? మీరు ఇందుకు అర్హులు కారు. నాకు ఈ విషయం తెలుసు. రాధాస్వామి మతం వలన నాకు ఏదైనా లభిస్తే లోకానికి చెప్పిపోతానని నేను ప్రతిజ్ఞ చేశాను. గనుక నేను బారహమాసాపై చెబుతాననీ ఒక సమయంలో నా వంటి వెర్రివాడు ఈ ప్రపంచంలోకి వచ్చాడు, సత్యాన్ని అన్వేషించాడు అనీ, ఇతరులకు ఈ అన్వేషణ వలన లాభం కలగవచ్చునీ ముందే రాశాను.

**కఁవల్ సాత్ వేఁ కాల్ బసేరా । జోతి నిరంజన్ కా వహాఁ డేరా ॥**

జ్యోతి నిరంజన్ అంటే నీ మనసే. నీ మనసు ఏకాగ్రమైనప్పుడు ఈ మనసు యొక్క ప్రకాశాన్ని జ్యోతి స్వరూపం అంటారు. అదే ఈ ప్రపంచాన్ని ఏర్పరచేది. కర్తా ధర్తా. నీ ప్రపంచాన్ని ఏర్పరచేది, తయారు చేసేది. నీ మనసే ఈ ప్రపంచంలో జ్యోతి స్వరూపం అయి ఉంది. ఎవరైతే ఈ మనసు యొక్క జ్యోతి స్వరూపంలో నిలిచిపోతారో వారికి జరగబోయే దాని జ్ఞానం కలుగుతుంది. ఎందుకంటే వారికి ఈ మనసు యొక్క ఆట, లీల యొక్క రహస్యం తెలిసిపోతుంది. ఏ వ్యక్తి జ్యోతి స్వరూపం అనగా మొదటి స్థానంలో ధ్యానం చేస్తాడో అతనిలో సిద్ధి శక్తి వస్తుంది. అతడు జరగబోయే మాటను చెప్పగలడు. ఈ మనసు ప్రభావం ఎంతగా ఉంటుందంటే ప్రపంచంలోని విషయాలన్నీ అతడు చెప్పగలుగుతాడు. అతడు ధ్యానం చేసి ఎవరికైనా ప్రసాదం ఇస్తే అతని ప్రసాదం ప్రభావం చూపిస్తుంది. ఇది రిద్ధి శక్తి మొదటి మెట్టు. ప్రపంచం ఈ మాటపైనే బొంగరమై పోయింది. బాబా ఫకీర్ ప్రసాదం ఇస్తే పుత్రుడు కలిగాడనుకుందాం. ఇక లోకులు బాబాను సంత్ అని భావిస్తారు. ఎవరి ప్రసాదం వల్లనైనా పుత్రుడు కలిగితే ఈ

ప్రసాదం ఇచ్చే వారు సంతులైపోరు. సంతులు కారు. ప్రసాదం ఇచ్చే సాధువుల ప్రసాదం వలన కొడుకులు పుడితేనో, రోగాలు పోతేనో వారు సంతులు కారు. వారు మనసు చక్రంలో చిక్కుపడి బందీలై ఉన్నారు. సంతులంటే శాశ్వత విశ్రాంతి గృహ రహస్యం చెప్పేవారు సంతులు. సంతుల విశ్రామ గృహం అక్కడుంది. మిగతా వారు ఈ మాయా చక్రంలో చిక్కుపడి ఉన్నారు. ఇది మనసు చక్రం.

**కంవల్ ఆఠ్వాం త్రికుట్ మాహీం । సూరజ్ బ్రహ్మ బసే తేహి ఠాహీం ॥**
**నవాం కంవల్ హై దస్వే ద్వారే । పారబ్రహ్మ జహాం బసే నిరారే ॥**

ఈ త్రికుటిలో ధ్యానం చేసే వారిలో ఏం జరుగుతుంది? వారిలో జ్ఞానం కలుగుతుంది. దీని వలన బుద్ధి పెరుగుతుంది. మొదటిశ్రేణి లేదా మొదటి స్థానంలో ధ్యానం చేయటం వలన వారి మానసిక శక్తి పెరుగుతుంది. అప్పుడతడు సిద్ధి శక్తి గలవాడవుతాడు. అతని మనోకామనలు పూర్తవు తుంటాయి. అతడు ఏది ఆలోచించినా విచారించినా అతని కోరిక పూర్తవుతుంది. నెరవేరుతుంది. ఎందుకంటే మనసు జ్యోతి స్వరూపం అవుతుంది. నీవు గీతను చదువు. కృష్ణభగవానుడు తన విరాట్ స్వరూపాన్ని చూపించినప్పుడు అందులో అర్జునునికి అంతకు ముందే అందరూ మృతి చెంది ఉండటం కనిపించింది. ప్రథమ శ్రేణిలో అభ్యాసం చేసే వ్యక్తికి ఈ శక్తి వస్తుంది. రెండవ స్థానం త్రికుటిలో అభ్యాసం చేసే వ్యక్తి బుద్ధిమంతుడు అవుతాడు. అసలు విషయాన్ని అర్థం చేసుకోగల యోగ్యుడవుతాడు. అతడు తప్పులను సులువుగా పట్టుకోగలుగుతాడు. ఈ త్రికుటి స్థానం జ్ఞానం ఇచ్చే స్థానం. ఇది గురువుస్థానం. గురునామం అంటే జ్ఞానం. ఇందులో జ్ఞానం కలుగుతుంది.

**నవాం కమల్ హై దసవేం ద్వారే । పార్ బ్రహ్మ జహాం బసే నిరారే ॥**

దాతాదయాల్ పారబ్రహ్మను గురించి జీవితమంతా పుస్తకాలు రాసి నింపారు. బ్రహ్మకు అర్థం – బ్ర అంటే పెరగటం. మనన్ అంటే ఆలోచించటం. ఏ వస్తువు పెరుగుతుంది? అది నీ ప్రకాశం. ప్రకాశం పెరుగుతుంది. ఆ ప్రకాశ జ్యోతి నీ లోపల పెరుగుతుంది. వ్యాపిస్తుంది. అది ఏకత్రితమైనప్పుడు మాయ బ్రహ్మలో విలీనమవుతుంది. నీ మనసు విచారాలను, ధ్యానమును అన్నింటినీ విడిచి ఒకటిగా ఏకాంతంగా అయిన

ప్పుడు దానిని పారబ్రహ్మ అంటారు. ఏ విధంగా శక్తి నీ శరీరంలో ఉందో అదేవిధంగా బ్రహ్మాండం లోపల కూడా ఉంది. నీ ప్రళయ సమయం వచ్చినప్పుడు కాలం వీటన్నిటినీ తనలోకి ఆకర్షించుకుంటుంది. పారబ్రహ్మ వరకు నీవు చేరుకుని ఉంటే అక్కడికి వెళ్తావు. కొంత కాలం అక్కడ ఉన్న తరువాత మళ్ళీ ఉత్పన్నమవుతావు. నీవొకవేళ క్రింది శ్రేణిలో ఉంటే ఇంకా కింది యోనులలోకి వెళ్తావు. పారబ్రహ్మ అనగా నిర్వికల్ప సమాధి లోకి వెళ్ళేవారు కూడా నిర్వికల్ప సమాధిలో ఉంటూ ప్రాణ త్యాగం చేస్తే వారికి కూడా మళ్ళీ శరీరాన్ని ధరించవలసి వస్తుంది. ఎందుకంటే ప్రతి వస్తువూ పెరిగి, వ్యాపించి, నడిచే స్థానం ఇది. నీవు రాత్రికి నిద్రిస్తావు. ఉదయం లేస్తావు. ప్రపంచంలోని పనులు చేస్తావు. ఇలాగే ఉత్పత్తి ప్రళయములు కూడా ఒకదాని తరువాత మరొకటిగా జరిగిపోతూ ఉంటాయి.

**మహాసున్న్ మే కంలల్ అచింతా । కంవల్ దసమ్ కా వహాం బరత్ తా ॥**

మూడు ప్రకారాల నిద్ర జరుగుతుంది. మూడు రకాల విశ్రాంతి ఉంటుంది. ఒకటి శారీరక గాఢ నిద్రాస్థితి. ఒకటి మనసు సమాధి పొందిన గాఢ నిద్రాస్థితి. మరొకటి (ఆత్మ) ప్రకాశ – శబ్దముల గాఢనిద్ర. ఈ మూడు నిద్రల కంటే అతీతమైన, వేరైనది ఏదో ఆ నీ రూపం ఉంటుంది. ఇప్పుడిక ఎవరైనా ఆ రూపమును వర్ణించాలంటే వర్ణించజాలరు. ఎందుకంటే దానిని వర్ణించడానికి ఇక్కడ ఏ శబ్దములూ పదములూ దొరకవు. అందుకే సంతులన్నారు –

**యహ కర్‌నీ కా భేద్ హై, నాహిం బుద్ధి విచార్ ।**
**కథనీ తజ్ కర్‌నీ కరే, తబ్ పావే కుఛ్ సార్ ॥**

మన నిజస్వరూపం లేదా ఆ సర్వాధార సర్వేశ్వరుని స్థితిని వర్ణించడానికి తగిన భాష, శబ్దాలు, ఆలోచన, భావాలు, బుద్ధి ఈ ప్రపంచంలో లేదు. ఆ పరమాత్మ తత్వం అవర్ణనీయం. అందుకే ప్రతి వ్యక్తి సైగలు సంకేతాలు చేశారు. సంకేతాలలో చెప్పారు. సంకేతాలు ఏమిటి? ఏ సాధకులు ఆ మార్గంలో నడుస్తారో వారు ఈ సంకేతాలను అర్థం చేసుకున్నారు. ఆ కాలంలో దాతాదయాల్ సంకేతం చేసేవారు. నేను సాధన సంపన్నుడిని, ఆచరణ శీలిని కానందువలన నాకు అప్పట్లో అర్థమయ్యేది కాదు. ఇప్పుడు సాధన సంపన్నుడను, ఆచరణశీలిని అయినందున బోధపడింది. వాణిలో ఏం రాసి ఉందో బోధపడుతుంది.

మరి దీని చికిత్స ఏమిటి? కేవలం సాధన అభ్యాసం చేయటమే దీని చికిత్స. అభ్యాసం చేయటం కష్టం కాదు. అది చాలా సులువైనది. నీవు అభ్యాసంలో కూర్చున్నప్పుడు మనసుపైన అదుపు ఉంటే చాలు. ఆ సమయంలో నీవు జాగ్రత్తగా కూర్చో చాలు! మనసు ముందూ వెనుకకు పెడదారి పట్టకూడదు. ఇదొక అంశం. రెండవది నీ లోపల అభ్యాసం పట్ల తపన, నీ నిజగృహానికి వెళ్ళాలనే తపన, ఉత్కంఠ నీలో ప్రబలంగా ఉండాలి. నీ ఇంటికి వెళ్ళాలనే ప్రబల ఇచ్ఛ లేకుంటే నీ మనస్సు అవశ్యం దారి తప్పుతుంది. అభ్యాసం చేసే మీ అందరికీ మీ ఇంటికి వెళ్ళాలనే ప్రబల ఇచ్ఛ ఉందా? లేదు. ఇక మరి మీ మనసు అభ్యాసంలో దారితప్పకుండా ఎందుకు ఉంటుంది? ఇప్పుడు నా మనసు దారి తప్పదు. ఒకప్పుడు అది దారి తప్పేది. నేనిప్పుడు ఒక్క గంటపాటు సమాధిలో ఉన్నాను. ఆ సమయంలో నేను నా రూపంలో నిలిచాను. కొంచెం కూడా డోలాయమాన స్థితి లేదు. ఎందుకంటే నాకు నా ఇంటికి వెళ్ళాలనే ప్రబలమైన కోరిక ఉంది. కోరిక కూడా అనేక రకాలుగా ఉంటుంది. కొందరికి గొప్పవారు కావాలనే కోరిక ఉంటుంది. కొందరికి తాము గురువుగా కావాలనే కోరిక ఉంటుంది. కొందరికి ధన సంపదలు, మరికొందరికి గౌరవ ప్రతిష్టలు లభించాలనే కోరిక ఉంటుంది. దీనికి చికిత్స ఉంది. అభ్యాసంలో కూర్చున్నప్పుడు కోరికలన్నీ విడిచి కేవలం ఒక్క ప్రబలమైన కోరికనే పెట్టుకో. ఆ దయాలుని కోరిక, పరమతత్వం లేదా నిజమైన రాముడు, సత్యమైన భగవంతునిపై కోరిక పెట్టుకో. ఇది ఆరు నెలల కోర్సని దాతాదయాల్‌జీ అనే వాడు. మనిషికి ఈ మార్గం యొక్క చిరునామా లభిస్తుంది. ఇక ఎవరిపై కోరిక ఉంటే అటు వెళ్ళు. మొదట మార్గం నుండి వెళ్ళడానికి కూడా చిరునామా ఉండదు. ఒకసారి అంతరంలో చొరబడితే ఇక మనిషి దానిని ప్రతినిత్యం చేస్తుంటాడు. ఆచరిస్తుంటాడు. ఈ విధంగా అలవాటవుతుంది. ఎప్పుడు పోవాలనుకుంటే అప్పుడు తనకు తానుగా వెళ్తుంటాడు. ప్రారంభంలో కొద్ది రోజులు శ్రమ పడే ఆవశ్యకత ఉంటుంది. ఇక ఆ తర్వాత అధికంగా కష్టపడే అవసరం ఉండదు.

**కంవల్ ఇకాదస్ భంవర్ గుఫా పర్ । ద్వాదస్ కంవల్ సత్త్ పథ్ అంతర్ ॥**

ఇవి 12 కమలాలు. చెప్పడానికి చెబుతాను. కానీ మీరు అర్థం చేసుకోలేరు. ఇది నా వశంలోని విషయం కాదు. అయినా చెబుతాను.

ఇక్కడ మూడు రకాల నిద్ర ఉంటుంది. మన జంధ్యం తయారీలో మూడు దారాలు ఉంటాయి. ఆ చిహ్నలేమిటి? బ్రాహ్మణ కుర్రవాళ్ళకు జంధ్యంవేస్తారు. ఏ సమయంలో పన్నెండు కమలాల నుండి బయట పడతాడో అప్పుడతడు జంధ్యం తీసివేస్తాడు. ఇక అతనికి జంధ్యం అవసరం ఉండదు. ఇది మన ఋషులిచ్చిన ఒక విచారం. ఆలోచన. ఇదొక చిహ్నం ఇవ్వబడింది. బొట్టు పెట్టుకుంటారు కొందరు. ఇవన్నీ చిహ్నలే. దాతాదయాల్ చాలాసార్లు రాశారు. ఏఏ స్థానంలో వ్యక్తి అభ్యాసం చేస్తాడో ఆయా స్థానాల్లో బొట్టు పెట్టుకునేవాడు. ఆ శక్తి నడిచినా, కూర్చున్నా, లేచినా తిరిగినా అతని సురత్ ఆ స్థానంపై తప్పనిసరిగా నిలిచి ఉండాలని అంతరార్థం. బొట్టు పెట్టుకోవడానికి కారణం ఇది.

**షట్ చక్ర యహ పిండ్ సంచారా । తీన్ చక్ర బ్రహ్మాండ్ అధారా ॥**
**తీన్ కఁవల్ జో ఊపర్ రహే । సత్ బినా కోయీ బరన్ న కహే ॥**

ఈ వాణిలోని రహస్యం నాకు తెలిసేది కాదు. ఈ రహస్యం అర్థం చేసుకోవడానికి నేను సమస్త ఆయువు కోల్పోయాను. ఇది పూర్తిగా సరైనదేనని ఇవాళ చెబుతున్నాను. ఎందుకు? దేహం యొక్క జాగ్రత, స్వప్న, సుషుప్తి; సురత్ యొక్క జాగ్రత, స్వప్న, సుషుప్తి. ఈ శరీరం స్థితిని నీవు నిత్యం చూస్తూనే ఉంటావు. మనసు యొక్క జాగ్రత, స్వప్న, సుషుప్తులు అంటే ఏమిటి? ఉదాహరణతో అర్థం చేసుకో. ఒక విఛారం, భావం ఉత్పన్నమైంది. అందులో ఆడుకుంది. లయం అయింది. గురువు ప్రేమ వచ్చింది. నీ అంతరంలో రూపం ఏర్పడింది. ఆ రూపం ఏర్పడి ఏర్పడి అది కూడా దృష్టి నుండి అదృశ్యమై పోయింది. మనసు యొక్క జాగ్రత, స్వప్న, సుషుప్తులు ఇవే! మేల్కొని ప్రపంచాన్ని చూస్తాం. ఆ దృశ్యాన్ని మన అంతరంలో చూస్తాం. తర్వాత ఆ రెండు దృశ్యాలను మరిచిపోతాం. అప్పుడు మనకు నిద్ర వస్తుంది. ఈ విధంగా నీ అంతరంలో మనసులో ప్రేమ భావం ఉత్పన్నమైంది. బాబా ఫకీర్ రూపమును ఏర్పరచింది. దాతాదయాల్ రూపాన్ని ఏర్పరచింది. దానితో ఆడుకుంది. తరువాత దానిలో లయమైంది. మనసు యొక్క స్వప్న, సుషుప్తి స్థితి వచ్చింది. ఆత్మ లేదా ప్రకాశం నీ లోపల ఉద్భవించింది. ప్రకాశాన్ని చూసింది. ప్రకాశాన్ని చూస్తూ చూస్తూ అప్రకాశమై పోయింది. ఇవీ మన మూడు కమలాలు. మన ఇల్లు

ఈ మూడింటికీ అతీతమైనది. నేను అక్కడికి వెళ్తుంటాను. కానీ అక్కడ నేను నిలబడజాలను. ఏదో శక్తి నన్ను కిందకు పడదోస్తుంది. నేను ఎంతో ప్రయత్నిస్తుంటాను. కానీ నా వశంలో ఏమీ లేనందున చెబుతున్నాను. మిత్రులారా! ఈ మార్గంలో నడవటం కూడా ఎవరి వశంలో లేదు.

**జిస్ పర్ దయా ఆది కర్తా కీ, వహ యహ నియామత్ పావే ।**

ఏ మనిషైనా తన ప్రయత్నంతో అక్కడికి చేరుకోగలనని చెప్పినప్పుడు నాకు అది అర్థం కాదు. ఇది భాగ్యాధీన విషయం. ప్రతి ఒక మనిషి ఈ మార్గంలో నడవడానికి కాదు. ప్రకృతి ప్రతి ఒక జీవిని ఏదో ఒక ప్రత్యేక పని నిమిత్తం ఇక్కడికి పంపించింది.

శరీరానికి మూడు స్థితులు. మనసువి మూడు స్థితులు. ఆత్మవి మూడు స్థితులు. మూడు సురత్ స్థితులని మీకు చెప్పాను. సురత్, ఆత్మలలో భేదం ఉంది. దానిని తమ అంతరంలో అభ్యాసం చేసేవారే తెలుసుకోగలుగుతారు. స్వామీజీ వాణి ఇలా ఉంది –

**జగ్ జాగ్రత్ భీ దుఃఖ్ మూల్ । సుప్‌నా భీ హై తిర్‌సూల్ ॥**
**సుషుప్తి ఘుర్ కుఛ్ ఆరామ్ । యహ భీ నహీఁ రహరన్ ధామ్ ॥**
**అబ కరియే కౌన్ ఉపాయ్ । కాసే అబ్ పూఛూఁ జాయ్ ॥**
**తడపూఁ అవుర్ తరసూఁ నిసదిన్ । విరహ అగ్ని జలూఁ మైఁ నిస్‌దిన్ ॥**
**కోయీ రాహ న సుఖ్ కీ గావే । సబ్ కరమ్ భరమ్ భర్‌మావే ॥**
**కోయీ తీరథ్ బరత్ బతావే । కోయీ జప్ తప్ మాఁహిఁ లగావే ॥**
**నిజ భేద్ కహే నహిఁ కోయీ । బిరథా నర్ దేహీ ఖోయీ ॥**
**యహ సోచ్ కరా మైఁ భారీ । తబ్ సత్‌గురు ఆన్ సంభారీ ॥**

చూడండి. మీకో ఉపాయం చెబుతాను. You keep a perfect desire of anything అనగా ఏదైనా వస్తువు కావాలనిపిస్తే దానిపై సంపూర్ణ కోరిక పెట్టుకొనండి. సత్యమైన హృదయంతో నీవు ఏ వస్తువును కోరుకుంటావో ప్రకృతి మాత దయతో స్వయంగా ఏదో ఒక ఏర్పాటు చేస్తుంది. ఇచ్చే వాడు తనకు తానుగా వచ్చి ఇచ్చి వెళ్తాడు. నా జీవితమే ఉదాహరణగా తీసుకొనండి. నేను సంవత్సరాల తరబడి ఏడ్చాను. ఒక రోజు 24 గంటల పాటు ఏడ్చాను. నాకు రాముడు లేదా సర్వాధార సర్వేశ్వరుణ్ణి కలుసుకోవాలనే

అన్వేషణ ఉండేది. నేను పిచ్చివాడినయ్యాను. 12గంటలకు జరిగిన విషయం. ప్రకృతి నన్ను అక్కడికి తీసుకువెళ్ళింది. దేనిపై జిజ్ఞాస ఉండెనో అది పూర్తి కావాల్సి ఉంది. పూర్తై తీరాలి. అడగండి. దొరుకుతుంది. గురువు అన్వేషణలో మీరు పొరబడకండని చెబుతున్నాను. మీరు కేవలం సత్యమైన తపన, ప్రేమ పెంచుకొనండి. ప్రకృతిలో దయాపూర్ణ (merciful) గుణం ఉంది.అది నీవు కోరిన వస్తువును ఇస్తుంది. చెడు కోరితే చెడు కూడా లభిస్తుంది. మంచి అడిగితే మంచి కూడా లభిస్తుంది. ప్రకృతి అందరికీ ఇస్తుంది. హుజూర్ మహారాజ్ రాయ్ సాలిగ్ రామ్ సాహబ్ వాణి ఉంది. ఆయనంటారు. నేను దుఃఖితుడనైనప్పుడు –

సత్‌గురు ఆన్ పుకారీ –

**కర్ దయా భేద్ బత్‌లాయా । తురియా పద్ మారగ్ గాయా ॥**
**తురియా సే ఆగే బర్‌నా । ఫిర్ ఉస్ సే ఆగే చల్‌నా ॥**
**జిస్ కే భీ పరే లఖాయా । ఉస్‌కే భీ పరే సునాయా ॥**
**జిస్ పరే అవుర్ సమఝాయా । కుఛ్ ఆగే అవుర్ బుఝాయా ॥**
**వహాం సే పుని ఆగే భాషా । నిజధామ ముఖ్య యహ రాఖా ॥**

మన నిజ ధామం ఏమిటి? దేహము, మనసు ఆత్మలకు అతీతమైన సురత్ స్థితులు స్థానాలు stages మూడున్నాయి. జాగ్రత, స్వప్న, సుషుప్తులు. సత్ దాని జాగ్రదవస్థ. అలఖ్ దాని స్వప్నావస్థ. అగమ్ దీని సుషుప్తి స్థితి. మరి మనం ఎవరం? మన ఆది ఏమిటి? మనం అందరం పూర్ణులం. మనం ఆ సర్వాధారుని అంశలం. ప్రకృతిలో ఉన్నది మన అంతరంలో కూడా ఉంది. ప్రకృతిలో నీలో ఏ తేడా లేదు. నీవే రాధాస్వామివి. నీవే కబీరువు. ఎందుకంటే నీకు నీ చిరునామా తెలియదు కనుక గురువును అన్వేషించి ఆయన శిష్యరికం చేస్తావు. ఆయన మనకు మన రూపజ్ఞానం కల్గిస్తాడు. మనలో ఒక పొరపాటు ఉంది. ఎవరికైనా ఏమైనా లభిస్తే తను గొప్పవాడినయ్యాను అనీ, ఇతరులు చిన్నవారనీ అతడు భావిస్తాడు. అతనిలో అహంకారం వస్తుంది. నేనేదో అయ్యానని అనుకుంటారు. విషయం అదికాదు. మనమందరం ప్రకృతికి గారాబు బిడ్డలం. దాతాదయాల్ నీలాగే ఉండేవారు. కబీర్, గురునానక్, నేను మనమంతా ఆ ఒక్క తత్త్వమే. ఇవన్నీ మన అంతరంలో ఉన్నవే. తేడా ఒక్కటే. ఒకరికి చిరునామా తెలిసింది. మరొకరికి

తెలియలేదు. ఈ అభ్యాసంలో నీవు ఎల్లవేళలా ప్రతిరోజూ పడి పోతుంటావు. నీ సురత్ పాదం నుండి, శిఖవరకు వస్తూ పోతూ ఉంటుంది. మనం ప్రతిరోజూ యాత్ర చేస్తుంటాము. కానీ మనకు ఈ జ్ఞానం లేదు. మనం ఇక్కడ నిలువం. మేనం ఏమీ చేయలేదని అనుకుంటాం. మనం ప్రపంచపు ఝగడాలలో చిక్కుకున్నాం. మీరు దాతాదయాల్ పుస్తకాలను చదవండి. అభ్యాసం ఏమిటనేది అయన రాశారు. 'అభి'అనగా లోపల, అస్ ఉండటం. ఏ వస్తువు మొదటి నుండే మనలో స్థితమై ఉందో అది అభ్యాసం. మొదట ఏం ఉంది? నీ సురత్ ఉంది. పై నుండి కింది వరకు ప్రతిరోజూ నడుస్తుంది. నీవు జాగ్రత స్థితిలో, స్వప్న, సుషుప్తి స్థితులలో ఉంటావు. మనస్సు ఆనందం కూడా పొందుతుంటావు. అది క్రమంగా నడుస్తుంటుంది. కానీ నీకు ఈ విషయం తెలియదు. నీవొక వేళ నిలిచి నీ మనసు స్థితిని చూస్తే నీవు కూడా గురునానక్ సాహబ్, కబీర్‌ల వలె అవుతావు. నీలో వారిలో తేడా ఏం ఉంది? ఏమీ లేదు. మనం మనుష్యులమంతా ఒక్కటే. ఇక్కడ ఎవరు చిన్న? ఎవరు పెద్ద? ఎవరూ చిన్నవారు లేరు. ఎవరూ గొప్పవారు లేరు. దాతాదయాల్ శబ్దం ఉంది.

**న కోయీ బురా హై న కోయీ భలా హై ।**
**బురే మే ఖుదా హై భలే మే ఖుదా హై ॥**

కేవలం అర్థం చేసుకోవటంలోనే తేడా ఉంది. ఇది నా భావం, అభిప్రాయం. ఎవరినీ చిన్నవారని నేననుకోను. నేను ఎవరినీ అసహ్యించుకోను. ఎవరినీ నిర్బలులనుకోను. ఎవరినీ గొప్పవారని, పెద్దవారని అనుకోను. నేనెలా ఉన్నానో మీరూ అలాగే ఉన్నారు. నేనెంతో మీరు అంతే! నాకు కొద్దో గొప్పో చిరునామా తెలిసింది. మీకు తెలియదు. అంతే తేడా! ఇంకేం లేదు. నేను మీకు రూపం చూపిస్తున్నాను. గురువేం చేస్తాడు? గురువు శిష్యుడవుతాడు. అందులో మీరు మీ రూపమునే చూస్తారు. మీ మనసు మురికిగా, అశుభ్రంగా ఉంటే నీకు బయట కూడా మురికి, అశుభ్రం కనిపిస్తుంది. ప్రపంచంలో ఎవరికైనా అవగుణాలు కనిపిస్తే ఆ అవగుణాలు వారిలో ముందే ఉన్నాయి. ఎవరికైతే ప్రపంచం బాగా అనిపిస్తుందో ఆ మంచితనం వారి లోపలే ఉంటుంది. ఇది నీ మనసు నమూనా! నీ మనసు ఆకృతి.

**తీన్ కవంల్ జో ఊపర్ రహే । సంత్ బినా కోయీ బరన్ న కహే ॥**
**షష్ట్ కంవల్ తక్ జోగీ ఆసన్ । నవేం కంవల్ జోగేశ్వర్ బాసన్ (వాసా) ॥**
**పిండ బ్రహ్మాండ్ కా ఇత్నా లేఖా । యోగీ జ్ఞానీ యహాం తక్ దేఖా ॥**
**ఆగే నా కోయీ భేద్ న జానే । తీన్ కంవల్ సో సంత్ బఖానే ॥**
**కోయీ ఛః తక్ కోయీ నౌ తక్ భాఖే । సర్వమతే ఇన్ భీతర్ థాకే ॥**
**బడా సంత్ మత్ సబ్ సే ఆగే । సంత్ కృపా సే కోయీ కోయీ జాగే ॥**

చూడండి. గురువు మంత్రం ఊదినీకు ఏదో ఇస్తాడని ప్రపంచం భావిస్తుంది. నేను కూడా అప్పుడప్పుడు ఇలాగే అనుకునే వాణ్ణి. గురువు నన్ను మేల్కొలిపాడు. సచేతుడిని చేశాడు. సత్యమైన జ్ఞానమునిచ్చాడు. సత్యమైన మాట చెప్పాడు. బాహ్య గురువు బాధ్యత, విధి ఇంతే! దీనికంటే ఎక్కువగా బాహ్య గురువు గొప్పదనం ఉందని అనుకుంటే వారు కాలమతంలో ఉన్నారు. నాకు దీని అనుభవం లేదు. ఇప్పుడు అనుభవం అయింది. ఇది మీ దయ. నన్ను కర్తగా నిలబెట్టేసి నేనే చేశానంటారు. కాని అదికాదు. నేనైతే ఏమీ చేయలేదు. మరి అది ఎవరు చేశారు? నీ మనసే చేసింది. నీ జీవనాన్ని తయారు చేసుకునేది నీవే. నీ విచారం, భావం ఎలా ఉందో నీవు నీ ప్రపంచాన్ని అలాగే ఏర్పరచుకుంటావు. నాకు ఈ రహస్యం తెలిసిపోయింది. నాలో, ఇతర సంత్ మహాత్ములలో తేడా ఇంతే. ఇతర సంత్ మహాత్ములు మీ అర్హత, సంస్కారాలను చూసి రహస్యాన్ని గుప్తంగా ఉంచారు. దీనికి రెండు కారణాలున్నాయి. ఒకటి జీవులు అర్హులు కారు. వారు అర్థం చేసుకోజాలని పరిస్థితిలో ఉన్నారు. వారి బుద్ధి నిర్మలమై లేదు. రెండవది – ఈ రహస్యాన్ని విప్పటం వలన కానుకలు రావు. ఇక తనకు ఎవరూ ఏమీ ఇవ్వరు అనే జంకు. నేను అసలు విషయాన్ని పరదాపెట్టి దాచితే నేడు లక్షల రూపాయలు సంపాదించేవాడినని నాకు తెలుసు. కానీ నా అంతః కరణ దీనిని అంగీకరించదు. ఎందుకు అంగీకరించదు? ఎందుకంటే నేను ధామ్ దశ చూశాను. ఆగ్రా దశ చూశాను, వ్యాస్ స్థితి చూశాను. పెద్ద పెద్ద సాధువులను చూశాను. వారి జీవన దశ చూశాను. దీని వలన నేను గాభరా పడ్డాను. నా దశ వారికంటే చెడుగా ఉండొచ్చు. కానీ నా ఆత్మపై ఏ భావమూ, బరువూ ఉండదు. నా స్వార్థంతో నేనేదీ చెప్పలేదు.

ఆఫ్రికాలో, అమెరికాలోని కొందరిలో నా రూపం ప్రగటమవుతుంటుంది. నా రూపం బయట కూడా వారి పనులు నెరవేరుస్తుంటుంది. దర్శనమూ

ఇస్తుంది. ఈ మాటను నేను పరదాలో ఉంచితే, తెరలో ముసుగులో ఉంచితే మిమ్మల్ని దోచుకోవచ్చు. సికింద్రాబాద్‌లోని ఒక షావుకారు పాపాలు స్వీకరించాను. ఎంతటి సాహసం చేశాను? ఒక స్త్రీ ఉండేది. ఆమె పాపాలూ తీసుకున్నాను. ఎంత ధైర్యం చేశాను. కానీ నేను దీని రహస్యం మీకు చెప్పేశాను. మిమ్మల్ని మోసగించలేదు. ఆ షావుకారు ఇంట్లో నీళ్ళు, టీ కూడా తాగను. నేను ఈ రహస్యాన్ని ఎందుకు విప్పి చెప్పాను? ఇది నా వశంలో ఉన్న విషయం కాదు. నేను అవతార జీవుడను. దాతాదయాల్ జీ రాశారిలా –

**తూతో ఆయా నర దేహీ మే, ధర్ ఫకీర్ కా భేషా ।**
**దుఃఖీ జీవ కో అంగ్ లగా కర్, లే జా గురు కే దేశా ॥**

**తీన్ తాప్ సే జీవ దుఃఖీ హైం, నిబల అబల్ అజ్ఞానీ ।**
**తేరా కామ్ దయా కా భాయీ, నామ్ దాన్ దే దానీ ॥**

మీరు అజ్ఞానులు. మిమ్మల్ని పరదా చాటున ఉంచి దోచుకోవటం మహా పాపం. కానీ మీరు కోపగించుకోవద్దు. ఈ ప్రపంచం స్వార్థపూరిత మైనది. పరదాలో ఉంచు. నీ వెనక తిప్పుకో అంటుంది. విషయం స్పష్టంగా చెబితే ఇక్కడికి ఎవరూ రారు. మీరు ఇక్కడికి వస్తారు. నిన్న కూడా నేను చెప్పాను. ఇవాళ కూడా చెబుతున్నాను. పెద్ద షావుకారు చంద్రకాంతయ్య ఇప్పుడు ఇక్కడ లేడు. గిరిధర్ సింహ లేడు. మందిరం నిర్మించే భారం వారి తలపై ఉండేది. ఈ స్థానం సత్సంగ మందిరం ముందు లేదు. కేవలం మీకు సత్సంగము చేయించడం కోసమే నిర్మించబడింది. ఈ సత్సంగాన్ని క్రమం తప్పకుండా నడిచేలా చేయడం మీ పని. పాపం శంకర్‌సింగ్‌కు మందిరం కోసం ఇతరుల ఎదుట చేయి చాచే అవసరం ఉండకూడదు. ఇకపై ఈ సత్సంగాన్ని సంభాళించే పని మీది. మీరు ఐదారు వేల మంది సత్సంగీయులున్నారు. ప్రతి మనిషి సంవత్సరానికి రెండు రెండు రూపాయలిచ్చినా ఈ సత్సంగం పని చాలా సులభంగా జరుగుతుంది. ఇక ఈ పనిలో ఎవరికీ కష్టం కలుగదు. ఏ ఒక్క వ్యక్తిపైనో అధిక భారం పడదు.

ఎవరో ఒక వ్యాపారి దగ్గరకో సేఠు దగ్గరకో వెళ్ళి భిక్షం అడగవద్దని శంకర్ సింగ్‌కు చెప్పాను. ఇక్కడ సంతోషంగా ఎవరైనా ఇస్తే ఇవ్వనీ. ఒకవేళ ఎవరూ ఇవ్వకుంటే నువ్వు ఇక్కడ సత్సంగం చేయించడం ఆపేసెయ్.

ఇది భగవంతుని ఇచ్ఛపై ఆధారపడి ఉంది. ఏ వత్తిడీ లేదు. ఇది పరోపకార కార్యం. ఇక్కడ ట్రస్ట్ స్థాపితమై ఉంది. ఇది ఎవరో ఒక్క వ్యక్తి సంపద కాదు. ఇలాంటి పని సంతోషంగా తామే చేయాలి.

సంత్ మతం శిక్షణ-బోధన ఏమిటి? జీవులను తమ ఇంటికి చేర్చటం. మీ ఇల్లు ఎక్కడుంది? సత్ లోకం కంటే పైన; కానీ నీవు అక్కడికి సులభంగా వెళ్ళజాలవు. ఎందుకంటే మార్గం వంకరగా ఉందని కొందరు అంటారు.

దారి వంకరగా లేదనీ, నేరుగా, సరళంగా, సుగమముగా ఉందని నేనంటున్నాను. ఎలా సుగమముగా ఉంది? స్వయంగా సంతులైన వారిని నీవు నీ మేధలో, ధ్యానంలో నిలుపుకో చాలు. ఇది నీ పని. ఇలా చేయటం వలన లా ఆఫ్ రేడియేషన్ నియమం నిన్ను శాంతి స్థితిలోకి తీసుకువెళ్తుంది. నిన్ను నీ ఇంటికి చేరుస్తుంది.

దాతాదయాల్ నుండి ఉత్తరం వచ్చింది. ఆ సమయంలో నేను అసంపూర్ణంగా ఉన్నాను. ఆయన అందులో రాశారు - "ఫకీర్! నీవు నా ధ్యానం చేస్తూ ఉండు. ఇష్టపదం పైకి నీవే స్వయంగా చేరుకుంటావు" అని ఆ ఉత్తరం నాకు పూర్తిగా జ్ఞాపకం లేదు. తన ధ్యానం చేస్తూ ఉండమని ఆయన కవిత్వం రాశారు. దాతాదయాల్ శిష్యులతో నేను నా ధ్యానం చేయమని చెప్పను. వారు కేవలం దాతాదయాలుని ధ్యానమును అంతరంలో నిలుపుకోవాలి. కానీ వారికి ఒక షరతు. అదేమిటంటే వారాయన్ని మహర్షి శివవ్రత్ లాల్ అనుకోవద్దు. ఆయన మిర్జాపూర్ జిల్లాలోని కానూన్‌గోపురా గ్రామంలో పుట్టాడనీ, ఆయన తండ్రి ఫలానా అనీ, ఆయన సోదరులు ఫలానా అనీ భావిస్తే వారు ఇష్టపదం పైకి చేరుకోజాలరు.

నా సఫలతా రహస్యం ఇదే! నా గత జన్మల కర్మల విశ్వాసం దాతాదయాల్‌పై నిలిచింది. నేనాయన దర్బారుకు వెళ్ళినప్పుడు నేను మహర్షి మహారాజ్ అనుకునేవాడిని కాదు. నేను సర్వాధార సర్వేశ్వరుడైన పరమాత్ముని ఎదుట కూర్చున్నానని భావించేవాణ్ణి. ఆయన నా రాముడని అనే వాణ్ణి. అయనకు పిల్లలెందరో కూడా నాకు తెలియదు. అఖ్తర్ సాహబ్ ఆయన అల్లుడని మాత్రం తెలుసు. ఆయన తనువు చాలించాక నేను ధామ్‌కు వెళ్ళి నప్పుడు ఆయన రెండవ కుమార్తె కూర్చుని కనిపించింది. ఆమె మహారాజ్‌గారి

అమ్మాయని కొందరు చెప్పారు. "వీరంతా మహారాజ్ గారి కూతుళ్లే" అన్నాను. "ఆమె మహారాజ్‌గారి స్వంత కూతురు" అని అక్కడ ఉన్న ఓ వృద్ధస్త్రీ అంది. నేను ఆమెవైపు చూశాను. ఆమె ముఖంలో దాతాదయాల్ జీ పోలికలు స్పష్టంగా ఉన్నాయి. ఆమెను నేను నా గుండెకు హత్తుకున్నాను. నేను ఏ సేవ చేయగలనో అది చేశాను. తలవంచి మొక్కాను. నీవొకవేళ అక్కడికి (ధుర్ పదంలోకి) వెళ్ళగోరితే ఏమీ చేయకు – కేవలం ఎవరైనా వీతరాగ పురుషుడిని నీ ధ్యానంలో నిలుపుకో. నీవు దాతాదయాల్‌ను అకాల పురుషుడని, రాధాస్వామీ దయాలుడని విశ్వసించు. పరిస్థితులు నిన్ను ఆ ఇష్టపదం వరకు చేరుస్తాయి. షరతు ఏమిటంటే నీవు ఆ స్థితి లేదా పదం పైకి చేరుకోవడానికి ఆయన వద్దకు వెళ్ళావు. ఆయన్ని ఆదర్శంగా ఏర్పరచుకున్నందు వలన పని జరుగుతుంది.

అయితే సంత్ మతం బోధ ఏమిటి? సంత్ రహస్యం చూపెడతాడు. సత్యాన్ని చూపుతాడు – నీకు నీ ఇంటికి వెళ్ళే చిరునామా ఇస్తాడు.

**రాధాస్వామీ ధరాసంత్ రూప్ జగత్ మే । గురు హోయ్ జీవ్ చితాయే ॥**

రాధాస్వామి మతాన్ని ప్రపంచం అర్థం చేసుకోలేదు. అదేమిటి? ప్రపంచం గురుపశువై పోయింది. ధన్యగురు! ధన్యగురు! అంటుంటారు. ధన్య బాబాఫకీర్! ధన్య హమతాసాహబ్! ధన్య బాబా నానక్ సాహబ్! ధన్య బాబా సావన్ సింహ్ మహరాజ్! అనే అంటుంటారు. గురువు మేల్కొలిపి చేతావని నిస్తాడు. మీరు రాధాస్వామి మతం వాణిని చదవండి. సత్సంగానికి వచ్చి విషయాన్ని అర్థం చేసుకోని వారికి గురువు ధారణ చేయటం వలన ఏం లభించింది? ఏమీ లభించలేదు.

**జో పహుంచే ద్వాదస్ అస్థానా । సోయీ కహియే సంత్ సుజానా ॥**
**సంతన్ కా మత్ సబసే ఊంచా । జో పర్‌ఖే సోయీ ధుర్ పహుంచా ॥**

"జో పర్‌ఖే" అంటున్నారు. గురువు మంత్రం ఊది చేర్చడు. నాకు పరీక్షించటం వచ్చేది కాదు. నాకు పరీక్షించటం గురుపదవిలోకి వచ్చాక వచ్చింది. ఈ పరిశీలించడం – పరీక్షించటం అనే దానిని నాకు మీరు ఇప్పించారు. గురు పదవిపైకి రాకుంటే నా ఇంటికి వెళ్ళటం మాట అర్థం చేసుకోవడానికి బహుశా నాకు ఎన్ని జన్మలు పట్టేవో! అప్పట్లో అర్థమయ్యేది

కాదు. బోధపడేది కాదు ఎందుకంటే నేను ద్వైత వాదిని. రాముణ్ణి మననం చేసేవాడిని. లేదా దాతాదయాల్‌ను మననం చేసే వాడిని. నేను జీవితమంతా మననం చేస్తూనే ఉన్నా. నాకు నా గురించి అర్థమయ్యేది కాదు. నాకు ఈ గురువు పని ఇవ్వబడింది. మీ నుండి ధనం పోగుచేసి, దోచుకోవడానికి దాతాదయాల్ నాకు ఈ గురుపదవిని ఇవ్వలేదు. మీ నుండి గౌరవాదరాలు పొందడానికీ, మీ నుండి పువ్వులు, పళ్ళు స్వీకరించడానికి ఇవ్వలేదు. నాకు ఈ పనిని నా మేలు కోసమే ఇవ్వబడింది. నేను ఎవరి అంతరంలోకీ వెళ్ళననే ఒక ఊహ, నా రూపం ప్రకటమై లోకులకు పనులు చేసి పెడుతుందనే విషయం నా జీవనపు ఫలకాన్ని తిరగేసింది. ఇక్కడి నుండి మరెక్కడికో వెళ్ళిపోయాను. ఓ సత్సంగీయులారా! మీరే నా వెన్ను తట్టారు. కనుక ఓ దాతాదయాల్! మీరు దయచూపి నాకు కళ్యాణం, శుభం చేసినట్లే నన్ను గురువని నమ్మే వారికి సైతం శుభం సమకూర్చండి. వీరు కూడా నా వలె స్వతంత్రులు కావాలి. నేను ఇలా శుభ కామనలు తప్ప మరేమి ఇవ్వదలచను. ఇప్పుడు మీ అందరికీ శుభ భావనలిస్తాను. ఇంకేమీ కోరను. సందూభాయీకి మేలు కోరతాను. ఇతడు నా సోదరుడు. రాయసాహబ్ సురేంద్రనాథ్‌కు మేలు కోరుతాను. మీరు నన్ను కలుస్తారు. మీ మేలు కోరుతాను. నన్ను తిట్టేవారి మేలు కూడా కోరుతాను.

**"నానక్ తేరే బహానే, సరబత్ కా భలా"**

నేను ఉన్నత స్థితికి వెళ్ళిపోయాను.. దాతాదయాల్ ఎంతో ఉన్నతి స్థానానికి వెళ్ళిపోయారు. సమస్త ప్రపంచానికి ఆయన ఏం చెప్పారు?ఆలోచించండి. మీరాయన శిష్యులు. "ప్రేమించటం జీవితం" అని ఆయనంటారు. మంచివారిని అందరూ ప్రేమిస్తారు. చెడు వారిని ప్రేమించటమే గొప్ప. నీవు అస్తిత్వపు ఉనికి మండలంలో ఉండాల్సి ఉంది. మీరు ఇళ్ళలో ఉంటారు. బంధువులు, ఇరుగుపొరుగు ఉంటారు. నాకు ఇది తెలుసు.

మా ఇంటిదగ్గర ఒక ఇల్లుంది. ఆ ఇంటి ఇల్లాలు పరమ గయ్యాళి. అనేకసార్లు ఆమె గోపాలదాసుతో పోట్లాడింది. మా నౌకరుతో పోట్లాడసాగింది. నేను నా నౌకరును వారించాను. "ఆమెను వదిలెయ్" అన్నాను. నేనేం చేశాను? ఆమె కొడుకు అసమర్థుడు. చదివేవాడు కాదు. వాడు సదా తండ్రితో పోట్లాడేవాడు. తల్లి అంతటి గయ్యాళి అయినప్పుడు కొడుకు

కూడా అలాంటి వాడే అవుతాడు కదా! ఆమె కొడుకును కొట్టేది. పదవ తరగతిలో ఆ కుర్రాడికి ఇంగ్లిష్‌లో ఐదుమార్కులు, గణితంలో రెండు మార్కులు వచ్చాయి. ఇలా కొట్లు, తిట్ల వలన నీ కొడుకు చెడిపోతాడని ఆమెతో చెప్పాను. "మరి నేనేం చేయాలి?" అందామె. "నాకు అప్పగించు.నువ్వు అతడినేం అనకూడదు" అన్నాను. ఆ తరువాత ఆ కుర్రవాడిని ఎంతో ప్రేమించే వాడిని. ఇవాళ అతడు పై చదువులు చదువుతున్నాడు. నీవు పాసయితే పది రూపాయలు ఇస్తానని అతనికి ఒక షరతు విధించాను. అంతేకాదు. "నువ్వు ఫెయిలైతే పది చెప్పు దెబ్బలు కొడతాను" అన్నాను. ఇదంతా హాస్యంగానే అన్నాను. ఇప్పుడు అతడు సజ్జనుడయ్యాడు. భార్య ఉంది. నేనొచ్చేసరికి ఇప్పుడు నన్ను కలుసుకోవడానికి స్టేషన్‌కు వచ్చింది. ప్రేమించడమే జీవితం. మీరు నా మాటలను అర్థం చేసుకొనండి. ఈ జ్ఞాన ధ్యానాలను వదలండి. ఈ జీవనంలో ఎవరి ఇల్లు వారు సరిచేసుకోకుంటే వారు బయట ఇంకేం చేస్తారు? నా కుమార్తె ఉంది. ఆమె ఉన్మత్తురాలుగా ఉంటుంది. మీరు ఆశ్చర్యపడతారు. నా నౌకరును కూడా ఆమె రాయితో కొట్టింది. నేనన్నీ సహిస్తాను. నా మనసులో ఎప్పుడూ బాధను రానీయను. దాతాదయాల్ నా మొర విన్నాడు. చూడండి. దాతా నా స్థితిపై ఎలా దయ చూపుతాడో. ఈ అమ్మాయి జగడాలు రేపుతుంది. తన అన్నా వదినలను కూడా ఏమైనా అంటుంది. లోకులు బోగవుతారు. ఈమె అరుస్తుంది. చూడండి! భగవంతుడు ఎలా సంభాళిస్తాడో! కాపాడతాడో! నేను దాతాకు ఎంతో కృతజ్ఞుడిని. మీకు కూడా చెబుతున్నాను - మీరు విశ్వాసం పెట్టుకోండి. ఆయన మీకు కూడా సహాయం చేస్తాడు.

పదమ్ (మా అబ్బాయి పేరు) వస్తాడు. ఇంట్లో బ్రాహ్మణులు భోజనం చేస్తారు. ఈ అమ్మాయి అరుస్తుంది. ఎవరినైనా ఏమైనా అంటుంది అని చింతించాను. డా.సర్‌దారీలాల్ నా ఫ్యామిలీ డాక్టర్. నేను వెళ్ళాను. అతడు బొంబాయికి ఓ పార్సిల్ పంపిస్తున్నాడు. నేను వెళ్ళగానే నాతో "పండిత్‌జీ! నేను ఓ పిచ్చి స్త్రీకి చికిత్స చేశాను. ఈ మందు లభించింది. మీ సురతి (నా కూతురి పేరు)కి ఈ ఔషధం ఇవ్వాలనుకుంటున్నాను. రోజూ రెండు రూపాయలు ఖర్చు" అని ఇచ్చాడు. నెల పదిహేను రోజులైంది. ఆమెకు స్పృహ ఉంది. తెలివిగానే ఉంటోంది. ఏ కష్టమూ లేదు.

మీరు కూడా సదా విశ్వాసపరులై ఉండాలి. మీరు ప్రాపంచికులు. ఏమీ చేయవద్దు, సత్యంతో - సత్య సంధుడవై నీ అంతరంలో ఏ ఇష్టుని

నమ్ముతావో రాముడు, కృష్ణుడు, అల్లా ఇలా ఎవరిని నమ్ముతావో వారిని నమ్ముకో. నేను ఈ జగడాలలో చిక్కుకోను. ఆ పరమతత్త్వానికి ఏ పేరూ లేదంటాను. అదొక శక్తి. దానికి నీవు ఏ పేరైనా పెట్టుకో. ప్రేమించటం నేర్చుకో. శత్రువులు సైతం నీ అధీనులవుతారు. దాతాదయాల్ శబ్దం ఒకటి ఉంది. ఆయనంటారు -

**కరేక సంగత్ సత్ గురుకే, భేద్ అప్నా జాన్‌లో ।**
**రాధాస్వామీ నామ్ కా సుమిరణ్, భజన్ దిన్ రాత్ హో ॥**

ఆయన రహస్యాన్ని చెబుతున్నారు. నేనెంత సత్యమైన మాటను చెప్పానో చూడండి! నాకు రహస్యం తెలిసేది కాదు. నేను సర్వేశ్వరుడిని విశ్వసించేవాడి ని. కానీ ఆయన్ని నేను దాతాదయాలుని రూపంలో విశ్వసించాను. నేను ఆయన శరీరాన్ని అంటిపెట్టుకున్నాను. ఆ విశ్వాసం తొలగిపోయేది కాదు. దానిని వదిలించడానికి ఆయన ఈ ఆట ఆడాడు. దాని వలన ఆయన శరీరంపై నాకున్న ప్రేమ, వ్యామోహం, బంధనం సమాప్తం కావాలని ఆయన ప్రయత్నించాడు. గురువు రూపమును నీవు నీ అంతరంలో అర్థం చేసుకోనంత వరకు, ఆయన్ని బయట ఉన్నాడని భావిస్తున్నంత వరకు నీకు శాంతి లేదా ఈ స్థితి ప్రాప్తించదు. శాశ్వతం కాని ఆనందం లభిస్తుంది. బాబాజీ దర్శనం చేసుకోవటం, పువ్వులు అర్పించడం, తలవంచి మొక్కడం, రూపాయలు కానుక చేయటం వంటి పనుల వలన అశాశ్వతమైన ఆనందం లభిస్తుంది. వివేక జ్ఞానాల ఆనందం దొరకదు. నాకు ఈ విషయం అప్పట్లో బోధపడలేదు. నేను గురువును కాను. మహాత్ముడనూ కాను. నేనూ మీలాంటి మనిషినే. మీరుకూడా నావంటి మనుషులే. ఈ ధర్మ సంప్రదాయాల భ్రమలు మరియు ఈ కర్మలు మానవులను విభజించాయి. మనమందరం ఆ పరమ పిత యొక్క పుత్రులం కాని ఈ విషయాన్ని గురించిన జ్ఞానం మనకు లేదు. మరి ప్రపంచంలో జీవించడానికి పరమ మార్గం ఏమిటి?

**పహుంచే కీ క్యా కరూం 'బడాయీ' । సబ్ మత్ ఉస్ కే నీచే ఆయీ ॥**
**జో మన్ మే పరతీత్ న దేఖో । తో కబీర్ గురు బానీ దేఖో ॥**

చూడండీ! ఈ బడాయీ అంటే ఏమిటి? మనందరి యజమాని ఆ పరమాత్మ సర్వాధార సర్వేశ్వరుడేనని నిశ్చయం,విశ్వాసం మనిషి కి కలగాలి. ఆయన సూర్య భండారం. మనమంతా అయన కిరణాలం. మనం

ఈజగత్తులోకి ఆడుకోవడానికి వచ్చాం. దేశంలో చాలా గొప్ప శాంతి నెల కొంటుంది. మన సమస్త ధార్మిక-మత కలహాలు దూరం కాగలుగుతాయి. నేనెలాగో నీవూ అలాగే ! కనుకనే నేను ఎంతో అనుభవం కలిగిన తరువాత "మనుష్యబనో" నినాదం ఇచ్చాను ! నేను ఈ పిలుపునిచ్చినప్పుడు జండా నిలబెట్టబడింది. ఆసమయంలో ఆ జ్ఞాపకం ఊహలో లేదు. అప్పుడు నేవరిని పిలవనైనా లేదు. పండిత్ పురుషోత్తమదాస్, నేను ఇద్దరమే ఉన్నాం. ఇద్దరం కలిసి జండా పాతాం. నేనిది చెబితే లోకులు నన్ను ఎగతాళి చేస్తారనుకున్నాను. నన్ను మూర్ఖుడంటారని భావించాను. ఆ సమయం లో ఏ అధికారం నా వద్ద లేదు, ఏ ఆధారం పై నేనిది చెప్పాలి? మూడు నెలల తరువాత మురారిలాల్ ఇంజినీరు డెహ్రాడూన్ నివాసీ, దాతాదయాల్ శిష్యుడూ ఒక పుస్తకం ఆంగ్లంలో 'లైట్ ఆన్ ఆనందయోగ' ను నా వద్దకు తెచ్చాడు. ఆ పుస్తకంలో దాతాదయాల్ ధార్మిక బోధన-మత శిక్షణ గురించి రాశారు. (Be man entire whole and in everything) అనగా అన్ని రకాలుగా మనిషివి కమ్మని రాశారు. అది చదివాక నేను పెద్దపులినే అయ్యాను. ప్రపంచం అధికారం, అర్హతను అడుగుతుంది. ఒకవేళ నేనే మాటైనా చెబితే దాని రుజువు రాధాస్వామి మతం వాణిలో లేకుంటే లేదా నేను రాధాస్వామి మతం వారికి రుజువు చూపకుంటే వారు నా మాటలను అంగీకరించరు. దాతాదయాల్ వాణిని వినిపించి రుజువు చేయకుంటే మీరు నా మాటల్ని విశ్వసించరు. మీరు నాతో విరోధం పెంచుకుంటే విరోధం అవుతుంది. దయాల్ ఎడిటర్ కూడా విరోధిగా ఉండేవారు. నేను చాలా స్పష్టంగా మాట్లాడతాను. నా లోపల, బయట ఒకటే ఉంటుంది. ఎందుకంటే 10-15 మంది నన్ను వివశుడిని చేసి ఇక్కడికి పిలిస్తే నా విరోధమవుతుంది. ఎవరు ఎవరిని లెక్కిస్తారు? మీలో పాతపాత సత్సంగీయులున్నారు. దాతాదయాల్ శిష్యులు - నా భావాలతో ఏకీభవించరు. వారికి నేను ఋజువు చూపించాను. నందూబాయీజీ శబ్దాలను కూడా ఋజువుగా వినిపించాను. దాతాదయాల్ జీ అంత్య సమయంలో తనువును త్యజించబోయే ముందు అన్నాడుట - "భాయీజీ! నేను నీకు చాలా నేర్పించాను. ఇక నీవు నేర్చుకునే ఆవశ్యకత ఏమీ లేదు. నీ జీవనం సుఖశాంతులతో గడుస్తుంది. అయినా ఎప్పుడైనా అవసరమైతే ఫకీర్‌చంద్‌ను అడుగు" అన్నారట. ఈ విషయం ఎందుకు చెబుతున్నాను? నేను పొరబడుతున్నానని ఎవరైనా అనుకుంటే వారి కళ్ళు

తెరుచుకోవాలి. నేను పొరపాటు పడటం లేదనీ సత్యంపై ఉన్నాననీ తెలుసుకోవాలి. నేను ఏమీ అనకుంటే, రుజువులు చూపకుంటే పొరబాటు నాదని నిర్ధారిస్తారు. నన్ను పూజించమని నేను చెప్పను. నాకు డబ్బులిమ్మనో, నా పేరు ఢంకా మోగించమనో అనను. మీరు మిమ్మల్ని గుర్తించండి. మీరు స్వయంగా ఆ సర్వాధార పరమాత్మ అంశలు. గురుశిష్యులనేవి ఆపేక్షిక శబ్దాలు. మీరు మీ భ్రమలను దూరం చేసుకొనండి. Live and let live జీవించండి. జీవించనీయండి అనే సిద్ధాంతాన్ని అర్థం చేసుకొనండి. నీవు జీవించు - ఇతరులను జీవించనీయి. తిను తాగు - సంతోషంగా ఉండు. ఒకరు మరొకరికి ఉపయోగపడాలి. ఇది జీవనయాత్ర. సాధన చేస్తుండండి. మనసు చంచలమైనది.

సాధనా అభ్యాసాలు చేయకుండా మనిషి సంతోషంగా ఉండగలిగితే ఉండనీ. ఓ మనిషి సంతోషంగా ఉన్నాడు. జీవితం సంతోషంగా, విశ్రాంతిగా గడుపుతాడు. మనం వ్యర్థంగా అతనికి అభ్యాసం చేయమని పురికొల్పటమెందుకు? ఆ సమయం వచ్చినప్పుడు అతడు తనకు తానుగా అభ్యాసం చేస్తాడు. నా కుమారుడున్నాడు. అతనికి నేనెప్పుడూ నామం జపించమని చెప్పలేదు. నామం అందరికీ పనికి రాదు. ఔషధం రోగికే అవసరం. దాహం గొన్న వారికే నీళ్ళు అవసరం. ఆకలి గొన్న వారికోసమే భోజనం. ఆకలి లేని వారు, సంతోషంగా ఉన్న వారు భోజనంవైపు ఎందుకు దృష్టి సారిస్తారు? నిన్న కూరగాయ రుచిగా అయింది. నేను ఎక్కువగా తిన్నాను. నా కడుపు నిండి ఉంది. ఠాకూర్ లక్ష్మణ్‌సింగ్ పిలిస్తే వాళ్ళ ఇంటికి వెళ్ళాను. కొంచెం కూరగాయ రుచి చూశాను. అది రుచిగా ఉంది. నాలుక మరికాస్త తినమన్నా కడుపు నిండి ఉంది. ఎలా తింటాను? నీ భ్రమలు దూరం కావాలి. మీకు శాంతి మార్గం లభించాలి. సత్సంగానికి అర్థం ఇదే!

**తులసీ సాహెబ్ కా మత్ జోయీ । పల్టూ జగ్‌జీవన్ కహైఁ సోయీ ॥**
**ఇన్ సంతన్ కా దేఖా పర్‌మానా । ఇన్ కీ బానీ సాఖ్ బఖానా ॥**
**జోగ్ జ్ఞాన్ మత్ ఇన్ హూఁ భాఖా । పుని సంతన్ మత్ ఊంచా రాఖా ॥**

చూడండి! యోగం, జ్ఞానమతముల గురించి సంతులు కూడా చెప్పారు. కానీ అసలైన ఇష్టపదం, లక్ష్యం, ఆదర్శం ఈ యోగం, జ్ఞానం కాదు.

యోగం, జ్ఞానం కేవలం సాధనాలు మాత్రమే! అసలైన ధ్యేయం to live a happy and peaceful life. ఆనందంగా శాంతియుతంగా జీవితం గడపడం. మనం యోగం, ధ్యానం ఎప్పుడు చేస్తాం? మనలో ఏదైనా బలహీనత వచ్చినప్పుడు యోగ ధ్యాన జ్ఞానాలు మొదలుపెడతాం. అవునా? నిజం చెబుతాను. చిన్న వయసులో వివాహమైనందున అజ్ఞానం కారణంగా బలహీనత వచ్చింది. ఇందులో నా తప్పేమీ లేదు. తల్లిదండ్రులు చిన్న వయసులోనే పెళ్ళిచేశారు. కనుక నేను నవయువకులను చక్కదిద్దాలను కుంటున్నాను. వారికి మేలు చేయాలనుకుంటాను. నవయువకులు బ్రహ్మచర్యాన్ని పాటించాలి. దేశంలో ఉన్న అశాంతికి కారణం బ్రహ్మచర్యం పాటించకపోవటమే! ఈ అశాంతికి ముఖ్యకారణం మన మానసిక, శారీరక బ్రహ్మచర్యం పతనం కావటం. పిల్లవాడు గర్భంలో ఉండగా తల్లిదండ్రులు సంభోగిస్తారు. తల్లి కామాతురురాలవుతుంది. ఆ కామ ప్రభావం పిల్లలపైన పడదని ఎలా అనుకుంటావు? అభిమన్యుడు తల్లి గర్భంలో ఉండి అర్జునుని మాటలు విని యుద్ధంలో పని చేయగలిగాడు. పై వాదనను ఈ సంఘటన ధృవపరుస్తుంది. తండ్రి తల్లితో సంభోగం చేస్తే గర్భంలోని పిల్లవాడు యుక్తవయస్కుడు కాకముందే కామాతురుడవుతాడు. బిడ్డలారా! నేను మీ హితంకోరి చెబుతున్నాను. నా స్థితి ఈ విషయాన్ని చెప్పడానికి అనుమతించదు. కానీ సత్యమైన విషయం చెప్పవలసిన బాధ్యత నాపైనఉంది. ఇది నా జీవితానుభవం. నేను కూడా సంతానాన్ని పొందాను. నేనెలా ఉన్నానో నా సంతానమూ అలాగే రూపొందింది. మంచీ, చెడూ సంతానం కలిగింది.

ఇప్పటివరకు జ్ఞాన ధ్యానాల శిక్షణ బోధన నిచ్చాను. మీరు ప్రాపంచికులు. నా దగ్గరికొచ్చారు. జాతిని, సంతానాన్ని రూపొందించే వారు తల్లులే. నాయకులో, గురువులో కారు. తల్లిదండ్రుల భావాలు ఎలా ఉంటే వాటి ప్రభావం సంతానంపై ప్రసరిస్తుంది. నేను పుట్టకముందు రెండున్నర సంవత్సరాలకు ముందే నా తండ్రి నాకు పేరు నిర్ణయించాడు. ఎందుకంటే ఆయనతో ఒక ఫకీర్ మాట్లాడారు. పెళ్ళై 12 సంవత్సరాలైనా నా తల్లి దండ్రులకు సంతానం కలుగలేదు. మా అమ్మ నాన్నగారి మనసులో ఒక భావం నాటింది. అదేమిటంటే సంతానం లేనివారు ఫకీరుల వద్దకు వెళ్ళి ఆశీస్సు పొందాలని చెప్పింది. ఆయన మనసులో ఓ ఫకీర్‌ను దర్శించాలనే సంకల్పం, సంస్కారం కలిగింది. ఆ భావాలు నాకు వచ్చాయి. మీరు

తల్లులు, పిల్లలనెలా తయారుచేయాలనుకుంటారో వారు అలా తయారవుతారు. మా అమ్మ నన్ను రూపొందించింది. నేనొక పేద సిపాయి పుత్రుడనని చెప్పుకోవడానికి నేనేమీ సిగ్గుపడను. పైగా గర్విస్తాను. నా తండ్రి ఇలా అలా అని నేనెందుకు గొప్పలు చెప్పుకోవాలి? మా నాన్నగారికి 12 రూపాయల జీతం దొరికేది. మా అమ్మ నాతో– "అబ్బాయ్! నాకు సంతానం కలగకముందు స్టేషన్ మాస్టర్లు జండా పట్టుకుని రైళ్ళలో తిరగటం చూసి ముచ్చటపడేదాన్ని" అనేది. నన్ను స్టేషన్‌మాస్టర్‌గా చూడాలని ఆమెకు కోరిక. మా అమ్మ భావాలు నన్ను స్టేషన్‌మాస్టర్‌ను చేశాయి. మన తల్లిదండ్రులు మన జీవనానికి బాధ్యులు.

ఇక్కడికి మీరు సత్సంగం చేయడానికి వచ్చారు. ఎక్కడ ఆత్మిక సత్సంగం ఉందో అక్కడ ప్రాపంచిక విషయాలు కూడా చెప్పబడతాయి. ఎందుకంటే నా అనుభవం చెప్పి పోతానని నేను శపథం చేశాను. మీరు మంచి చరిత్ర ను తయారు చేసుకొనండి.మంచి సంతానాన్ని ఉత్పన్నం చేయండి. ప్రస్తుతం యుగం మారుతోంది. కాలం మారుతోంది. మారే కాలంతోపాటు మిమ్మల్ని మీరు మార్చుకొనండి. ఒకప్పటి కాలం ఇప్పుడు మారిపోయింది. కాలంతో పాటు బోధన కూడా మారాలి. తల్లిదండ్రుల భావాలు ఎలా ఎలా ఉంటాయో సంతానం కూడా అలాంటి భావాలనే పొందుతారు. గత దసరాకు వచ్చినప్పుడు సత్సంగం తరువాత సహరన్‌పూర్‌కు చెందిన ఒక వ్యక్తి కలిశాడు. అతడు ఒక సంఘటన చెప్పాడు. అక్కడ ఒక పెద్ద షావుకారు ఉండేవాడు. అతడికి ఒక్కడే కొడుకు. 22 సంవత్సరాల వయసులో జబ్బు పడ్డాడు. ఇద్దరు డాక్టర్లు అతనికి చికిత్స చేసేవారు. కానీ ఏ లాభమూ కలగలేదు. ఇక అతడు ఓ సాధారణ సామాన్య సాధువు దగ్గరికి వెళ్ళాడు. ఆ సాధువు ఆ అబ్బాయిని చూశాడు. 15 నిమిషాల పాటు ఆయన అలాగే చూశాడు. ఆ తరువాత "ఈ కుర్రవాడికి లోభియా ఉడికించి పకోడీలు చేసి తినిపించండి. బాగవుతాడని" చెప్పాడు. అబ్బాయి తండ్రి అలాగే చేశాడు. అతని ఆరోగ్యం మెరుగైంది. సంపూర్ణ ఆరోగ్యవంతుడయ్యాడు. డాక్టర్లకు ఆశ్చర్యం కలిగింది. మేం ఇంత చికిత్స చేసినా కుర్రాడికి ఏ లాభమూ కలుగలేదు. విషయం ఏమిటి? అనుకున్నారు. ఇద్దరు డాక్టర్లూ సాధువు దగ్గరికి వెళ్ళారు. మీరేం చికిత్స చేశారని అడిగారు. ఆయన "నేనేం చికిత్స చేయలేదు ఇతడు తల్లి గర్భంలో ఉండగా తల్లి లోభియా తినాలనుకుంది. ఆమెకవి దొరకలేదు. అది

లోపంగా ఉండి పోయింది. ఆ ప్రభావం కుర్రాడిపై పడింది. లోభియా తినిపించే సరికి కుర్రాడికి బాగైంది. మొదట్లో మన ఋషుల బోధ ఇదే. తల్లి భావాలు సంతానాన్ని ఎలా ప్రభావితం చేస్తాయనేది ఈ సంఘటన వలన తెలుస్తున్నది.

మీకు తోడర్‌మల్ తెలుసా? అతడు జన్మించక పూర్వం అతని తల్లి దానిమ్మ పళ్ళు తినాలనుకుంది. ఆమె వాటికోసం అంతటా ప్రయత్నించింది. కానీ దానిమ్మపళ్ళు దొరకలేదు. అక్కడికి ఎవరో పఠాను వచ్చాడు. అతని వద్ద దానిమ్మ దొరికింది. ఆ పఠాను చాలా చతురుడు. విషయమేమిటని అడిగాడు. దానిమ్మ పళ్ళు కావాలని అడగ్గా దానిమ్మ పళ్ళు ఇస్తాను కానీ ఈమె గర్భంలోని అబ్బాయి పుట్టి పెరిగాక నేను ఈ ప్రాంతానికి వస్తే అతడు సహాయం చేస్తాడని రాసిమ్మని కోరాడు. ఆమె అలా రాసిచ్చి దానిమ్మ పళ్ళు తీసుకుంది. తోడర్‌మల్ పుట్టాడు. ఇది ఐతిహాసిక ఘటన. కొత్త మాటేంకాదు. తోడర్‌మల్ పెద్దవాడయ్యాక ఆ పఠాను మళ్ళీ వచ్చాడు. అతడు తోడర్‌మల్ తల్లి రాసిచ్చిన కాగితం చూపించాడు. క్షమార్పణలు అడగబడ్డాయి. తల్లులారా! సంతానం మంచో, చెడో కావటానికి మీదే బాధ్యత. పిల్లలు నీ కడుపులో ఉన్నారు. నీవు అత్తతో పోట్లాడుతుంటావు. నీ మనసులో కోపం ఉంది. ఇంట్లో జగడాలు ఉంటాయి. ఇక నీ సంతానం జగడాలమారిగా ఎందుకుండదు? సత్సంగానికి రావటం వల్లనే మీకు సముచిత జ్ఞానం కలుగుతుంది. స్త్రీలు కూడా అనేకులొస్తుంటారు. నా వద్దకు వచ్చే అవసరం ఏముంది? బ్రహ్మచర్యం మీరు పాటిస్తారా? నేను మీకు చెప్పిన దానిని ఆచరిస్తారా? భక్తి చేస్తున్న వారిలో కొందరిలో వీర్యలోపం ఉంటుంది. చాలామంది భక్తి చేస్తుంటారు. సమాధిలో కూర్చుంటారు. ఇది వారి ఆవేశం. వీరిలో ఏదో ఒక లోపం అవశ్యం ఉంటుంది. ఇది నా అనుభవం.

ఫరీద్‌పుర్‌లో నా మిత్రుడొకరు హకీం నా వద్దకు వచ్చాడు. "నా కుమారుడు చాలా భక్తి చేస్తాడు" అన్నాడు. "ఏం భక్తి చేస్తాడని" అడిగాను. తన ఇంట్లో అతడొక గది ఏర్పాటు చేసుకున్నాడు. ఆ గదిలో కూర్చుని అతడు ఒక వాద్యం మోగిస్తుంటాడు. రెండేసి గంటలు నిమగ్నుడై పాటలు పాడుతుంటాడు. "నాకు బాధగా ఉంది" అన్నారు. "నీ పుత్రుడు విషయ లోలుడయ్యాడు" అన్నాను. నేనేం చెబుతున్నానో వినండి. ఆయన "పండిత్‌జీ!

నీ మెదడు సరిగ్గా ఉందా?" అన్నాడు. "పరీక్షించి చూసుకోమ"ని చెప్పాను. "నేను దీనికి రుజువు చూపుతాను. నువ్వు నీ ఇంట్లో చెప్పెయ్. బాబా ఫకీర్ ఓ గొప్ప యోగి మహారాజు అని. అతడు చెప్పడం వలన మనోకామనలు పూర్తవుతాయి." అన్నాను నేనతనికి ముందు కూడా తెలుసు. అతడు నా పేరును విఖ్యాతం చేశాడు. రెండున్నర నెలల తర్వాత ఆ కుర్రాడు ఫరీద్‌కోటకు నా దగ్గరికి వచ్చాడు. నేను సమాధి నుంచి లేచాను. అతడు అక్కడ కూర్చొని ఉన్నాడు. ఏడుస్తున్నాడు. "ఏమిటి సంగతి?" అని అడిగాను. "బాబాజీ! ఓ అమ్మాయి ఉంది. ఆమెది వేరే కులం. ఆమె మా ఇంటికి వస్తుంటుంది. నేను నన్ను భ్రష్టం చేసుకోలేదు. కానీ ఆమె నన్ను ప్రేమిస్తుంది. నేనూ ఆమెను ప్రేమిస్తున్నాను. నేను చాలా దుఃఖంలో ఉన్నాను." అన్నాడు. "నువ్వు ముందుగా చదువుకో. నీ తండ్రి నిన్ను డాక్టర్ను చేద్దామనుకుంటున్నాడు. నువ్వు డాక్టరు వయ్యాక అదే పిల్లతో నీ పెళ్ళి జరిపిస్తానని నీకు మాట ఇస్తున్నాను. ఆ కాలం వరకు కులాంతర వివాహాలు రివాజుగా మారుతాయి" అని అతడిని ఉత్సాహపరచాను. అతడు వెళ్ళిపోయాడు. అతడి తండ్రిని పిలిపించాను. "నేనీ మాట చెప్పాను పరీక్షించుకో!" అన్నాను. అతడు తన భార్యకు ఆ పని అప్పగించాడు. నేను చెప్పిన మాట సరైనదని ఆమె తెలుసుకుంది. ఇది సైకాలజీ - మనోవిజ్ఞానం. ఏం చెప్పాలి? విప్పి విపులంగా చెప్పాను. నేను మాస్టర్ ఆఫ్ సైకాలజీ నయ్యాను. 95 శాతం అయ్యాను. 5 శాతం నాలో లోపం ఉంది. మనిషిని చూసి అతని ముఖం చూసి అతని చరిత్రను తెలుసుకోగలను నేను. ఇక్కడ కుబేరనాథ్ కూర్చుని ఉన్నాడు. దాతాదయాల్ తనువు త్యజించినప్పుడు ఇతడే నాకు ఉత్తరం రాశాడు. నేనితని ఉత్తరానికి జవాబు ఇచ్చాను. ముఖ్తార్ అనే వ్యక్తి ఉండేవాడు. అతడు నాకు ఏడు ఉత్తరాలు రాశాడు. అగమలోకం అంటే ఏమిటి? సత్‌లోకం ఏమిటి? అభ్యాసం ఏమిటి? మొదలైనవి. నేను అతని ఏడు ఉత్తరాలకు జవాబీయలేదు. కుబేరనాథ్ నాకు తెలుసు. ముఖ్తార్ నాకు తెలియదు. 1947లో నేను ధామ్‌కు వెళ్ళినప్పుడు కుబేరనాథ్ నన్ను సవాలు చేశాడు. నా ఉత్తరాలకు జవాబిచ్చారు గానీ నా మిత్రుడు ముఖ్తార్ ఉత్తరాలకు జవాబీయలేదు అని నిలదీశాడు. "అతడికి జయావలేస్, జిరియాన్ అనే రోగాలున్నట్లు అతడి ఉత్తరాల వలన నాకు తెలిసింది. అతడికి ఈ రోగాలున్నందు వలన అతడికి నేను శాంతినెలా ఇవ్వగలను" అన్నాను.

"కనుక నేను ఆ ఉత్తరాలకు జవాబు రాయలేదు" అన్నాను. వాస్తవానికి నన్ను పరీక్షించడానికే కుబేరనాథ్ ఈ ఉత్తరాలను ముఖ్తార్‌తో రాయించాడు.

ఫకీర్‌చందును గురువుగా ప్రసిద్ధం చేశారు. వాస్తవానికి అతడు గురువే కానీ మోసగాడా?కాదా? అని అతడు ఇలా నన్ను పరీక్షించాడు. "అతడికి రోగాలున్నాయని మీకెలాతెలిసింది?" అడిగాడు కుబేరనాథ్. "అతని భావాలు, ఆలోచనా, విచారాల వలన, రాసిన, వచనాల వలన తెలిసింది" అన్నాను. మనం చెప్పే మాటలకు ఏదో ఒక కారణం ఉంటుంది. కారణం లేకుండా కార్యం జరగదు. మన అశాంతికి ముఖ్యకారణం ఏమిటి? మన విషయ వికారాల జీవనం. పిల్లల్ని చూడండి. మీ జీవనాన్ని చూడండి. మీరు నాకేం చెబుతారు? నేను నా ముఖం నలుపు చేసుకుని మరీ మీ ఎదుట నా జీవనాన్ని ఉంచుతున్నాను.

మీరు మీ జీవితాన్ని ప్రాక్టికల్ ఆచరణవంతం, క్రియాత్మకం చేసుకోమని చెబుతున్నాను. గురువు గురువు అనటం వలన లాభమేమీ లేదు. నేను ఈ మూడు సత్సంగాలను "బారహ మాసా" ఆధారంగా ఇచ్చాను. నా అనుభవాలు వర్ణించాను. ఏం అనుభవాలు? మనిషి రాముడిని వెదుకుతాడు, భగవంతుడిని వెదుకుతాడు. వెదుకుతూ వెదుకుతూ ఆయన ఉన్న చోటికి వెళ్ళిపోతాడు. లేదా ఆయనతో మమేకమవుతాడు. అప్పుడే మనిషి శాంతిని పొందుతాడు. విశ్రామం చెందుతాడు. నేను దాతాదయాల్ దర్బారుకు ప్రారంభంలో గురువు ధారణ చేయడానికి వెళ్ళలేదు. నేను బ్రాహ్మణుడను. అ సర్వాధార సర్వేశ్వరుని కలుసుకోవడానికి వెళ్ళాను. రామాయణం వలన నాకు ఒక భావం లభించింది.

**నానా భాంతి రామ అవతారా**

ఆ ఆవేశంలోకి వచ్చి అక్కడికి వెళ్ళినప్పుడు దాతాదయాల్ నాకు రాముడిని కలుసుకోవడానికి నా అంతరంలోని చిరునామా చూపించాడు.ఈ రాముడిని వెదకడంలో నా సమస్త ఆయువు గడిచిపోయింది. నేను మీ అంతరంలోకి వెళ్తుంటానని మీరు చెబుతుంటారు. కానీ అది నేను కాదు ఒక సత్యప్రియ వ్యక్తిగా నేను నిర్ధారణకు రావలసి ఉంది. నా లోపల దర్శనమిచ్చిన రూపాలు కూడా కల్పనలే అని నమ్మక తప్పలేదు. అసలైన రాముడు ఎవరో ఎక్కడున్నాడో ఆలోచించండి. ఇప్పుడు మీరడగవచ్చు,

"బాబా! నువ్విన్ని మాటలు చెప్పావు. ఇది కూడా చెప్పు. వీరిలోపల వచ్చేదెవరు? అని అది ఒకటి నీ విశ్వాసం. ఒకటి సూచన, సలహా, మరొకటి రేడియేషన్ నియమం.

ఇక్కడ వేమనపల్లి మనిషి ఒకరు కూర్చుని ఉంది. ఈమెను గురించి నేను "మనుష్య బనో" పత్రికలో మొదట కూడా రాశాను. ఆమె స్పృహ కోల్పోయింది. లేవనెత్తి ఇంటికి తెచ్చారు. ఎవరో నా ఫోటో ఆమెకూ చూపించారు. ఆమె పలవరించసాగింది. "వచ్చాడు బాబా ఫకీర్! ఆయన దయ్యాన్ని కొట్టారు.. ఆయన తరిమి కొట్టారు. ఈ దెబ్బలు తాళలేక అది పారిపోయింది. పద బిడ్డా. ఇంటికి పద అంటున్నాడు. "ఆమె స్పృహ లేకుండా పడి ఉంది. ఆమె నిజానికి ఇంట్లోనే ఉంది. ఇది చెప్పి ఆమె లేచి కూర్చుంది. స్పృహలోకి వచ్చింది. నేనీ విషయం విని ఊరుకున్నా. కానీ ఇతరులు ఎవరైనా వింటే ప్రచారం చేసుకుని ప్రపంచం నుండి ధనం, గౌరవాలను పొందేవారు. ఆమె వద్దకు ఎవరు వెళ్ళారు? నా మెదడు ఆలోచించటం మానేసింది. నేనే మాటా నిశ్చయపూర్వకంగా చెప్పలేదు. ఒట్టేసుకుని చెబుతాను. ఈమె నాకు పరిచయమే లేదు. ప్రకృతి నియమం ఏమిటని ఆలోచిస్తాను. ఇదొక సంఘటన. నా ఎదుటకు రోజూ ఇలాంటి సంఘటనలు వస్తుంటాయి.

ఏ వ్యక్తి సురత్ తన అంతరంలోకి వెళ్తూ ఈ ఏకత్వంలోకి వెళ్ళిపోతుందో అది సర్వవ్యాపకమవుతుంది. అది సర్వవ్యాపకమైనందున – సర్వవ్యాపకమే అందరినీ రక్షిస్తుంది. కనుక ఏ వ్యక్తి అతనిని ధ్యానం చేస్తాడో ఆ వ్యక్తి రక్షణ జరుగుతుంది. ఇదీ నియమం. నేను సర్వవ్యాపకుడిని కాలేదు గానీ సర్వవ్యాపకత్వంలో ఉంటాను. ముఖ్యంగా రాత్రికి లేదా ప్రాతఃకాలంలో లేదా నేను సమాధి స్థితిలోకి వెళ్ళినప్పుడు! ఆ సమయంలో నా పరిస్థితి ఏమైంది? ఇతర మహాపురుషులు ఈ మార్గంలో వెళ్ళే వారి పరిస్థితి ఎలా ఉంటుంది? వారు తమ వ్యక్తిత్వాన్ని కోల్పోతారు. సర్వవ్యాపకులవుతారు. దాతాదయాల్ ఈ మాటే రాశారు.

**ఫకీరా! రూప్ తేరా అతి ప్యారా ।**
**తూ సత్ చిత్ అనంద కీ మూరత్, తూ తీనోం సే న్యారా ।**
**తేరీ గతి మతి బుద్ధి న జానే, అటక్ రహీ మంఝుధారా ॥**

**కర్మ కియా సత్ కీ చధా ఘాటీ, చిత్ మే వివేక్ విచారా ।**
**సత్త్ చిత్త్ ఆనంద విలాసా, చహుం దిశి హర్ష అపారా ॥**
**తీన్ త్యాగ్ చౌథే కో ధ్యార్యే, సో సబ కా ఆధారా ।**
**ద్వంద్వ జగత్ త్రిపుటీ కీ త్రికుటీ ఛోడ్ చలా ఘర్ బారా ॥**
**నహీం తూ దోయ్ న తీన్ చార్ హై, నహీం తూ సహస్ హజారా ॥**
**ఏక్ ఏక్ హై ఏక్ ఏక్ హై, జానే జానన్ హారా ॥**
**ఏక్ అనేక్ కహాం హై తుఝ్ మే, యహ భీ భూల్ వికారా ।**
**రాధాస్వామి దయా రూప్ లఖ అప్నా తూ వ్యాపక్ సంసారా ॥**

ఘర్ బార్ అంటే

లోకులు ఇల్లు వాకిలి అనుకున్నారు. ఇది ఘర్ బార్ కాదు. ఘర్ బార్ అంటే నాలో నేనే. నాలో ఉన్న నేనే. మన self. నా మనసులో రకరకాల భావాలు చెలరేగినప్పుడు ఆనందాన్ని పొందుతుంటాను. మనసు స్థితులు మారుతుంటాయి. ఆలోచిస్తుంటాను. అదీ నా ఘర్‌బార్. ఆ ఇంటి నుండి నన్నెవరు వేరు చేశారు? ఓ సత్సంగీయులారా! మీరు. చిత్తం, మనసు, బుద్ధి, అహంకారాలు. ఇవి ఎల్లవేళలా ఆలోచిస్తుంటాయి. ఇంటికి వెళ్ళినా ఆలోచిస్తుంటాయి. బయటికి వెళ్ళినా ఆలోచిస్తుంటాయి.

**ఘర్ మే గయే తో అన్‌బన్ దేఖీ, బాహర్ గయే తో రోనా ।**

ఎలాంటి త్యాగ వైరాగ్యాలు! అసలైన ఇల్లు ఇది. దీనిని విడవాలి. నా ఘర్ బార్ వదిలేది కాదు. దీనిని మీరు విడిపించారు.

**నహీం తూ దోయె న తీన్ చార్ హై, నహీం తూ సహస్ హజారా ।**
**ఏక్ ఏక్ హై ఏక్ ఏక్ హై, జానే జానన్ హారా ॥**

**ఏక్ అనేక కహాం హై తుఝ్ మే, యహ భీ భూల్ వికారా ।**
**రాధాస్వామి దయా రూప్ లఖ్ అపనా, తూ వ్యాపక్ సంసారా ॥**

దాతాదయాల్ నాకు ఫకీర్ సంస్కారాలిచ్చాడు. ఆ సంస్కారాలిస్తూ ఆయన నాతో ఏం శలవిచ్చాడు? చదవండి ఫకీర్ లక్షణాలు : -

**తూ ఫకీర్ హై మేరే ప్యారే, సున్ ఫకీర్ కీ బానీ ।**
**సాధూ కహే ఫకీర్ కో భాయీ, సాధూ జగ సుఖ దానీ ॥**

**పర ఉపకారీ జన హిత కారీ, గురు కే ఆజ్ఞా కారీ ।**
**అవగుణ త్యాగీ గుణ కే గ్రాహీ, దయా భావ చిత్ ధారీ ॥**

**నిజ చిత్ సోధేం మన పర బోధేం జీవ దోష నహిం దృష్టి ।**
**అపనే భావ మే బరతే నిసదిన్, కరేం దయా కీ దృష్టి ॥**

**మోహ మయా అరు ఛల్ చతురాయి, ఛాండే మూల్ వికారా ॥**
**పర హిత్ లాగీ సహజ విరాగీ, జ్ఞాన్ బుద్ధి భండారా ॥**

**దుఃఖ క్లేశ సహ అపనే ఊపర్, జీవ కా కరేం సుధారా ॥**
**భవ దుఃఖ భంజన కామ నికందన, జమ్‌సే దేం ఛుట్‌కారా ॥**

ఓ సత్సంగీయులారా ! నాకు యమునితో విముక్తిని మీరు కలిగించారు. మీరే నా గురువులు. ఈ రహస్యం బహుశా నేను జన్మ జన్మాంతరాల వరకు తెలుసుకోగలిగే వాడిని కాదు. నేనీ మాయా చక్రంనుంచి బయట పడగలిగే వాడినే కాదు.

**తూ ఫకీర్ హో జా ఫకీర్, అబ రూప సంభాల్ లే అపనా ।**
**జగ మే ప్రాణి తేరే రూప్ హై, మేట్ దే ఇన్ కా తపనా ॥**
**తేరా రూప్ హై అద్భుత్ అచరజ్, తేరీ ఉత్తమ దేహీ ॥**
**జగ్ కళ్యాణ జగత్ మే ఆయా, పరమ దయాల్ సనేహీ ॥**

సత్సంగీయులారా! నేను మిమ్మల్ని దాతాదయాల్ స్వరూపులుగా భావించి అడుగుతున్నాను. నేను జగత్ కళ్యాణమును ఎలా చేయగలను? ఏ విధంగా చేయగలను? నేను మిమ్మల్ని గుండెకు హత్తుకుని ఎలా సుఖవంతం చేయగలను. పదే పదే నా ఆత్మను నేను ప్రశ్నిస్తూ అడుగుతుంటాను. రేడియేషన్ నియమం పని చేస్తుంది. సత్సంగీయుల అనుభవాలు రుజువు చేశాయి. అనగా మానవ శరీరం ఒక రేడియో స్టేషను. 20 డిసెంబరు 1905 నాటి ట్రిబ్యూన్' పత్రికలో ఒక అంశం రాశారు. మనిషి శరీరం నుండి స్వాభావికంగా ఏ రేడియేషన్ వెలువడుతుందో అది నిన్ను ప్రభావితం చేస్తుంది. నాకు దీని రుజువు కూడా లభించింది. ఎందుకంటే నేను ఎవరి అంతరం లోకీ వెళ్ళను. నాకు తెలియనైనా తెలియదు. రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ ఎగ్రీకల్చర్ కృషక్ – శ్రీగోపీలాల్ అలీగఢ్‌లో ఉంటారు. అతడు నాకు ఉత్తరం రాశాడు. నాకీ విషయాలు తెలియవు. కేవలం రేడియేషన్ నియమమే

ఈ పని చేసింది. ఎప్పుడెప్పుడు ప్రపంచంలో ఆపద సంభవి(ంచనుందో)స్తుందో అప్పుడు ప్రకృతి ఈశ్వరుడు తన రూపంలో తను ఉండే ఒక సాక్షాత్ శాంతి స్వరూపుడిని ఉద్భవింపజేస్తుంది. అతని రేడియేషన్ ఈ బ్రహ్మాండంలో వ్యాపించి తెలిసిన-తెలియని లహరుల ద్వారా వారికి లాభం కలుగుతుంటుంది.

**ఆగ్ లగీ అసమాన్ మే, ఝర్‌ఝర్ ఝరే అంగార్ ।**
**జో నహీం హోతే సంత్ జన్, జల్ మర్‌తా సంసార్ ॥**

మరి సంత్ ఎవరు? సదా తన రూపంలో ఉండే వారు. వారే సాక్షాత్తు శాంతి స్వరూపులు. నేను నూటికి నూరు పాళ్ళు ఒకే స్థితిలో ఉండ జాలను. నేను వాస్తవాన్ని మీకు చెబుతాను. తరచుగా నేను పడిపోతుంటాను. నా గత చెడు కర్మలు ఇప్పటికీ ఉన్నాయి. వీటి కారణంగా నేను 24గంటలు ఆ స్థితిలో ఉండజాలను. నేను రాత్రికి, ప్రాతఃకాలంలో, పగటి వేళా సమాధి స్థితిలో ఉంటాను. మీరు నన్ను ఎల్లవేళలా చుట్టుకుంటారు. సత్సంగీయులు వస్తుంటారు. అప్పుడు వారి లహరుల వలన లేదా వారితో మాట్లాడటం వలన, అప్పుడప్పుడు అసలు స్థితినుండి పడిపోతుంటాను.

జీవుల కళ్యాణం కోసం, జగత్‌కళ్యాణం కోసం నేనేం చేయగలనని ఆలోచిస్తుంటాను. నేను మీకు చెపుతున్నాను "ఓ మానవ జాతి ! నీవు నీ విచారధారని సరిగా ఉంచుకో. నీ ఇష్టుదెవరో, ఎవరిని నీవు పూజిస్తావో, ఎవరిని నీవు ప్రేమిస్తుంటావో, ఎవరి సాహిత్యాన్ని నీవు చదువుతావో, పుస్తకాల ద్వారా, ఫొటో ద్వారా లేక వాతావరణం ద్వారా రేడియేషన్ ఆ బ్రహ్మాండంలో ఉంటుంది. నీకు ఆవశ్యకత ఉన్నప్పుడు అది వస్తుంది. జగత్ కళ్యాణం కోసం నేను నిర్భయుడనై చెబుతుంటాను. మహాత్మాగాంధీ మహాపురుషుడు. ప్రజలకు నాయకుడు. కర్మయోగి. నాశిరస్సు అతని చరణాలలో వంగుతుంది. ఆయన ధ్యేయాన్ని ప్రాప్తించుకోవటం కోసం సివిల్ డిసోబిడియేన్స్ అసహజ యోగం లేదా ఇంకా ఇతర విషయాలు తీసుకున్నారు. గనుక భారత వాసులు తమ హృదయంలో గాంధీజీ విచారధారను కలిగి ఉన్నా శాంతిని తీసుకురాజాలరు.

నేనలా ఎందుకు చెబుతున్నాను? ఈ శబ్దంలో ఒక పంక్తి వస్తుంది. "పర్‌హిత్ లాగే సహజ వైరాగి, జ్ఞాన, బుద్ధి, భాండారం".

సంతు జ్ఞానం, బుద్ధిల భాండాగారం అవుతాడు. జ్ఞానం మరియు బుద్ధి ఏమిటి? ప్రకృతి నియమం. ఒక డాక్టరు శారీరక నియమాన్ని అర్థం

చేసుకుంటాడు గనుక సరైన సలహాలివ్వగలుగుతాడు. సరైన చికిత్స చేయగలుగు తాడు. అదేవిధంగా నేను మానసిక విజ్ఞానాన్ని బాగా అర్ధంచేసుకున్నాను. విరోధించే వారిని పట్టించుకోను. ఆ రుణం తీర్చుకోవాల్సి ఉంది గనుక దుః ఖ క్లేశాల్ని సహించడానికి సిద్ధంగా ఉన్నాను. జగత్‌కళ్యాణం కోసం నా అనుభవాలను వర్ణీకరిస్తుంటాను.

రాజులు తమ ఉద్దేశం పూర్తి చేసుకోవడానికి తమ సోదరులను కూడా వధించారు. దేశంలో ఎవరైతే వారి విచారధారను కలిగి ఉంటారో,వారి పటాలను చూస్తారో వారు నీకు మేలును చేస్తారని ఎన్నటికీ ఆశించజాలవు. ఇదీ మానసిక విజ్ఞానం. నేనేంచేయాలి? గురువాజ్ఞను పాటించకుంటే నేను గురువాజ్ఞ నుండి పతనమవుతాను.

**పర్ హిత్ లాగీ సహజ విరాగీ, జ్ఞాన బుద్ధి భండారా ।**

నేను దయా భావంతో జనసామాన్యుల హితం కోసం విరోధుల్ని లెక్కించక ఈ సత్యమనే ఢంకా మోగించాను. ఎవరైనా దీనిని అంగీకరించనీ అంగీకరించకపోనీ నాకు దీనితో ఏ సంబంధమూ ఉండదు. నేనెందుకిలా చేశాను? ఈజ్ఞానమును నాకెవరిచ్చారు? గురువాజ్ఞను పాటించినందున నాకిది దొరికింది. గురువాజ్ఞ ఏమిటి? నామ దానం ఇస్తూ ఉండాలి. దీని వలన ఏం జరుగుతుంది ! జ్ఞాన భాండారం నాలో తెరుచుకుంటుంది. ఈ జ్ఞానం ఆధారంపై నేనీవిషయాన్ని మీకు చెప్పాను. సాంగత్య నియమం పని చేస్తుంది. లేదా రేడియేషన్ నియమం ఈప్రపంచంలో పని చేస్తుంది.

ఈ సత్సంగం నియమం లేదా రేడియేషన్ నియమం ఆధారంపైన నేను 15 అగస్టు 1947న నేను మా ఇంటిపై "మనుష్యబనో" జండా ఎగరేశాను. అప్పుడొక మాట చెప్పాను. భారతదేశ రాజధాని ఢిల్లీలో ఉన్నంతవరకు శాసనం యొక్క శక్తి దానిని శాంతిగా ఉంచడానికే ఖర్చవుతుంది. అయినా శాంతి స్థిరంగా ఉండ జాలదు. ఇది ఆ సమయంలో నేను చెప్పిన నా అనుభవం 20 సంవత్సరాల తరువాత ఇప్పుడు సైతం పరిశీలిస్తే నేను చెప్పింది పదహారణాల సత్యమనే తెలుస్తుంది.

ప్రస్తుత కాలంలో ఈ ప్రాపంచికుల లోపల నుండి తరంగాలు వెలువడుతుంటాయి. వారిలో ఏముంది? ఈర్ష్య, ద్వేషం, ఏవగింపు, మత్సరం. విచారాల ధార ప్రవహిస్తుంటుంది. ఎందుకంటే ఈ విచారాలు,భావాలు

మస్తిష్కం పై ప్రభావం చూపి ప్రపంచానికి హాని కలిగిస్తుంటాయి. కనుక నేను 1926లో రాశాను. ఏ కష్టం ప్రజలకు ప్రస్తుతం స్వరాజ్యం కంటే ముందు కలుగుతున్నదో స్వరాజ్యం లభించిన తర్వాత ఇంత కంటే ఎక్కువే కలుగుతుంది అని చెప్పాను. భారత వాసులు ఇంతకంటే ఎక్కువ కష్టాలనే అనుభవించ వలసి వస్తుంది అన్నాను. అప్పటి నా అనుభవం సరైనదని రుజువైంది. ఈ మాటలు నేనెందుకు చెబుతున్నాను? నా మేధస్సులో ఉత్పన్నమైన జ్ఞానం, బుద్ధిల భాండాగారానికి మూలకారణం దాతా దయాలుడే అయినా దీనిని ఇప్పించే వారు మీరే! సత్సంగీయులే! మీరు నా లోపల ఈ జ్ఞాన భాండారాన్ని ఉత్పన్నం చేశారు. దాతాదయాల్ అనే వారు "ఫకీర్! నీలో అవగుణాలున్నాయి. కానీ నీలో సత్యం ఉంది. ఆ ఒక్క సత్యగుణం వలన నీవు తరిస్తావు. ప్రపంచాన్ని కూడా తరింపచేసి తీసుకువెళ్తావు" అని. దీనికి చికిత్స ఏమిటి? నేను తరచుగా చెబుతుంటాను.

మానవ జాతికి ఎన్నికల ప్రస్తుత విధానం ఒకతీయని విషం. ఎందుకంటే ఈపద్ధతి వలన ఏవగింపు, అసహ్యం పుడతాయి. ఈర్ష్యా, ద్వేషాలు వ్యాపిస్తాయి. శీతయుద్ధం వ్యాపిస్తుంది. నేను అనేక సార్లు నా ముఖం నలుపు చేసుకుని నా ఇంటి స్థితి చెబుతుంటాను. నాభార్యకు ఈ కోల్డ్‌వార్ శీతయుద్ధానికి తగిన దండన లభించింది. ఓ స్త్రీకి అన్నిం టికంటే గొప్పశిక్ష ఏమిటి? తన భర్త చనిపోవటమో లేక కొడుకు చనిపోవటమో లేక తనపై ఏదైనా ఆపద కలిగితేనో చాలా బాధపడుతుంది. ఎందుకంటే అది నా నిజ అనుభవం. మొదటి నుండే ఈ భవిష్యవాణి ఉంది. నేను ఇల్లు కట్టించినప్పుడు నా అల్లుడు వచ్చాడు. "పండిత్ జీ ! నీకు ఇద్దరు కొడుకులు ఇద్దరూ సమానంగా పంచుకోవడానికి వీలుగా కట్టించండి" అన్నాడు. "ఒకడు మిగిలి ఉంటే ధన్యుడవనుకో" అన్నాను. అతడికి కోపం వచ్చింది. నమూనా నక్ష నా చేతిలో నుండి లాగేసుకున్నాడు. పురుషోత్తమ్ అతడికి నచ్చచెప్పి కోపం చల్లార్చాడు. ఆ నా పుత్రుడు మరణించాడు. నా మరదలు ఉండేది. ఆమెకు వాళ్ళ అత్తతో సరిపడేదికాదు. నేనెప్పుడైనా వెళ్తే, "ఇంట్లో శాంతి ఉండేలా చూడమ్మా! లేకుంటే నీవు బాధపడవలసి ఉంటుంది." అని చెప్పేవాడిని. ఎవరు వింటారు? ఇంట్లో దొంగలు పడ్డారు. అంతా పోయింది. ఆమె భర్త ఉబ్బసం రోగంతో ఐదు సంవత్సరాలు రోగగ్రస్తుడై చనిపోయాడు. ఆమె కూడా వ్యాధిగ్రస్థురాలు అయింది.

నా మిత్రుడొకరున్నారు. అతని పేరిట దాతదయాల్ ఒక శబ్ద్ రాశారు.

**'ఉత్తమ పురుష కీ గతి మతి ఉత్తమ్'**

అతడు మంచి మనిషి. అతని భార్యకూ, కోడలికి మధ్య శీతయుద్ధం జరిగేది. ఈ సజ్జనుడు ఎప్పుడైనా నా దగ్గరికి వస్తే ఈ విషయం, ఇంటి బాధలు చెప్పుకునేవాడు. "మిత్రమా ! నేనేంచేయాలి? వివశుడిని -నీ పై ఏ ఆపదా రావద్దు".... అనే వాడిని. అతడి మనవడు చనిపోయాడు. "ఓ ప్రాపంచిక ప్రాణులారా ! గురు ఋణంనుండి విముక్తుడను కావడానికి నా ముఖాన్ని నలుపు చేసుకుని ఈనాటి వరకు ఎవరూ చెప్పని మాటలను చెబుతున్నాను. ప్రస్తుత ఎన్నికల ప్రణాళిక ఒక తీయని విషం.

మీ జనసంఘ్, కాంగ్రెస్, సోషలిస్టు తదితర పార్టీలు మీకు గోతులు తవ్వుతున్నాయి. దాతాదయాల్ అన్నారు.

**తేరా రూప్ హై అద్భుత్ అచరజ్, తేరీ ఉత్తమ దేహీ ।**
**జగ్ కళ్యాణ జగత్ మే ఆయా, పరమ దయాల సనేహీ ॥**

ఓ దాతాదయాలూ ! నీవు నాకు ఈ పనిని ఎందుకిచ్చావో నాకేమీ తెలియదు. నేను జగత్ కళ్యాణం కోసం సముచితమని భావించిన దానిని చేసేశాను. దానిని ఎవరైనా నమ్మనీ, నమ్మకపోనీ; ఒప్పుకోనీ! ఒప్పుకోకపోనీ!

**దుఃఖీ జీవ కో అంగ్ లగాకర్, లేజా గురు కే దేశా ।**

ఎందరిని నేను నా హృదయానికి హత్తుకోగలను? నా శరీరం అంటే నా వాణియే! నా వాక్కే. ఏ వ్యక్తి నా మాటలను వింటాడో, అర్థం చేసు కుంటాడో, వాటిని ఆచరిస్తాడో అతనికి శుభం కలుగుతుంది. నాకు మొక్కటం వలన, రెండు అరటి పళ్ళు చేతికిచ్చి, ఒక్కొక్క పూల హారం నా మెడలో వేసి నా భుజాలను అలసటకు గురి చేస్తున్న అజ్ఞానులు మీరు. మీకు గురు మతం యొక్క గాలైనా సోకలేదంటాను. గొర్రెలవలె గుడ్డిగా అనుకరిస్తూంటారు. నా కాళ్ళకు మొక్కటం వలన ఎవరికైనా శుభం జరిగితే సమస్త ప్రపంచం ఆ పనే చేస్తుంది. నేనేం చెబుతున్నానో కొంచెం శ్రద్ధగా వినండి. జగత్‌కళ్యాణం కోసం పిలుపు నిచ్చాను. దాతా ! నువ్వు నా తలను తిప్పేశావు. అందుకే చెబుతున్నాను. నువ్వు ఇచ్చిన ఇంజెక్షన్ నాతో పనిచేస్తూ ఉంది. మార్ఫియా ఇంజెక్షన్‌ను డాక్టర్ ఎవరికయినా ఇస్తే ఇక అతడు పడు

కుంటాడు. నా తమ్ముడికి కూడా దాతాదయాల్ ఇంజెక్షన్ ఇచ్చాడు. - ఏమిటది? "పని అంటే అర్థం జీవనం. జీవనమంటే అర్థం పని" అని అతనికి బోధించారు. ఈ మాటకే కట్టుబడి అతడు పిచ్చివాడిలా తిరుగుతాడు. గురువిచ్చిన ఇంజక్షన్ ఇది. ఇది నా వశంలో లేదు అతని వశంలో లేదు. నందూ భాయీ వశంలో లేదు. దీనినే ఇంజెక్షన్ లేక రేడియేషన్ అంటారు. ఒకప్పుడు ఇచ్చిన రేడియేషన్ పని చేస్తుంటుంది. నా తమ్ముడికి దాతాదయాల్ చెప్పారు. పిల్లల్ని ఇలా కాదు ఇలా పెంచాలి అని. ఇతనికి ఇచ్చేవారు చాలా మంది ఉన్నారు. కొడుకులు యొగ్యులు. ఇవ్వగలరు కానీ ఇచ్చిన ఇంజెక్షన్ ప్రభావం ఎక్కడికి పోతుంది?

ఈ ఇంజెక్షన్ పేరే రేడియేషన్. నాపైన బాధ్యత ఉందని ఆలోచిస్తుంటాను. రూపాయలడగను. నాకు గౌరవముందని మీరనవచ్చు. మీరు నన్నేం గౌరవిస్తారు? మీరెవరో మీరు అర్థమైనా చేసుకోలేనప్పుడు ఇక నన్నెలా తెలుసుకుంటారు? నేనేదై ఉన్నానో మీరు అదే! నేను మనిషినే! మీరు మనుష్యులే ! నాకు నా రూప జ్ఞానం కలిగింది. మీకు ఆ జ్ఞానం లేదు. అంతే! మీ రూపం కూడా అదే! మీరు కూడా ఆ ఇంటి నుండే వచ్చారు.

ఈరోజు నేనీ విషయాన్ని తీసుకున్నాను. ఓ మానవా! నీ కళ్యాణం శుభం ఎలా కలుగుతుంది? అక్కడికి నీవు ఎప్పుడు చేరుకుంటావు? నేనీ ప్రపంచంలో ఉంటూ ఏ పని చేయగలను? జనసామాన్యులకు పనికివచ్చే లాభం కలిగించేది ఏది? వీరి జీవితం శాంతి పూర్వకంగా గడవడానికి నేనేం చేయగలను? కనుక నేను దృఢంగా చెబుతున్నాను. శీతయుద్ధం చేయటం వదిలిపెట్టాలి. ఏవగింపు, అసహ్యం, ద్వేషం, ఈర్ష్య, మత్సరాలను విడిచి పెట్టండి. నీవు గొప్ప అనుకునే కోరిక పెంచుకోకు. నీవెలా ఉన్నావో ఇతరు లను అలాగే అనుకో. ఈ విషయాన్ని నీవు ధార్మిక, పొలిటికల్, సోషల్ దృష్టి కోణంలో కూడా అడుగు. దానినే ఆచరించు.

ప్రస్తుత ఎన్నికల విధానం ఎంతో భయంకరమైనది. దీని కారణంగా అన్నదమ్ముల మధ్య, భార్యాభర్తల మధ్య పోట్లాటలు జరుగుతున్నాయి. తన ప్రయోజనాల కోసం ఒక పార్టీ మరొక పార్టీ సభ్యులపై తప్పుడు ఆలోచనలు చేసి చెడుగా ప్రచారం చేస్తుంది. ఇతరులకు కోపం వస్తుంది. నేను చెబుతున్నది సైకాలజీ-మనోవిజ్ఞానం లేదా ప్రకృతి నియమం. అందుకే

సంతుల మార్గంలో ప్రేమ మహిమ, ప్రేమ గొప్పదనం అధికం. సంతుల మార్గం ప్రేమ మార్గం. నేనీస్థానాన్ని స్థిరంగా ఉంచ గోరతాను. ఇక్కడ క్రమం తప్పకుండా సత్సంగం జరగకపోతే' ఇక్కడ కూర్చుని మీరు అభ్యాసం చేయకపోతే ఈ కేంద్రం కూడా ఇతర కేంద్రాలలాగే అవుతుంది. కనుక నేను దక్షిణాచార్యులకు ఆజ్ఞ ఇస్తున్నాను మీ జీవనమున్నంత వరకు ఇక్కడ ప్రతిరోజూ గంటా, గంటన్నర కూర్చుని అభ్యాసం చేయండి. మీ దగ్గరకి వచ్చే అభ్యాసికులను మీతోపాటు కూర్చో బెట్టుకుని అభ్యాసం చేయించండి. మీ చుట్టు పక్కల తెలంగాణ వారికినామదానం కూడా ఇవ్వండి. ఎందుకంటే మీరు ఈ స్థానాన్ని నిర్మించారు. దీనిని ఒక ఉత్తమ స్థానంగా, ఆదర్శంగా తయారు చేయగోరుతున్నాను. మీరేం చేశారో, చేస్తున్నారో దూరదూరాల నుండి వచ్చిన వాళ్ళు చూస్తారు. వారికి సంతోషం కలుగుతుంది. సంతుష్టులవుతారు. రాయ్ సాహబ్‌కు (శ్రీ సురేంద్రనాథ్) నేను ఒక బాధ్యత అప్పగిస్తున్నాను. ఉన్నత చదువులు చదివిన ఆంగ్లం తెలిసిన వారు ఇక్కడికి వస్తే సంత్ మతం అంటే ఏమిటో వారికి వివరించమని ఆజ్ఞాపిస్తున్నాను. అలా వచ్చిన వారికి సంతృప్తికరంగా చెప్పాలి. సంత్‌మతంలోని గొప్పదనాన్ని వివరించాలి.

నేనేం చెబుతున్నాను? మీకెందుకు చెబుతున్నాను? ఎందుకంటే నాపైన ఒక విధి-బాధ్యత ఉంది. మీరు నన్ను పిలిచారు. గురువు శబ్ద స్వరూపుడు. ఎవరైనా నిన్ను ధ్యానించనీ, నన్ను ధ్యానించనీ! రాయ్ సాహబ్‌ను ధ్యానించనీ! నందూభాయీజీని ధ్యానించనీ! ధ్యానానికి సంబంధించినంత వరకు మీరు ఒకవిషయం జ్ఞాపకం ఉంచుకోవాలి. కేవలం ఆచరణ, అమలు చేసేవారే ఇతరులకు తమ ధ్యానాన్ని అభ్యాసికులకు ఇవ్వాలి. నిన్ను ధ్యానం చేసే వారిలో నీవేది ఉన్నావో, నీ వైబ్రేషన్ లహరులు ఎలా ఉన్నాయో, నీ అంతరంలోనుండి ఏవి వెలువడుతుంటాయో వీరి లోపలికి కూడా అవే వెళ్తాయి. మీరందరూ ఆ సర్వవ్యాపక తత్వంలోకి వెళ్ళిపోవడానికి ప్రయత్నిం చాలి. కానీ అక్కడ నిల్చోవడానికి నాకు కూడా ఎంతో కష్టమవుతుంటుంది. అనటం, వినటం వేరు. ఆ స్థితిలో 10, 15 నిమిషాలపాటు కష్టంగా నిలబడతాను. ఈ మనస్సు చాలా పాపి. ఇది ఒకసారి మిత్రుడై చంపుతుంది. మరోసారి శత్రువై చంపుతుంది. మరోసారి భావం, ఆలోచనై చంపుతుంది. ఈ మనసు ఏం ఆలోచిస్తున్నదో మనకు స్పృహ ఉండదు. ఇది మనకు

తెలిసినప్పుడు ఒకచోటది మరెక్కడికో చేరుతుంది. ఇలా ప్లాట్‌ఫారంపై కూర్చుని ఉన్నతమైన మాటలు చెబుతున్నాను. కానీ ఒంటరిగా ఉన్నప్పుడు ఈ మనసు ఎంతగా చీవాట్లు పెడుతుందో హద్దూ, లెక్కా లేదు. కానీ ఇప్పుడు దీని తిట్లనుండి నేను తప్పించుకున్నాను ఎందుకంటే ఏదైనా దోషంతో కూడిన భావం, ఆలోచన నా అంతరంలోకి వస్తే ఇది మాయా, కాలం అని నాకు వెంటనే జ్ఞాపకానికి వస్తుంది. మనసు స్థితిపై కబీర్ సాహబ్ కథనం ఇలా ఉంది.

**సాధో యహ మన్ హై బడా జాలిమ్ ।**
**జాకో మన్ సే కామ్ పరో హై తిస్ హీ కో హై మాలుమ్ ॥**

**మన్ కారణ్ జో ఉస్ కీ ఛాయా, తిహి ఛాయా మే అట్ కే ।**
**నిర్గుణ సరగుణ మన్ కీ వాణీ, ఖరే సయానే భట్ కే ॥**

నేను ఆ నిర్గుణ సగుణముల నుండి బయట పడేవాడిని కాదు. అంతరంలో రూపం ఏర్పదుతుండేది. దాతాదయాలుని రూపం ఏర్పడింది. రాముడు లేక కృష్ణుని రూపం ఏర్పడింది. ప్రేమావేశం వచ్చింది. భక్తి భావం కలిగింది. దీనిలో నుండి నన్నెవరు బయటకు తీశారు. కేవలం సత్సంగీయులే బయట పడేశారు. నేనెవరి అంతరంలోకి వెళ్ళననే ఒకే ఒక్క వాస్తవం నన్ను బయట పడేసింది. నా జీవనపు ఫలకాన్ని ఈ భావం మార్చివేసింది. ఇప్పుడు నాకు పృథ్వి ఆకాశంపైకి వెళ్ళింది. ఆకాశం నేలపైకి దిగి వచ్చింది. ఈ స్థితి మహాకఠినం. మీరు సులభంగా దీనిని తెలుసుకోజాలరు. ప్రతి ఒకవ్యక్తి అక్కడికి వెళ్ళజాలదు. కనుక దీనికి చికిత్స ఏమిటి? నీవు ఎవరినైనా వీతరాగ పురుషుడిని నీ ధ్యానంలో పెట్టుకో. వీతరాగ పురుషుడి రేడియేషన్ తీసుకుంటూ ఉండు.

**మన్ హీ చౌదహ లోక్ బనాయా, పాంచ్ తత్వ గుణ కీన్‌హే ।**
**తీన్ లోక్ జీవన్ బస్ కీన్ హే, పరైనా కాహూ చీన్ హే ॥**

ఈ భక్త, యోగీ, జ్ఞానీలు ఎవరు? ఏమిటి? మనసు పరిక్రమణలే! మనసు చక్రంలోనే ఉన్నారు. నేను ఒకప్పుడు రాధాస్వామి మతం పుస్తకాలు చదివే వాడిని. అందులో రాశారు. "భక్త్ ఉపాసక్ యోగీ జ్ఞానీ ఇన్ సబ్ చక్కర్ ఖాయా"

నిజం చెప్పాలంటే దాతాదయాల్ పట్ల నా ప్రేమ తగ్గలేదు. కానీ ఈ వాణి పట్ల మాత్రం రోత పుట్టింది. ఎందుకంటే అవి నాకు అర్థం కాలేదు. భక్తులను కూడ ఈ మతం విమర్శించింది అనే వాణ్ణి. యోగులనూ, జ్ఞానులనూ కూడా విమర్శించింది. విషయం ఏమిటీ? ఈ విషయాన్ని అర్థం చేసుకోవడానికి దాతాదయాల్ ఈ గురుపదవిని ఇచ్చాడు. ఇవాళ నేను "బలిహారీ జావూం సతగురు కీ, మేరా భరమ్ కియా సబ్ దూర్" అంటాను. నేనాయనకు ఎంతగానో కృతజ్ఞుడను.

**జో కోయీ కహే హమ్ మన్ కో మారా, జాకే రూప్ న రేఖా ।**
**ఛిన్ ఛిన్ మే కితనోం రంగ్ లావేం, జో సపనే హు నహీం దేఖా ॥**

**రసాతల్ ఇక్ఇస్ బ్రహ్మాండా, సబ్ పర్ అదల్ చలావే ।**
**షట్ రస్ మే భోగీ మన్ రాజా, సో కైసే కహో పావే ॥**

**సబ కే ఊపర్ నామ నిఃఅక్షర్, తహాం లే మన్ కో రాఖై ।**
**తబ మన్ కీ గతి జాన్ పరేహై, సత్ కబీర్ ముఖ భాఖై ॥**

రూపు రంగులకు అతీతంగా వెళ్ళేందుకు ఇప్పుడు మీ దయ వలన వివశుడనయ్యాను. రూపు రంగు రేఖకు అతీతంగా ఏముంది? ఆనందం ఉంది. ఎప్పుడైనా అక్కడ నిలబడే ప్రయత్నం చేసినప్పుడు కిందికి దిగి వస్తుంటున్నాను. అప్పుడు నాకు జ్ఞానం కలుగుతుంది. మనం ఎలాంటి భావాలు, ఆలోచనా విచారాలు చేస్తుంటామో తెలుస్తుంటుంది. ఈ మనసు ఏం చేస్తూ ఉంటుందో మనకు తెలుస్తుంది. ఈ జ్ఞానాధారంతో చెబుతున్నాను. ఎప్పుడైనా ఆపదవస్తే పెద్దపెద్ద దుఃఖాన్ని కూడా వినటం ప్రారంభిస్తారు. నాకు తెలుస్తోందేమిటంటే ఈ భారతదేశం పైకి ఆపద వస్తుంది. ఇలా ఎందుకంటున్నావని మీరడగవచ్చు. "నీవు దేవుడివా?" అని నా ఆత్మను అడుగుతుంటాను. నేను భగవంతుడిని కాను. నా పుత్రుడు మృతి చెందుతాడని చెప్పాను. ఏ విధంగా ఆమె దుఃఖం పాలవుతుందని నా మరదలికి చెప్పానో ఆ జ్ఞానం ఆధారంపైనే ఇదీ చెబుతున్నాను. ఎందుకంటే ప్రస్తుతం భారత దేశంలో పొలిటికల్ పార్టీలు పనిచేస్తున్నాయి. అవి రోత, అసహ్యం, ద్వేషాలను వ్యాపింపచేశాయి. వాటి ప్రతిక్రియ అవశ్యం ఉంటుంది. మనందరికీ భారత వాసులకు దీని పరిణామాన్ని తప్పక అనుభవించవలసి ఉంటుంది. ఏ శక్తీ దీనిని నిరోధించజాలదు.

**కర్మ ప్రధాన్ విశ్వ కర్ రాఖా । జో జస్ కీన్హా సు తసు ఫల్ చాఖా ॥**

విపత్తు వచ్చినప్పుడు వారి కళ్ళు తెరుచుకుంటాయి. ప్రపంచంలోకి మహర్షిజీ శిష్యుడొకరు వచ్చారనీ, నీవేం చేయాలనేది అతడు వీరికి చెప్పి వెళ్ళారనీ అప్పుడు తెలుసుకుంటారు. ఇక అప్పుడు నా మాటలు వింటారు. ఇప్పుడు నా మాటలు వినడానికి సిద్ధంగా లేరు. జగత్ కళ్యాణం కోసం నేనేం పనిచేయగలను? నాకు ఇప్పుడు అర్థం కాదు. దీని కారణం ఇదే!

1. ప్రస్తుత ఎన్నికల ప్రణాళికను ముందుగా మార్చేయాలి.
2. శాసనంలో రెండు పార్టీలు ఉండాలి. ఒకటి సంతు, మహాత్ముల పార్టీ, రెండవది పబ్లిక్‌పార్టీ.

పబ్లిక్ ఏదైనా అభిప్రాయాన్ని వ్యక్తం చేసి చట్టాన్ని మార్చితే సైకాలజీ ననుసరించి సంత్ లేదా మహాత్ముడు ఇది మనిషి సైకాలజీ ప్రతిక్రియ ఏమవుతుందో ఆ చట్టం హానికరమవుతుందా అని ఆలోచించి అతడు దానిని అప్పుడు వ్యతిరేకించవచ్చు. మీరు ఈ మాటను అర్థం చేసుకోజాలరని నాకు తెలుసు. నేను పరీక్షించాను. విచారం లేదా సంకల్ప శక్తి ఉంది. ప్రపంచం సంకల్పమయం. ఈ ప్రపంచం సంకల్పంతో ఏర్పడింది. ఇది మనోమయ జగత్తు అని ఋషులు చెబుతారు. మనసు సంకల్పాలను అదుపు చేయనంతవరకు జగడాలు, తగాదాలు సమాప్తం కావు.

మరి దీనికి చికిత్స ఏమిటి? సత్పురుషుల సత్సంగం. సత్పురుషులంటే నా వలె లెక్చర్లివ్వగలిగే వారు కాదు. సత్పురుషులంటే ఎవరి మనసు సమతతో ఉంటుందో వారు. ఎవరైతే తమ మనసు నుండి ఎన్నడూ విచలితులు కారో వారు సత్పురుషులు. నేను అప్పుడప్పుడు పడిపోతుంటాను. నేను సంత్ కావాలనే కోరిక గల వాడిని. ఇంకా సంత్‌ను కాలేదు. సంత్ పురుషుల సత్సంగంలో మీకు ప్రతిరోజు రేడియేషన్ దొరుకుతుంది. మంచి పుస్తకాలు చదువుతూ ఉండటం వలన, మీ మనసు బాగుచేసుకునే ప్రయత్నం చేయటం వలన మీకు మేలు కలుగుతుంది.

మీరు ఈ స్థానాన్ని నిర్మించారు. నిర్మించినవారు తరలిపోయారు. మీ కమిటీ ఉంది. మీరు పరస్పరం ప్రేమగా కలిసి మెలిసి ఉండండి. ఎవరు పెద్ద? ఎవరు చిన్న? ఏది ఎక్కువ? ఏది తక్కువ? మీరు ఈ కేంద్రాన్ని

ఏర్పాటు చేశారు. దీనిని ఒక ఆదర్శ కేంద్రంగా మార్చండి. నేను మీకు **దాతా** దయాలుని తరఫున ఆజ్ఞ ఇస్తున్నాను. ఎప్పటి వరకు దక్షిణాచార్యులు **మీరు** ఇక్కడ ఉన్నారో ప్రతిరోజూ గైర్హాజరు కాకుండా గంట, గంటన్నర లేక రెండు గంటలు ఉదయం, సాయంత్రం ఇక్కడ అభ్యాసంలో కూర్చోండి. ఎవరు రానీ రాకపోనీ! దీనివలన మీకేం లాభం? పనిని నిత్యం చేస్తూ ఉండండి. మీ కర్మ వలన ఇక్కడి వాతావరణం సరిగా, మెరుగ్గా ఉండేలా చూడండి.

ఇవాళ "బారహ మాసా" పైన సత్సంగం ఉంది. నేనాలోచించాను. ఇవాళ బయటి నుంచి జనం వస్తారు. ఐదు నెలల గురించి శబ్దాలలో నేను వివరించాను. నేనెవరిని? అనే అంశాన్ని బోధించాలనుకున్నాను. నేను... ఆ తత్వ సర్వవ్యాపకుడిని. నేను దేహం, మనసు, ఆత్మలను విడిచి పైకి వెళ్ళిపోతాను. శరీరంలోకి వచ్చినప్పుడు నేను జీవుడను.

**జబ సురత్ ఆవే దేహ మే, జీవ రూప లే మాన్ ।**
**జబ సురత్ ఉల్‌టే గగన్ మే, హంస్ రూప పహిచాన్ ॥**

ఇప్పుడు బారహ మాసాలోని ఆరవ నెలను తీయండి. ఆరు నెలలున్నాయి. ఇందులో సిద్ధాంతం చూపబడింది. దాని తరువాత అందులో ఉండే వర్ణన వచ్చింది.

## అగహన మాసం - మార్గశిర మాసం

**ఆయా మాస్ అగహన్ అబ్ ఛటా । అఘ్‌కీ హాని హూయీ అవుర్ మల్ ఘటా ॥**

ముందుగా జీవనం ఎలా గడపాలో చెప్పబడింది. ఇప్పుడాయన ఈ మాసం మాధ్యమంగా, ఈ మాసం సహాయంతో చెబుతున్నాడు. తన అంతరంలో కూర్చుని మనిషి అభ్యాసం చేయటం ప్రారంభిస్తే అతని మనసుపై ధూళి తగ్గటం మొదలవుతుంది. స్మరణ, ధ్యానం చేస్తూ ఉంటే మనసుపై ఏర్పడిన ధూళి తొలగి శుభ్రపడుతూ ఉంటుంది.

**మన్ హువా నిర్మల్ చిత్ హువా నిశ్చల్ । కామ క్రోధ గయే ఇంద్రీ నిష్ఫల్ ॥**

ఈ మనసును నిర్మలం చేసే పద్ధతి ఏమిటి? ముందుగా సత్సంగం చేయండి. Line of action పనిచేసే పద్ధతిని నేర్చుకో, నీవు ఎక్కడికి చేరాలి?

ఇది అర్థమైతే ఇక స్మరణ ధ్యానములతో నీ మనసు ఏకాగ్రం కావటం మొదలవుతుంది. అప్పుడు ఈ ధూళి తొలగిపోతుంది. నీకు సత్సంగం దొరకనంత వరకు మనమేం చేయాలనే విషయం నీకు తెలియనే తెలియదు. ఇక మరి నీవు ముందుకు ఎలా వెళ్ళగలుగుతావు?

**ధరన్ ఛోడ్ సురత్ చఢీ ఆకాశా । శబ్ద పాయె ఆయీ మహాకాశా ॥**
**శబ్ద సంగ్ నిత్ కరే విలాసా । దేఖే అచరజ్ విమల్ తమాషా ॥**

ఇది వాణి. దీనిని ఎవరు అర్థం చేసుకోగలుగుతారు? మీరు అర్థం చేసుకోజాలరు. మనిషి తన అంతరంలో సుమిరణ ధ్యానం చేస్తూ ఉంటే శబ్దం అతని ఘటంలో ప్రకటమవుతుంది. అతనికి ఏం లభిస్తుంది? అతనికి ఒక రకమైన ఆనందం లభిస్తుంది. మీరు సత్సంగంలో నా ముఖం చూసి ఉంటారు. సత్సంగ సమయంలో నేను శబ్దం వినకపోయినా - శబ్దం వింటూనే సురత్ కిందికి దిగింది కనుక ఆ సమయంలోనే ముఖం పూర్తిగా మారిపోయి ఉంటుంది. మీరు గమనించలేదు. కొందరు గుర్తించారు. నేను వృద్ధుడనే అయినా ఒక విశేష ప్రకారపు ప్రకాశం - జ్యోతి ఆ సమయంలో నా ముఖంపై వర్షిస్తూ ఉంటుంది. అభ్యాసిని గుర్తించే అసలైన లక్షణం ఇదే!

**"జిన్ కో కంత్ మిలాప్ హై, తిన్ ముఖ్ బరసత్ నూర్"**

అభ్యాసి గుర్తు ఇదే! ఈ సాధకుడు ఎక్కడి వరకు ఉన్న అభ్యాసకుడని అతని ముఖమే చెబుతుంటుంది. అతని మానసిక స్థితి ఏమిటనేది కూడా చెబుతుంది. ఈ స్థితిని చదివే వారికి అంటే గుర్తు పట్టే వారికి తెలుసు.

**ఛోడా యహ ఘర్ పకడా వహ ఘర్ । ఖోయా జగ్ కో పాయా సతగురు ॥**

ఇప్పుడు చూడండి ఆయనే మంటున్నాడో! బాబా ఫకీర్‌ను గురువుగా చేసుకుంటే మీకు సతగురువు లభించాడని అనుకుంటారు. మీరు పొరబడి ఉన్నారు. ఇది రాధాస్వామి వాణి. ఒకవేళ బాబా ఫకీర్ నుండి నీవు నామం తీసుకుంటే నీకు సత్‌గురు లభించాడని అది చెప్పటం లేదు. స్వామీజీ కథనం ఏమిటంటే సతగురువు లభించినప్పుడు నీకు శబ్దం దొరుకుతుంది. నీ లోపల బాబా ఫకీర్ రూపం ప్రకటమైంది. మీరొచ్చి నా ఎదుట రూపాయల రాశి పోశారు. నా పేరును ఢంకా మోగించారు. బాబా ఎంతో గొప్పవాడు. మహిమలు గల వాడు. ఆఫ్రికాలో సాక్షాత్కరించాడు అని నా గురించి ప్రచారం చేస్తారు. ఇలా మీ వంటి అజ్ఞానులు దోచుకోబడుతున్నారు.

**మీరు** పొరబడుతున్నారు. గురువు మాటను గుర్తుపట్టండి. నేనీ దశను **చూశాను.** కనుక నేను ఈ ప్రపంచంలో అవతారం ఎత్తాను. ఎందుకు? **నిబల** అబల అజ్ఞాని జీవుల కోసం – నన్ను నేను అవతారుడనంటాను. **పచ్చా**సంటాను. దాతాదయాల్ నా గురించి చెప్పిపోయాడు. శ్రద్ధగా చదవండి.

**తూ తో** ఆయా నర దేహీ మే ధర ఫకీర్ కా బేషా
**దుఃఖీ** జీవ కో అంగ లగాకర్ లేజా గురు కీ దేశా ॥

**తీన్** తాప్ సే జీవ దుఃఖీ హై నిబల అబల అజ్ఞానీ ।
**తేరా** కామ దయా కా భాయీ, నామ దాన్ దే దానీ ॥

నీవు నిబల అబల అజ్ఞానీ జీవుడవు. నీకు వాస్తవం గురించి తెలియదు. కనుక నీవు దోపిడీకి గురికాకుండా ఉండాలని నేనొచ్చాను.

ఇవాళ రేపు నావంటి గురువులు ప్రపంచంలో ప్రకటమై మహిమలు, చమత్కారాలు చూపించి నీ ధనాన్ని దోచుకుంటారు. పెద్ద పెద్ద సేఠ్, షావుకార్లు ఈ సాధువుల వెనక తిరుగుతుంటారు. బూరుగు ఈశ్వరయ్యా! తప్పుగా అనుకోకు. మీరు అజ్ఞానంతో ఇలాంటి వారికి ఇస్తుంటారు. సత్యమైన మనిషికి మీ వద్ద విలువ లేదు. దాతాదయాల్ మహారాజ్ శబ్దం ఉంది –

హమ్ ఆయే ఆయే ఆయే హైం!
తుమ్ కో దుఖీ దేఖ్ ఆంఖోం సే, మన్ మే దయా సమాయీ ।

దయా రూప ధర ప్రగటే జగ మే, దయా యహాం లే ఆయీ ॥
సూరజ్ దయా కా గగన్ ప్రకాశా, కిరన్ దయా కీ ధారా ।

దయా సింధు ఉమగా అవుర్ బాఢా, దయా భావ విస్తారా ॥
సుర నర ముని కీ యహ హై రీతీ, స్వారథ్ లాగ్ కరేం సబ్ ప్రీతీ ।

హమ్ మే నహీం హై స్వారథ్ కించిత్, లఖ్ లఖ్ కరో ప్రతీతీ ॥

ఉదర్ నిమిత్త ధరేం సబ భేషా, జోగీ జతీ ఉదాసీ ।
మాంగే భీఖ్ జ్ఞాన్ కీ గమ్ నహీం తుమ్ ఉన్ కే విశ్వాసీ ॥

భూల్ భరమ్ తజ్ కర్ సత్ సంగత్, హియే కీ ఆంఖ్ ఖులావో ।
రాధాస్వామీ రూప నిరఖ్ కర్, దయా సే కామ్ బనావో॥

నాలో స్వార్థం ఉంటే ఈ రహస్యాన్ని గుప్తంగా ఉంచేవాడిని. కోరినంత ధనం సంపాదించే వాడిని. కోరినంత గౌరవ ప్రతిష్ఠలు పొందేవాడిని. పదిమంది శిష్యులు నా గురించి ప్రచారం చేసే వారు. నా పేరును ఢంకా మోగించేవారు.

నేను భోపాల్ వెళ్ళాను. అక్కడ మూడు, నాలుగు సత్సంగాలిచ్చాను. అక్కడికి వెళ్ళినప్పుడల్లా ఎవరో ఒకరు వచ్చి తమ అనుభవం చెబుతుంటారు. "బాబాజీ! రాత్రి మీరు నాకు పహారా కాశారు" అని ఒకరు చెబితే "మీరు ఫలానా సాయం చేశారు" అని మరొకరు చెబుతారు. ఎందరో మహిళలు కలుస్తారు. ఒకావిడ "బాబాజీ రాత్రి చాలా అంట్లు పడ్డాయి. యాభయ్యో వందో గిన్నెలు. తోమడానికి వృద్ధురాలిని నేనొక్కదాన్నే ఉన్నాను. చాలా అలిసిపోయాను. మిమ్మల్ని ప్రార్థించాను."బాబాజీ! చాలా కష్టంగా ఉంది అని"మీరు సాక్షాత్కరించారు. "నువ్వు పడుకో. చింతించకు" అన్నారు. నేను మర్నాడు ఉదయం లేచిచూస్తే అంట్లన్నీ తోమబడి ఉన్నాయి." అని చెప్పింది. ఈ రహస్యం ఏమిటని నేను నన్ను నేను నిలదీసుకుంటాను. ఏ రహస్యం? ఎవరామెను రక్షించారు? రేడియేషన్ నియమం. నీవు కూడా విశ్వాసం పెట్టుకో. ఆ రక్షకుడు సర్వదా నీ వెంట ఉంటాడు. నిన్ను రక్షించే అతడికి ఏ రూపు రంగూ లేదు. జ్ఞానం ఇచ్చే వాడు కేవలం బాహ్యగురువు. అంతరంలో నీ రక్షణ చేసేది కేవలం నీ మనసే. ఈ మనసే కాలం.

**కాల్ నే రక్షక్ కళా దిఖాయీ । కాల్ నే అపనీ పూజా ఆప్ కరాయీ ॥**

నీ మనసే నిన్ను రక్షిస్తుంది. మనసే నీ కాలం. కాలం అంటే చెడు పదమేమీ కాదు. నువ్వు నీ మనసును వశపరచుకో. కానీ ఇది వశంలోకి ఎప్పుడు వస్తుంది? నువ్వు ఎవరైనా సత్ పురుషుని సాంగత్యంలోకి వెళ్ళినప్పుడు అదుపులోకి వస్తుంది.

**ఉదర నిమిత్త ధరేం సబ భేషా, జోగీ జతీ ఉదాసీ ।**
**మాంగేం భీఖ్ జ్ఞాన్ కీ గమ్ నహిం, తుమ్ ఉన్ కే విశ్వాసీ ॥**

**భూల్ భరమ్ తజ్‌కర్ సత్ సంగత్, హియే కీ ఆంఖ్ ఖులావోం ।**
**రాధాస్వామీ రూప నిరఖ్‌కర్, దయా సే కాజ్ బనావో॥**

ఆ రాధాస్వామీ రూపం ఏది? అది నీ యొక్క రూపమే ! నీవు స్వయంగానే రాధాస్వామి దయాలునివి. నేను కూడా రాధాస్వామినే. నీవు

కూడా రాధాస్వామివే. నేను కూడా భగవంతుని సర్వేశ్వరుని అంశమునే. నువు కూడా సర్వేశ్వరుని అంశమువే. నీలో, నాలో తేడా లేదు. గురువు, శిష్యుల మర్యాద జీవుడు అజ్ఞానిగా ఉన్నంత వరకే ఉంటుంది. అజ్ఞానం తొలగితే ఇక గురువు శిష్యుడు ఒక్కటవుతారు. కానీ ఈ విషయాన్ని ప్రపంచం ఎలా భావిస్తుంది? గురువు శిష్యుడు ఒకటే అయ్యారంటే గురువు చనిపోతే శిష్యుడు ఆయన గద్దెపై కూర్చుంటే గురుశిష్యులు ఒక్కటయ్యారని లోకులనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. గురువు శిష్యుడు ఒక్కటయ్యారంటే గురువు తన స్వరూపంలో తాను నిమగ్నమై జీవన్ముక్త స్థితిలోకి వెళ్తాడు. అదే విధంగా శిష్యుడు కూడా జీవన్ముక్త స్థితిలోకి వెళ్తాడు. కానీ దానిని మీరు మరో రకంగా భావిస్తారు. గురువు గద్దెను ఏర్పాటు చేశాడు. దానిని శిష్యునికి అప్పగించి నప్పుడు గురువు శిష్యుడు ఒక్కటయ్యారను కుంటారు.

**యహ గద్దీ పతి హైం మూఢ మతీ । జో ఇస్ మే ఫంసాగయీ బుద్ధి నసీ ॥**

ఇది కూడా కాలుని జాలమే. "మేరా ప్రీతమ్ భయా దయాల్", ఇక భయం ఎందుకు? ఈ శబ్దాన్ని నేను దాతాదయాల్ దర్బారులో, సన్నిధిలో పాడాను. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా మీరు అసలు విషయాన్ని అర్థం చేసుకుని మీ లోపలే మీరు నిలవండి. ఈ స్థితి వచ్చాక గురువు, శిష్యుల వ్యవహారం ఇక ఏ విధంగా ఉంటుంది? చూడు! తల్లికి కొడుకు పుడతాడు. పిల్లవాడు నిర్బలుడై, చేతకాని వాడైనంత వరకు తల్లి వాడిని తన పొట్టపై కూర్చోబెట్టుకుంటుంది. పాలిచ్చి నిద్రబుచ్చుతుంది. ఆ పిల్లవాడే పెరిగి యుక్త వయస్కుడయ్యాక, బలవంతుడయ్యాక ఇక తల్లి కొడుకు ఎదుట నగ్నదేహంతో కనిపించదు. తల్లి బతికినంతకాలం కుర్రవాడు సైతం తల్లి ఎదుట శిరసు వంచుతాడు. అమ్మా అంటాడు. సేవ చేస్తాడు. ఆమెను గౌరవిస్తాడు. అతడు బాలకుడుగా ఉన్నప్పుడు వెంటబెట్టుకుని తిరిగింది. కానీ ఇప్పుడు ఆ రోజులు పోయాయి. మనిషికి తెలివి, బుద్ధి వచ్చాక ఇక గురువు, శిష్యుల వ్యవహారం ఏమవుతుంది? ఆ తల్లి కొడుకుల సంబంధం లాగే అవుతుంది. అంతమాత్రాన అతడు తల్లి పట్ల విముఖుడు కాదు. శిష్యుడు గురువు పట్ల విముఖుడు కాదు. నేను విముఖుడనయ్యానా? లేదు. నేను గౌరవాన్ని, మర్యాదను అతిక్రమించను. ఇది విగ్రహం. రాతితో నిర్మించబడింది. నేను

మర్యాదను అతిక్రమిస్తే ఇతర జీవులు ఎటూ కాకుండా అవుతారు. హోషియార్‌పూర్‌లో నేను విగ్రహం దగ్గరికి వెళ్ళినప్పుడు నా దృష్టి విగ్రహం పైకి పోదు. నేను నా అంతరంలోకి వెళ్తాను. విగ్రహం ఎదుట నిలబడినా అంతరంలోకి వెళ్తాను. నేను మర్యాదను అతిక్రమిస్తాను. మర్యాదను అతిక్రమించిన వారు చెడు చేస్తారు. మర్యాదను అతిక్రమించడం అపరాధం. మర్యాదను భంగం చేసిన మనిషి చాలా పొరపాటు చేస్తాడు. ఇతరులకు చెడు ఉదాహరణగా నిలుస్తాడు. సతగురువు ఒక పెద్ద శక్తి. శరీరం పేరు ఎన్నటికీ సద్గురువు కాదు.

**జబ సే సతగురు సదా నా లీన్‌హా । సత్త్ నామ ధున్ ఘట్ మే చీన్‌హా ॥**

నా ఘటంలో ఏ నామం జరిగేదో, సద్గురు శరణం పొందడం వలన అసలైన సద్గురువు ఎవరో తెలిసింది. గురువుచే ప్రసాదింపబడిన నామం అభ్యాసి ఘటంలో-హృదయంలో ప్రతిధ్వనిస్తుంటుంది.

**ధన్ సత్‌గురు ధన్ ఉన్ కీ సంగత్ । జిన్ ప్రతాప్ పాయీా మైం యహ గతి ॥**

దాతాదయాలుని గుణగానం చేయకుంటే నేను కృతఘ్నుడనవుతాను.

**కామీ తరే క్రోధీ తరే, పాపీ తరే అనంత్ ।**
**ఆన్ ఉపాసక్ కృతఘ్న, తరే న నామ రటంత్ ॥**

కృతఘ్నుడైన వ్యక్తి, ఎవరి పట్లనైనా కృతఘ్నత చూపని వ్యక్తి క్షమార్హుడు కాడు. నీ తల్లితండ్రి నిన్ను పెంచారు. పోషించారు. నువ్వు కృతఘ్నుడవైతే అయోగ్యుడివే! అసమర్థుడివే! ఎవరైనా నీకు ఉపకారం చేస్తే నీవు దానిని మరిచి వారికి కృతజ్ఞుడవై ఉండకపోతే నీవు అయోగ్యుడవు, అసమర్థుడవు. ఇది ఋణం. తల్లిదండ్రుల ఋణం, సద్గురు ఋణం, రాజఋణం ఇవన్నీ మనపై ఉన్న ఋణాలు. మన జీవనం ఉన్నంతవరకు ఋణపడి ఉండాలి. లేకుంటే మన మర్యాద, గౌరవం భంగమవుతుంది. నీవు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**కర్ సత్సంగ్ కాజ్ కియా పూరా । నసే మానో ఖాయా ధతూరా ॥**

పాపం ఏమిటి? బలహీనతను, అజ్ఞానాన్ని, భ్రమను పాపం అంటారు. దేని వలన మనకు భయం కలుగుతుందో దాని పేరు పాపం. మనకు మన రూపమును గురించిన జ్ఞానం కలిగితే ఇక పాపపుణ్యాల ప్రశ్నే ఉండదు.

**పాప్ పుణ్య దోవూ గయే నసాయీ । భక్తి భావ జీవ్ హృదే సమాయీ ॥**

నేను చాలా మంది వేదాంతులను చూశాను. వారు బ్రహ్మాస్మి అంటారు. గానీ మర్యాద, కట్టుబాట్లను అతిక్రమిస్తారు.

ఫిరోజ్‌పూర్‌లో ఒక పోస్టుమాను ఉండేవాడు. అతడు వేదాంతి. అతడు తన కూతురిని ఇంట్లోనే ఉంచాడు. అతని వలన అతని కూతురు గర్భవతి అయ్యింది. ఆమెను పెళ్ళిచేసుకున్నానని అన్నాడు. ఇదేమిటి అని లోకులు అడిగితే "అహం బ్రహ్మాస్మి ద్వితియో నాస్తి" అన్నాడు. పిచ్చి జనులారా! కొంచెం స్పృహలోకి రండి. ఎక్కడి ఈ అహం బ్రహ్మాస్మి మాట. ఎక్కడ మన సాంప్రదాయం. కట్టుబాటుని అతిక్రమించడం? తండ్రి స్థానం తండ్రిదే! సోదరుని స్థానం సోదరునిదే! గురువు స్థానం గురువుదే! భార్య స్థానం భార్యదే ! కూతురు స్థానం కూతురుదే ! ఇది మన వ్యవహారం. బ్రహ్మాస్మి రహస్యం విషయం వేరే ! తప్పుడు వేదాంతంలో పడి మనం పతనమవు తుంటాం. ప్రభుత్వం అతడిని ఉద్యోగం నుండి తొలగించింది. మనం మర్యాదను సంప్రదాయాన్ని, అతిక్రమించకూడదు.క్రమ శిక్షణతో ఉండాలి.

నేను స్టేషన్ మాస్టరును. పొడవైన గడ్డంతో పదిమంది మధ్య కూర్చుని ఉన్నాను. సూపరింటెండెంటు పోలీస్, నాశిమ్, సివిల్ సర్వీసెస్ వారు, వకీళ్ళు, పెద్దమనుషులు కూర్చుని ఉన్నారు. నా తండ్రి నన్ను అందరిఎదుట చెంపదెబ్బ కొట్టాడు. నేను నవ్వేశాను. పెద్దలను గౌరవించనివాడు, ఏజాతిలో ఆదర గౌరవాలుండవో, ఏ మనిషిలో శిష్టాచారం, వినయం గురించి పట్టింపు ఉండదో వారు ప్రపంచంలో నికృష్టులు అనవచ్చు. దాతదయాల్ 'నైయ్యారే ఆజమ్' అనే పుస్తకంలో ఇలా ఆశాడు.

**"బా అదబ్ హో, బా అదబ్ హో, బా అదబ్"**

బా అదబ్ (శిష్టుడు), వినయంకలవాడు కావటం చాలా అవసరం. ఇవాళ రేపు మన దేశం ఎందుకు నాశనం అవుతోంది? స్వతంత్రం లభించటం కాదుగానీ మరింత వినాశనం అయింది. ఏ వ్యక్తీ తన కర్తవ్యాన్ని అర్థం చేసుకోడు. అధికారిని అధికారిగా చెప్పరు. తండ్రిని తండ్రిగా గౌరవించరు. యువకులు వినయ విహీనులుగా, అశిష్టులుగా అవుతుంటే ఇక దీని పరిణామం ఏమవుతుంది? జరుగుతున్న దానిని నీవే చూస్తున్నావు.

నా కొడుకున్నాడు. ఏదో ఒక విషయం గురించి మాస్టర్ మోహన్‌లాల్ అతనికి చెప్పి "పదమ్! నాన్నగారికి ఇది చెప్పు" అన్నాడు. "నాన్నగారికి నేను భయపడతాను. నేను చెప్పను" అని పదమ్ జవాబిచ్చాడు. నేను సంతోషించాను. మీరు యుక్తవయస్సులో మర్యాదగా ఉండటం, శిష్టాచార పరులుగా ఉండటం నేర్చుకోండి. దీనితో పాటే మరో విషయం చెబుతున్నాను. తల్లిదండ్రులను గౌరవించండి. వినయవిధేయతలతో ఉంటుండండి. పిల్లలు యువకులైనప్పుడు వారిని గౌరవంగా పిలవాలి. ముందుగా నీవు స్వయంగా శిష్టుడవై, వినయవిధేయతలతో ప్రవర్తించు. ఫలితంగా పిల్లలు కూడా అలా ఉంటారు. ఉదాహరణకు నేను నా సమానులతో సరదాగా, హాస్యాలాడుతూ ఉంటాను. నా కొడుకు ఎదురుగా ఉంటే అలా మాట్లాడుతానా? నా కొడుకును నేను ఆదరించాలి. తండ్రి కొడుకును గౌరవించాలి. అతని గౌరవం మరో రీతిలో జరుగుతుంది. ఇక్కడ విభిన్న ప్రకారాల మనుష్యులు కూర్చొని ఉన్నారు. సభా స్వరూపంలో ప్రతి ఒక మనిషి తన భావం, ఆలోచనా విచారానుసారం శిక్షణ బోధనను స్వీకరించాలి. ఇంట్లో శాంతి ఉండాలనుకుంటే అన్నింటికంటే ముందు నీవు స్వయంగా గౌరవభావంతో మాట్లాడాలి. భార్యభర్తను గౌరవించాలి. తండ్రి కొడుకును ఆదరభావంతో పిలవాలి. ఇక ఇంట్లో పోట్లాటలే జరగవు. ఇళ్ళలో ఎన్ని కొట్లాటలు జరుగుతాయో అవన్నీ "నేను నేను నీవు నీవు"ల పోట్లాటలే. మన అశాంతికి మనమే కారణం అవుతుంటాం. కనుక శిష్టాచారం జీవనంలో చాలా అవసరం ముఖ్యం

మీరు అభ్యాసం చేస్తారు. నీవు గురు మూర్తిని ఏర్పరుచుకుంటావు. ఇక్కడ వినయం చూపటం, గౌరవంగా ఉండటం చాలా ఆవశ్యకం. నీవు ఎవరైనా ప్రధానాధికారి దగ్గరకో, యజమాని దగ్గరకో వెళ్ళినప్పుడు ఆ సమయంలో నువ్వు ఇతర విషయాలను ఆలోచిస్తావా? ఆ సమయంలో వినయ విధేయతలతో ఉండవా? మరి గురువు ఎదుట నీవు నీ అంతరంలో ఆయన రూపం ఏర్పరుచుకుంటావు, ఆయన ఎదుట వంకరటింకరగా ఆలోచిస్తుంటావు? ఇదేం పద్ధతి? ఇదెక్కడి మర్యాద? నీలో గురువును గౌరవించే ఆలోచన, భావం కొంచెం కూడా లేదని దీనికి అర్థం. అవిధేయునికి, ఎన్నడూ ఏదీ దొరకలేదు. వారు ప్రపంచంలో అవమానాలు పడుతూ తిరస్కరింపబడుతూ ఉంటారు. ధక్కామొక్కీలు తింటూతిరుగుతుంటారు. ఎక్కడా స్థానం ఉండదు.

**జబ యహ సత్సంగ్ గురు కా పావే । హిల్ మిల్ చరణ్ మాహిం లిపటావే ॥**

గొప్పగొప్ప మహాపురుషులు వచ్చారు. ఉదా:-హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ సాహబ్ స్వామీజీ మహారాజ్ ఎదుటికి ఎంతో వినయంగా వెళ్ళేవాడు. వినయంగా, భయభక్తులతో సేవ చేసేవాడు. మాతృభక్తి, పితృభక్తి, ఈశ్వరభక్తి, దేశభక్తి లేదా సేవను హృదయంతో చేసినవారు తమ పేరును ప్రపంచంలో ప్రదీప్తం చేసి వెళ్ళిపోయారు. గొప్ప గొప్ప మనుషులలో ఏదో ఒక ఉన్నత గుణం అవశ్యం ఉంది, ఉంటుంది. మనిషి ఎవరో ఒకరి వారై ఉండనంతవరకు ఎన్నడూ సఫలీభూతులు కారు.

**చరణ సేవ చరణామృత పీవే । గురు పరశాదీ ఖా నిత్ జీవే ॥**
**దర్శన్ కరే బచన్ పుని సునే । సున్ సున్ కర్ నిత్ మన్ మే గునే ॥**
**గున్ గున్ కాఢి లేయ్ తిస్ సారా । కాఢి సార్ పుని కరే అహారా ॥**

ఇదీ గురు సేవ. సత్సంగ వచనాలను ఏరుకోవాలి. సత్సంగంలో సాధారణ వచనములుంటాయి. ప్రతి సత్సంగి తమకు ఉపయోగపడే మాటల ను తీసుకోవాలి. అప్పుడే లాభం కలుగుతుంది. నీకు ఉపయోగపడని విషయాలుంటే నీవు వాటిని విడిచిపెట్టు. ఎందుకంటే సత్సంగం సముద్రం.

**కర్ అహార్ పుష్ట్ హువా భాయీ । జగ్ భవ భయ సబ్ గయీ నసాయీ ॥**
**గురు భక్తి జానో ఇశ్క్ గురు కా । మన్ మే ధంసా సురత్ మే పక్కా ॥**
**పక్ పక్ ఘట్ మే గాఢా థానా । థాన్ గాఢ్ అబ్ హువా దీవానా ॥**

గురుభక్తి ఏమిటి? గురువు దయ చూపుతాడని లోకులంటారు. ఏ గురువు ఎలా ఏ దయచూపుతాడు? ఆయన తన వచనాలతో, తన యుక్తితో ఏ మనిషి బుద్ధి నైనా నిశ్చయాత్మకం చేస్తాడు. ఇది తప్ప మరేదీ గురు భక్తి కాదు. మనిషి బుద్ధి చాలా కాలం నుండి చంచలమై ఉంది. దీనిని సరైన మార్గం పైకితేవటం ఒక్క రోజు పని కాదు. అందుకే అన్నారు.

**కభుక్ దినా కీ జే సత్సంగా । హోయ్ మాన్ మద్ దూర్ అభంగా ॥**

హుజూర్ మహరాజ్ ఏం చెప్పేవాడో ఆ సత్సంగం చేయిస్తాను. అదేమిటంటే వంద సంవత్సరాల పూజ కన్నా రెండున్నర ఘడియల సత్సంగం గొప్పది అనే స్థాయిలో సత్సంగం చేస్తాను. ఎవరైనా బాగా ఆలోచించి అర్థంచేసుకుని నా సత్సంగాన్ని మనస్ఫూర్తిగా వింటే ఇక వారు మళ్ళీమళ్ళీ సత్సంగంలోకి వచ్చే అవసరం ఉండదు. హుజూర్ మహారాజ్ రాయ్ సాలిగ్ రామ్‌సాహబ్ 'ప్రేమబాణి'లో స్పష్టంగా రాశాడు. ఎవరికైతే 4-5 లేక 6-7 సత్సంగాలు లభిస్తే, వారికి విషయం అర్థమైతే, మనసు పై

అదువు,నియంత్రణ పొందే పద్ధతి లభిస్తే ఇక వారు మళ్ళీమళ్ళీ సత్సంగంలోకి వచ్చే అవసరం ఉండదు. మీరు కొన్ని రోజులు సత్సంగంచేసి అసలైన విషయాన్ని అర్థం చేసుకొనండి. అర్థం చేసుకోవటం అంటే ఏమిటి? బుద్ధిని నిశ్చయాత్మకం చేసుకోవట్టం. ఇది తప్ప ఇంకేం చేయాలో చెప్పండి. నువ్వు తనను అంటి పెట్టుకొని ఉండే అవసరం గురువుకు లేదు. అలా శిష్యుడు తన వెనకే తిరుగుతుండాలని అనుకునే గురువులు కొందరుంటారు. ధనవంతుడైన వ్యక్తి ఎప్పుడూ డబ్బిస్తుంటాడు. కనుక అతడిని తన వెనక తిప్పుకోవాలనుకుంటారు. గురువులు లాలూచీలుగా ఉండకూడదు. దాతా దయాల్ గురించి చెబుతాను. వినండి. ఆయన సునామ్ వచ్చారు. అక్కడ రామస్వరూప్ అనే లక్షాధికారి ఉండేవాడు. ఉదయం సత్సంగం 5 గంటలకు ఉంది. నేను స్టేషన్ నుండి పరుగులు పెట్టి వెళ్ళేవాడిని. దేవీ దయాల్ అనే వకీలు ఇంట్లో సత్సంగం జరిగేది. 5 కాగానే తలుపుమూయించి "ఇప్పుడిక సత్సంగం ప్రారంభమవుతుంది" అన్నారు. 5 గంటల 15 నిమిషాలకు రామస్వరూప్ వచ్చాడు. తలుపు తట్టాడు. "తలుపు తెరవకండి" అన్నాడు దాతాదయాల్. "మహరాజ్! ఆయన లక్షాధికారి. తలుపు తెరవకుంటే మనం ఎక్కడుంటాం" అన్నామందరం. "సరే తెరవండి" అన్నారు దాతా. రామస్వరూప్ లోపలికి వచ్చాడు. అతనితో "ఏ మనిషి సమయానికి విలువ ఇవ్వడో అతనికి ఏమీ లభించదు" అన్నారు దాతాదయాల్ ! అంతే ! ఇది ఒక సంకేతం. మర్నాడు నా దగ్గరికి రామ స్వరూప్ వచ్చి "ఇవాళ మా ఇంట్లో భోజనానికి రమ్మని మహారాజ్‌కు చెప్పండి." అన్నాడు. తారాబాయి కూడా అక్కడే ఉంది. ఇంకా నలుగురైదుగురు ఉన్నారు. దాతాదయాల్ వచ్చారు. నేను ఎదుటికి వెళ్ళి, "మహారాజ్! రామ్ స్వరూప్ ఓ పెద్ద షావుకారుగారు. భోజనానికి ఆహ్వానిస్తున్నారు..." అని ప్రార్థించాను. "ఏం ఫకీర్! నీ ఇంట్లో నాకు రెండు రొట్టె ముక్కలు లేవా?" అన్నారు దాతాదయాల్. తర్వాత సేఠ్ రామస్వరూప్ కూడా ముందుకొచ్చాడు. "మహారాజ్! దయ చూపండి" అన్నాడు. అది విని దాతా, "నీవు శ్రీమంతుడవు. మేము ఫకీరులం, నీకూ మాకూ ఎలా కలయిక జరుగుతుంది" అన్నారు. అతడిని లెక్కచెయ్యలేదు.

ఫకీరీ అని దేనినంటారో దాతాదయాల్ మాటలలో నేను మీకు వివరిస్తున్నాను. లాహోర్‌లో ఒక సత్సంగి ఉండేవాడు. అతడు చాలా పేదవాడు. ప్రతిరోజూ "మహారాజ్! మా ఇంటికి రండి! మా ఇంటికి రండి" అనే వాడు. ఒకరోజు 'సరేపద! మేం మీ ఇంటికి వస్తాం" అన్నారు దాతాదయాల్, ఐదుగురు ఉన్నాం. "టాంగా మాట్లాడనా"? అన్నాడతడు.

"వద్దు! మేం నడిచే వస్తాం" అన్నారు మహారాజ్. కాలువ వంతెన ఉంది. దానిని దాటాక ఒక పార్కులో గడ్డి దుబ్బుగా కనిపించింది. "ఆ గడ్డి కోయండి" అన్నారు దాతాదయాల్. గడ్డిని కోశారొకరు. "దీనిని ఉంచండి" అని దాతా ఒక హోటల్‌కు తీసుకువెళ్ళారు. హోటల్‌లో కూర్చున్నారు. "ఇది నీ ఇల్లా" అన్నారు. "కాదు మహారాజ్! ఇది హోటల్!!" "సోదరా! నీ ఇంటికి వస్తాం" అన్నారు దాతాదయాల్. అతడు తన ఇంటికి తీసుకువెళ్ళాడు. పేదగా ఉన్న చిన్న ఇల్లు. "ప్రస్తుతం నీ ఇంట్లో ఏది ఉంటే అదే వండాలి. బయటి నుంచి ఏమీ తీసుకురాకూడదు" అన్నారు దాతాదయాల్. అప్పుడతని ఇంట్లో కూరగాయలేం లేవు. పిండి పిసకబడింది. రొట్టెలు తయారయ్యాయి. "ఈ గడ్డిని ఉడికించండి. ఉప్పు వేయండి" అన్నారు దాతాదయాల్. నాలుగు గంటల పాటు మాట్లాడారు. ఒక్కొక్క ఫుల్కా, కొంచెం కొంచెం కూర పెట్టి అందరికీ తినడానికి ఇచ్చారు. "తినండి" అన్నారు. మేం తిన్నాం. తరువాత దాతాదయాల్ లేచారు. ఇదీ ఫకీరీ!

**ధనీ లోగోఁ కో సబ్ కోయీ చాహేఁ, ముఝే గరీబ్ హైఁ ప్యారే!**

నేను పేదవారిని గుండెలకు హత్తుకుంటాను. నా ఇంటికి పేదవారు వచ్చేవారు. వాళ్ళలో కొందరు స్త్రీలు వెనకా ముందూ చూడక గబగబా వంటింట్లోకి చొరబడేవారు. ఇది నా భార్యకు ఇష్టం లేక బాధపడేది. విసుగొచ్చి నేను ఇంట్లో సత్సంగమివ్వటం ఆపేశాను. ఈ దుఃఖితుల దుఃఖాలను దాతాదయాల్ కూడా సహించాడు. తారాబాయి విధవ. ఆమెకు అండగా నిలిచారు. జీవనమంతా దుఃఖితులను, అజ్ఞానులకు సహాయం చేసి తోడుగా నిలిచారు. అందుకు కొందరు విమర్శించినా దానిని సహించారు. నేను మీకు చెబుతున్నదంతా పదహారణాల సత్యం. దాతాదయాల్ సునామ్ స్టేషన్‌కు వెళ్ళారు. తారాబాయి ఆయన వెంట ఉంది. ప్రపంచంలో రకరకాల మనుషులుంటారు. అక్కడ ఆర్య సమాజం వారు కూడా ఉన్నారు. ప్రపంచం ఎవరిలో తప్పులెన్నుదామా అని పొంచి ఉంటుంది. "ముసలివాడయ్యాడు. కానీ ఇంకా ఇప్పటికీ తన వెంట ఓ స్త్రీని ఉంచుతాడు" అని ఎవరో విమర్శించారు. ఈ ఫకీర్‌లు ఎలాంటెలాంటి దుఃఖీజీవులను గుండెకు హత్తుకుని అభయమిస్తారో మీకు చెబుతున్నాను. హైద్రాబాద్‌కు చెందిన రాజారామ్, రాజమణి దుఃఖితులుగానే ఉన్నారు. లాహోర్‌లో వారు దాతాదయాల్ దగ్గరికి వచ్చేవారు. దాతాదయాల్ వారికి బట్టలిచ్చేవారు. వీరంతా ఆయన్ని కష్టపెట్టేవారు. పేదవారొస్తారు. వీరు మనసులో బాధపడి

ఉన్నారు. వీరి మనసు చంచలంగా ఉంటుంది. నేను కూడా ఒకప్పుడు మనసులో చంపబడే ఉన్నాను. 15 రూపాయల వేతనం దొరికేది. నా దగ్గర తిండికి కూడా ఉండేది కాదు. నేను లాహోర్‌కు వెళ్ళినప్పుడు దాతాదయాల్ నన్ను కౌగిలించుకునే వాడు. నవ్వేవాడు. "నా ఫకీర్ వచ్చాడు! నా ఫకీర్ వచ్చాడు! నా ఫకీర్ వచ్చాడు" అనేవాడు.

మీకు గురుపదవి చేయగోరే వారికి చెప్పగోరుతున్నాను. నేను ధామానికి వెళ్ళాను. దాతాదయాల్ లంగోటి తొడుక్కొని నగ్నంగా ఉన్నారు. గద్దెపై కూర్చున్నారు. 40-50 మంది ఎదుట కూర్చుని ఉన్నారు. నేను వెళ్ళి పాదాలకు మొక్కాను. కళ్ళెత్తి, "ఫకీర్ ! నీవు వీరిని పైకి లేవనెత్తాలనుకుంటే వారి స్థాయికి వచ్చి పనిచేయి" అన్నారు. అర్థమైందా దక్షిణాచార్యా!

**'ఫకీరీ' అంటే లెక్చర్లివ్వటం కాదు. రెండు విరిగిన మనసులను కలపటమే ఫకీరీ! దుఃఖ, అశాంత ప్రాణులకు శాంతినివ్వటమే ఫకీరీ!**

ప్రపంచం నుండి పీడింపబడిన వాళ్ళం వీరి దగ్గరకు వెళ్తాం. ఎవరి ఇంట్లోనైనా కష్టం కలిగితే వీరికి సాంత్వన ఇస్తాం.

దాతాదయాల్ నన్ను ఏవిధంగా వృద్ధి పరచి పైకి తెచ్చారో వినండి. నేనింటికి వెళ్ళాను. నా తండ్రిగారి తమ్ముడి పిల్లలు ఇద్దరుండేవారు. ఒకరు రామనారాయణ మరొకరు భగవాన్‌దాస్. మా నాన్నగారు నాతో "నువ్వు నీ అత్తవారింటికెళ్ళు. వాళ్ళ రెండవ కూతుర్ని రామనారాయణకిచ్చి పెళ్ళి చెయ్యమని అడుగు" అన్నాడు. రామనారాయణ నాకంటే పదేళ్ళు పెద్దవాడు. నా మరదలు నాకంటే పదేళ్ళు చిన్న. నా అంతఃకరణం ఇందుకు అంగీకరించ లేదు. నేను మా అత్తవారింటికి వెళ్ళాను. అక్కడ మామయ్య గారికి చెప్పాను. "నీవు నీ బావమరది దగ్గరికెళ్ళు" అన్నాడాయన. బావమరిది దగ్గరికి వెళ్తే మామగారి దగ్గరకు వెళ్ళమన్నాడతడు. నేనింటికి తిరిగి వచ్చాను. ఇల్లు దుఃఖాల భాండారం. బట్టలు మార్చుకున్నాను. నా మనసు ధృడసంకల్పంతో సాధువును కావాలని కోరింది. దాతాదయాల్ దగ్గరికి వెళ్ళి విషయం వివరించాను. "ఫకీర్! నీ సోదరుడి పెళ్ళి బాధ్యత నాది. నువ్వేం చింతించకు. నీ ఉద్యోగానికి వెళ్ళు" అన్నాడు. నేను బన్రాకు వెళ్ళిపోయాను. నా బావమరిది దాతా దగ్గరికి వచ్చారు. నీ పేరేమిటి? అని ఆయన అడిగాడు. "ఊధమ్ రామ్" అని ఇతడు జవాబిచ్చాడు. "నీ కెందరు చెల్లెళ్ళు" అని అడిగాడు "ముగ్గురు" "ఒకరిని ఫకీర్ చంద్‌కు ఇచ్చాను"

అన్నాడతడు. "నాకు భగవాన్‌దాస్ తెలుసు. మీ రెండవ సోదరిని భగవాన్ దాస్‌కిచ్చి పెళ్ళి చేయి" అన్నాడు దాతదయాల్. అలాగేనని నా బావమరిది వెళ్ళిపోయాడు. ఫకీర్ మనిషి జీవనాన్ని ఏర్పాటు చేస్తాడు. ఎవరి జీవనాన్ని? దీనులై ఉండేవారిని! ఆయన సంపర్కంలోకి వచ్చేసినవారి జీవితాలను. నిన్ను నీవు ఆయనకు అర్పణం చేసుకో. లేదా ఆయనపై వదిలేయ్ ! నేను మీకు రెండు ఉదాహరణలిస్తాను. నా తమ్ముడున్నాడు. పిల్లలు పరస్పరం పోట్లాడుతుంటారు. నేను అతడిని కొట్టాను. అతడు వెళ్ళి దానిపై అమ్మకు ఫిర్యాదు చేశాడు. "నీ తమ్ముడు కాదు అందుకే కొట్టావు" అందమ్మ. ఆ మాటకు నీకు దుఃఖం కలిగింది. నేను దాతాదయాల్‌కు ఉత్తరం రాశాను. నా బాధ అంతా వ్యక్తంచేశాను. "ఫకీర్ ! ఇప్పుడు సురేంద్రను ఏమీ అనవద్దు. నీవతనికి కేవలం బట్టలు, రొట్టెలు, తిండీ, గుడ్డ ఇవ్వు. సురేంద్ర బాధ్యత నాది. అతడు "సమయం వస్తే యోవ్వడవుతాడు" అని ఆయన జవాబు రాశాడు. అలా దాతా నా చింతను దూరం చేశారు. గురువును ఆశ్రయించాలనుకుంటున్న మీతో చెబుతున్నాను. గురువు కలవటం ఏమిటి? దుఃఖితులను, అశాంతిగా ఉన్న ప్రాణులకు సుఖం, శాంతినివ్వటం. అజ్ఞానులు, మూర్ఖులకు సహాయం చేయటం, ఆధారంగా నిలవటం. ఇదీ ఫకీరీ! "నిబల, అబల, అజ్ఞానీ జీవులకు సహాయం అందించు. నేను నీకిది డ్యూటీగా అప్పగిస్తున్నాను. వీరికి నామ దానం ఇవ్వు. సత్సంగం ఇవ్వు. వీరికి కేవలం జ్ఞానం మాత్రమే గాక ఇంటి స్వదుఃఖాలను కూడా దూరం చేయాలి." అన్నాడు దాతాదయాల్. ఆయన నాకు కేవలం జ్ఞానం ఇవ్వటమే గాక నా జీవితంలో ఏ ఆపద కలిగినా నేనాయన దగ్గరికి వెళ్లి నా బాధ చెప్పుకునే వాడిని. జీవితాంతం నన్ను ఆయన సంభాళించాడు. కనుక ఇప్పుడు దాతా దయాలుని గుణములను గానం చేస్తాను. ఆయన నా ఇహపర లోకాలను రెండింటినీ బాగు చేశాడు. ఆయన ఆజ్ఞను పాటిస్తున్నానంటే నేనేదో మేలు చేస్తున్నానని కాదు. నేనాయన ఆజ్ఞ పాటించి ఆయన నామాన్ని విఖ్యాతం చేసి, ఇక్కడ మందిరం నిర్మించినా ఎలాంటి ఉపకారము చేయటం లేదు. నేను ఈ జీవితంలో నా ఋణం తీర్చలేను. ఆయన ఉపకారానికి బదులు తీర్చలేను.

**వారి జావూఁ మై సత గురు కే, మేరా కియా భరమ్ సబ దూర్ ।**
**చంద్ర చఢా కుల్ ఆలమ్ దేఖే, మై దేఖూఁ భ్రమ దూర్ ॥**

**హూవా ప్రకాశ్ ఆస్ గయీ దూజీ, ఉగియా నిర్మల్ నూర్।**
**మాయా మోహ తిమిర్ సబ నాసే, పాయా కాల్ హజూర్ ॥**

విషయ వికార్ కా జీవన్ బీతా, జార్ కియా సబ ధూర్ ।
పియా ప్యాలా సుధి బుధి బిసరీ, హోగయా చక్‌నా చూర్ ॥

హూవా అమర్ మరే నహీఁ కబహూఁ, పాయా జీవన్ మూర్ ।
బంధన్ కటా ఘుటా జమ-పుర్ సే, కియా దరస్ హుజూర్ ॥
మమతా గయీ భయీ ఉర్ సమతా, దుఃఖ్ సుఖ్ డారా దూర్ ।

సమఝుత్ బనే కహన నహీఁ ఆవే, భయే ఆనంద భర్ పూర్ ॥
కహే కబీర్ సునో భయీ సాధో, బజియా నిర్మల్ నూర్ ॥

దాతాదయాల్ నా సమస్త భ్రమలూ దూరం చేశాడు. నా ప్రపంచాన్ని ఆదుకున్నాడు. మెరుగుపరిచాడు. నేను నిజాయితీపరుడిని. పేదరికం ఉండేది. నా వలన నా తండ్రి కలత చెందేవాడు. నేను శిష్యుడినే. రాయసాహబ్ కూడా నామదానం తీసుకున్నపుదు పిల్లవాడే నా తండ్రి (మస్తరాం) ఆయన దుఃఖితుడై దాతాదయాల్ దగ్గరికి వెళ్ళాడు. మీరు ఆశ్చరపడతారు. ఒక కత్తిని తన వెంట తీసుకువెళ్ళాడు. దానిని ఆయన ఎదుటపెట్టి తల వంచి మొక్కు తున్నాడు. "ఎవరు" అని దాతాదయాల్ ప్రశ్నించారట.

"మస్తరామ్! ఫకీర్‌చంద్ తండ్రిని."

"అలాగా! మరి నీవు కత్తిని ఎందుకు తెచ్చావు?"

"దాంతో మీరు నా పొట్టలో పొడవండి. నేను చనిపోవాలి."

"అరే! నీకేం దుఃఖం మస్తరామ్?"

"మహరాజ్ ! వీడు పెద్దవాడు. మరొకడు చిన్నవాడు. ఇతను నా జీవితంలో నాకు ఆధారంగా నిలిచి సహాయపడతాడనుకున్నాను. ఆతడు కూడా నీ చరణాలలోకి వచ్చి నిజాయితీ పరుడయాడు. పేదరికంతో మేం బాధపడుతున్నాం. ఫకీర్ తన భార్యను లక్ష్యం చేయడు" అన్నాడు.

"మస్తరామ్ నీకేం కావాలి?" అన్నాడు దాతాదయాల్.

"ఫకీర్‌చంద్ మా సేవ చేయాలి"

"అలాగే జరుగుతుంది. ఇంకేం కావాలనుకుంటున్నావు?"

"ఫకీర్‌చంద్ ఉద్యోగం వదిలిపెట్టకూడదూ." ఎందుకంటే ఫకీరానా అతని నైజం

"అలాగే! ఇంకే కోరుతున్నావు?"

"ఫకీర్‌చంద్ తన పిల్లాపాపల్ని సంభాళించుకోవాలి."

"అలాగే! ఇంకేం కావాలి"?

"మహరాజ్ ! చాలు. ఈ మూడే నాకు చాలు. ఇంకేం వద్దు" అన్నాడు మా నాన్నగారు. ఆయన ఇంటికి వచ్చేశారు. కాని అన్ని విషయాలు చెప్పాడు. ఆ తరువాత మానాన్నగారు నన్నెప్పుడూ తప్పు పట్టలేదు. నా తండ్రికి నాపైకంటే దాతాదయాల్ పైనే అధిక విశ్వాసం ఉండేది! ఆయన ఒక మాట చెప్పారు. ఈయన ముడి వేసుకున్నాడు. సునామ్ స్టేషనుపై నా వెంట ఉన్నారు. సత్సంగీయులు వస్తూ పోయేవారు. నా తండ్రి గారన్నారు. "భాయీ! నాకు నీ రాధాస్వామి గురించి తెలియదు. నేను సిపాయిని. కానీ మహారాజ్ నాతో ఏది చెప్పారో అది సరైనదని రుజువైంది. గురువును ప్రతి మనిషీ తమ తమ ప్రయోజనపు మాటలకై వాడుకుంటారు. సద్గురువు భండారం. ఆయన ప్రపంచపు అన్ని వస్తువుల్ని ఇచ్చేవాడు. ఆయన ద్వారంలో ఎవరు ఏది అడిగితే వారికి అది లభిస్తుంది. నాకు జీవితంలో పూర్ణ గురువు లభించాడు. నా ఇహలోకం, పరలోకం సరిచేశారు. చూడు! నేను మిడిల్‌పాస్ ఫకీర్‌ను. మామూలు స్టేషన్‌మాస్టర్ స్థాయిలో రిటైరయ్యాను. ఇప్పుడు నా స్థితి దాతా దయాల్ ఎలాచేశాడో! కనుక దాతాదయాల్ శిష్యుడైన నేను చెబుతున్నాను ఆయనపై విశ్వాసం పెట్టుకోండి. మీరు దాతాదయాల్‌పై సంపూర్ణ విశ్వాసం పెట్టుకోండి. నన్ను పూజించమని చెప్పను. పూజించడానికి, పూజింపబడడానికి బయట పడ్డాను. అర్థమైందా దాక్షిణాచార్య! దాతాదయాల్ మీకు సంస్కారమిచ్చాడు. ఏక్షేత్రంలో ఉన్నాసరే! ఆ స్థానాన్ని సారవంతం, సంపన్నం చేయి. నిజాయితీగా సత్యవంతుడవై పనిచేయి. ఈ సత్సంగంలో ట్రస్టీలున్నారు. ఇల్లు కట్టించే ఏర్పాట్లు చేయటం, మిగతా ఏర్పాట్లు చేయటం వారి పని. ట్రస్టీల పనిలో కల్పించుకోవడానికి మీకేం అర్హత లేదు. వారికి ఇష్టమైనట్లు వారు చేయనీ. ఇక్కడ ఏర్పాట్లు చేయడానికి ట్రస్టీలున్నారు. ట్రస్టీల పేర్లు ఇవ్వకూడదు. ట్రస్టీలు పరమార్థాన్ని అయితే ఇచ్చేది లేదు. ఆనందరావును ఇక్కడ నియ మించాలని నేను అనుకున్నాను. కానీ తను ఇక్కడ ఉండజాలనని ఆయన అన్నాడు. ఒకవేళ ఇక్కడికి ఎవరైనా ఇంగ్లీష్ చదివిన వ్యక్తి వస్తే అతడిని రాయ్ సురేంద్రనాథ్ దగ్గరికి పంపాలి. ఆయన దాతా శిష్యుడు. ఆయన సేవ చేస్తాడు.

ఈ సత్సంగాలలో నేను మీకు అంతా చెప్పాను. ఏలోటూ ఉంచలేదు. ఇప్పుడు ఆచరించటం మీ పని. ఇక సత్సంగం సమాప్తమవుతుంది.

**- అందరికీ శాంతి -**

**అందరికీ రాధాస్వామి.**



# శ్రద్ధాంజలి

## శ్రీ కె.రాజేశ్వరరావు గారి మధుర స్మృతిలో...

'పరమ పూజ్యులైన పరమసంత్ పరమదయాల్ పండిత్ ఫకీర్‌చంద్ జీ మహరాజ్ గారి ప్రియ శిష్యులైన శ్రీ కె.రాజేశ్వర రావుగారు ఇటీవలే తమ పాంచ భౌతిక శరీరాన్ని త్యజించారు.

1914 ఆగస్టు 1వతేదీన కరీంనగర్ జిల్లా ముత్యంపేట గ్రామంలో శ్రీరాజేశ్వరరావు గారు జన్మించారు. తమ 90 ఏళ్ళ వయసులో 27వ నవంబర్ 2004నాటి రాత్రి 9గంటల 45నిమిషాలకు ఇహలోక యాత్ర చాలించారు.

ఆయన దాదాపు 14,15 సంవత్సరాల ప్రాయంలో ఉన్నప్పుడు ముత్యంపేట సమీపంలోని జగిత్యాలకు పూరణ్‌ధని సంత్ శిరోమణి దాతాదయాల్ శివవ్రత్‌లాల్ మహరాజ్ వచ్చారు. వారి సత్సంగానికి శ్రీరాజేశ్వరరావు వెళ్ళారు. దాతాదయాల్ గారి అమృత వాక్కులు వారిపై విపరీతమైన ప్రభావం చూపాయి. ఆనాటి నుండి శాకాహారిగా మారి సాత్విక జీవనం గడపటం ప్రారంభించారు. హైద్రాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బి.ఏ.ఎల్.ఎల్.బి. పట్టా పుచ్చుకున్నారు. ఆ తరువాత అమృతాదేవిగారితో ఆయన వివాహం జరిగింది. 1940లో ఆయన హన్మకొండలో తమ న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. శ్రీరాజేశ్వరరావు, అమృతాదేవి దంపతులకు శ్రీమతి శారదాదేవి, ప్రసిద్ధ హృద్రోగ నిపుణులు డాక్టర్ శ్రీరామదేవరావు(అమెరికా), శ్రీకృష్ణదేవరావు, శ్రీమతి రాజేశ్వరి గార్లు జన్మించారు. శ్రీరాజేశ్వరరావుగారు తమ సంతానాన్ని బాగా చదివించి, వారిని ఉన్నత స్థాయికి తీసుకువచ్చి, సుశిక్షితులుగా, సంస్కారవంతులుగా తీర్చి దిద్దటమేకాక బంధుమిత్రుల పిల్లలకు సైతం చదువులు చెప్పించి అభివృద్ధిలోకి తీసుకువచ్చారు. ఆయన సదా 'సత్యమే ధర్మం. కర్మయే పూజ' అనేవారు.

శ్రీరాజేశ్వరరావుగారు సుప్రసిద్ధ న్యాయవాదే గాక గొప్ప విద్వాంసుడు కూడా! రామాయణం, భగవద్గీతలను, దాతాదయాల్ మహరాజ్ గారి

సంపూర్ణ సాహిత్యాన్ని క్షుణ్ణంగా అధ్యాయనం చేశారు. వేసవి శలవులలో తన పిల్లలచేత దాతాదయాల్ సాహిత్యం చదివించేవారు.

తన తండ్రి సత్యప్రియుడనీ, కరుణామయుడనీ, నిర్భయుడనీ, స్పష్టవాది అనీ, కావ్యాత్మక ప్రతిభతో సంపన్నుడైన పూర్ణ మానవుడనీ డాక్టర్ రామదేవరావుగారు అంటారు. ఆయన తన ఈ విలక్షణతను చివరి క్షణం వరకు కొనసాగించారు.

స్వర్గీయ శ్రీచందా కాంతయ్య గారు శ్రీరాజేశ్వరరావుగారిని 1950లో వరంగల్‌లోని ఎ.బి.హైస్కూలుకు ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీగా నియమించారు. ఆయన నేతృత్వంలో ఆ పాఠశాల అన్ని విధాలా ప్రగతి పథంలో పయనించి ప్రస్తుతం కళాశాల స్థాయికి ఎదిగింది.

1950లోనే శ్రీచందా కాంతయ్యగారు శ్రీరాజేశ్వరరావుగారిని పరమదయాల్‌జీ మహరాజ్ గారి సన్నిధిలోకి తీసుకు వచ్చారు. ఎందుకంటే చందా కాంతయ్య గారు అంతకు ముందునుండే పరమదయాల్‌జీ మహారాజ్‌ను పరమభక్తులు. మొదటిసారిగా పరమ దయాల్‌జీ మహారాజ్ శ్రీరాజేశ్వరరావు గారిని చూసినప్పుడు, "దాతాదయాల్ గారి హుక్కా చేసే గుడగుడమనే శబ్దం నిన్ను నావద్దకు లాక్కువచ్చింది." అన్నారు. అప్పటినుండీ 1981లో పరమదయాల్‌జీ మహాసమాధి చెందేవరకు తన వసంత పంచమి" కార్యక్రమంలో ప్రతి సంవత్సరం హన్మకొండలో శ్రీరాజేశ్వరరావు ఇంట్లో ఒకరోజు తప్పని సరిగా ఉండేవారు. శ్రీరాజేశ్వరరావుగారికి మహరాజ్‌గారు అనేక ఆశీర్వాదాలు ఇచ్చారు. తన ఫొటోపై ఆయన రాజేశ్వరరావుకు సత్యమైన జ్ఞానం అని ఆశీర్వాదం రాసి (faqir) అని సంతకం చేసిరాజేశ్వరరావుగారికి ఇచ్చారు. ఆ ఫొటోని చివరి క్షణం వరకు రాజేశ్వరరావుగారు తన దగ్గర జాగ్రత్తగా దాచుకున్నారు.

1984లో తన న్యాయవాద వృత్తి నుండి పదవీవిరమణ చేశాక రాజేశ్వరరావుగారు హన్మకొండ నుండి హైద్రాబాదుకు వచ్చారు. తన సంతానంపై తనకున్న బాధ్యత, ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తూ హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ప్రతి ఒక్కరికి విడివిడిగా భవనాలను నిర్మించి ఇచ్చారు. న్యాయ మూర్తి శ్రీకోకా రామచంద్రరావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీచంద్రమౌళిగార్ల సహాయంతో జూబ్లిహిల్స్ పబ్లిక్‌స్కూల్‌ను స్థాపించారు.

పరమపూజ్య పరమదయాల్ మహారాజ్ గారి తమ్ముడు శ్రీసురేంద్రనాథ్ మహారాజ్ గారు తన చివరి ఐదు సంవత్సరాల కాలం శ్రీరాజేశ్వరరావుగారి ఇంట్లోనే గడిపారు. సమస్త కుటుంబానికి తన ఆశీస్సులను, ప్రేమను ప్రదానం చేశారు. ఒక రోజు శ్రీసురేంద్రనాథ్ గారు శ్రీమతి అమృతాదేవి గారితో బాధాతప్త స్వరంతో, "శ్రీరాజేశ్వరరావు తన చివరి ఐదు సంవత్సరాలు వ్యాధి గ్రస్తులౌతారు" అని భవిష్యత్తు చెప్పారు. కానీ పరమసంత్ శూన్యోజీ మహారాజ్ కృప, ఆశీర్వాదం కారణంగా ఆయన వ్యాధి వ్యవధి రెండు సంవత్సరాల రెండునెలలకు తగ్గింది. చివరి రెండు నెలలు బాధపడ్డారు. కనుక రాజేశ్వరరావుగారి కుటుంబం శూన్యోజీ మహారాజ్‌కు సదాకృతజ్ఞులై ఉంటారు. రాజేశ్వరరావుగారి నిర్యాణ సమాచారం అందగానే శ్రీశూన్యోజీ మహారాజ్ తమ రాజస్థాన్ పర్యటనను రద్దుచేసుకుని శోక సంద్రంలో మునిగిన అమృతాదేవిని, ఆమె కుటుంబాన్ని ఓదార్చి, ధైర్యంచెప్పి, ఆశీర్వదించి, శాంతి ప్రసాదించడానికి హైద్రాబాద్‌కి వచ్చారు.

శ్రీశూన్యోజీ మహారాజ్ శ్రీరామదేవరావ్‌గారితో సదా ఒకమాట అంటూ ఉంటారు. అదేమిటంటే, "మీ తండ్రి గారు ఒక అత్యున్నత ఆధ్యాత్మిక చేతనా సంపన్నుడైన సంత్. సత్ లోకంలో ఉన్నత స్థితికి చేరుకుని చిరశాంతిని పొందుతారు"అని.

శ్రీరాజేశ్వరరావు తన కుటుంబ సభ్యులకు ప్రేరణగా, ప్రియమైన వ్యక్తిగా నిలిచారు. ఎందరికో శాంతి, శక్తి, జ్ఞానం, ప్రేమ, సాహసాలను అందించారు. ఆయన శ్రీమతి అమృతాదేవిని, ఇద్దరు కుమారులను, ఒక కుమార్తెను, పన్నెండుగురు మనవలు,మనవరాళ్లను, ఐదుగురు ముని మనవళ్లను వదిలి వెళ్లారు. పూజ్యులు శూన్యోజీ మహరాజ్‌గారి కృప వలన శ్రీరాజేశ్వరరావుగారి ఆత్మకు శాంతిలభించుగాక!

**- మానవ మందిర్, జనవరి-ఫిబ్రవరి 2005 సంచిక సౌజన్యంతో...**

శ్రీరాజేశ్వరరావుగారు చిర నిద్రలోకి వెళ్ళిన సమాచారం తెలియగానే దయాల్ స్వరూప్ శ్రీనందూభాయిజీ మహారాజ్ గారి తనయులు, దయాల్ శ్రీ ఆనందరావ్ మహారాజ్‌గారి ఉత్తరాధికారి దయాల్ శివమంగళ సింహ మహారాజ్‌గారు నిజామాబాద్ నుండి హుటాహుటీన హైద్రాబాద్‌కు వచ్చి జూబ్లీహిల్స్‌లోని రాజేశ్వరరావుగారి నివాసానికి వెళ్ళి శోకతప్తులైన రాజేశ్వరరావుగారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని, శాంతి ప్రసాదించారు.

రాజేశ్వర రావు గారి నిర్యాణ సమాచారం విని సికింద్రాబాద్ రాధాస్వామి సత్సంగ మండలియందలి ఆచార్యులు శ్రీ ఈశ్వరయ్యగారు, శ్రీకైలాసపతి శాస్త్రిగారు, శ్రీయూరుగు సూర్యప్రకాశరావుగారు, శ్రీబి.లింగమయ్యగారు, శ్రీమాద్రి సత్యనారాయణగారు, శ్రీపెంద్యాల మాధవరావుగారు, శ్రీకిషన్‌గారు, శ్రీమతి జ్యోతిరాణిగారు, శ్రీమతి అనసూయగారు, శ్రీమతి కృష్ణకుమారిగారు, శ్రీమతి సుజాతగారు తదితరులు... హుజురాబాద్ సత్సంగీయులు శ్రీముర్కి గోపాలరెడ్డిగారు, శ్రీముర్కి శివదయాల్‌గారు, శ్రీగోగుల శివానందంగారు, శ్రీగోగుల సోమసుందర్‌గారు, శ్రీముర్కి గౌరీశంకర్‌గారు తదితరులు మంచిర్యాలలోని శ్రీరాజేశ్వరరావు గారి నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

- జ్యోతిరాణి

## వినతి

మోహ మాయా జగ మే అస్ ఫంసా, భవసాగర్ నావన బేడా హై।
మంఝ ధార్ మే టూటా నావ పడీ, సబ దాయేఁ బాయేఁ అంధేరా హై ॥

సోతే సంగి సోనేవాలే, అతి ఘోర్ నీంద్ మే మత్ వాలే ।
హై అంతర్ కే ఖటకా అఠ్ పహర్, దుఃఖ్ ఆపతి విపతి నే ఘేరా హై ॥

ఇక్ ఛిన్ న మన కో శాంతి హై, వ్యాపా లస్ అరు భ్రాంతి హై ।
తట్ భీ పాస్ నహీఁ కోయీ, లహరోఁ కా హేరా ఫేరా హై ॥3॥

ఘన ఘుండల్ కారీ ఘటా ఛాయీ, బాదల్ బరస్ రిమఝిమ్ ఆయీ ।
క్యా కరూఁ ఉపాయ నహీఁ సూఝే, మన్ మే అబ త్రాస్ ఘనేరా హై ॥

రాధాస్వామి దయా కీ దృష్టి కరో, మేరా సబ సంకట్ అరు విపతి హరో ।
ఏక్ ఆస్ తుమ్హారీ హై కేవల్, హో మెహర్ మెహర్ కా బేరా హై ॥5॥

సమాప్తం